సాహితీ గత వారంరోజులపై విశ్లేషణ
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం fb.com/vaartha
Published from Visakhapatnam,Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam
28-11-2024 గురువారం సంపుటి: 30 సంచిక: 300 పేజీలు: 16 వెల: 6.50

**ప్రధాని అభీష్టం మేరకు నడుచుకుంటా: షిండే**

**ఇజ్రాయెల్, హెజ్బొల్లా కాల్పుల విరమణకు మద్దతు**

5లో

## దూసుకొస్తున్న ఫెంగాల్ తుఫాను




### నేడు, రేపు రాష్ట్రంలో భారీ వర్షాలు

### తమిళనాడు, పుదుచ్చేరికి రెడ్ అలర్ట్

**విజయవాడ, నవంబరు 27,ప్రభాతవార్తప్రతినిధి:** నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం తుపానుగా మారనుంది. దీంతో తమిళనాడు, పుదుచ్చేరికి భారత వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారీ చేసింది. తమిళనాడులోని పలు జిల్లాల్లో ఆకస్మిక వరదలు వచ్చే అవకాశం ఉందని తెలిపింది. ఫెంగల్ తుఫాన్ ప్రభావంతో గురువారం నుంచి రెండు రోజుల పాటు పుదుచ్చేరిలోని కారైకల్‌లో అతి భారీ వర్షాలు కురుస్తాయని ఐఎండీ చెప్పింది. తమిళనాడులోని పుదుచ్చేరితో పాటు ఏపీలోనూ మూడు రోజులు వర్షాలు కురుస్తాయని పేర్కొంది. ఫెంగాల్ తుపాను తమిళనాడులోని నాగపట్టణం నుంచి 500 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమై ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. రాబోయే రెండు రోజుల్లో తమిళనాడు తీరానికి తుపాను దగ్గరగా రాబోతోందని చెప్పారు. మరోవైపు తమిళనాడులోని తిరుచ్చి, రామనాథపురం, నాగపట్నం, కడలూరు, విల్లుపురం, తిరువళ్లూరు జిల్లాల్లో వర్షాల కారణంగా స్కూళ్లు, కాలేజీలకు అధికారులు సెలవు ప్రకటించారు. ఆకస్మిక వరదలు, భారీ >>2

# రాష్ట్రానికి నిధులు పెంచండి

### ప్రధాని మోడీని కోరిన డిప్యూటీ సీఎం పవన్

### జాతీయ పర్యాటక వర్సిటీని ఏర్పాటు చేయండి

### పంచాయతీరాజ్ పటిష్టతకు చేయూతనివ్వండి

### ప్రధానికి విన్నవించిన పవన్



బుధవారం ప్రధాని నరేంద్రమోడీతో భేటీ అయిన డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్

**విజయవాడ,నవంబరు 27,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రధానమంత్రి నరేంద్ర మోడీతో రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి పవన్ కల్యాణ్ ఈ రోజు ఢిల్లీలో సమావేశ మయ్యారు. రాష్ట్రాభివృద్ధికి సంబంధించిన ముఖ్యమైన అంశాలపై ప్రధాని నరేంద్రమోడీతో చర్చించారు. పోలవరం ప్రాజెక్ట్, అమరావతి నగర నిర్మాణానికి కేంద్రం అందిస్తున్న సహకారానికి ధన్యవాదాలు తెలిపారు. గ్రామీణాభివృద్ధి, జల్‌జీవన్ మిషన్ కార్యక్రమాలకు మరింత సహకారాన్ని నిధులను అందించాలని కోరారు. 15వ ఆర్థిక సంఘం నిధులను ఎప్పటికప్పుడు విడుదల చేస్తూ, రాష్ట్రాభివృద్ధికి తోడ్పడుతున్న కేంద్రానికి కృతజ్ఞతలు తెలిపారు. సెప్టెంబరులో మొదటి విడత నిధులుగా రూ.998.74 కోట్లు విడుదల చేయడం సంతోషకరం.

రెండో విడత నిధుల కోసం రూ.1052.46 కోట్లను ప్రతిపాదించడం జరిగింది.గతంలో వివిధ కారణాల రీత్యా పెండింగ్‌లో ఉండిపోయిన రూ.63.73 కోట్ల నిధులనుకూడా రెండోవిడత నిధులతో విడుదల చేయాల"ని కోరారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రసాద్ (ప్రిలిగ్రిమేజ్ రెజువెనేషన్ అండ్ స్పిరిట్యువల్, హెరిటేజ్, ఆగ్మెంటేషన్ డ్రైవ్) స్కీంను రాష్ట్రంలోని అరసవల్లి, మంగళగిరి ఆలయాలకు అమలు చేయాలని కోరారు. వీటిని ప్రసాద్ స్కీంలో చేర్చడం ద్వారా ఉత్తరాంధ్ర, అమరావతి రీజియన్లలో కీలకమైన ఆలయాలకు కొత్త కళ వస్తుంది. సౌకర్యాలు పెరుగుతాయి. భక్తులు, పర్యటకులు పెరుగుతారు. దీంతో పాటు స్థానికులకు ఉపాధి పెరగడం, వారి జీవన శైలి మెరుగవుతుంది. రాష్ట్ర రాజధాని ప్రాంతం అమరావతిలో నిర్మించ తలపెట్టిన అత్యాధునిక పర్యటక భవన్‌కు కేంద్ర పర్యటక శాఖ ఎంవోటీగా రూ.80 కోట్లు విడుదల చేయాలని కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త పర్యాటక శాఖల కార్యాలయాలు దీనిలో ఏర్పాటు చేస్తారు.
దీంతోపాటు పర్యటక భవన్‌లో తగిన >>2

## కూటమి నేతల మధ్య ఫ్లైయాష్ వివాదంపై సిఎం ఆగ్రహం


**విజయవాడ నవంబరు 27 ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రభుత్వ ప్రతిష్టకు భంగంకలిగించినా, శాంతి భద్రతలకు విఘాతం కలించినా ఎంతటి వారినైనా క్షమించేది లేదని సిఎం చంద్రబాబు నాయుడు హెచ్చరించారు. వైఎస్ఆర్ జిల్లా ఆర్టీపీపీ ఫ్లైయాష్ వివాదం టిడిపి.బిజెపి కీలక నేతల నడుమ నెలకుంది.ఇది సున్నిత పరిస్థితులకు దారి తీసింది. సిఎం చంద్రబాబు దృష్టికి వెళ్లింది.ఈ ఘటనపై సిఎం చంద్రబాబు తీవ్ర అసహనం వ్యక్తం చేసారు. కూటమి నేతలపై సిఎం తీరుపై సిఎం చంద్రబాబు మండిపడ్డారు.ఇటువంటి ఘటనలను ఉపేక్షించేది లేదన్నారు. తెలుగుదేశం పార్టీనేత, మాజీ ఎమ్మెల్యే జేసి ప్రభాకర్‌రెడ్డి భారతీయ జనతాపార్టీ ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి తీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. సిఎంవో, జిల్లా అధికారులతో చంద్రబాబు మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ఈ వివాదం ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చేలా ఉందని సిఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. శాంతిభద్రతల సమస్య సృష్టించేలా వ్యవహరిస్తే సహించేది లేదని హెచ్చరించారు. శాంతిభద్రతల విషయంలో ఎక్కడా సమస్య రాకుండా చూడాలని కఠినంగా ఉండాలని అధికారులకు స్పష్టం చేశారు. మొత్తం ఘటనపై పూర్తిస్థాయి నివేదిక ఇవ్వాలని సిఎం చంద్రబాబు ఆదేశించారు. ఈ వ్యవహారాన్ని తక్షణం పరిష్కరించాలన్నారు.చట్టపరిధిని అతి క్రమిస్తే వారిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

# త్వరలో రెవెన్యూ సదస్సులు

### కొత్తగా పొలిటికల్ గవర్నెన్స్ విధానం అమలులోకి

### రాష్ట్రంలో స్వల్ప వ్యవధిలో 52.45 లక్షల టిడిపి సభ్యత్వాలు

### సాగునీటి, సహకార సంఘాలకు త్వరలోనే ఎన్నికలు: సిఎం చంద్రబాబు




**విజయవాడ.నవంబరు 27,ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగుదేశం పార్టీ రాష్ట్రంలో అత్యంత శక్తివంతమైన పార్టీగా నిలుస్తోందని ఎపి ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యానించారు.ఆయన టిడిపి నేతలతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. స్వల్ప వ్యవధిలోనే 52 లక్షల టిడిపి సభ్యత్వాలు నమోదు చేయించడంపై పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్‌ను అభినందించారు. సభ్యత్వ నమోదులో తొలి 10 స్థానాల్లో ఉన్న నియోజకవర్గాల ఎమ్మెల్యేలు, నాయకులను కూడా అభినందించారు.
రాజంపేట, కుప్పం, కళ్యాణదుర్గం, పాలకొల్లు, ఆత్మకూరు, మంగళగిరి, కనిగిరి, కోడూరు, వినుకొండ, కావలి నియోజకవర్గాలు టాప్ 10లో ఉన్నాయి. అక్కడి నాయత్వాన్ని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నా. సభ్యత్వాల నమోదుపై ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకుని లక్ష్యం దిశగా తీసుకెళ్తున్న మంత్రి లోకేష్‌ను అభినందిస్తున్నా. రోజుకు వేలాదిగా సభ్యత్వాలు నమోదువుతున్నాయి. తెలంగాణలో కూడా సభ్యత్వ నమోదు వేగం పుంచుకుంటోంది. రూ. లక్షతో శాశ్వత సభ్యత్వ విధానం మొదటిసారి తెచ్చాం. దీనికి కూడా అనూహ్యామైన స్పందన వస్తోంది. శాశ్వత సభ్యత్వ రుసుం ద్వారా వచ్చే వాటితో నిరుపేద కార్యకర్తల కుటుంబాలను ఆదుకుంటాం. గతంలో రూ.100లతో రూ.2 లక్షలు బీమా ఉండేది... ఇప్పుడు దాన్ని రూ.5 లక్షలకు పెంచాం. రాబోయే రోజుల్లో కార్యకర్తలను ఆర్థికంగా, రాజకీయంగా పైకి తీసుకొస్తాం అని చంద్రబాబు భరోసా ఇచ్చారు. గత ఐదేళ్లలో పార్టీ కేడర్‌కు రూ.140 కోట్లు బీమా, ఆరోగ్యం, విద్య కోసం సాయం అందించాం. టిడిపి బలోపేతానికి అన్ని ఆర్గనైజేషన్లలో పార్టీ నాయకత్వాన్ని నియమిస్తాం. రోడ్ల మరమ్మతులకు రూ.14 వందల కోట్లు మంజూరు చేశాం. సంక్రాంతి నాటికి ఎపిలో ఎక్కడా రోడ్లపై గుంతల్లేకుండా చేస్తాం. యువతకు ఉద్యోగ కల్పనే ప్రధాన లక్ష్యంగా ముందుకెళ్తున్నాం. మనం చేసే రాజకీయం కేవలం ప్రజల కోసమే. ప్రజలను చైతన్యవంతం చేస్తూ మనం చేస్తున్న మంచి కార్యక్రమాలను వివరించాలి. ఇది సంక్షేమానికి పెద్ద పీటవేసే ప్రభుత్వం. అభివృద్ధికి నాంది పలుకుతున్నాం. సుపరిపాలనకు ప్రాధాన్యత నిస్తున్నాం. అధికారాన్ని అడ్డంపెట్టుకుని తప్పులు చేసిన వారిని చట్టపరంగా శిక్షపడేలా చేస్తాం. గత ఐదేళ్ల విచ్చలవిడితనంతో ఎక్కడికక్కడ భూ సమస్యలు సృష్టించారు. త్వరలోనే రెవెన్యూ సదస్సులు నిర్వహించి పరిష్కరిస్తామని సిఎం చంద్రబాబు హామీ ఇచ్చారు.పార్టీని ప్రభుత్వంతో అనుసంధానం చేసి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళతామని చెప్పారు. త్వరలో సాగునీటి సంఘాలు, సహకార సంఘాల ఎన్నికలు ఉన్నాయన్నారు. ఈ ఎన్నికల్లోనూ కూటమి అభ్యర్థులే గెలిచేలా కృషి చేయాలని చంద్రబాబు కార్యకర్తలకు పిలుపునిచ్చారు.
భవిష్యత్తులోకార్యకర్తలను ఆర్థికంగానూ, రాజకీయంగానూ పైకితీసుకువస్తామని హామీ ఇచ్చారు. గడచిన >>2

## మారిటైమ్ హబ్‌గా రాష్ట్రం

### సుదీర్ఘ తీర ప్రాంతాన్ని సద్వినియోగం చేద్దాం: సిఎం చంద్రబాబు

**విజయవాడ, నవంబరు 27: ప్రభాతవార్త ప్రతినిధి :** రాష్ట్రంలో సుదీర్ఘ తీర ప్రాంతాన్ని సద్వినియోగం చేసుకునేలా ఎపిని మారిటైమ్ హబ్‌గా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు.దీనిపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. 1,053 కి.మీ పొడవైన తీరప్రాంతాన్ని ప్రభావితం చేస్తూ ప్రపంచ స్థాయి సముద్ర తీర రాష్ట్రంగా మారిటైమ్ పాలసీని రూపొందించాలని అన్నారు. బుధవారం సచివాలయంలో దీనిపై సమీక్ష నిర్వహించిన ముఖ్యమంత్రి ఎపిని వరల్డ్ క్లాస్ మారిటైమ్ స్టేట్‌గా, వినూత్న విధానాలతో తీరప్రాంతాన్ని అభివృద్ధి చేయడం, మౌలిక వసతుల కల్పన, సమర్థవంతమైన పాలన ద్వారా సుస్థిర ఆర్థిక వృద్ధి సాధించడం రాష్ట్ర విజన్‌గా పేర్కొన్నారు.

**మారిటైమ్ పాలసీలో నాలుగు ముఖ్యాంశాలు :**

పోర్ట్ డెవలప్‌మెంట్, ప్రాట్ ప్రాక్సిమల్ ఏరియా డెవలప్‌మెంట్, షిప్ బిల్డింగ్ క్లస్టర్, అనుబంధ సముద్ర కార్యకలాపాలు.. ఇలా నాలుగు ముఖ్య ప్రతిపాదిత అంశాలు మారిటైమ్ పాలసీలో పొందుపరుస్తున్నట్టు అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ప్రతి అంశం కింద ఫోకస్ ప్రాంతాలు గుర్తించామని చెప్పారు.
ఆర్‌ఓఆర్‌ఓ, ఆర్‌ఓపాక్స్ సేవలతో సహా అంతర్గత జలమార్గాల కోసం హైబ్రిడ్ మోడల్‌ను అమలు చేయడం.సముద్ర రంగంలో పర్యాటకం, గ్రీన్ ఎనర్జీ కార్యక్రమాలను ఏకీకృతం చేయడం.ఏపీలో మారిటైన్ యూనివర్సిటీ స్థాపించడానికి అందుకు అవసరమైన నైపుణ్యాభివృద్ధి, పరిశోధన తదితర అంశాలలో తోడ్పాటు కోసం ఇండియన్ మారిటైమ్ యూనివర్సిటీ సీన్సు భాగస్వాములుగా చేసుకోవడం. ఈరంగంలో సంస్కరణలద్వారా ఆర్బిట్రేషన్, డిస్ప్యూట్ రిజల్యూషన్ మెకానిజం కొరకు ఉత్తమ పద్ధతులను ప్రవేశపెట్టడం. >>2



బుధవారం త్రాగునీటి సమస్యపై సమీక్షా సమావేశాన్ని నిర్వహిస్తున్న మంత్రి నారాయణ

## విజయవాడ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు

### అమృత్ పథకంలోని పెండింగ్ పనుల పూర్తికి ప్రాధాన్యం

### ఐలా పరిధిలోని ఇళ్లకు వెంటనే తాగునీటి సౌకర్యం: మంత్రి నారాయణ

**విజయవాడకార్పొరేషన్,నవంబరు 27,ప్రభాత వార్త:** గత ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే విజయవాడలో కొన్ని చోట్ల త్రాగునీటి సమస్య ఉందని, మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ పేర్కొన్నారు. నగరపాలక సంస్థ అధికారులు,ప్రజా ప్రతినిధులతో మంత్రి నారాయణ సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. మున్సిపల్‌కార్పొరేషన్ పరిధిలో పెండింగ్‌లో ఉన్న పనులు,చేపట్టాల్సిన అభివృద్ధి పనులతో పాటు ఇతర అంశాలపై ఆయన చర్చించారు. విజయవాడ ఈస్ట్ ఎంఎల్ఎ గద్దె రామ్మోహన్, సెంట్రల్ ఎంఎల్ఎ బోండా ఉమామహేశ్వరరావు, మున్సిపల్ కమీషనర్ ధ్యానచంద్ర,కార్పొరేషన్ అధికారులు ఈ సమీక్షా సమావేశానికి హాజరయ్యారు. నగరంలోని కొన్ని ప్రాంతాల్లో త్రాగునీరు సరిగా అందడం లేదని శాసనసభ్యులు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఈ సమస్య పరిష్కారానికి కొన్ని చోట్ల మంచినీటి ట్యాంకులు నిర్మించాలని అధికారులు తెలిపారు. వెంటనే ఆయాట్యాంకుల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని,అవసరమైన నిధులను విఎంసి జనరల్ ఫండ్స్ నుండి కేటాయించాలని ఆయన ఆదేశించారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో అమృత్ పథకం నిధులు విడుదల కాలేదని ఆ నిధులు కనుక వచ్చి ఉంటే విజయవాడ నగరంలో త్రాగునీటికి కొరత ఉండేది కాదన్నారు. కార్పొరేషన్ పరిధిలో చేపట్టిన ఇంజనీరింగ్ పనులపై ఆయన సుదీర్ఘంగా చర్చించారు.అమృత్ పథకంలో చేపట్టిన పనులు ప్రస్తుతం ఏ దశలో ఉన్నాయని,వాటిని పూర్తి చేయడానికి ఎంతమేరకు నిధులవసర మవుతాయని అధికారులనడిగి ఆయన తెలుసుకున్నారు. ఇంటింటికీ నీటి కుళాయి కనెక్షన్ల వివరాలు పూర్తి స్థాయిలో ప్రతి ఇంటికీ రక్షిత నీటి సరఫరాకు అవసరమ్యే నిధుల వివరాల గురించి సమాచారం అడిగి తెలుసుకున్నారు. ఆటోనగర్ ఇండస్ట్రియల్ ఏరియాపరిధిలో గురునానక్‌నగర్‌లోఉన్న సుమారు 400ఇళ్ళకు త్రాగునీటి సరఫరా ఇవ్వడం లేదనే విషయాన్ని గద్దెరామ్మోహన్ ఆయన దృష్టికి తీసుకువచ్చారు. అయితే ఐలాతో ఉన్న సాంకేతిక పరమైన కారణాలతో కార్పొరేషన్ నుండి మంచినీటి పైప్‌లైన్ ఇవ్వలేదనే విషయాన్ని కమీషనర్ ధ్యానచంద్ర మంత్రిదృష్టికి తీసుకువచ్చారు. ఆయాఇళ్లకు వెంటనే మిచినీటిని అందించేందుకు అవసరమైన పైప్‌లైన్‌లు నిర్మించాలని మంత్రి అధికారులను ఆదేశించారు.సాంకేతికపరమైన అవరోధాలను తొలగించేందుకవసరమైన చర్యలను చేపట్టాలన్నారు.

## అనంతపురంలో ఎంబిబిఎస్ విద్యార్థి ఆత్మహత్య



రోహిత్ (ఫైల్)

**ఉరవకొండ, నవంబరు 27 ప్రభాతవార్త:** అనంతపురం జిల్లా ఉరవకొండ పట్టణానికి చెందిన ఎంబిబిఎస్ ఫైనల్ ఇయర్ చదువుతున్న వైద్య విద్యార్థి గిద్దలూరు వీర రోహిత్ (23) బుధవారం ఆత్మహత్య చేసుకున్నాడు. జిల్లా కేంద్రం అనంతపురంలోని తాను చదువుకొంటున్న మెడికల్ కళాశాల హాస్టల్ గదిలో ఫ్యాన్‌కు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకోగా సాయంత్రం తోటి విద్యార్థులు గుర్తించారు. వెంటనే హాస్టల్ అధికారులకు సమాచారం అందించగా వారు ఆత్మహత్య చేసు కున్న గదికి చేరుకొని వీర రోహిత్‌ను కిందకు దించి ఆసుపత్రికి తరలించగా అతను అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. పరీక్షల ఒత్తిడిను తట్టుకోలేకపోతున్నానని అందుకే ఆత్మహత్య చేసుకొంటున్నానని తన చావుకు ఎవరూ కారణం కాదని ఆత్మహత్య చేసుకోవడానికి ముందు చిన్నపాటి నోట్ రాసినట్లు కుటుంబ సభ్యుల ద్వారా తెలిసింది. వీర రోహిత్ కుటుంబం పట్టణంలోని షిరిడిసాయినగర్‌లో నివాసముంటుండగా తల్లిదండ్రులు ఇద్దరూ ప్రభుత్వ ఉపాధ్యాయులు. తండ్రి శివప్రసాద్ >>2

## ఉరి వేసుకొని కానిస్టేబుల్ ఆత్మహత్య

**విజయవాడ క్రైం,నవంబరు 27,ప్రభాతవార్త:** విజయవాడలో ఓ దారుణం చోటు చేసుకుంది. యనమలకుదురులో చిరంజీవి అనే కానిస్టేబుల్ ఆత్మహత్య చేసుకున్నాడని పెనమలూరు సిఐ వెంకటరమణ పేర్కొన్నారు. అతను ప్రస్తుతం ఇంటలిజెన్స్ డిపార్ట్‌మెంట్‌లో డ్రైవరుగా పనిచేస్తున్నాడని, అతని స్వస్థలం నెల్లూరు జిల్లా వెంకటగిరి అని తెలిపారు. మంగళవారం రాత్రి తన భార్యకు బంధువులకు తాను ఆర్థిక ఇబ్బందులతో సతమతమవు తున్నానని, >>2




## టెండర్లు ఒకరికి.. సరఫరా మరొకరు!

### టిటిడికి నెయ్యి సరఫరాలో గోల్‌మాల్

### కల్తీ నెయ్యితో దేవునికే శఠగోపం!

### మూలాలు కదిలిస్తున్న సిబిఐ సిట్

### నోటీసుల జారీ దిశగా కార్యాచరణ

**తిరుమల,నవంబర్ 27ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలతిరుపతిదేవస్థానానికి లడ్డూ ప్రసాదాల తయారీకి అవసరమైన స్వచ్ఛమైన నాణ్యత ఉన్న ఆవునెయ్యిసరఫరా చేయడానికి గత మూడేళ్ల క్రిందట టెండర్లు దక్కించుకున్న డైరీలు చేసిన నిర్వాకం సిబిఐ సిట్ అధికారుల బృందాన్ని ఆశ్చర్యచకితుల్ని చేస్తోంది. కల్తీనెయ్యి సరఫరా చేసిన కేసులో లోతుగా దర్యాప్తు చేస్తున్న సిబిఐ సిట్ అధికారులకు అసలు ఊహకు అందని రీతిలో జరిగిన గోల్‌మాల్ వ్యవహారంలో ఎవరి హస్తం ఉంది, దీనివెనుక ఉన్న గత టిటిడి అధికారులు,ధర్మకర్తలమండలి పెద్దలు ఎవరనేది ఇప్పుడు కీలకంగా వెలుగుచూడనుంది.
అసలు టిటిడికి నెయ్యిసరఫరాకు టెండర్లు దక్కించుకున్న కాంట్రాక్టర్లు ఎవరు, సంబంధిత వారికి అర్హతలున్నాయా, ఒప్పందం మేరకు ఏ డైరీ నుండి నెయ్యిట్యాంకర్లు పంపారు, ఎక్కడ నుండి వచ్చాయి అనే కోణంలో సిట్ అధికారులు మూలాలు వెలికితీస్తున్నారు. ఈ కోణంలో చేపడుతున్న దర్యాప్తులో భాగంగా గత టిటిడి అధికారులు, ధర్మకర్తలమండలి పెద్దలను కూడా విచారణ చేసే అవకాశం కనిపిస్తోంది. విచారణకు పిలవడానికి ముందే అవసరమైన అన్ని ఆధారాలను సిబిఐ సేకరించింది. ఇప్పటికే అటు వైష్ణవి, ఏఆర్ డైరీల నుండి స్వాధీనం చేసుకున్న ఫైళ్లు, రోజువారీగా నెయ్యిట్యాంకర్లు సరఫరా చేసిన వాహనాలు, డ్రైవర్లు, వైష్ణవి డైరీనుండి పంపిన ట్యాంకర్లు, వాటి నంబర్లు, డ్రైవర్లు సమాచారం రాబట్టారు. వీరిని రెండురోజుల్లో తిరుపతి అలిపిరిలోని భూదేవికాంప్లెక్స్‌లో ఉన్న సిట్ కార్యాలయానికి >>2

## విజయపాల్‌కు రిమాండు

**ఒంగోలు, ప్రభాతవార్త :** విజయపాల్‌కు ఊహించని ఎదురుదెబ్బ తగిలింది. విజయపాల్‌కు రిమాండ్ విధించిన గుంటూరు కోర్టు బుధవారం ఈ మేరకు కీలక ఆదేశాలు ఇచ్చింది. 14 రోజులు రిమాండ్ విధిస్తూ మెజిస్ట్రేట్ తీర్పు ఇచ్చారు. 11 పేజీల రిమాండ్ రిపోర్టును కోర్టుకు అందించారు. పోలీసులు. వాస్తవాలు రాబట్టేందుకు కస్టోడియల్ ఇంటరాగేషన్ అవసరమని పేర్కొన్నారు. పోలీసులు. ఇంకా రిపోర్టును పరిశీలించి విజయపాల్‌కు రిమాండ్ విధిస్తున్నట్లు ఆదేశాలు జారీ చేసిన కోర్టు. ఆ మేరకు కీలక ఆదేశాలు ఇచ్చింది. ఇంతకు ముందు సిఐడి మాజీ ఎఎస్పీ విజయపాల్‌ను భారీ భద్రత మధ్య గుంటూరుకు తరలించారు పోలీసులు. ఒంగోలు తాలూకా పోలీసు స్టేషన్ నుంచి ఎస్పీ కార్యాలయానికి విజయపాల్‌ను తీసుకెళ్లిన పోలీసులు కోర్టులో హాజరు పరిచారు. ప్రస్తుత ఉపసభాపతి రఘురామకృష్ణమరాజును అక్రమంగా అరెస్టు చేసి థర్డ్ డిగ్రీ ప్రయో >>2



ఉపరాష్ట్రపతి ధన్కడ్‌కు జ్ఞాపికను అందిస్తున్న ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ దృశ్యం

## ఉప రాష్ట్రపతితో డిప్యూటీ సీఎం పవన్ భేటీ

**విజయవాడ,నవంబరు27,ప్రభాతవార్తప్రతినిధి:** భారత ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్కడ్‌ను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మర్యాదపూర్వకంగా కలిసారు.ఆయనను ఉచితరీతిన సత్కరించారు.ఆయనకు వీణ బొమ్మను జ్ఞాపికగా అందించారు.గత రెండు రోజులుగా పవన్ కళ్యాణ్ ఢిల్లీలో పర్యటిస్తున్నారు.రాష్ట్ర సమస్యలపై ప్రధాని నరేంద్రమోదీ,ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో సహా పలువురు మంత్రులను కలిసారు.రాష్ట్రానికి నిధులు మంజూరు తదితరంశాలపై వారితో చర్చించారు. ఈ క్రమంలో ఆయన భారత ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్కడ్‌ను కలుసుకున్నారు.ఇద్దరి నడుమ పలు అంశాలపై కీలకంగా మాట మంతి జరిగింది.ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్‌ను భారత ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్కడ్ విందుకు ఆహ్వానించారు.

## ధాన్యం కొనుగోలు చేసిన 24గంటల్లో
## రైతుల ఖాతాలకు డబ్బు జమ: మంత్రి నాదెండ్ల

**విజయవాడ,నవంబరు 27,ప్రభాతవార్తప్రతినిధి:** ధాన్యం కొనుగోలు చేసిన అవ్వగానే 24 గంటల్లోపు రైతు ఖాతాల్లో జమ అయ్యే విధంగా ఏర్పాటు చేసి కొన్ని సంస్కరణలను తీసుకొచ్చామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆహార, పౌరసరఫరాలశాఖ, వినియోగదారులవ్యవహారాల శాఖమంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. కృష్ణా జిల్లా కంకిపాడు మండలంలో పునాదిపాడు, కోలవెన్ను రైతు సేవా కేంద్రాలను మంత్రి అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ధాన్యం కొనుగోలు విషయంలో గత సంవత్సరంతో పోల్చుకుంటే కనీవినీ ఎరుగని రీతిలో ఈ సంవత్సరంలో నాలుగు లక్షల 50 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం పూర్తయిందని వెల్లడించారు. వర్షాలు, తుపాను వచ్చే పరిస్థితి కనపడటం వల్ల రైతులు ఆవేదన చెందుతున్న సందర్భంలో మిల్లుల వద్దకు పాడవకుండా తరలించే ప్రయత్నంలో గోతాలు కానివ్వండి, లారీ ట్రాన్స్ పోర్ట్ కానివ్వండి... ఈ సమస్యలు అధిగమించడానికి అధికారులకు కొన్ని సూచనలు ఇచ్చినట్లు తెలిపారు. కచ్చితంగా రైతుకు ప్రాధాన్యమిచ్చి వారి కోరిన విధంగా వారికి అందుబాటులో దగ్గరలో ఉన్న మిల్లులకు తీసుకువెళ్లే వెసులుబాటు కల్పించామని నాదెండ్ల చెప్పారు. కృష్ణాజిల్లా, ఎన్టీఆర్ జిల్లా ఎక్కడైతే ధాన్యం కొనుగోలు చేస్తున్నామో వారికి ఎక్కడా ఇబ్బంది కలగకుండా 24 నుంచి 48 గంటల్లోపే కల్లాల దగ్గర ఉన్న ధాన్యం మిల్లుల వద్దకు తీసుకెళ్లే ఏర్పాట్లు చేయడానికి యంత్రాంగం సిద్ధంగా ఉందని వివరించారు. ఇంకా చేయాల్సింది చాలా ఉంది. మన రాష్ట్రంలో అనేకమంది కౌలు రైతులు కాబట్టి వారికి నష్టం కలగకుండా చూసే బాధ్యత మాపై ఉందన్నారు.

## విజయపాల్‌కు రిమాండు

>> గించిన కేసులో రిటైర్డ్ ఏఎస్పీ విజయపాల్‌ను మంగళవారం రాత్రి ఒంగోలు ఎస్పీ ఎఆర్ దామోదర్ అరెస్టు చేసిన విషయం తెలిసిందే ఒంగోలు జీజీహెచ్‌లో విజయపాల్‌కు వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం గుంటూరు కోర్టులో హాజరు పరిచేందుకు పోలీసులు గుంటూరుకు తరలించారు. రఘురామ కృష్ణరాజు కేసులో మంగళవారం విజయపాల్ ఒంగోలు ఎస్పీ కార్యాలయంలో విచారణకు హాజరయ్యారు. విచారణ అనంతరం రాత్రి 9గంటలకు అరెస్టు చేసినట్లు ఎస్పీ ఎఆర్ దామోదర్ ప్రకటించారు. మంగళవారం రాత్రి నుంచి బుధవారం మధ్యాహ్నం దాక ఒంగోలు తాలూకా పోలీసు స్టేషన్‌లో విజయపాల్ ఉన్నారు.

# నిధులు పెంచండి

>> సదుపాయాలు, పర్యాటకులకు అవసరం అయ్యే సమాచారం లభిస్తుంది. దీంతో పాటు రాష్ట్ర పర్యాటక మార్కెటింగ్ చేసుకోవడానికి కేంద్రం తగిన విధంగా సహకారం అందించాలి. కేంద్రం చేసే గ్లోబల్ పర్యటక మార్కెటింగ్ లోనూ తప్పనిసరిగా చూడాల్సిన ప్రదేశాల్లో ఆంధ్రప్రదేశ్‌ను ప్రమోట్ చేయాలి. రాష్ట్ర పర్యాటక ప్రాజెక్టులకు చోటు కల్పించాలి.రాష్ట్రంలో పర్యటకులను ఆకర్షించేలా, ఈ రంగాన్ని అభివృద్ధి చేసేలా విద్యార్థులకు నైపుణ్యాలను అందించే జాతీయ పర్యటక యూనివర్సిటీని ఆంధ్రప్రదేశ్‌లో నెలకొల్పాలని అభ్యర్థించారు.పంచాయతీరాజ్ శాఖను బలోపేతం చేసేందుకు అవసరమైన భవనాల నిర్మాణం, సిబ్బందికి శిక్షణ, సౌకర్యాల కల్పనకు ఉద్దేశించిన రాష్ట్రీయ గ్రామ స్వరాజ్ యోజన పథకం కింద 202425 ఆర్థిక సంవత్సరానికి ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ శాఖ రూ.215.8 కోట్లకు కేంద్రానికి ప్రతిపాదనలు పంపింది.

అయితే ఈ పథకం కింద 2021 సంవత్సరం తర్వాత రాష్ట్రానికి నిధుల విడుదల పూర్తిగా ఆగిపోయింది. అయితే ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకానికి సంబంధించి 40 శాతం మ్యాచింగ్ గ్రాంటు ఇవ్వడానికి, బ్యాక్ లాగ్ నిధులకు సంబంధించిన మ్యాచింగ్ గ్రాంటు రూ.42.26 కోట్లు ఇవ్వడానికి సిద్ధంగా ఉంది. ప్రతిపాదించిన నిధుల్లో మొదటి విడతగా రూ.107.90 కోట్లను వెంటనే విడుదల చేయండి. 3 లక్ష మంది ఉద్యోగులకు శిక్షణ, రెండు డివిజర్ల భవనాల నిర్మాణం, 200 గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణం, 500 మారుమూల గ్రామ పంచాయతీలకు కంప్యూటర్ల ఏర్పాటు అవసరం ఉంది. వాటికి ఈ నిధులు ఎంతో ఉపయోగపడతాయి.

రాష్ట్ర విభజన తర్వాత ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డవలప్మెంట్ అండ్ పంచాయతీరాజ్ (ఏపీఎస్ఐఆర్డీపీఆర్)కి శాశ్వత భవనం లేదు. దీని నిర్మాణ నిమిత్తం రూ.20 కోట్లు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ప్రధాని నరేంద్రమోదీని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సముచిత రీతిని సత్కరించి.జ్ఞాపికను అందజేసారు. పవన్ కళ్యాణ్‌తో పాటు జనసేన ఎంపీలు వల్లభనేని బాలశౌరి,ఉదయ్‌శ్రీనివాస్‌లు ప్రధానిని కలుసుకున్నారు. అనంతరం సముచిత రీతిన సత్కరించారు. బీజెపి ఎంపి దగ్గుబాటి పురందేశ్వరి, టీడీపి పార్లమెంటరీ పక్షనాయకుడు లావు శ్రీకృష్ణదేవరాయలు పవన్ కళ్యాణ్‌ను ప్రత్యేకంగా కలుసుకున్నారు.

# త్వరలో రెవెన్యూ సదస్సులు

>> ఐదేళ్లలో పార్టీ క్యాడర్ బీమా, ఆరోగ్యం, విద్య కోసం రూ.140 కోట్ల మేర సాయం అందించామని వెల్లడించారు.సంక్రాంతి నాటికి రోడ్లపై గుంతలు లేకుండా చూస్తామన్నారు. రాష్ట్రంలో రోడ్ల మరమ్మతులకు రూ.1,400 కోట్లు మంజూరు చేశామని సీఎం చంద్రబాబు వెల్లడించారు. సంక్రాంతి నాటికి రోడ్లపై గుంతలు లేకుండా చూస్తామని చెప్పారు.

యువతకు ఉద్యోగ కల్పనే లక్ష్యంగా ముందుకెళుతున్నామని వివరించారు.

మనం చేసే రాజకీయం కేవలం ప్రజల కోసమేనని స్పష్టం చేశారు. అధికారాన్ని అడ్డం పెట్టుకుని తప్పులు చేసేవారికి చట్టపరంగా శిక్ష పడేలా చేస్తామని అన్నారు. గత ఐదేళ్ల విచ్చలవిడిగా ఎక్కడికక్కడ భూ సమస్యలు సృష్టించారని చంద్రబాబు ఆరోపించారు. త్వరలోనే రెవెన్యూ సదస్సులు నిర్వహించి పరిష్కరిస్తామని చెప్పారు. గత నెల 26న పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టామన్నారు.పార్టీ కోసం అంచెలు దాటడం సంతోషంగా ఉందన్నారు.ఇదొక చరిత్ర అన్నారు.పార్టీ ఎంపీలు, ఎంపీలు,ఎంఎల్సీలు, పార్లమెంట్ నియోజక వర్గాల అధ్యక్షులు, గ్రామ స్థాయి కార్యకర్తలతో తాను నేరుగా మాట్లాడుతుంటానన్నారు. అన్ని విధాలుగా దెబ్బతిన్న రాష్ట్రాన్ని గాడిన పెడుతున్నామన్నారు. పార్టీ కోసం కష్టపడ్డ కార్యకర్తలకు నామినేటెడ్ పదవులు ఇవ్వనున్నామన్నారు.సరైన వ్యక్తిని సరైన చోట ఉంచుతామన్న మాటకు కట్టుబడి.పార్టీ కోసం క్రమంలో వారిని పదవుల్లో నియమిస్తున్నామన్నారు. గత ఆరాచక పాలనలో మన కార్యకర్తలు ప్రాణాలు,ఆస్తులు పోగొట్టుకున్నారు.

బెదిరింపులు భయపడకుండా పోరాటం చేయడం వల్లే 57 శాతం ఓట్లతో 93శాతం స్ట్రైక్‌రేట్‌తో కూటమి విజయం సాధించిందన్నారు.మనం 11 స్థానాలు స్వల్ప ఓట్ల తేడాతో ఓడిపోయామన్నారు.కొత్తగా పొలిటికల్ గవర్నెన్స్ విధానం అమలులోకి తీసుకురావాలనుకున్నారు. ఐదేళ్లలో పార్టీ కేడర్ కు రూ.140 కోట్లు బీమా, ఆరోగ్యం, విద్య కోసం సాయం అందించాం. టీడీపీ బలోపేతానికి అన్ని అర్హతలైనవ్వలో పార్టీ నాయకత్వాన్ని నియమిస్తాం. రోడ్ల మరమ్మతులకు రూ.14 వందల కోట్లు మంజూరు చేశాం. సంక్రాంతి నాటికి ఎపిలో ఎక్కడా రోడ్లపై గుంతల్లేకుండా చేస్తాం.

యువతకు ఉద్యోగ కల్పనే ప్రధాన లక్ష్యంగా ముందుకెళ్తున్నాం. మనం చేసే రాజకీయం కేవలం ప్రజల కోసమే. ప్రజలను చైతన్యవంతం చేస్తూ మనం చేస్తున్న మంచి కార్యక్రమాలను వివరించాలి. ఇది సంక్షేమానికి పెద్ద పీట వేసే ప్రభుత్వం. అభివృద్ధికి నాంది పలుకుతున్నాం. సుపరిపాలనకు ప్రాధాన్యత ఇస్తున్నాం. అధికారాన్ని అడ్డంపెట్టుకుని తప్పులు చేసిన వారిని చట్టపరంగా శిక్షపడేలా చేస్తాం. గత ఐదేళ్ల విచ్చలవిడితనంతో ఎక్కడికక్కడ భూ సమస్యలు సృష్టించారు. త్వరలోనే రెవెన్యూ సదస్సులు నిర్వహించి పరిష్కరిస్తాం అని సీఎం చంద్రబాబు హామీ ఇచ్చారు.



మాజీ స్పీకర్ జివి మవలంకర్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా

## లోక్‌సభ స్పీకర్‌ను మర్యాద పూర్వకంగా కలుసుకున్న
## శాసనసభ స్పీకర్ అయ్యన్న పాత్రుడు

**విజయవాడ,నవంబరు 27,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్ర ప్రదేశ్ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు, డిప్యూటీ స్పీకర్ కనుమూరు రఘురామ కృష్ణ రాజు బుధవారం ఢిల్లీ పార్లమెంట్ హౌస్‌లో లోక్‌సభ గౌరవనీయ స్పీకర్ ఓం బిర్లాను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా, అయ్యన్న పాత్రుడు రఘురామ కృష్ణ రాజులు త్వరలో జరుగనున్న 16వ ఆంధ్ర ప్రదేశ్ శాసనసభ నూతన సభ్యుల అవగాహన కోసం శిక్షణ శిబిరం నిర్వహిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమాన్ని ప్రారంభించేందుకు ఓం బిర్లా గారిని ఆహ్వానించారు.

చట్టసభలు.శాసన నిర్ణయాలు,ప్రవర్తనావళి తదితరంశాలపై ఈ శిక్షణా తరగతుల్లో వివరించాలని అభిప్రాయపడుతున్నట్లు ఆయన తెలిపారు. ఓం బిర్లా ఆ ఆహ్వానాన్ని గౌరవంగా స్వీకరించి, ప్రతిపాదిత అవగాహన కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడానికి లోక్‌సభ కార్యదర్శుల కార్యాలయం ద్వారా అవసరమైన అన్ని సహాయాలు అందించనున్నట్లు హామీ ఇచ్చారు.

## పార్లమెంటును కుదిపేసిన అదానీ వ్యవహారం

**న్యూఢిల్లీ, నవంబరు 27:** పార్లమెంటు శీతాకాల సమావేశాలు ప్రారంభంనుంచి కూడా ఆదాని వ్యవహారంపై ఉభయసభలో గందరగోళం నెలకొంది. అమెరికా కోర్టులో అభియోగాలు నమోదయిన క్రమంలో ఈ వ్యవహారంపై చర్చ జరపాలని కాంగ్రెస్ పార్టీ వాయిదా తీర్మానం ఇచ్చింది. విపక్షాలుఈ అంశాన్ని లేవనెత్తడంతో ఉభయసభల కార్యకలాపాలకు అంతరాయం కలిగింద.ఇ దాంతో లోక్‌సభ అలా ప్రారంభం అయి ఇలా మధ్యాహ్నం 12 గంటలవరకూ వాయిదాపడింద.ఇ రాజ్యసభను కూడా ఛైర్మన్ జగదీప్‌ధన్‌ఖడ్ 11.30 గంటలవరకూ వాయిదా వేసారు. తర్వాత ఉభయసభలు ప్రారంభమై నప్పటికీ పరిస్థితిలో ఎలాంటి మార్పురాకపోవ డంతో రేపటికి వాయిదాపడ్డాయి. సోషల్ మీడియాలో అసభ్యకర సందేశాల కట్టడికోసం ఉన్న చట్టాలనుద్దేశించి కేంద్ర సమాచార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ మాట్లాడారు.

## విద్యార్థి ఆత్మహత్య

>> పట్టణంలోని ఎస్ఎల్ఎన్ కాలనీలోని పాఠశాలలో, తల్లి శారధ ఆమిద్యాలలోని పాఠశాలలో ఉపాధ్యాయులుగా పనిచేస్తున్నారు. వారికి ఇద్దరు సంతానంకాగా వీర రోహిత్ పెద్ద వాడని కుమార్తె లోకేశ్వరి ప్రస్తుతం నీట్ లాంగ్ టెర్మ్ కోచింగ్ తీసుకొంటోంది. కొడుకు మరణవార్త తెలియడంతో తల్లిదండ్రులు గుండెలవిసేలా బోరున విలపిస్తూ జిల్లా కేంద్రానికి హుటాహుటిన బయలుదేరారు. గురువారం మృతదేహానికి పోస్టుమార్టం అనంతరం ఉరవకొండకు తీసుకొచ్చి అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు సమాచారం.

## ఆత్మహత్య

>> తనకు ఎవరెవరు ఎంతెంత డబ్బులు ఇవ్వాలో వారి పేర్లతో పాటు తాను ఎవరికి డబ్బులు,ఎంతెంత ఇవ్వాలో అనే విషయాలను కూడ వాయస్ రికార్డ్ంగును పెట్టినట్లు తెలిపారు. ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతూ తాను ఆత్మ హత్యకు పాల్పడుతున్నట్లు వాయిస్ రికార్డ్ంగ్‌లో చెప్పినట్లు పోలీసుల విచారణలో తేటతెల్లమైంది. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకొని మృత దేహాన్ని ప్రభుత్వాసుపత్రికి పంపామని ఆయన తెలిపారు.

## వారం - వర్జ్యం

తేది : 28-11-2024, గురువారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
కార్తీకమాసం, దక్షిణాయనం,
శరదృతువు, కృష్ణపక్షం,
ద్వాదశి ఉ.6.24
చిత్త ఉ.7.35
వర్జ్యం : మ.1.49-3.36
దు.ఉ.10.11-10.56,
2) మ.2.40-3.25
రాహుకాలం - మ.1.30-3.00

## వార్తాఫలం

**మేషం :** శుభప్రసంగాలతో కాలం గడుపుతారు. విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు.

**వృషభం:** కోపతాపాలకు దూరంగా ఉండండి. ఆర్థిక విషయాలలో ఒడి దుడుకులు ఎదురైనా అధిగమిస్తారు.

**మిథునం:**భూవివాదాలు తీరి లబ్ధి పొందుతారు. ఆరోగ్య, వాహనాల విషయంలో మెలకువ అవసరం.

**కర్కాటకం :** చేపట్టిన పనులు సకాలంలో పూర్తి చేయగలుగుతారు. నూతన మిత్రులతో పరిచయాలు.

**సింహం:** వృత్తి, వ్యాపారాలలో అనుకూలత ఆశించిన స్థాయిలో ఉంటుంది. క్రయ విక్రయాలలో తొందరపాటు వద్దు.

**కన్య :** కుటుంబంలో ప్రశాంతత లోపించకుండా జాగ్రత్త వహించడం చెప్పదగిన సూచన. ఆరోగ్యంపట్ల జాగ్రత్త అవసరం.

**తుల :** సహోద్యోగులతో మెలకువగా ఉండండి. ఎవరో చేసిన పనికి మీపై నిందలు పడే సూచనలు ఉన్నాయి.

**వృశ్చికం:** మొహమాటానికి పోయి మధ్యవర్తిత్వం చేయవలసి రావచ్చు. ఇది ఎంతమాత్రం లాభించే అంశం కాదు.

**ధనుస్సు:** గృహ నిర్మాణము, భూసంబంధిత వ్యవహారాలు సానుకూలంగా ఉంటాయి. ధనలాభం.

**మకరం:** నలుగురిని కలుపుకొని సమిష్టి కృషిని సాగించి లబ్ధి పొందుతారు. ఆరంభ శూరత్వ కలిగి ఉంటారు.

**కుంభం:** వ్యాపారస్తులు కొత్త పెట్టుబడులు విషయంలో తగు జాగ్రత్తలు వహించవలసి ఉంటుంది.

**మీనం :** క్రిందపడినా మీదే పై చేయిగా సాగాలని మొండిపంతం పడతారు. పుకార్లను విని నిజమని భ్రమిస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# ఫెంగాల్ తుఫాను

>> వర్షాలు అంటూ ఐఎండీ జారీ చేసిన హెచ్చరిక నేపథ్యంలో తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ అలర్ట్ అయ్యారు. ముందుజాగ్రత్త చర్యలపై సమీక్షించేందుకు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ అధ్యక్షతన సచివాలయంలో ఉన్నతస్థాయి సమావేశం జరిగింది. తంజావూరు జిల్లాకు రెండు ఎన్డీఆర్ఎఫ్ బృందాలను రప్పించారు. తిరువారూర్, మయిలాడుతురై, నాగపట్నం, కడలూరు జిల్లాల్లో రెండు బృందాలు పంపబడ్డాయి. మైలాడుతురై, తిరువారూర్, నాగపట్నం, చెన్నై, తిరువళ్లూరు, కాంచీపురం, చెంగెల్‌పేట్, కడలూరు సహా పలు ప్రాంతాల్లో పాఠశాలలు, కళాశాలలకు అధికారులు సెలవు ప్రకటించారు. తుపాను ప్రభావంతో గురువారం కాకినాడ, కోనసీమ, కృష్ణా, నెల్లూరు, సత్యసాయి, వైఎస్ఆర్ కడప, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో కొన్ని చోట్ల భారీ నుంచి అతిభారీ వర్షాలు కురుస్తాయని ఎపి విపత్తుల నిర్వహణ సంస్థ అంచనావేసింది. శ్రీకాకుళం, గుంటూరు, ఏలూరు, ఉభయగోదారి జిల్లాలు, అనకాపల్లి, మన్యం, బాపట్ల, ప్రకాశం జిల్లాల్లోనూ తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురవనున్నాయి. తుఫాను ప్రభావంతో సముద్రం అలజడిగామారుతుందని..మత్స్యకారులు వేటకువెళ్లొద్దని తుపాను హెచ్చరికల కేంద్రం హెచ్చరించింది.

# మారిటైమ్ హబ్‌గా రాష్ట్రం

>> వీటిని సాధించడానికి ఎపి మార్కెటైమ్ బోర్డును బలోపేతం వంటివి చేయాలని ముఖ్యమంత్రి చెప్పారు. క్రూయిజ్ టెర్మినల్స్, ఫ్లోటెల్స్ వంటి వాటితో మార్కెటైమ్ టూరిజం అభివృద్ధి చేయాలన్నారు. అలాగే, క్లీన్ ఎనర్జీ వినియోగించి స్వయం సమృద్ధి సాధించేలా పోర్టులను తీర్చి దిద్దింది.రాష్ట్రం ప్రస్తుతం నాన్ మేజర్ పోర్టుల కేటగిరీలో ఎక్సిమ్ కార్గో హ్యాండిల్‌లో 16 వృద్ధితో దేశంలో రెండవ ర్యాంకు సాధించిందని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఈ ఆర్థిక సంవత్సరంలో రూ. 15.89 లక్షల కోట్ల జీఎస్డీపీ సాధిస్తామని అంచనా వేశామన్నారు. సముద్ర ఆహార ఉత్పత్తుల ఎగుమతుల్లో గత ఆర్థిక సంవత్సరానికి గాను 32 వృద్ధితో దేశంలోనే మొదటి స్థానంలో ఉన్నామన్నారు. 202324 సంవత్సరం జాతీయ జిడిపిలో రాష్ట్రవాటా 4.84శాతంగా ఉందన్నారు.రాష్ట్రంలో ప్రస్తుతం మేజర్ పోర్టు విశాఖపట్నంతో సహా, నాన్ మేజర్ పోర్టులు 5, నిర్మాణంలో ఉన్న గ్రీన్ ఫీల్డ్ పోర్టులు 4, నోటిపై చేసిన పోర్టులు 7 వరకు ఉన్నాయి. ఫిషింగ్ హార్బర్లు ఫేజ్ 1 కింద రాష్ట్రంలో జువ్వలదిన్నె, ఉప్పాడ, నిజాంపట్నం, మచిలీపట్నంలో నిర్మాణ దశలో ఉండగా, ఫేజ్2 కింద బుడగట్లపాలెం (శ్రీకాకుళం), పూడిమడక (అనకాపల్లి), కొత్తపట్నం (ప్రకాశం), ఒడరేవు (బాపట్ల), బియ్యపుతిప్ప (పశ్చిమగోదావరి), మంచినీళ్లపేట (శ్రీకాకుళం) ఫిషింగ్ హార్బర్లు ప్రతిపాదన దశలో ఉన్నాయి. ఏపీ పోర్టు పాలసీ2015లో పోర్టుల అభివృద్ధి, ఉత్తరమధ్య భారతానికి సరుకు రవాణా, ప్రైవేట్ సెక్టార్‌కు ప్రోత్సాహం, పోటీ వాతావరణం, పారదర్శకతకు పెద్దపీట వేయడం జరిగింది. ఈసారి ఇంతకుమించేలా మార్కెటైమ్‌పాలసీ2024కి తుదిరూపం ఇచ్చే పనిలో అధికారులు ఉన్నారు.

# సరఫరా మరొకరు!

>> పిలవనున్నారు. విచారణలో గత టిటిడి ధర్మకర్తలమండలి సభ్యులు, పెద్దలు ఎవరు సహకరించారనేది ఇప్పుడు వెలుగులోకి రానుంది. ఈ మొత్తం వ్యవహారంలో ఎవరి మెడకు కల్తీపాపం ఉచ్చు బిగియనుందనేది ఇప్పుడు హాట్‌టాఫిక్‌గా మారింది. తిరుమల వేంకటేశ్వరస్వామి లడ్డూప్రసాదం తయారీలో కల్తీనెయ్యి వినియోగించారనే సంచలనంపై సిబిఐ "ప్రత్యేక దర్యాప్తు బృందం(సిట్)లోతుగా విచారణ ప్రారంభించింది. ఈ బృందంలోని 10మంది సభ్యులు నాలుగు బృందాలుగా గత నాలుగురోజులుగా దర్యాప్తు మొదలుపెట్టారు. గత ఐదేళ్ల వైసిపి ప్రభుత్వంలోని పూర్వటిటిడి ధర్మకర్తలమండలి పెద్దలు, టిటిడి ఉన్నతాధికారి, కొనుగోలుకమిటీ ఏమేరకు నిబంధనలు పాటించి నెయ్యిసరఫరాకు టెండర్లు పిలిచారు, టెండర్లలో పాల్గొన్న ఐదుసంస్థలు, కాంట్రాక్టర్ల వివరాలు సేకరించిన సిట్ అధికారులు కల్తీనెయ్యికి సూత్రధారులు,పాత్రధారులు ఎవరని తేల్చేపనిలో మూలాలు కదిలిస్తున్నారు. ఇప్పటికే సిబిఐ సిట్ అధికారులు పలు కోణాల్లో టిటిడి మార్కెటింగ్, కొనుగోలు విభాగం, పోటు విభాగంలో కీలక అధికారులను పిలిపించుకుని కొన్ని వివరాలు సేకరించారు. తిరుమలకు 2019 నుండి 2024 మేనెల వరకు నెయ్యి సరఫరాచేసేందుకు టెండర్లు పిలవడం, పాల్గొన్న సంస్థలు ఏవీ,ఎంతవరకు టెండర్లు దక్కించుకుని ఎంతకాలం సరఫరా చేశారు అనే వివరాలు రాబట్టుకున్నారు. ఈ ఆధారాలతో ముఖ్యంగా 2023 డిసెంబర్‌నెల నుండి2024 మేనెల వరకు తిరుమల తిరుపతి దేవస్థానానికి నెయ్యిసరఫరా చేసిన సంస్థలపై కేసులు నమోదుకు అవకాశం ఉంది.ఇందులో ముఖ్యంగా నెయ్యిసరఫరాకు కీలకంగా అనుమతించడంలో పూర్వ టిటిడి బోర్డు పెద్దలు, ఓ ఉన్నతాధికారికి నోటీసులు ఇవ్వాలని నిర్ణయించారు. గత జులైనెలలోనే మూడుసార్లు కల్తీనెయ్యి సరఫరా జరిగిందని గుర్తించిన టిటిడి ఇఒ ఆ ట్యాంకర్లను తిరుమలలో నెయ్యి తీసుకోకుండా వెనక్కుపంపిన విషయం విదితమే. ఆ ట్యాంకర్లలో నెయ్యి కల్తీ జరిగిందనేది ముందుగానే తేల్చేసిన టిటిడి అధికారులు ఏఆర్ డైరీ నెయ్యిట్యాంకర్లను తిప్పిపంపారు. మరీ జులైలో కల్తీనెయ్యి వ్యవహారం వెలుగుచూస్తే సెప్టెంబరు 20వతేదీ వరకు ఎందుకు పోలీసులకు ఫిర్యాదు చేయలేదనేది ఇప్పుడు సిట్ అధికారులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. దీనివెనుక ఎవరి ప్రమేయం ఉంది.ఎందుకు అంతకాలం మౌనంగా కల్తీనెయ్యినే లడ్డూలకు వినియోగించారనేది ఇప్పుడు సిట్ కీలక దర్యాప్తులో వెలుగుచూడనుంది.


THE GOVERNMENT OF BODOLAND
Results of 27/11/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:22
1st Prize Rs.100000/- 118257
2nd Prize Rs.7000/- 88634
3rd Prize Rs.3500/-
05182 18225 24806 35100 41230
52006 56772 61175 89704 90225
4th Prize Rs.200/-
0541 2014 2429 2855 7440
7495 7755 7874 8000 8591
5th Prize Rs.100/-
0595 0759 1050 1984 2077
2141 4075 5161 5902 9833
6th Prize Rs.50/-
0068 1786 3806 5693 7064 8665
0076 1908 3883 5769 7070 8864
0141 1942 3898 5812 7146 8870
0186 2047 4322 5956 7251 8957
0264 2086 4356 6018 7355 9245
0363 2209 4510 6033 7478 9429
0415 2860 4593 6056 7496 9515
0754 2959 4677 6071 7794 9674
0763 2974 4714 6230 7834 9682
0902 2987 4723 6347 7964 9689
1067 3117 4782 6374 7965 9753
1088 3156 4967 6429 8030 9758
1169 3283 5082 6497 8050 9934
1448 3349 5160 6576 8171 9935
1644 3512 5171 6678 8230 9999
1693 3766 5199 6759 8354
1775 3773 5247 6835 8383

SINGAM SERIES Dr No:22
1st Prize Rs.100000/- 855486
2nd Prize Rs.7000/- 69485
3rd Prize Rs.3500/-
19500 29173 30856 32610 36886
38977 59640 67156 77297 94495
4th Prize Rs.200/-
0702 4314 6680 7245 7387
7463 7709 7817 7836 8404
5th Prize Rs.100/-
2265 2555 3325 4342 4871
5146 5366 6107 7404 8505
6th Prize Rs.50/-
0000 2045 3690 5190 6661 8376
0073 2279 3752 5222 6679 8545
0116 2301 3817 5442 6792 8602
0280 2524 3879 5520 6903 8787
0332 2575 3883 5594 6919 9134
0400 2601 3942 5702 7082 9186
0570 2703 4105 5771 7111 9225
0624 2722 4145 5783 7215 9353
0668 2843 4228 6035 7667 9431
0845 2861 4427 6038 7722 9601
0854 2992 4594 6064 7909 9627
0968 3097 4799 6127 7937 9630
1008 3351 4836 6145 7962 9700
1067 3355 4928 6504 8002 9865
1231 3524 4952 6523 8020 9901
1766 3602 4976 6543 8044
1949 3612 5165 6588 8180

KUIL SERIES Dr No:22
1st Prize Rs.100000/- 069084
2nd Prize Rs.7000/- 69138
3rd Prize Rs.3500/-
01603 06517 07788 22341 35602
72610 76120 77706 91444 93552
4th Prize Rs.200/-
1115 2580 4543 4989 5038
7415 8566 8682 8702 8733
5th Prize Rs.100/-
0155 2243 2536 3393 3566
5876 6042 6735 7493 8340
6th Prize Rs.50/-
0054 1276 2614 4153 6293 8387
0237 1343 2622 4482 6392 8416
0261 1428 2631 4644 6478 8739
0359 1445 2688 4675 6497 8809
0388 1576 3190 4685 6841 8940
0444 1764 3244 4836 6936 9060
0468 1803 3320 4881 6995 9169
0680 2031 3400 4964 7173 9451
0743 2144 3450 5135 7210 9497
0758 2156 3476 5295 7277 9584
0793 2191 3479 5350 7773 9617
0944 2270 3592 5469 7787 9688
0953 2280 3736 5618 7903 9713
1059 2284 3837 5704 8087 9738
1127 2473 3933 6021 8165 9964
1170 2476 4023 6067 8244
1214 2502 4053 6112 8342

ROSA SERIES Dr No:22
1st Prize Rs.100000/- 117725
2nd Prize Rs.7000/- 38889
3rd Prize Rs.3500/-
13076 15065 24352 24987 25488
48222 66697 80666 84564 97413
4th Prize Rs.200/-
0007 0749 0758 1007 1502
2113 2305 2878 3220 6232
5th Prize Rs.100/-
1372 2667 3335 3493 4511
4682 5857 6346 6526 7000
6th Prize Rs.50/-
0092 1810 3553 5012 7459 8881
0195 1842 3563 5681 7475 8886
0235 1898 3680 5709 7483 8936
0250 1957 3739 5721 7524 9055
0652 2052 3809 5752 7560 9168
0697 2136 3867 5795 7673 9181
0791 2159 3927 5915 7806 9279
0805 2262 4042 6153 7854 9284
0946 2327 4080 6474 7901 9301
0950 2400 4118 6536 7912 9389
1047 2440 4195 6561 7964 9448
1063 2840 4615 6725 8142 9497
1335 2895 4632 6795 8161 9606
1475 3074 4760 6860 8507 9633
1671 3161 4793 6863 8652 9852
1706 3205 4806 7034 8731
1739 3250 4925 7357 8852

DEAR SERIES Dr No:22
1st Prize Rs.100000/- 598252
2nd Prize Rs.7000/- 29948
3rd Prize Rs.3500/-
02956 16370 21100 25257 40802
46126 63681 68644 85964 92677
4th Prize Rs.200/-
1029 1265 1402 1787 2198
4137 5054 5317 6296 8565
5th Prize Rs.100/-
0649 0662 1955 3211 4261
4857 4866 5299 5436 7190
6th Prize Rs.50/-
0142 2334 4254 5898 7512 8707
0183 2400 4300 5953 7513 8744
0402 2413 4380 6266 7517 8749
0479 2520 4544 6372 7521 8789
0488 2857 4623 6489 7607 8952
0907 2926 4699 6496 7663 9043
1008 2941 4883 6564 7712 9061
1046 3079 4930 6625 7713 9166
1056 3108 4946 6662 7792 9237
1203 3147 5233 6682 7946 9316
1236 3283 5291 6958 8084 9422
1498 3363 5363 6977 8191 9758
1669 3391 5396 7047 8339 9773
1693 3452 5515 7050 8346 9926
1705 3984 5725 7352 8503 9957
2128 4015 5757 7436 8604
2250 4241 5787 7475 8608

THANGAM SERIES Dr No:22
1st Prize Rs.100000/- 385649
2nd Prize Rs.7000/- 07691
3rd Prize Rs.3500/-
02569 19367 20253 21566 31473
38858 44701 46066 68793 77138
4th Prize Rs.200/-
2012 2294 2481 3038 4567
4578 4863 7377 7455 8788
5th Prize Rs.100/-
0996 1781 2943 3673 3737
4576 4648 5087 7156 7226
6th Prize Rs.50/-
0196 2146 3929 5417 6891 8558
0280 2264 3973 5574 6951 8667
0342 2299 3978 5594 7012 8760
0397 2340 4003 5652 7027 8936
0455 2387 4204 5704 7058 9042
0714 2515 4209 6023 7090 9045
0773 2852 4398 6091 7146 9053
1109 2869 4498 6115 7173 9149
1183 2927 4523 6263 7575 9203
1276 3045 4533 6275 7790 9215
1314 3065 4631 6335 7795 9290
1505 3219 4807 6565 7815 9635
1591 3386 4914 6614 7979 9666
1697 3402 5053 6709 8148 9722
1744 3800 5098 6717 8332 9864
2009 3864 5349 6721 8375
2039 3871 5392 6822 8418

THE GOVERNMENT OF BODOLAND
Results of 27/11/2024
M.R.P. ₹.2/-

ABBLE SERIES Dr No:22
1st Prize Rs.100000/- 928179
2nd Prize Rs.7000/- 70342
3rd Prize Rs.3500/-
14443 20894 39551 58299 71206
73832 80594 82872 95800 98808
4th Prize Rs.200/-
0103 0854 3070 3259 4748
5875 5947 6276 8925 9461
5th Prize Rs.100/-
1722 1838 3504 4471 5756
5845 6205 7057 8511 8706
6th Prize Rs.50/-
0301 1790 3616 5393 6718 8392
0461 1810 3738 5437 6744 8590
0621 1845 3778 5500 6805 8594
0678 1852 3782 5666 6824 8651
0828 1869 3928 5693 6892 8818
0845 1933 3973 5789 7184 9085
0969 1966 4087 5939 7233 9135
0978 2037 4182 5982 7316 9263
1043 2383 4190 6017 7502 9306
1071 2523 4390 6070 7692 9398
1108 2533 4612 6096 7709 9443
1171 2534 4663 6123 7781 9449
1272 2686 5032 6237 7810 9705
1352 2753 5108 6265 7886 9836
1555 3116 5272 6454 7985 9916
1602 3163 5333 6494 8084
1765 3545 5354 6524 8277

NALLANERAM SERIES Dr No:22
1st Prize Rs.100000/- 194729
2nd Prize Rs.7000/- 47712
3rd Prize Rs.3500/-
04389 10190 19748 25094 30592
32233 62726 68107 88706 98853
4th Prize Rs.200/-
1094 5307 5308 6114 6203
6416 7857 8152 9073 9396
5th Prize Rs.100/-
0128 1049 2396 2504 3655
3916 5421 8627 9120 9475
6th Prize Rs.50/-
0008 2268 3987 6010 7689 8900
0023 2490 4319 6049 7795 8922
0095 2616 4334 6050 7876 9011
0191 2648 4502 6051 7883 9154
0305 2671 4517 6075 8044 9219
0316 2917 4680 6226 8108 9342
0339 2926 4930 6233 8240 9445
0433 2960 4942 6250 8311 9544
0523 2961 5246 6499 8321 9600
1108 3231 5333 6966 8343 9652
1249 3651 5394 7249 8383 9654
1282 3676 5451 7331 8470 9723
1543 3714 5701 7455 8614 9776
1740 3804 5837 7540 8662 9841
2172 3862 5874 7555 8720 9887
2204 3899 5888 7652 8734
2222 3951 6002 7676 8742

KUMARAN SERIES Dr No:22
1st Prize Rs.100000/- 857553
2nd Prize Rs.7000/- 43544
3rd Prize Rs.3500/-
01924 12281 15071 52704 55725
60851 66550 71089 73011 96930
4th Prize Rs.200/-
1958 2765 2899 5771 6419
7209 7603 8037 9151 9357
5th Prize Rs.100/-
0044 0642 1337 1737 2147
3646 3680 6110 7343 8305
6th Prize Rs.50/-
0123 1905 4244 5488 7412 8736
0285 2119 4296 5555 7527 8767
0355 2219 4362 5679 7724 8861
0361 2262 4434 5926 8057 8887
0455 2569 4502 6107 8122 8997
0893 2587 4532 6318 8132 9034
1136 2722 4773 6326 8281 9180
1163 2875 4917 6440 8324 9188
1203 2884 4922 6477 8378 9300
1517 3075 4929 6520 8425 9311
1527 3105 5032 6649 8435 9457
1577 3342 5180 6726 8473 9647
1579 3670 5256 6802 8521 9939
1649 3689 5289 6943 8539 9954
1794 4116 5344 7227 8609 9977
1834 4122 5396 7364 8640
1862 4205 5405 7381 8705

VISHNU SERIES Dr No:22
1st Prize Rs.100000/- 938852
2nd Prize Rs.7000/- 54283
3rd Prize Rs.3500/-
07752 08468 12362 15828 22040
36086 41216 72145 89711 91377
4th Prize Rs.200/-
0402 2450 3671 4399 5096
5923 6522 6929 8307 8479
5th Prize Rs.100/-
1049 1706 1871 4089 4516
6939 7102 7227 7305 8231
6th Prize Rs.50/-
0085 2093 3287 4827 7550 8764
0143 2237 3328 5366 7578 8771
0158 2258 3349 5611 7599 8787
0233 2478 3561 5666 7632 8841
0244 2492 3684 5763 7655 8848
0346 2691 3968 5889 7744 8966
0384 2731 3999 6194 7799 9107
0522 2734 4003 6248 7901 9186
0615 2748 4091 6268 7942 9214
1013 2811 4184 6646 7961 9434
1050 2877 4210 6653 8132 9531
1331 2928 4226 6813 8153 9535
1355 2930 4493 6875 8208 9812
1465 2940 4538 7054 8239 9892
1564 2957 4582 7076 8272 9990
1807 3001 4764 7429 8553
1912 3023 4783 7517 8733

SWARNALAXMI SERIES Dr No:22
1st Prize Rs.100000/- 532838
2nd Prize Rs.7000/- 65432
3rd Prize Rs.3500/-
19492 21277 32196 32665 43890
54498 65909 76643 87517 98509
4th Prize Rs.200/-
1294 1673 1725 2276 5000
5572 5988 6808 8804 9139
5th Prize Rs.100/-
0020 0970 1303 1562 1992
2036 5409 7080 7444 9772
6th Prize Rs.50/-
0049 1763 3523 5206 6711 8606
0058 1882 3525 5429 6726 8726
0273 2116 3622 5477 6804 8816
0411 2139 3707 5500 6813 8876
0578 2197 3713 5566 7022 9010
0627 2379 3777 5570 7258 9062
0688 2418 3853 5590 7283 9109
1020 2426 3974 5647 7315 9110
1325 2450 4169 5701 7541 9147
1339 2687 4300 5721 7831 9188
1341 2738 4321 5841 7832 9242
1493 2764 4515 5920 8047 9349
1534 2833 4746 6273 8158 9357
1543 2947 4924 6281 8310 9439
1545 2979 5043 6289 8392 9803
1687 3246 5053 6404 8427
1720 3464 5084 6645 8559

LION SERIES Dr No:22
1st Prize Rs.100000/- 153354
2nd Prize Rs.7000/- 75640
3rd Prize Rs.3500/-
18977 29833 31184 42535 53606
64598 75342 86385 97144 97714
4th Prize Rs.200/-
1046 1961 2925 3516 4115
4189 4488 7953 9790 9806
5th Prize Rs.100/-
0131 0201 1683 2012 2404
3147 3806 3814 7791 8417
6th Prize Rs.50/-
0211 1164 2793 5139 7012 7895
0252 1220 2862 5191 7047 7987
0302 1354 2960 5217 7089 8108
0312 1612 3213 5284 7152 8321
0479 1619 3220 5683 7179 8445
0498 1829 3435 5701 7307 8527
0515 1874 3452 5798 7328 8633
0556 1885 3546 5868 7341 8668
0662 1954 3743 6067 7391 8684
0682 2246 3946 6146 7415 8758
0737 2266 4008 6202 7429 8785
0790 2282 4013 6233 7669 9425
0833 2417 4546 6243 7679 9525
0884 2430 4614 6299 7682 9836
0952 2580 4809 6437 7685 9983
1076 2696 4854 6450 7786
1120 2716 5085 6927 7891

28-11Pg3exHMNWJQEPLC.qxd:28-11Pg3exHMNWJQEPLC.qxd 1/1/02 7:28 AM Page 1



# రాష్ట్రంలో పర్యాటక అభివృద్ధికి నూతనోత్తేజం

## పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ కందుల దుర్గేష్



**విజయవాడ,నవంబరు 27,ప్రభాత వార్త ప్రతినిధి:** రాష్ట్ర పర్యాటక రంగానికి ఊతమిస్తూ కేంద్ర ప్రభుత్వ పథకమైన "సాస్కి2024- 25 "ద్వారా తొలి విడతగా రూ.113.751 కోట్లు (66 శాతం) విడుదల చేస్తూ కేంద్ర ఆర్థిక శాఖ ఉత్తర్వులు జారీ చేసిందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ కందుల దుర్గేష్ తెలిపారు.తొలి విడత నిధుల్లో 75 శాతం వినియోగించాక తదుపరి విడత నిధులు (34 శాతం) విడుదల చేస్తామని కేంద్ర ఆర్థిక శాఖ వెల్లడించిందన్నారు,సాస్కి పథకం ద్వారా విడుదలైన నిధులతో అఖండ గోదావరి, గండికోటను అభివృద్ధి చేస్తామని మంత్రి తెలిపారు.సాస్కి నిధులతో ఆయా ప్రాంతాల్లో మౌలిక వసతులు, సౌకర్యాల కల్పనతో పాటు పర్యాటకులను ఆకర్షించేలా ఏర్పాట్లు చేస్తామని వెల్లడించిన మంత్రి కందుల దుర్గేష్.. కీలకమైన ప్రాజెక్టులను తగిన విధంగా అభివృద్ధి చేయడం ద్వారా రాష్ట్రంలోని పర్యాటకులనే కాకుండా, జాతీయ, అంతర్జాతీయ పర్యాటకులను ఆకర్షించవచ్చని మంత్రి కందుల దుర్గేష్. తెలిపారు.ఇప్పటికే రాష్ట్రప్రభుత్వం తరపున కేంద్ర ప్రభుత్వానికి సంబంధిత కార్యక్రమాలకు సంబంధించిన సమగ్ర నివేదిక(డీపీఆర్) సమర్పించామని మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు. పర్యాటకాంధ్రప్రదేశ్ కు సహకరించిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు ప్రత్యేకంగా మంత్రి కందుల దుర్గేష్ ధన్యవాదాలు తెలిపారు.

## పునరుత్పాదక విద్యుత్ ప్రాజెక్టులకు భూముల కేటాయింపు

**విజయవాడ నవంబర్ 27 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో పునరుత్పాదక విద్యుత్ ప్రాజెక్టులకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భూములు కేటాయించింది. ఇందుకు సంబంధించి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.ఎకోరెన్ ఎనర్జీకి రాళ్ల అనంతపురం, కురుబనహళ్లిలో ఎకోరెన్‌కు 513.40 మెగావాట్ల సామర్థ్యమున్న ప్రాజెక్టుల ఏర్పాటుకు కేటాయించిన భూముల్లో అదనంగా మరో 277 మెగావాట్ల ప్రాజెక్టుల ఏర్పాటుకు అనుమతించింది. అదనపు మొత్తంతో కలిపి 790.40 మెగావాట్లకు సామర్థ్యం చేరింది. ఆస్త్రాగ్రీన్ ఎనర్జీకి అన్నమయ్య , కడప జిల్లాల్లో అదనపు భూమి కేటాయిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఆ సంస్థ 1800 మెగావాట్ల పంప్డ్ స్టోరేజి విద్యుత్ ప్రాజెక్టులను అభివృద్ధి చేయనుంది. దీనికోసం గతంలో కేటాయించిన 490 ఎకరాలకు అదనంగా మరో 180 ఎకరాలను కేటాయించింది. గ్రీన్‌కో సంస్థ కర్నూలు జిల్లాలో ఏర్పాటు చేయనున్న ఇంటిగ్రేటెడ్ సౌర విద్యుత్ ప్రాజెక్టుల్లో భాగంగా 800 మెగావాట్ల నుంచి 1300 సామర్థ్యం పెంచుకోడానికి అనుమతిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అందులో 500 మెగావాట్లను రెండేళ్లలో పూర్తి చేసేందుకు సంస్థ అంగీకరించింది.

# తిరుమల సమాచారం

## కార్తికమాసంలో పాంచరాత్రంగా పద్మావతిదేవికి లక్షకుంకుమార్చన



**తిరుమల,నవంబర్ 27ప్రభాతవార్తప్రతినిధి:** దేవేరిపట్టపురాణి తిరుచానూరులో కొలువైన శ్రీపద్మావతిఅమ్మవారికి కార్తీకమాసం, బ్రహ్మోత్సవాలు సందర్భంగా లక్షకుంకుమార్చన బుధవారం శాస్త్రోక్తంగా జరిపించారు. హిందూ సనాతన ధర్మంలో కుంకుమార్చనకు ప్రాధాన్యత ఉంది. వివాహితురాలైన మహిళ నుదుట కుంకుమ ధరించడం వల్ల భర్తదీర్ఘాయుష్షుపొందుతాడని హిందూ ధర్మం చెబుతుంది. లక్ష్మి,సరస్వతి, పార్వతి అమ్మవార్ల శక్తిస్వరూపిణికి ప్రతిరూపం, పద్మావతిఅమ్మవారి బ్రహ్మోత్సవాలకు ముందు ఆలయంలో బుధవారం ఉదయం 8గంటల నుండి మధ్యాహ్నం 12గంటల వరకు ఆలయ అర్చకులు వేదమంత్రాలతో లక్షకుంకుమార్చన నిర్వహించారు. పెద్దసంఖ్యలో మహిళలు ఈ సేవలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టిటిడి జెఇఒ గౌతమి. ఆలయ డిప్యూటీ ఇఒ గోవిందరాజన్, పాంచరాత్ర ఆగమసలహాదారుడు మణికంఠభట్టర్,అర్చకులు పాల్గొన్నారు.

## మత్స్యకారులను కాపాడిన అధికారులకు అభినందనలు: మంత్రి అచ్చెన్నాయుడు

**విజయవాడ,నవంబరు 27, ప్రభాతవార్తప్రతినిధి:** కృష్ణ పట్నం పోర్టుకు సమీపంలో సముద్రంలో చిక్కుకున్న మత్యకారులను సకాలంలో గుర్తించిన అధికారులకు రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, పశుసంవర్ధక, పాడి పరిశ్రమాభివృద్ధి మరియు మత్స్య శాఖామాత్యులు కింజరాపు అచ్చెన్నాయుడు ధన్యవాదాలు తెలిపారు.తిరుపతికి 35 కిలోమీటర్ల దూరంలో కృష్ణ పట్నం పోర్టుకు సమీపంలో సముద్రంలో నిలిచిపోయిన మత్స్యకారుల బోటును సురక్షితంగా వెనక్కు తీసుకువచ్చిన అధికారులకు అభినందనలు. ఉదయం నుండి యుద్ధ ప్రాతిపదికన చేపట్టిన చర్యలు ఫలించి బోటులో చిక్కుకున్న 9 మంది మత్స్య కారులు సురక్షితంగా ఒడ్డుకు చేరుకునేందుకు కృషి చేసిన ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్ పి సిసోడియా, తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్, కృష్ణపట్నం మెరైన్ హెడ్ కెప్టెన్ రజత్, ఇతర అధికారులు, సిబ్బందికి మత్స్యకారుల తరపున కృతజ్ఞతలు తెలియచేస్తున్నాను.

## అన్ని కులాలలకు న్యాయం చేయాలనే లక్ష్యంతో చంద్రబాబు ప్రభుత్వం

### - ఎక్సైజ్ భూగర్భ గనుల మంత్రి కొల్లు రవీంద్ర



అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన చిలకలపూడి పాపారావును అభినందిస్తున్న మంత్రి కొల్లు రవీంద్ర

**సచివాలయం,నవంబర్ 27,ప్రభాతవార్త :** అన్ని కులాలలకు న్యాయం చేయాలనే లక్ష్యంతో చంద్రబాబు ప్రభుత్వం పనిచేస్తుందని ఎక్సైజ్ భూగర్భ గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు.అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ చైర మన్‌గా పాపారావు బాధ్యతలు చేపట్టే కార్యక్రమాన్ని అభినందించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..కుల వృత్తులు చేసే అందరికి కార్పొరేషన్లు పెట్టాలని ప్రతిపాదించి,గతంలోనే 26కార్పొరేషన్లు ఏర్పాటుచేశాం,ప్రభుత్వం మారడంతో అప్పుడు కేటాయించిన నిధులు వాడకుండా నాశనం చేశారు.మనం మళ్ళీ అధికారంలోనికి రాగానే రూ.39కోట్ల బడ్జెట్ పెట్టాం.బీసీల్లోని కులాలను అభివృద్ధి పదంలో నడపాలనే లక్ష్యంతో 54సాధికార కమీటీలు ఏర్పాటుచేశాం.ఇవే కార్పొరేషన్ భవనాల్లో ధర్నాచేశాం.నిధులివ్వాలని నిలేసినందుకు అరెస్టు చేశారు.నాకు నా తల్లిదండ్రులు జన్మనిస్తే...బాబు గారు నాకు పునర్జన్మనిచ్చారు.మన బీసీలకు నిత్యం అండగా నిలిచేఏకైక పార్టీ టిడిపి మాత్రమే...కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుండి అందించే ప్రోత్సాహకాలను సద్వినియోగం చేసుకోవాలి.సమాజం పట్ల ఎంతో అంకితభావంతో నడుచుకునే అగ్నికుల క్షత్రీయులకు ఇప్పుడు తమ కులాన్ని బాగుచేసుకునేందుకు అవకాశం వచ్చింది.మన కులాన్ని బలోపేతం చేసుకోవడానికి కార్పొరేషన్ ను సక్రమంగా వినియోగించుకోవాలని మంత్రి కొల్లు రవీంద్ర పిలుపునిచ్చారు.

## సిఎం చంద్రబాబు నిర్ణయం పై విఆర్‌వో సంఘం హర్షం

**విజయవాడ, నవంబర్ 27, ప్రభాత'వార్త' :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా అన్ని శాఖల సంబంధించిన వారు సాయంత్రం 6 గంటల తరువాత ఆఫీసుల్లో పనిచేయాల్సిన అవసరం లేదని చెప్పటం పట్ల ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రామ రెవెన్యూ అధికారులసంఘం రాష్ట్ర అధ్యక్షులు భూపతిరాజు రవీంద్ర రాజు హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యమం త్రి ఆదేశాలు కిందిస్థాయిలో అధికారులు అమలుచేయకుండా పనిఒత్తిడి పెంచుతూ టార్గెట్లు పెడుతున్నారని, దీనికి నిదర్శనంగా ఇబ్రహీంపట్నంలో ఒక విఆర్ఒ సూసైడ్ నోట్ అని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉద్యోగులు ఉదయం 10.30 నుండి సాయంత్రం 6 వరకు పనిచేసేలాగా, అలాగే సెలవురోజులు, పండుగ రోజుల్లో విధులకు హాజరు కాకుండా వారి కుటుంబసభ్యులతో గడపడానికి ఆరోగ్య సమస్యలపై హాస్పటల్‌కు వెళ్ళడానికి ఉద్యోగికి వున్న హక్కులను అమలుచేయాలన్నారు.

## దర్శనం టిక్కెట్ ఉంటేనే కొండపై వసతి

### - పర్యాటకుల్లాగా వస్తే గదులు ఇవ్వరు




**తిరుమల,నవంబర్ 27ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనానికి వచ్చే భక్తులు దర్శన టిక్కెట్‌గానీ,టోకెన్ కలిగిఉంటేనే వసతి సౌకర్యం లభించనుంది. ఎటువంటి టిక్కెట్ లేకుండా తిరుమలకు వస్తే భక్తులకు గదులు ఇవ్వడం టిటిడి నిరాకరిస్తోంది. తిరుమలలో ఉన్న 7వేల గదులు మాత్రమే. రోజువారీగా లక్షమంది వరకు భక్తులు కొండకు చేరుకుంటున్నారు. సరాసరి 40వేలమంది భక్తులకు మాత్రమే వసతి కల్పించే అవకాశం ఉంది. ఇందులో ప్రముఖులు కూడా ఎక్కువే.సామాన్యభక్తుడికి సులభంగా వసతి కల్పించడమే ధ్యేయంగా టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి వ్యూహం రచించారు. దీని ఆధారంగా భక్తులు దర్శన టిక్కెట్‌గానీ, టోకెన్ ఉంటేనే సిఆర్ఒ విచారణ కార్యాలయం వద్ద, పద్మావతి, ఎంబిసి విచారణ కార్యాలయాల వద్ద భక్తులకు గదులు కేటాయించేలా ఉత్వర్వులు జారీ చేశారు. ప్రస్తుతం ప్రయోగాత్మకంగా చేపడుతున్న ఈ విధానాన్ని డిసెంబర్ 1వతేదీ నుండి పక్కాగా పటిష్టంగా అమలుచేసే దిశగా వసతి కల్పన విభాగం అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. పైగా దర్శన టిక్కెట్ కలిగిన భక్తులు కూడా దేవుని దర్శనం ముగించుకున్న గంట తరువాత గదిని ఖాళీ చేసేలా చూడనున్నారు. దీనివల్ల సామాన్యభక్తులు మరింతమందికి వసతి పొందే అవకాశం సులభతరం కానుంది. ఇప్పటికీ రోజుకు సరాసరి 30వేలమంది వరకు సామాన్యభక్తులు గదిని పొందలేని పరిస్థితి ఉంది. పైగా యాత్రికుల వసతి సముదాయాల్లో కూడా సౌకర్యాలు మెరుగుపరిచి,లాకర్లు సదుపాయం ఉంది. అయితే గదులు పొందడానికి సామాన్యభక్తులు సుముఖత చూపుతుండటంతో ఇప్పుడు టిటిడి అనుసరించే విధానం బావుందని భక్తులు సంతృప్తి చెందుతున్నారు.

# డిసెంబరు మొదటి వారంలో సిఎం పోలవరం పర్యటన

## టన్నెల్స్ బ్యాలెన్స్ పనుల పురోగతిపై సమీక్ష నిర్వహించిన మంత్రి రామానాయుడు

**విజయవాడ నవంబర్ 27 ప్రభాతవార్త ప్రతినిధి:** పోలవరం ప్రాజెక్టు పనులకు సంబంధించి ఏరోజు ఎంత పని జరిగింది,అని ఎప్పటికప్పుడు వివరాలు తెలుసుకునేందుకు వీలుగా వెబ్సైట్ రూపొందించి,పనుల వివరాలు ఆ వెబ్ సైట్ లో నమోదుచేయాలని మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు సూచించారు. డిసెంబర్ మొదటి వారంలో పోలవరం ప్రాజెక్టు ను సందర్శించి డయా ఫ్రం వాల్,ఈసిఆర్ఎఫ్ డ్యాం పనులకు సంబందించిన షెడ్యూల్ ను ముఖ్యమంత్రి చంద్రబాబు విడుదల చేస్తారని మంత్రి నిమ్మల స్పష్టం చేశారు.బుదవారం ప్రాధాన్యతా ప్రాజెక్టులపై ఇరిగేషన్ శాఖ ఉన్నతాధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు.పోలవరం ప్రాజెక్టులో కీలకమైన డయా ఫ్రం వాల్ నిర్మాణం,ఈసిఆర్ఎఫ్ నిర్మాణ పనులకు సంబందించి ప్రాజెక్ట్ అధికారులు, కాంట్రాక్ట్ ఏజెన్సీ తయారు చేసిన వర్క్ షెడ్యూల్ పై సమీక్ష నిర్వహించారు.డయా ఫ్రం వాల్ నిర్మాణ పనులు మొదలుపెట్టడానికి ఎటువంటి ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలనే దానిపై చర్చించారు.దీనితో పాటు ప్రాజెక్టులో కుడి,ఎడమ కాలువలను కలిపే సొరంగాల నిర్మాణాల్లో మిగిలిన తవ్వకం పనులు, అదేవిధంగా లైనింగ్ పనులను వెంటనే మొదలు పెట్టి, నిర్ణీత వ్యవధిలోగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.ఇంక పోలవరం ఎడమ కాలువ పనులకు సంబందించిన మిగిలిన పనులను పూర్తి చేయడానికి వీలుగా ఇప్పటికే టెండర్లు పూర్తవ్వగా , వెంటనే పనులు మొదలు పెట్టాలని ఆదేశించారు.భూసేకరణ, పునరావాసం, నిర్వాసితులకు అందించాల్సిన నష్టపరిహారంకు సంబందించిన వివారాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. డిసెంబర్ 8వ తేదీన జరిగే సాగు నీటి సంఘాల ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించే విధంగా అధికారులు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.ఇందుకోసం రెవిన్యూ, ఇరిగేషన్ శాఖలు సమన్వయం చేసుకోవాలని సూచించారు.సాగు నీటి సంఘాల ద్వారా కాలువలు,డ్రైన్స్ వంటి ఇరిగేషన్ పనులలో రైతుల భాగస్వామ్యం తో పాటు వారికి ప్రాతినిధ్యం లభిస్తుందని మంత్రి వీటితో పాటు హంద్రీనీవా,వెలిగొండ,చింతలపూడి, గోదావరి పెన్నా నదుల అనుసంధానం, బుడమేరు,ఐడిసి రిపేర్లు,ఇరిగేషన్ లో అత్యవసరంగా చేపట్టాల్సిన పనులు,గోదావరి డెల్టా డిపిఆర్ లపై సంబందిత అధికారులు, కాంట్రాక్ట్ ఏజెన్సీలతో సమగ్ర సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి ఇరిగేషన్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ జి.సాయిప్రసాద్, కడ కమిషనర్ రామసుందరరెడ్డి, ఈఎన్సీ ఎం. వెంకటేశ్వరరావులు హాజరయ్యారు. డిసెంబర్ మొదటి వారంలో ముఖ్యమంత్రి పోలవరంలో పర్యటించి డయా ఫ్రం వాల్, ఈసీఆర్ఎఫ్ డ్యాం పనులు షెడ్యూల్ రివ్యూ చేస్తారని ఆయన అన్నారు. టన్నెల్స్ బ్యాలెన్స్ పనులు, లెఫ్ట్ కెనాల్ పురోగతిపా సమీక్ష చేశారు.

## సీమలో తిరిగే తిరుపతి- కదిరి దేవరపల్లి పాసింజర్ డిసెంబరు వరకు పాక్షికరద్దు!

### గుంతకల్లు-తిరుపతి-గుంతకల్లు మధ్య యధావిధిగా కొనసాగుతోంది

**గుంతకల్లు రైల్వే,నవంబరు 27,ప్రభాతవార్త** ఉమ్మడి రాయలసీమ జిల్లాల మీదుగా తిరుపతి-కదిరిదేవరపల్లి-తిరుపతి మధ్య తిరిగే ప్రత్యేక ప్యాసింజర్ రైలు సర్వీసులను డిసెంబరు ఆఖరు వరకు గుంతకల్లు- కదిరి దేవరపల్లి-గుంతకల్లు మధ్య పాక్షికంగా రద్దు చేసినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. నైరుతి రైల్వే,హుబ్లీ డివిజన్‌లోని రాయదుర్గం-కదిరి దేవరపల్లి సెక్షన్‌లో జరుగనున్న రైల్వే స్టేషన్ల యార్డు పునర్నిర్మాణ పనులు యుద్ధ ప్రాతిపదికన జరుగుతున్న కారణంగా తిరుపతి నుంచి కదిరిదేవరపల్లి వెళ్లే నెంబర్ 07589 ప్రత్యేక పాసింజర్ రైలును డిసెంబరు 1 నుండి డిసెంబరు 31వరకు రద్దు చేశారు. అలాగే కదిరిదేవరపల్లి నుంచి తిరుపతి వెళ్లే ప్రత్యేక ప్యాసింజర్ రైలు సర్వీసులను డిసెంబరు 2నుంచి జనవరి 1వరకు పాక్షికంగా రద్దు చేశారు. ప్రయాణికుల సౌకర్యార్థం ఈ రైలును గుంతకల్లు-తిరుపతి-గుంతకల్లు మధ్య డిసెంబరు ఆఖరు వరకు యధావిధిగా నడుపుతున్నామన్నారు.

## రాష్ట్రం అన్ని విధాలా అభివృద్ధిలో ముందంజ

### - సుపరిపాలన దిశగా అడుగులు అనగాని సత్యప్రసాద్



**తిరుమల,నవంబర్ 27ప్రభాత వార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం, ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు నాయ కత్వంలో సుపరిపాలన దిశగా అడుగులు వేస్తోందని, అభివృద్ధిలో దేశంలో ముందంజలో ఉండాలని దేవదేవుడు శ్రీవేంకటేశ్వరస్వామిని వేడుకున్నట్లు రాష్ట్రమంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ఏడుకొండలస్వామిని ప్రార్ధించినట్లు తెలిపారు. అన్ని వర్గాలకు సామాజిక, ఆర్థిక రంగాల్లో అభివృద్ధి సాధించి దేశంలోనే నంబర్ వన్ ముఖ్యమంత్రిగా పేరుప్రఖ్యాతులు గడించాలని వేంకటేశ్వరస్వామిని వేడుకున్నట్లు తెలిపారు. బుధవారం ఉదయం మంత్రి అనగాని ఆలయంలోనికి చేరుకుని శ్రీవారిని దర్శించుకున్నారు. టిటిడి అధికారులు స్వామివారితీర్థప్రసాదాలు అందజేశారు.

## మంచుకురిసే వేళలో - హిమగిరులుగా ఏడుకొండలు

**తిరుమల,నవంబర్ 27ప్రభాతవార్తప్రతినిధి:** శేషాచలంకొండల్లోని సప్తగిరులపై సహజంగానే భిన్న వాతావరణం కనిపిస్తుంది. వేసవి కాలంలోనూ కొంత చల్లదనంతో ఉంటుంది. అలాంటిది గత పదిరోజుల క్రిందట కురిసిన ,ప్రస్తుతం రెండురోజులుగా కురుస్తున్న వర్షాలతో వాతావరణంలో సప్తగిరులు మంచుతో కప్పేస్తున్నాయి. బుధవారం తెల్లవారుజామున 2గంటల నుండి ఉదయం 7గంటల వరకు తిరుమల ఆలయం, పరిసరాలు,జిఎన్‌సి టోల్‌గేట్,దేవుని ఆలయం పూర్తిగా మంచుతో కప్పేసింది.

ఆలయంలోపల మహద్వారం ప్రవేశద్వారం, ధ్వజస్తంభం ఆవరణ పూర్తిగా మంచుతెరలు అలము కున్నాయి. భక్తులు దగ్గరగా వస్తేగానీ కని పించలేని పరిస్థితి .మొత్తంమీద ఊటీ, కొడైకెనాల్, హార్సిలీహిల్స్‌లో చలికాలంలో మంచుతో కప్పేసినట్లు ఉందని పలువురు భక్తులు ఆనందం వ్యక్తం చేశారు.

## సజ్జల భార్గవ్ రెడ్డి ముందస్తు బెయిల్ పిటిషన్లు 29కి వాయిదా

**విజయవాడ నవంబర్ 27 ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీ హైకోర్టులో వైసీపీ సోషల్ మీడియా నేతలు సజ్జల భార్గవ్ రెడ్డి అర్జున్‌రెడ్డి ముందస్తు బెయిల్ పిటిషన్లపై నేడు విచారణ చేపట్టింది. మొత్తం 8 కేసుల్లో ముందస్తు బెయిల్ ఇవ్వాలని సజ్జల భార్గవ్‌రెడ్డి పిటిషన్లు దాఖలు చేశారు. అయితే అన్ని పిటిషన్లపై నేడు విచారణ చేసిన ఏపీ హైకోర్టు ఈ నెల 29 కి వాయిదా వేసింది. వైసీపీ సోషల్ మీడియా వింగ్ నేత సజ్జల భార్గవ్ రెడ్డి ముందస్తు బెయిల్ పిటిషన్లపై ఆయన తరపున వాదనలు పూర్తి చేశారు. ఏపీలో పోలీసులు రూలింగ్ పార్టీ ఒత్తిడికి ప్రభావితం అవుతున్నారని కోర్టుకు పిటిషనర్ తెలిపారు. వెంటాడి వరుసగా అక్రమ కేసులను పెట్టి ఇబ్బంది పెడుతున్నట్టు పిటిషనర్ తరపు లాయర్ హైకోర్టు తెలిపారు. అంతేకాకుండా ఒక పోస్ట్ పెడితే శ్రీకాకుళం నుంచి కుప్పం వరకు రాష్ట్రమంతా కేసులు పెడుతున్నారన్న పిటిషనర్ తరుపు లాయర్ న్యాయస్థానానికి వివరించారు. వందల సంఖ్యలో కేసులు పెట్టడం వల్ల అనేక మంది ఇబ్బందులు పెడుతున్నారని సుప్రీంకోర్టు మార్గదర్శకాలు కూడా పక్కన పెడుతున్నారని కోర్టు దృష్టికి పిటిషనర్ తీసుకువచ్చారు. ప్రస్తుతం 9 కేసులు ఉంటే అవి 90కి మించి పెరిగేలా కేసులు నమోదు ప్రక్రియ ఉందని, ప్రజాస్వామ్యంలో రాజ్యాంగ హక్కులను కూడా కాలరాసి అక్రమ కేసులు పెట్టారని పిటిషనర్ తరుపు లాయర్ వాదించారు. ఇదిలా ఉంటే కేసుల నమోదులో ప్రాథమికంగా స్పష్టమైన ఆధారాలు ఉన్నాయని ప్రభుత్వం తరపు న్యాయవాది హైకోర్టు తెలిపారు. ఆధారాలు సేకరించి కేసులు నమోదు చేసినట్లు అసభ్య పోస్టులు పెట్టిన వారు ఇచ్చిన స్టేట్ మెంట్ ఆధారంగా కూడా కేసులు నమోదు చేసారు.

## ఓ వైపు పొగమంచు, మరో వైపు ముసార! వర్షం అంతంత మాత్రమే!

**శ్రీకాళహస్తి,నవంబర్ 27 ప్రభాతవార్త** జిల్లాలోని తూర్పు మండలాలతో వరుస తుఫాన్లు వణికిస్తున్నాయి. బంగాళాఖాతంలో అల్పపీడనం ప్రకటనలు భయభ్రాంతుల్ని చేయగా వర్షం మాత్రం ముసారతోనే సరిపెడుతుంది. రెండు రోజులుగా తూర్పు మండలాల్లో వర్షం అంతగా కురవ లేదు.కానీ ఓ వైపు పొగమంచు మరో వైపు ముసారతో జన జీవనం స్థంభించింది. ఈ నెల మొదటి వారం తుఫాను కుదిపేస్తుందని ఆశించిన రైతులకు నిరాశ మిగిల్చింది. ఈ రోజు జిల్లా కలెక్టర్ తుఫానుకు సంబంధించి వాతావరణ శాఖ ప్రకటించటంతో అదికారులు అప్రమత్తమయ్యారు. శ్రీకాళహస్తి పరిధిలోని లోతట్టు ప్రాంతాల జనాన్ని చైతన్యం చేస్తూ అధికారులు అప్రమత్తమయ్యారు. ఆదివారం నుంచే ఇటు రెవెన్యూ, అటు మున్సిపాలిటి లోతట్టు ప్రాంతాల్ని గుర్తించటం సమస్యాత్మక ప్రాంత ప్రజల్ని రక్షణకేంద్రాలకు తరలించటంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రభుత్వ ఆదేశాలతో అధికారులు కదిలారు. సాధారణంగా రుతుపవనాల వల్ల నవంబర్ మాసంలో భారీ వర్షలు కురుస్తాయి. అయితే రుతుపవనాల వర్షాలకు తోడు తుఫాన్లు ఏర్పడ్డటంతో చెరువులు నిండేవి. మంగళ వారం ఉదయం నుంచి తుఫాను ప్రభావం కనబడుతుంది. ముసార వర్షం కురుస్తుంది.గత వారం కురిసిన వర్షాలతో మున్సి పల్, ఆర్అండ్‌బి రోడ్లు ధ్వంసమయ్యాయి. కోలుకోక ముందే మర మ్మత్తులకు నోచుకోక ముందే మళ్ళీ తుఫానుతో ఏం జరుగు తుందో అని ఆందోళన చెందుతున్నారు. మంగళవారం ఉదయం నుంచి ముసారతో పాటు 'చలిపులి' వణికి స్తుంది. వాతావరణం చల్లగా మారింది.

అన్నదాతల ఆందోళన: శ్రీకాళహస్తి పరిసరాల్లో నవంబర్ మాసం మొదటి వారం నార్లు పోసుకొని నాట్లు వేయటం ఆనవాయితి. నవంబర్ మొదటి వారంలో ఎడతెరపిలేని వర్షాలు కురుస్తాయని భావించారు. కానీ అల్పపీడనం కూడా మొహం చాటేసింది. దాంతో నార్లు వేసుకోలేదు. అక్టోబర్ చివరి వారంలో నార్లు పోసిన రైతుల పరిస్థితి ఆగమ్యగోచరంగా మారింది. దీనికి తోడు వాతావరణ శాఖ పదే పదే హెచ్చరిస్తున్నారు. అప్రమత్తంగా ఉండండని, అవసరమైతే తప్ప ఇళ్ళ నుంచి బయటకు రావద్దని హెచ్చరిస్తుండటంతో భయం గుప్పిట్లో ఉన్నారు. స్థానిక అధికారులు అప్రమత్తమయ్యారు.




పట్టణంలోకురుస్తున్న వర్షానికిజలమయమైన వీధులు

మంగళవారం సాయంత్రం నుంచిభారీ వర్షం పడడంతో లోతట్టుప్రాంతాలుజలమయం అవడంతో పాటు గాంధీవీధి, మంగళవారం కైకాలవీధి, జయరాం రావువీధి, మరాఠీపాళెం, కుమరస్వామితిప్ప ప్రాంతాలు జలమయం అయ్యాయి.

## పరవాడ ఫార్మాసిటీ ప్రమాద బాధితులకు అందుతున్న వైద్య సాయంపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఆరా

**విజయవాడ,నవంబరు27,ప్రభాతవార్తప్రతినిధి:** విశాఖ జిల్లా పరవాడ ఫార్మాసిటీ ఠాగూర్ లేబరేటరీలో జరిగిన ప్రమాదంలో అస్వస్థతకు గురైన సిబ్బంది ఆరోగ్య పరిస్థితిపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులతో మాట్లాడారు. హైడ్రోక్లోరిక్ యాసిడ్ లీక్ అయిన ఘటనలో ఒకరు చనిపోగా, ఇద్దరు తీవ్ర అస్వస్థతకు గురయ్యారని... వారిని క్రిటికల్ కేర్ సెంటర్లో ఉంచి చికిత్స అందిస్తున్నట్లు అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. అస్వస్థతకు గురైన వారిలో మరో ఆరుగురి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని, వారికి ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నామని జిల్లా అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. బాధితులకు మెరుగైన వైద్యం అందించి ప్రాణాపాయం లేకుండా చూడాలని సిఎం ఆదేశించారు. ప్రభుత్వ పరంగా అన్ని రకాలుగా వారికి సాయం అందించాలని చంద్రబాబు అధికారులుకు నిర్దేశించారు. బాధితులకు అందుతున్న సాయంపై జిల్లా యంత్రాంగం, సంబంధిత మంత్రులు స్వయంగా పర్యవేక్షించాలని ముఖ్యమంత్రి సూచించారు.

## అరుదైన బల్లుల పట్టివేత

**గోపాలపట్నం, నవంబర్ 27, ప్రభాతవార్త** అనుమతులు లేకుండా రవాణా చేస్తున్న అరుదైన బల్లులను విశాఖ విమానాశ్రయ కస్టమ్స్ అధికారులు పట్టుకున్న విషయం అలజడి సృష్టించింది. బుధవారం ప్రయాణికుల లగేజీలను తనిఖీ చేస్తున్న కస్టమ్స్ అధికారులకు అనుమానం వచ్చి ప్రత్యేకంగా పొందుపరిచిన పెట్టెలను తనిఖీ చేశారు. వీటిలో ఆరు అరుదైన నీలి నాలుక బల్లులను (బ్లూ టంగ్ లిజార్డ్స్) రవాణా చేస్తున్నట్టుగా గమనించారు. ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా రవాణా చేస్తున్న విషయాన్ని గుర్తించి వాటిని స్వాధీనం చేసుకున్నారు. విచారణలో తమిళనాడుకు చెందిన ఇద్దరు వ్యక్తులు వాటిని రవాణా చేస్తున్నట్టుగా కనుగొన్నారు. సదరు వ్యక్తులు బల్లులను థాయిలాండ్ లో కొనుగోలు చేసి విశాఖకు తరలిస్తున్నట్టుగా గమనించిన కస్టమ్స్ అధికారులు ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. విశాఖలోని నివాసముంటున్న స్నేక్ క్యాచర్ కిరణ్ రప్పించి ఆయన సాయంతో బల్లుల పూర్వాపరాలను ఆరా తీశారు. వాటి వల్ల మనుషుల మీద చెడు ప్రభావం పడే అవకాశం ఉందని భావించిన అధికారులు వాటిని తిరిగి థాయిలాండ్ కు పంపించివేశారు. వన్యప్రాణుల సంరక్షణ చట్టం కింద ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసి రిమాండ్ కి తరలించినట్లు డిఆర్ఐ అధికారులు ప్రకటన ద్వారా తెలిపారు. కాగా మొదటిసారిగా విశాఖలో ఈ తరహా సంఘటన చోటు చేసుకోవడం స్థానికంగా చర్చనీయాంశం అయింది. అక్రమంగా బల్లులను రవాణా చేస్తున్న వారి వివరాలను వెల్లడించకపోవడం, వాటిని థాయిలాండ్ లో ఎక్కడ కొనుగోలు చేశారనేది స్పష్టంగా తెలపకపోవడం, విశాఖలో వాటిని ఎవరికి విక్రయించేందుకు ప్రయత్నిస్తున్నారని వివరాలను బయట పెట్టకపోవడం వంటి విషయాలు చర్చనీయాంశంగా మారాయి.



28-11Pg6exHMNWJQE.qxd:28-11Pg6exHMNWJQE.qxd 1/1/02 7:26 AM Page 1



# మా ఉద్యోగ భద్రత పై హామీని నెరవేర్చండి: ఔట్‌సోర్సింగ్ గిరిజన గురుకుల టీచర్ల వేడుకోలు

**విజయవాడ, నవంబర్ 27, ప్రభాత'వార్త' :** రాష్ట్రంలోని ఏ విద్యాసంస్థలోగానీ, గురుకుల వ్యవస్థల్లోకానీ లేని ఔట్‌సోర్సింగ్ టీచింగ్ చేస్తున్న మాకు ఉద్యోగ భద్రత కల్పించాలని గిరిజన గురుకుల టీచర్లు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు. బుధవారం వారు శాంతియుత నిరసన విజయవాడలోచేశారు. ఈ సందర్భంగా ఏపిటిడబు ్ల్యఆర్ఇఐ స్కూల్ ఔట్‌సోర్సింగ్ టీచర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జె మల్లిఖార్జున నాయక్, రాష్ట్ర అధ్యక్షుడు కె లక్ష్మీనాయక్‌లు మాట్లాడుతూ కుటుంబ పోషణకు చాలీ చాలనీ తక్కువ జీతంతోనే పనిచేస్తున్న తాము గురుకులం రూపొందించే అన్ని కార్యక్రమాలను విజయవంతం చేస్తున్నామని అయినా గత పది సంవత్సరాల నుండి తమ సమస్యలు తీరడం లేదని ఆవేదనను పలు మార్లు ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్ళామన్నారు. ఇక సిఎం చంద్రబాబు నాయుడు జోక్యం చేసుకుని తమను ఆదుకోవాలని ప్రజావేదికవద్ద మంత్రి గుమ్మిడి సంధ్యారాణి ఇచ్చిన హామీని నెరవేర్చాలని వినతించారు. అలాగే ఈనెల 25న గిరిజన గురుకుల సెక్రటరీ సదాభార్గవి మూడు రోజుల్లో మీ సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారన్నారు. కానీ ఇప్పటికీ ఎటువంటి పరిష్కారం చేయలేదన్నారు. శాంతియుతంగా తాము ఈనెల 16 నుండి నిరసనలు చేస్తుంటే ఆ




మోకాళ్లపై కూర్చుని నినాదాలిస్తున్న గిరిజన గురుకుల ఔట్‌సోర్సింగ్ టీచర్లు

ఆరు రోజుల జీతాన్ని కట్‌చేశారన్నారు. ప్రభుత్వం విడుదల చేసిన మెగా డిఎస్‌సి నుండి ఇప్పటికే పనిచేస్తున్న ట్రైబల్ గురుకులంలో పనిచేస్తున్న 1143 మంది ఔట్‌సోర్సింగ్ టీచర్లను మినహాయించాలని, ఈ నోటిఫికేషన్లోనే తమను క్రమబద్ధీకరించాలని, 2022 లేదా 2015 పిఆర్‌సి తమకు అమలు చేయాలని, ఔట్‌సోర్సింగ్ నుండి తమను కాంట్రాక్ట్ రెసిడెన్షియల్ టీచర్లుగా మార్చాలని తదితర సమస్యలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ప్రభుత్వ పెద్దలు సహృదయంతో ఆలోచించి తమకు న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో యూనియన్ నేతలు ఎన్ పరమేష్, ఎం విజయ్‌కుమార్ నాయక్, జి బ్రహ్మయ్య, యూనియన్ స్టేట్ సలహా దారులతో పాటు పలువురు యూనియన్ నేతలు, పలువురు గిరిజన గురుకుల ఔట్‌సోర్సింగ్ టీచర్లు పాల్గొన్నారు.

# హుండీ లెక్కింపుల్లో రూ.3కోట్ల 80లక్షలు ఆదాయం



ఎస్‌టి కమీషన్‌చైర్మన్ డా డివిజి శంకర్‌రావుకు దుర్గమ్మ చిత్రపటం అందజేస్తున్నదృశ్యం

**ఇంద్రకీలాద్రి, నవంబర్ 27, ప్రభాత'వార్త' :** దుర్గమ్మవారికి హుండీల్లో భక్తులు సమర్పించిన కానుకలు బుధవారం లెక్కించగా రు.3కోట్ల 80 లక్షల 77వేల 021ల నగదు లభించినట్లు ఇఓ కెఎస్ రామారావు తెలిపారు. అలాగే బంగారం 559 గ్రాములు, వెండి 7 కెజిల 020 గ్రాములు, విదేశీకరెన్సీ 615 యుఎస్‌ఏ డాలర్లు, 55 ఆస్ట్రేలియన్ డాలర్స్, 7 కువైట్ దీనార్లు, 27 కతార్ రియాల్స్, 110 యుఎఇ దిర్హామ్స్, 33 మలేషియన్ రింగెట్లు, 30 ఇంగ్లాండ్ పౌండ్లు, 10 యూరోలు, 25 కెనడా డాలర్స్, 0.5 ఒమన్ రియాల్స్, 10 సింగపూర్ డాలర్స్ లభించాయన్నారు. కార్యక్రమాన్ని ఇఓ కెఎస్ రామారావు పర్యవేక్షణలో ఆలయ డిప్యూటి ఇఓ, ఎం రత్నరాజు, దేవదాయ శాఖాధికారులు, ఎస్‌పిఎఫ్ సిబ్బంది, వన్‌టౌన్ పోలీస్, శ్రీ అమ్మవారి సేవాదారులు పాల్గొన్నారు.

– వేదోక్తంగా కార్తీకమాస పూజలు:

దుర్గమ్మవారి ఆలయంలో వేదోక్తంగా బుధవారం కార్తీకమాస పూజలు నిర్వహించారు. ప్రదోషకాలంలో ఆకాశదీపాన్ని వెలిగించారు. మధ్యాహ్నం 3.30గంటల నుండి సాయంత్రం 7 వరకు సహస్ర లింగార్చన, ఉదయం 8 గంటలనుండి 11 వరకు కారక పారాయణ, శివపంచాక్షరి, లక్ష్మీగణపతి జపములు, ప్రదోషకాలంలో మహానివేదనలు నిర్వహించారు. ఉదయం నుండి సాయంత్రం వరకు అభిషేకాది క్రతువులతో పూజాదికాలు అందుకున్న అనంతరం శ్రీస్వామి అమ్మవార్లు సాయం సంధ్యాకాలంలో నిర్వహించిన ఊంజల్‌సేవలో సహస్ర దీపాల శోభతో భక్తులను అనుగ్రహించారు. ఈ సందర్భంగా ఇఓ కెఎస్ రామారావు మాట్లాడుతూ సహస్ర లింగార్చన రు.500 టికెట్టు, రుద్రహోమం రు.1వెయ్యి, ఊంజల్‌సేవ రు.500 టికెట్టు ఒకరోజుకు భక్తులు చెల్లించి పాల్గొనవచ్చన్నారు. అలాగే నెలరోజులకు గాను సహస్రలింగార్చనకు రు,5,116లు, ప్రత్యేక బిల్వార్చనకు రు.2వేలు, ఊంజల్‌సేవ దీపారాధనకు రు.50 (ఒక టికెట్టు)కు భక్తులు చెల్లించి పాల్గొనవచ్చు అని ఇఓ కెఎస్ రామారావు ప్రకటించారు.



– దుర్గమ్మ సేవలో ఎస్‌టి కమీషన్ చైర్మన్:

దుర్గమ్మను బుధవారం రాష్ట్ర ఎస్‌టి కమీషన్‌చైర్మన్ డా.డివిజి శంకర్ రావు కుటుంబసమేతంగా దర్శించుకున్నారు. వారికి దుర్గమ్మవారి దర్శన ఏర్పాట్లు చేసిన తరువాత దుర్గమ్మవారి ప్రసాదం,శేషవస్త్రం, మెమొంటోలు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

– దుర్గమ్మ సేవలో శ్రీశ్రీశ్రీ గోవిందానంద సరస్వతి స్వామీజీ :

దుర్గమ్మను బుధవారం కర్నాటక పంపా క్షేత్ర సాధకులు, ద్వారక, బద్రి, జ్యోతిష్ పీఠం శిష్యులు శ్రీశ్రీశ్రీ గోవింద నంద సరస్వతి స్వామీజి దర్శించుకున్నారు. వారికి దుర్గమ్మవారి దర్శన ఏర్పాట్లు చేసిన తరువాత దుర్గమ్మవారి ప్రసాదం,శేషవస్త్రం, మెమొంటోలు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

– నిత్యాన్నదానానికి విరాళం:

దుర్గమ్మ ఆలయంలో జరిగే నిత్యాన్నదాన పథకానికి విజయవాడకు చెందిన కేశినేని ఈశ్వర్, శిల్ప లు బుధవారం రు.1,11,116లను విరాళంగ అందించారు. వారికి దుర్గమ్మవారి దర్శన ఏర్పాట్లు చేసిన తరువాత దుర్గమ్మవారి ప్రసాదం,శేషవస్త్రం, మెమొంటోలు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

# కృష్ణా జిల్లా గుడివాడలో సిఎంఆర్ షాపింగ్ మాల్



సీఎంఆర్ షాపింగ్ మాల్ ప్రారంభ సందర్బంగా మీడియా సమావేశంలో చలనచిత్ర కథానాయికలు నైనా సారిక.సంయుక్త మీనన్,మాల్ అధినేత

**గుడివాడ,నవంబరు27,ప్రభాతవార్త:**కృష్ణా జిల్లా గుడివాడలో సీఎంఆర్ షాపింగ్ మాల్ ప్రారంభమైంది.ఏపీ.టీజీ,ఒడిశా రాష్ట్రాల్లో అతిపెద్ద వస్త్ర.జ్యూయలర్స్ ప్రైవేట్ సంస్థగా గుర్తింపు పొంది సీఎంఆర్ సంస్థ ఈ మాల్‌ను ఏర్పాటుచేసింది.గుడివాడ ఎంఎల్ఏ వెనిగండ్ల రాము మాల్‌ను ఉత్స భరిత వాతావరణంలో జ్యోతి ప్రజ్వలనతో ఆరంభించారు. కార్యక్రమం లో ముఖ్య అతిథులుగా కైకలూరు ఎంఎల్ఏ కామినేని శ్రీనివాస్.జాతీయ విశ్వహిందీ పరిషత్ అధ్యక్షులు పద్మభూషణ్ అధ్యక్షులు యార్లగడ్డ లక్ష్మీప్రసాద్,మాజీ మంత్రి పిన్నమనేని వెంకటేశ్వరరావు,గుడివాడ కొపరేటివ్ అర్బన్ బ్యాంకు మాజీ చైర్మన్ పిన్నమనేని బాబ్జి, ఏపీ వేర్ హౌసింగ్ కార్పోరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు,ఎన్టీఆర్ క్రీడా ప్రాంగణం వైస్ చైర్మన్ యలపర్తి శ్రీనివాసరావు,గుడివాడ జనసేన పార్టీ ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్,గన్నవరం విమానాశ్రయ అభివృద్ధి కమిటీ సభ్యురాలు కామేపల్లి తులసీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపకులు, చైర్మన్ మావూరి వెంకటరమణ,ఎండి మావూరి మోహన్ బాలాజీ మాట్లాడుతూ తమ సంస్థను గత నాలుగు దశాబ్దాలుగా ఉభయ తెలుగు రాష్ట్రాల్లో వినియోగదారులు ఎంతగానో ఆదరిస్తున్నారు.స్వయంగా తమ సంస్థ మగ్గాలపై నేయించిన వస్త్రాలు తమ మాల్‌లో అందుబాటులో ఉంటాయన్నారు.అన్ని వర్గాల వినియోగదారులకు తాము అందుబాటులో ఉంటామన్నారు.ఈ కార్యక్రమంలో చలన చిత్ర కథానాయికలు నైనా సారిక.సంయుక్త మీనన్‌లు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.జ్యోతి ప్రజ్వలన అనంతరం వారు మాల్‌లోని అన్ని విభాగాల్లో తిరిగి.మంచి పట్టువస్త్రాలతో పాటు ఆకర్షణీయ వస్త్రాలు మాల్‌లో అందుబాటులో ఉన్నాయని వ్యాఖ్యానించారు.

# మైనారిటీ విద్యార్థులకు డిఎస్సీ 2024 ఉచిత కోచింగ్

**- రాష్ట్ర న్యాయ, మైనారిటి సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్**

**విజయవాడ నవంబర్ 27, ప్రభాతవార్త ప్రతినిధి :** రాష్ట్రంలోని మైనార్టీల విద్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కార్యాచరణ బద్ధంగా చర్యలు తీసుకోవడమే కాకుండా అమలు చేస్తున్నదని రాష్ట్ర న్యాయ,మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ తెలిపారు. గతంలో ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో డీ ఎస్ సి 2024 ను కూటమి ప్రభుత్వం నిర్వహించబోతున్నదని తెలిపారు. ఇందులో భాగంగా డీఎస్ సి కి హాజరయ్యే రాష్ట్రంలోని మైనార్టీ వర్గాలకు చెందిన విద్యార్థులకు ఉచిత శిక్షణ ఇవ్వబోతున్నట్లు తెలిపారు. మైనారిటీ విద్యార్థులైన ముస్లింలు, క్రైస్తవులు (బి సి సి ), సిక్కులు, బౌద్ధులు, జైనులు, పార్సీ లు తదితరులుకు ఉచిత కోచింగ్ ప్రోగ్రామ్‌ను అందించడానికి అర్హులైన సంస్థల నుండి దరఖాస్తులను ఆహ్వానించినట్లు మంత్రి తెలిపారు. మైనార్టీ సంక్షేమ శాఖ ద్వారా రాష్ట్రంలోని ప్రఖ్యాత ప్రైవేట్ సంస్థలతో ఎంప్యానెల్ చేయడం ద్వారా ఉచిత శిక్షణ ఇవ్వబోతున్నట్లు వెల్లడించారు... ఇందుకోసం రాష్ట్రంలోని ఆసక్తిగల సంస్థలు, అభ్యర్థులు వెబ్‌సైట్:పోర్టల్ ద్వారా లేదా డైరెక్టర్ కార్యాలయం, మైనారిటీల విద్యా అభివృద్ధి కేంద్రం, స్వాతి థియేటర్ ఎదురుగా, భవానీపురం, విజయవాడ520012కి డిసెంబర్ 10 నా లేదా అంతకు ముందు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.ఇతర ముఖ్య వివరాలు తెలుసుకొనుటకు 08662970567 సంప్రదించవచ్చునని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో మైనార్టీల అభివృద్ధికి సంక్షేమానికి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను అర్హులైన ప్రతి మైనారిటీలందరూ సద్వినియోగం చేసుకోవాలని మంత్రి ఫరూక్ కోరారు.

# కార్తికంలో 'పార్వతీ శతకం'



పార్వతి శతకం గ్రంథం ఆవిష్కరణ సభలో కవి,స్వీయకర్తలు

**శ్రీకాళహస్తి,నవంబర్ 27 ప్రభాతవార్త** పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన దివ్యక్షేత్రం శ్రీకాళహస్తి. మిగిలిన నాలుగు లింగాలు తమిళనాడులో వెలసి భక్తుల కొంగుబంగారంగా విరాలజిల్లుతుండగా మనిషి మనుగడకు ఆయువు పట్టు అయిన వాయువు రూపంలో ఇక్కడ స్వామి వెలసి భక్తుల మనోరథాన్ని తీర్చుతున్నారు.ఇక్కడ అమ్మవారు జ్ఞాన ప్రసూనాంబ దేవిగా వెలసి భక్తుల కొంగుబంగారంగా వరాలిస్తున్నారు.ఈ దివ్యక్షేత్రం గురించి అష్టదిగ్గాజాల్లో ఒకరైన ధూర్జటి మహాకవి విపులంగా తన గ్రంథాల్లో పేర్కొన్నారు.అంతేకాక ఈ దివ్యక్షేత్రంపై ధూర్జటి శతకం కూడా ఉంది. శ్రీకాళహస్తి దివ్యక్షేత్రం గురించి ఇక్కడ గిరి ప్రదక్షిణ గురించి చాగంటి కోటేశ్వరరావు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో వివరించిన తరువాత ప్రతి పౌర్ణమి నాడు రాత్రి గిరి ప్రదక్షిణం నిర్వహిస్తున్నారు.ఈ ఉత్సవాన్ని ఎనలేని ప్రాధాన్యత సంతరించుకుంది. హాస్యబ్రహ్మ శంకర నారాయణ ఇక్కడ వెలసిన దేవేరి పార్వతి దేవి(జ్ఞాన ప్రసూనాంబ అమ్మవారు) శతకాన్ని రచించారు. దీనిని కార్తీక మాసం సందర్భంగా బుధవారం శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహిస్తున్న కార్తీక మాసోత్సవాల సాంస్కృతిక కార్యక్రమాల వేదిక మీద ఆవిష్కరించారు.ఈ కార్యక్రమాలకు చిత్తూరులోని శ్రీతం కళాశాల ప్రిన్సిపల్ నయనారు వెంకటాచలపతి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా హైదరాబాదుకు చెందిన రమ్యానాయుడు, సారథ్యంలో రాగ,రమ్య సంస్థచే సంగీత,నృత్య,సాహిత్య కార్యక్రమాలను నిర్వహించారు.ఈ కార్యక్రమాలు కన్నుల పండువగా సాగాయి. ఈ సందర్భంగా గ్రంథ కర్త శంకరనారాయణ మాట్లాడుతూ తాను ఈ శతకం రాయటానికి స్ఫూర్తి ధూర్జటి మహాకవి అన్నారు.ఈ శతకాన్ని శ్రీతం కళాశాల డీన్ ప్రొఫెసర్ నందం సాంబశివరావుకు అంకితం ఇస్తున్నట్లు ప్రకటించి ఆయనకు అందించారు.ఈ వేదిక మీద నృత్య గురువులు మంగళం పల్లి మాధురి, జానకి, పద్మలతలు తమ శిష్యబృందంచే ప్రదర్శనలు సభికులను ఆకట్టుకున్నాయి.

# పశ్చిమ రైల్వేలో హైస్పీడ్ రైలు మార్గం పనులు

**- తెలుగు రాష్ట్రాల నుంచి గుజరాత్ వెళ్లే రైళ్ల రాకపోకలలో మార్పులు**

**గుంతకల్లు రైల్వే,నవంబరు 27,ప్రభాతవార్త** పశ్చిమ రైల్వే జోన్ పరిధిలో యుద్ధ ప్రాతి పదికన జరుగుతున్న నేషనల్ హైస్పీడ్ రైల్ కార్పొరేషన్(ఎన్‌హెచ్‌ఎస్ఆర్‌సిఎల్),రైల్ ల్యాండ్ డెవలప్‌మెంట్ అథారిటీ(ఆర్ఎల్‌డిఏ) పనుల కారణంగా గుజరాత్‌లోని ప్రధాన వాణిజ్య నగరమైన అహ్మదాబాద్ వెళ్లే రైళ్ల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. చెన్నైసెంట్రల్ నుంచి అహ్మదాబాద్ వెళ్లే నెంబర్ 20953సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ ఇకనుంచి వత్వా నుంచి రాకపోకలు సాగిస్తోంది. చెన్నై-అహ్మదాబాద్-చెన్నైల మధ్య తిరిగే నెంబర్ 12655/56 నవజీవన్ సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ అసర్వా నుంచి రాక పోకలు సాగిస్తోంది. అహ్మదాబాద్- యశ్వంత్‌పూర్-అహ్మదాబాద్‌ల మధ్య తిరిగే నెంబర్ 22689/90వీక్లీ సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్, అహ్మదా బాద్-చెన్నై సెంట్రల్-అహ్మదాబాద్‌ల మధ్య తిరిగే నెంబర్ 22920/19హంసఫర్ ఎక్ స్ప్రెస్ రైళ్లు ఇకపై రాజ్‌కోట్ నుంచి రాకపోకలు సాగిస్తాయి. రామేశ్వరం నుంచి ఓఖా వెళ్లే నెంబర్ 16733ఓఖా ఎక్స్‌ప్రెస్,విశాఖపట్నం నుంచి గాంధీధామ్ వెళ్లే నెంబర్ 20803ఎక్స్‌ప్రెస్ రైళ్లు మనినగర్,సబర్మతిలలో నిలుస్తాయి. అలాగే బెంగళూరు నుంచి గాంధీధామ్ వెళ్లే నెంబర్ 16506,బెంగళూరు నుంచి జోధ్‌పూర్ వెళ్లే నెంబర్ 16534,బెంగళూరు నుంచి జోధ్‌పూర్ వెళ్లే నెంబర్ 16508,మైసూర్ నుంచి అజ్మీర్ వెళ్లే నెంబర్ 16210,బెంగళూరు నుంచి అజ్మీర్ వెళ్లే నెంబర్ 16532గరీబ్ నవాజ్ ఎక్స్‌ప్రెస్, కొచ్చువేళి నుంచి శ్రీగంగా నగర్ వెళ్లే నెంబర్ 16312,కొచ్చువేళి నుంచి భావనగర్ వెళ్లే నెంబర్ 19259ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను మనిన నగర్,సబర్మతిలలో నిలుస్తాయి.

# పాఠశాల విద్యలో మార్పులు తీసుకొస్తున్నాం

## విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ కోన శశిధర్



మాట్లాడుతున్న విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ కోన శశిధర్

**అనంతపురం న్యూటౌన్, నవంబర్ 27 ప్రభాతవార్త** పాఠశాల విద్యలో సమూల మార్పులు తీసుకొస్తున్నామని ఏపి రాష్ట్ర విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ కోన శశిధర్ పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం నగర శివారు ఎరా ఇంటర్నేషనల్ స్కూల్లో ఆరు రోజుల పాటు నిర్వహిస్తున్న లీడర్ షిప్ ట్రైనింగ్ ప్రోగ్రామ్‌ను ప్రిన్సిపల్ సెక్రెటరీ తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సెక్రెటరీ మాట్లాడుతూ...పాఠశాల విద్యలో ఫలితాలు బాగుండాలని, విద్యార్థులకు అర్థమయ్యేలా పాఠాలు చెప్పాలన్నారు. మన వద్ద ఉత్తమ ఉపాధ్యాయులు,, ఉత్తమ విద్యార్థులు, ఉత్తమ మౌళిక సదుపాయాలు ఉన్నాయని, మంచి పాఠశాలలు ఉన్నాయని, టీచర్ల కొరతలేదని, అయితే ఫలితాలు ఎందుకు తక్కువగా వస్తున్నాయో ప్రతి ఒక్కరు ఆలోచించాలని, ఇందులో నాణ్యత కొరత ఉందని, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలన్నారు. మంచి ఫలితాల కోసం శిక్షణ అనేది ఎంతో ముఖ్యమన్నారు. కేంద్రం శిక్షణ కార్యక్రమాలను ఖచ్చితంగా చేయాలని చెప్పడం జరిగిందని, ప్రభుత్వ క్షణ కార్యక్రమాలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతోందన్నారు. మార్పు తీసుకురావడంలో భాగంగా ఏపీ మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్‌లో 46 యాప్‌లు ఉండగా, వాటన్నిటిని కలిసి ఒకటి, రెండు యాప్‌లను చేస్తున్నామని, వాటిలోనే అన్ని అంశాలు వచ్చేలా చూస్తున్నామన్నారు. ఎంఈవోలు, హెచ్ఎంలు ముఖ్యంగా మూడు విషయాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, అవి లర్నింగ్ అవుట్ కం బాగుండాలని, తాను, జిల్లా కలెక్టర్, ముఖ్యమంత్రి, విద్యాశాఖ మంత్రి అందరూ అడగబోయేది ఫలితాల గురించేనని, చివరికి మంచి ఫలితాలు రావడం ముఖ్యమన్నారు. పాఠశాల విద్యకు అత్యవసర చికిత్స చేయాల్సిన అవసరం ఉందని, పాఠశాలలో ఫలితాలు రాకపోవడానికి నాయకత్వ లోపం కారణమని, నాయకత్వ లోపం ఉండకుండా చూసుకోవాలన్నారు. పాఠశాల విద్యలో మార్పులు తీసుకురావడానికి ముఖ్యమంత్రి, విద్యాశాఖ మంత్రి అందరూ ప్రయత్నిస్తున్నామన్నారు. పిల్లల్లో కూడా మార్పు తీసుకురావచ్చని, ఉపాధ్యాయులు, హెచ్ఎంలు, ఎంఈవోలు చేయాల్సింది నాయకత్వాన్ని అందించాల్సి ఉందన్నారు. ఉపాధ్యాయులు తరగతులకు పాఠాలు చెబుతున్నారని, పిల్లలకు చెప్పడం లేదని, వారికి అర్థమయ్యేలా పాఠాలు బోధించాలన్నారు. ట్యాబ్‌ల వల్ల మంచి జరగడం లేదని హెచ్ఎంలు, ఎంఈవోలు, చెప్పగా...చిన్న పిల్లలకు చెడు ఆలోచనలు వస్తే సమాజానికి, దేశానికి ప్రమాదమని, ట్యాబ్స్ పై చర్చిస్తామన్నారు. .

# ఠాగూర్ లైబ్రరీ విద్యార్థులకు స్టడీ ప్యాడ్స్ పంపిణీ..



**విజయవాడ,నవంబరు 27,ప్రభాత వార్తప్రతినిధి:** విజయవాడ గవర్నర్ పేట, ఠాగూర్ స్మారక గ్రంథాలయంలో బుధవారం సుంకేసుల లక్ష్మీ కార్తీక పుట్టినరోజు సంధర్భంగా ఖతార్ లో ఉంటున్న వారి తల్లితండ్రులు సుంకేశుల సత్యనారాయణ హరితవిద్యార్థులకు స్టడి ప్యాడ్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన గ్రంథాలయాదికారిణి కె.రమా దేవి మాట్లాడుతూ గ్రంథాలయాల అభివృద్ధి కొరకు వారు అందించిన ఈ తోడ్పాటు ఎంతో ముదావహం అన్నారు. ఈ పుట్టిన రోజును పురస్కరించుకుని 5 వేల రూపాయల విలువ గల 50 స్టడీ ప్యాడ్స్ విద్యార్థులకు అందచేశారున్నారు. తమ లైబ్రరీలో పోటీ పరీక్షలకు హాజరయ్యేవారికి అవసరమైన పుస్తకాలు,సాంకేతిక సమాచారం అందుబాటులో ఉంచుతామన్నారు.తమ లైబ్రరీ అధ్యయన కేంద్రంగా ప్రభుత్వ నిర్దేశిత వేళల్లో అందుబాటులో ఉంటుందన్నారు.సివిల్స్,గ్రూప్స్ కు అవసరమైన మెటీరియల్ తమ వద్ద ఉందన్నారు.ఈ కార్యక్రమంలో విద్యార్థిని , విద్యార్థులు, గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఫ్రాంక్‌వీడియో ఉదంతంపై బిగ్‌బాస్ ఫేమ్‌పై కేసు

**తిరుమల,నవంబర్ 27ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల అలిపిరి నడకదారిలో కొంతకాలం క్రిందట 7వమైలు వద్ద చిరుతపులిసంచారం పేరుతో వీడియోతీసి భక్తులను భయభ్రాంతులకు గురిచేసిన ఉదంతంలో ఎట్టకేలకు బిగ్‌బాస్ ఫేమ్‌పై కేసు నమోదైంది. టిటిడి అధికారులు ఈ ఘటనపై తీవ్రంగా పరిగణిస్తూ విజిలెన్స్‌ద్వారా పోలీసులకు బిగ్‌బాస్‌ఫేమ్ ప్రియాంకజైన్, బుల్లితెరనటుడు శివకుమార్‌పై కేసు పెట్టారు.ఈ కేసు పోలీసులు విచారణ చేపట్టనున్నారు.

# హిజ్రా లీడర్ హాసిని దారుణ హత్య



**కొడవలూరు(నెల్లూరు), నవంబర్ 27, ప్రభాతవార్త** రాయలసీమ హిజ్రా నాయకురాలు హాసిని మంగళవారం రాత్రి హత్యకు గురైన సంఘటన తపా తోపు రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. హాసిని విడవలూరు మండలం పార్లపల్లి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న మాహా లక్ష్మమ్మ గుడి నందు పూజ కార్యక్రమాల్లో పాల్గొని అక్కడి నుండి తిరిగి తన కారులో నెల్లూరుకి వెళ్తుండగా రైల్వే అండర్ బ్రిడ్జి కింద ఆమె కారును వెనుక నుంచి వస్తున్న కారు ఎదురుగా వస్తున్న కారు అడ్డగించి గుర్తు తెలియని వ్యక్తులు విచక్షణా రహితంగా కత్తులతో పొడిచి అక్కడి నుంచి పరారైనట్లు తదుపరి ఆమెను 108 వాహనంలో నెల్లూరు ప్రైవేట్ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గం మధ్యలోనే మృతి చెందినట్లు వెల్లడించారు. ఈ ఘటనపై సీఐ సురేంద్రబాబు, విడవలూరు కొడవలూరు ఎస్సైలు హంతకుల కోసం గాలింపులు చేపట్టారు.

కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఈ దురదృష్ట సంఘటన తెలుసుకున్న నెల్లూరు, తిరుపతి జిల్లాలు హిజ్రాయిలు వందల సంఖ్యలో నెల్లూరు ప్రభుత్వ వైద్యశాలకు చేరుకుని కన్నీరు మున్నీరయ్యారు. మృత్యురాలు హాసిని పార్లపల్లి గ్రామానికి చెందిన హిజ్రా చిన్న వయసులోనే ఊరు విడిచి వెళ్లిపోయారు. పుట్టుక గ్రామం మర్చిపోకూడదని సంకల్పంతో మహాలక్ష్మమ్మ ఆలయాన్ని అభివృద్ధి చేయాలని తోడ్పడ్డారు. దురదృష్ట శాతం కొంతమంది వలన మృత్యు వార్త వినాల్సి వచ్చిందని పార్లపల్లి స్థానిక ప్రజలు శోకసముద్రంలో మునిగిపోయారు.

# అదానీ సోలార్ ప్రాజెక్టు విషయాన్ని సిఎం చంద్రబాబు పరిశీలిస్తున్నారు :ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్

విజయవాడ,నవంబరు 27,ప్రభాతవార్తప్రతినిధి: ఢిల్లీ పర్యటనలో ఉన్న ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్‌కల్యాణ్ నాన్‌స్టాప్ భేటీలతో బిజీబిజీగా గడుపుతున్నారు.. కేంద్రమంత్రులు గజేంద్రసింగ్ షెకావత్, సీఆర్ పాటిల్, అశ్విని వైష్ణవ్, నిర్మలా సీతారామన్ ఇలా పలువురు నేతలతో భేటీ అయిన పవన్ కల్యాణ్.. రాష్ట్రానికి సంబంధించిన కీలక అంశాలపై చర్చలు జరిపారు.. పవన్ కల్యాణ్ బుధవారం ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో భేటీ కానున్నారు. దానికి ముందు పలువురు కేంద్ర మంత్రులతో భేటీ అవుతున్నారు. ఈ క్రమంలో కేంద్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రి భూపేంద్ర యాదవ్ ను పవన్ కల్యాణ్ కలిశారు.. ఎర్రచందనం అమ్మకాలు, ఎగుమతుల ప్రక్రియను సింగల్ విండో విధానానికి మార్చాలని, దీని ద్వారా అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించే ఈ వేలంలో మెరుగైన ఫలితాలు వస్తాయని తెలియచేశారు. ఎర్రచందనం రక్షణ, స్మగ్లింగ్ నిరోధం, దుంగల అమ్మకం విషయంలో అనుసరిస్తున్న విధానాల మీద కేంద్ర మంత్రితో చర్చించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో భేటీకి ముందు పవన్ కల్యాణ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీలో మీడియాతో మాట్లాడిన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్.. గత ప్రభుత్వం అనేక అవకతవకలకు పాల్పడిందంటూ పేర్కొన్నారు. దీంతోపాటు.. ఆదానీ కేసు గురించి కూడా మాట్లాడారు.. అదానీ సోలార్ ప్రాజెక్టు విషయంలో సీఎం చంద్రబాబు పరిశీలిస్తున్నారంటూ పేర్కొన్నారు. అదానీ పవర్ విషయంలో లోతుగా పరిశీలించి నిర్ణయం తీసుకోవాలన్నారు. ఈ విషయంలో అంతర్జాతీయ స్థాయిలో ఏం జరిగింది అన్నది తెలుసుకోవాల్సి ఉందని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.దీనిపై మంత్రివర్గం కుడా చర్చిస్తోందన్నారు.గత ప్రభుత్వంలో అనేక అవకతవకలు జరిగాయన్నారు. స్వయంగా అప్పటి సీఎంగా వ్యవహరించిన వైఎస్ జగన్మోహనరెడ్డి స్వయంగా పలు అవి నీతి, అవక తవకలు బంగ్లాదేశ్‌లో ఇస్కాన్ ప్రచార కుడు చిన్మయి కృష్ణదాస్ అరెస్టును పవన్ కల్యాణ్ ఖండించారు. దీనిపై కలసికట్టుగా పోరాడదామని పిలుపునిచ్చారు. హిందువులను లక్ష్యంగా చేసుకున్న తీరు తమను తీవ్రంగా కలచివేస్తోందని



తెలిపారు. హిందువులపై అఘాయిత్యాలను ఆపాలని బంగ్లాదేశ్ ప్రభుత్వ తాత్కాలిక సారథి మహమ్మద్ యూనస్‌కు విజ్ఞప్తి చేశారు. బంగ్లాదేశ్ ఏర్పాటు కోసం భారత సైన్యం రక్తం చిందించిందని గుర్తుచేశారు. ఇందుకోసం దేశ వనరులు ఖర్చవడంతో పాటు మన ఆర్మీ జవాన్లు ప్రాణాలు కోల్పోయారని పవన్ ట్వీట్ చేశారు. బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న హింస చాలా బాధాకరమని.. తీవ్ర ఆవేదన చెందుతున్నామంటూ పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. బంగ్లాదేశ్ ఏర్పడిందే భారత సైన్యం త్యాగాలతో అని.. భారత్ లో మైనార్టీలను ఎలా చూస్తున్నాం, అక్కడ మైనార్టీ హిందువులను ఎలా చూస్తున్నారు..? అంటూ ఆవేదన వ్యక్తంచేశారు. పాలస్తీనాలో ఏదైనా జరిగితే స్పందించే ప్రముఖులు, బంగ్లాదేశ్‌లో జరిగే అంశాలపై ఎందుకు స్పందించరన్నారు.

# ప్రధాని అభీష్టంమేరకు నడుచుకుంటా...

## సిఎం పదవిపై ఏక్‌నాథ్ షిండే స్పష్టీకరణ



**ముంబయి, నవంబరు 27:** మహారాష్ట్ర ముఖ్యమంత్రి అభ్యర్థిఎంపిక పరంగా తాను ప్రధానమంత్రి నరేంద్రమోడీ తీసుకునే నిర్ణయానికే కట్టుబడి ఉంటానని మహారాష్ట్ర కేర్‌టేకర్ ముఖ్యమంత్రి ఏక్‌నాథ్‌షిండే ప్రకటించారు. దీనితో ఇప్పటివరకూ ముఖ్యమంత్రి పదవిపై ఉన్న సందిగ్ధానికి కొంతమేర స్పష్టత వచ్చినట్లయింది. దేశ ఆర్థికరాజధాని ముంబయి లాంటి మహానగరం ఉన్న మహారాష్ట్రలో కీలకమైన పదవికి అనుభవజ్ఞుడే ఉండాలన్నది బిజెపి అభిమతంగా ఉంది.

ఇప్పటివరకూ బిజెపి సంకీర్ణధర్మం ప్రకారమే ఏక్‌నాథ్‌షిండేను ముఖ్యమంత్రిని చేసి ఇద్దరు డిప్యూటి సిఎంలను ఏర్పాటుచేసింది. కానీ ఇపుడు మహారాష్ట్రలో ఏకైక అతిపెద్ద పార్టీగా అవతరించిన బిజెపి తన ఇష్టానికి అనుగుణంగా నడుచుకునే వీలు కూడా ఉంది. అయినా కూడా సంకీర్ణ ధర్మం పాటిస్తూ అభ్యర్థి ఎంపికపై తుదినిర్ణయానికి వస్తోంది. హైకమాండ్ కనుసన్నల్లో ఫడ్నవిస్ పేరు మాత్రమే వినిపిస్తోందని, మహారాష్ట్రలో కీలకమైన పదవులు అప్పగించడమా లేక షిండేను కేంద్రానికి తీసుకుపోవడమా అన్న సందిగ్ధత వ్యక్తం అవుతోంది. అయితే షిండే తన వర్గానికి కీలక పదవులతోపాటు తన కుమారుడికి కేంద్రకేబినెట్ ఇవ్వాలని పట్టుబడుతున్నట్లు తెలుస్తోంది. ఇక అజిత్‌పవార్ విషయానికి వస్తే తాను ఫడ్నవిస్‌కు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు ఇప్పటికే హైకమాండ్‌కు తేటతెల్లంచేసారు. ఈక్రమంలో మరోవైపునుంచి షిండే శివసేన వర్గీయులు బీహార్ ఫార్ములా పాటించాలని ఒత్తిడితీసుకు రావాలని షిండేవద్ద ప్రస్తావిస్తున్నారు. అయితే ఏక్‌నాథ్‌షిండే మాత్రం పార్టీ ముఖ్యమని భవిష్యత్తులో బాలసాహెబ్ స్థాపించిన శివసేనగా మనమే కొనసాగాలంటే పరిస్థితులకు అనుగుణంగా పోవాలని కేడర్‌కు చెపుతున్నట్లు సమాచారం. ఈక్రమంలో ఆలోచిస్తే షిండే కొంతమేర రాజీపడి తనకు, తనతోటి సీనియర్‌లకు కీలకమైన కేబినెట్‌పదవులు డిమాండ్ చేస్తున్నట్లు తెలుస్తోంది.

ముఖ్యమంత్రి పదవి ఎంపిక మాత్రం ప్రధాని మోడీ నిర్ణయానికి అనుగుణంగా నడుచుకుంటానని చెపుతున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం లీడ్‌లో బిజెపి ఉన్నందున మహారాష్ట్ర సిఎం ఎంపికలో బిజెపి ఇపుడు కీలక నిర్ణయం తీసుకుంటుందని తెలుస్తోంది. ఏది ఏమైనా గురువారం తెల్లవారేసరికి నిర్ణయం వెలువడక పోతే అనిశ్చితి, ఉత్కంఠ, ఎమ్మెల్యేల్లో నిస్పృహ, మంత్రిపదవుల ఆశావహుల్లో అసహనం పెరుగుతుందనడంలో సందేహంలేదు.



## ట్రంప్ ప్రైవేట్ జెట్‌ను పరిచయంచేసిన ఆయన మనుమరాలు కై ట్రంప్

**వాషింగ్టన్, నవంబరు 27:** అమెరికా అధ్యక్ష ఎన్నికల ప్రచారం నాటి నుంచి డొనాల్డ్ ట్రంప్ మనుమరాలు కై ట్రంప్ పేరు బాగా వినిపిస్తోంది. తాజాగా ఆమె మరోసారి వార్తల్లోకి వచ్చారు. అగ్రదేశానికి కాబోయే కొత్త అధ్యక్షుడు ట్రంప్ ప్రైవేట్ జెట్ లోపల ఎలా ఉంటుందో నెటిజన్లకు పరిచయం చేశారు. ఇందుకు సంబంధించిన వీడియోను యూట్యూబ్‌లో పోస్టు చేయగా అది వైరల్ అవుతోంది. కై డొనాల్డ్ ట్రంప్‌జూనియర్ కుమార్తె. ఈ టీనేజర్ ఇటీవల తన తాతయ్యతో కలిసి స్పేస్‌ఎక్స్‌కు చెందిన ఓ భారీ స్టార్‌షిప్ రాకెట్ ప్రయోగాన్ని వీక్షించడానికి టెక్సాస్‌లోని బ్రౌన్‌విల్లేకు వెళ్లారు. అప్పుడు ఈ ప్రైవేట్ జెట్‌లో ప్రయాణించారు. తర్వాత రాకెట్ లాంచింగ్‌ను వీక్షించారు. దానికి సంబంధించిన దృశ్యాలను షేర్ చేసిన కై ఎలాన్ మస్క్‌తో కలిసి స్పేస్‌ఎక్స్‌లో లాంచింగ్‌ను వీక్షించాను అని రాసుకొచ్చారు. ఈ వీడియోలో కై తన స్నేహితురాలితో కలిసి జెట్ లోపల సందడి చేశారు.

## సామాజిక మాధ్యమాల వినియోగంపై చట్టం తెచ్చిన ఆస్ట్రేలియా!



**మెల్‌బోర్న్, నవంబరు 27:** పిల్లలపై సామాజిక మాధ్యమాల ప్రభావాన్ని అరికట్టేందుకు ఆస్ట్రేలియా ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. 16 ఏళ్ల లోపు పిల్లలు సామాజిక మాధ్యమాలు వినియోగించకుండా ఓ చట్టం తీసుకురాబోతోంది. ఇందుకు సంబంధించిన బిల్లుకు ఆస్ట్రేలియా ప్రతినిధుల సభ బుధవారం ఆమోదం తెలిపింది. ఇక దీనికి సెనెట్ ఆమోదం తెలిపితే చట్టరూపం దాల్చనుంది. బుధవారం ఈ బిల్లును సభలో ప్రవేశపెట్టగా 102 ఓట్లతో ఆమోదం పొందింది. మెజారిటీ పార్టీలు ఇందుకు అనుకూలంగా ఓటెయ్యగా సభలో 13 మంది మాత్రం వ్యతిరేకించారు. ఒకవేళ ఈ వారంలోనే ఇది చట్టరూపం దాల్చితే సామాజిక మాధ్యమాలపై ఆదేశాలు జారీ చేస్తారు. తమ ప్లాట్‌ఫామ్‌ల్లో వయో పరిమితులు ఎలా అమలుచేస్తారన్న దానిపై సామాజిక మాధ్యమాలు పనిచేసేందుకు ఒక ఏడాది పాటు సమయం ఇవ్వనున్నారు.

## సనాతన ధర్మరక్షణబోర్డు ఏర్పాటుకు దాఖలైన పిటిషన్ కొట్టివేసిన ఢిల్లీ హైకోర్టు

**న్యూఢిల్లీ, నవంబరు 27:** సనాతన్‌ధర్మరక్షా బోర్డు ఏర్పాటును కోరుతూ దాఖలయిన ప్రజాప్రయోజనాల వ్యాజ్యాన్నిఢిల్లీ హైకోర్టు బుధవారం తోసిపుచ్చింది. అలాంటి బోర్డు ఏర్పాటుచేయాలని తాము అధికారులను ఆదేశించలేమని విధానపరమైన నిర్ణయం అవుతుందని కోర్టుకు రావడంకంటే ముందు ప్రభుత్వాన్ని సంప్రదించాలని చీఫ్‌జస్టిస్‌మన్మోహన్ సారథ్యంలోని ధర్మాసనం స్పష్టంచేసింది. మీరు ప్రభుత్వం వద్దకు వెళ్లండి. మేం ఎలాంటి ఆదేశాలు ఇవ్వలేం. వాళ్లు ఈ అంశాన్ని పార్లమెంటులో చర్చిస్తారు. ఈ విషయమంలో మేం చేయగలిగేది ఏమీలేదుఅని జస్టిస్ తుషార్‌రావ్ గేదెల అన్నారు. పిటిషనర్ తరపు న్యాయవాది తన వాదన వినిపిస్తూ ఇతర మతాల్లో వారికి సంబంధించిన బోర్డులున్నాయని, ఇతర మతాలను అనుసరించేవారినుంచి రక్షణకోసం బోర్డు అవసరం ఉందనిఅన్నారు. తమ విజ్ఞప్తిపై కేంద్రం నుంచి ఎలాంటి స్పందన రాలేదని కోర్టుకు తెలిపారు. అయితే పిటిషనర్‌కోరినట్లు తాము ఆదేశాలివ్వలేమని కోర్టువెల్లడించింది. ప్రభుత్వాన్ని ఆశ్రయించేందుకు పిటిషనర్‌కు స్వేచ్ఛఇస్తూ పిటిషన్‌ను క్లోజ్‌చేస్తున్నట్లు స్పష్టంచేసింది.

## ఇజ్రాయెల్, హెజ్‌బొల్లా కాల్పుల విరమణకు జి7 మద్దతు



**ఫియుగ్గి,(ఇటలీ), నవంబరు 27:** ఇజ్రాయెల్, లెబనాన్ మిలిటెంట్‌గ్రూప్ హెజ్‌బొల్లాలమధ్య కాల్పుల విరమణకు జి7 దేశాలు ఏకగ్రీవంగా ఆమెదం తెలిపాయి. అయితే ఇజ్రాయెల్‌పై జారీ అయిన అంతర్జాతీయ క్రిమినల్‌కోర్టు వారంట్ మాత్రం సమావేశంలో ప్రస్తావనకు రాలేదు. జి7 దేశాల విదేశాంగమంత్రుల సదస్సులో ఈ నిర్ణయం ప్రకటించారు. గాజాపై యుద్ధంపరంగా అంతర్జాతీయ కోర్టు వారంట్‌ను అమలుచేస్తారా అన్నది ప్రశ్నార్థకమే. అయితే ఇటలీ మాత్రం జి7 సమావేశం అజెండాలో ఐసిసి వారంట్‌ను తీసుకొచ్చింది. ఈ అంశంపై సభ్యులు విడిపోయారు కూడా. ఇటలీప్రధానమంత్రి జార్జియా మెలోని ఇజ్రాయల్‌కు గట్టిమద్దతుదారుగా నిలిచారు. అదువల్లనే ఆదేశంనుంచే ముందు అజెండాలో చేర్చినట్లు తెలుస్తోంది. అమెరికా ఇజ్రాయెల్‌కు అత్యంత స్నేహపూర్వకదేశం. కోర్టుసభ్యదేశాల్లో ప్రాతినిధ్యంలేదు. అయితే ఇజ్రాయెల్‌కూడా అంతర్జాతీయంగా వస్తున్న మానవతా వాద ఉదార స్వభావాలను గౌరవించాల్సిందేనని జి7 దేశాలు చెపుతున్నాయి. జి7 సభ్యులు కెనడా, ఫ్రాన్స్, జర్మనీ, ఇటలీ, జపాన్, యుకె, యుఎస్ఎ దేశాలు అంతర్జాతీయ మానవతా చట్టాలకు లోబడి ఉండాలని నిర్ణయించుకున్నాయి. ఇటలీ గడ్డపై అడుగుపెడితే నెతన్యాహును అరెస్టుచేస్తారా అన్న చర్చకూడా జరిగింది.

విదేశాంగమంత్రి ఆంటోనియో టాజాని మాట్లాడుతూ కోర్టు ఏర్పాటు ఒప్పందంలో భాగస్వామ్యం లేనపుడు వారంట్లను అమలుచేయడం వీలుకాదని చెప్పారు. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌కు ఇదే వర్తించినపుడు ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహుకు కూడా అదే అన్వయించాల్సి ఉంటుందని అభిప్రాయం వ్యక్తంచేసారు. ప్రస్తుతం జరిగే జి7 విదేశాంగమంత్రుల సమావేశం బైడెన్ హయాంలో అమెరికాకు చిట్టచివరి సమావేశం అని చెప్పాలి. ఇందుకు సంబంధించి ఇజ్రాయెల్, హెజ్‌బొల్లాలమధ్య కాల్పుల విరమణ త్వరలోనే అమలుకు రావచ్చని జి7 దేశాలు నిర్ణయానికి వచ్చాయి. అమెరికా విదేశాంగ మంత్రి ఆంటోని బ్లింకెన్ మాట్లాడుతూ గాజాలో కాల్పుల విరమణ ప్రతిపాదనలను మరింత వేగవంతం చేసేందుకు కృషిచేస్తామన్నారు.

## విమానాలకు 994 బూటకపు బెదరింపు కాల్స్

### పార్లమెంటులో కేంద్ర మంత్రి వెల్లడి



**న్యూఢిల్లీ, నవంబరు 24:** భారత విమానయాన సంస్థలకు ఈ ఏడాది ఇప్పటివరకూ 994 భూటకపు బాంబు బెదిరింపులు వచ్చినట్లు కేంద్ర విమానయానశాఖసహాయ మంత్రిమురళీధర్ మోహోల్ తెలిపారు. 2022 నుంచి 2024 నవంబరు 13వరకూ మొత్తం 1143 బాంబు బెదిరింపులు నమోదయ్యాయని వెల్లడించారు. ఇలాంటి బెదిరింపులు క్రమంగా పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తంచేసారు. అయితే బెదిరింపులకు పాల్పడుతున్నవారి ప్రాంతం గురించి సరైన సమాచారం తెలికపోవడంవల్ల దర్యాప్తులో జాప్యం జరుగుతున్నదని అన్నారు. ఇటువంటిచర్యలను కట్టడిచేయడానికి పౌర విమానయాన భద్రతామండలి ఏవియేషన్ సెక్యూరిటీ రెగ్యులేటర్ కృషి చేస్తున్నాయని మంత్రి తెలిపేర్కొన్నారు. ఇందులో భాగంగా విమానాశ్రయాలకు వచ్చే బెదిరింపులపై దర్యాప్తు చేయడంకోసం బాంబు థ్రెట్ అసెస్‌మెంట్ కమిటీని ఏర్పాటు చేసామన్నారు. ఇటీవల భారత్‌కు చెందిన విస్తారా ఎయిరిండియా, ఇండిగో, ఆకాశ ఎయిర్, స్పైస్‌జెట్,స్టార్ ఎయిర్ అలయన్స్ ఎయిర్ సహా వివిధ భారతీయ విమానయాన సంస్థలకు వరుసగా భూటకపు బెదిరింపులు రావడంతో ప్రయాణీకులు, ఎయిర్‌లైన్స్ సిబ్బంది తీవ్ర భయాందోళనలకు గురయ్యారు. దీనితో పలు సామాజిక మాధ్యమ వేదికలకు కేంద్ర ఐటిశాఖ మార్గదర్శకాలు జారీచేసింది. భూటకపు బెదిరింపులకు పాల్పడిన పులువరు వ్యక్తులను పోలీసులు అరెస్టు చేసామని మంత్రి పార్లమెంటులో వివరించారు.

## కాంగ్రెస్‌కు రబ్బరుస్టాంప్‌గా ఉండే ప్రశ్నేలేదు

### ఇండియా కూటమికి టిఎంసి సంకేతాలు



**న్యూఢిల్లీ, నవంబరు 27:** మహారాష్ట్ర, హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘోర పరాజయంతో ఇండియా కూటమిలో లుకలుకలు బయలుదేరాయి. కూటమిలో చీలికలను ముందే పసిగట్టిన తృణమూల్‌కాంగ్రెస్ కూటమిని హెచ్చరించింది. కాంగ్రెస్ నిర్ణయాలకు తాము రబ్బర్‌స్టాంప్ కాబోమని కుండబద్దలుకొట్టినట్లు స్పష్టంచేసింది. కాంగ్రెస్ ఏకపక్ష నిర్ణయాలను తాము వ్యతిరేకిస్తున్నట్లు టిఎంసి అధినేత్రి కూటమి నేతలకు స్పష్టంచేసినట్లు తెలుస్తోంది. విజయం పక్కా అనుకున్న హర్యానాలో ఓటమి,మహారాష్ట్రలో కూడా సీట్ల పంపకంలో వచ్చినతేడాలతో ఓటమి చవిచూడాల్సి వచ్చింది. మొదటినుంచి ఇండియా కూటమిలో వ్యతిరేక స్వరం వినిపిస్తున్న బెంగాల్ సిఎం మమతా బెనర్జీ మరోసారి బిగ్‌బాంబ్ పేల్చారు. కాంగ్రెస్‌కు షాక్‌ఇస్తూ టిఎంసి కీలకనిర్ణయం తీసుకుంది. పార్లమెంటు సమావేశాల్లో కూటమిలో చీలికకు సంకేతాలిస్తూ కాంగ్రెస్ తీరుపై టిఎంసి నేతలు విమర్శల దాడిచేసారు.

మిత్రపక్షం కాంగ్రెస్ నిర్ణయాలకు తాము రబ్బర్ స్టాంప్ కాబోమని టిఎంసి అధినేత్రి వెల్లడించినట్లుగా పార్టీప్రకటించింది. పార్లమెంట్‌లో బెంగాల్‌ప్రజల సమస్యలను లేవనెత్తేవిధంగా సభను నిర్వహించాలనికోరింది. అవినీతిపై పార్లమెంట్‌లో చర్చకొనసాగిస్తూనే రాష్ట్రప్రజల కోసం తాము చర్చలు కొనసాగాలని కోరుకుంటున్నట్లు తెలిపింది. బెంగాల్‌కు నిధుల కొరత ఉందని, కేంద్రంనుంచి రావాల్సిన నిధులు రాలేదని, అనేక సమస్యలున్నాయని, వాటిని పార్లమెంట్‌లో చర్చించాలనుకుంటున్నామని టిఎంసి ఎంపిలు వెల్లడించారు. పశ్చిమ బెంగాల్‌లో ఇటీవల జరిగిన ఉప ఎన్నికలు, అటు సార్వత్రిక ఎన్నికల్లోకూడా టిఎంసి ఘనవిజయం సాధించింది. మొత్తం 40 స్థానాల్లో 29 స్థానాలు గెలిచింది. ఉప ఎన్నికల్లో మొత్తం అసెంబ్లీ స్థానాలనుగెలుచుకుంది. ఇదే సమయంలో కాంగ్రెస్ ఒంటరిగా పోటీచేసి ఓటమి పాలవడంపైనా టిఎంసి ఘాటైన విమర్శల దాడిచేసింది. దీనికితోడు కాంగ్రెస్ తమకు ఎన్నికల భాగస్వామి కానేకాదని ఇండియా కూటమిలో సభ్యులయినంతమాత్రాన కాంగ్రెస్ చెప్పినట్లు నడుచుకోవాలని లేదని కాంగ్రెస్ ఏకపక్ష నిర్ణయాలను ఆమోదించలేమని అధినేత్రి మమతా బెనర్జీ తమ ఎంపిలకు సూచించినట్లు సమాచారం.

## బంగ్లాదేశ్‌లో మైనార్టీలపై పెరుగుతున్న దాడులు

**ఢాకా, నవంబరు 27:** బంగ్లాదేశ్‌లో మైనార్టీలపరిస్థితి మరింత ఆందోళనకరంగా ఉందని ఆదేశ విదేశాంగశాఖ మాజీ మంత్రి హసన్‌మహమూద్ ఆందోళన వ్యక్తంచేసారు. భారత్‌పై వ్యతిరేక ప్రచారాన్ని పెంచడం, తీవ్రవాద శక్తులనుప్రోత్సహించడం వంటివి బంగ్లాదేశ్‌ను పూర్తి అరాచకంగా మారుస్తున్నాయని చెప్పారు. మహమ్మద్‌యూనస్ నేతృత్వంలోని తాత్కాలిక ప్రభుత్వం చర్యలే ఇందుకుకారణమని విమర్శించారు. ఇస్కాన్ ప్రతినిధిచిన్మయ్‌కృష్ణదాస్‌ప్రభు అరెస్టు అనంతర పరిణామాలపై ఆయన స్పందించారు. ప్రస్తుతం ఆదేశంలోపరిస్థితులు అధ్వాన్నంగా మారాయని, హిందూ,బౌద్ధ దేవాలయాలపై తరచూ దాడులు జరుగుతున్నాయన్నారు.

దేశంలో ఎక్కడో ఒకచోట మైనార్టీలు, ముఖ్యంగా



హిందువులపై దాడులు జరుగుతూనే ఉన్నాయని, షేక్‌హసీనా రాజీనామా అనంతరం గతంలో నిషేధానికి గురైన బంగ్లాదేశ్ జమాతే ఇస్లామీ వంటి తీవ్రవాద సంస్థలు మళీ రెచ్చిపోతున్నాయని అన్నారు.

ఈ తీరును చూస్తుంటే మైనార్టీ వ్యతిరేక భావజాలం పెరుగుతున్నట్లు స్పష్టం అవుతున్నదన్నారు. హసీనా కేబినెట్‌లో సీనియర్ మంత్రిగాపనిచేసిన ఆయన ప్రస్తుతం అజ్ఞాతంలో ఉన్నారు. హసీనా వెళ్లినతర్వాత దేశంలో రాజకీయ శూన్యత ఏర్పడిందని, అదే సమయంలో తీవ్రవాద సంస్థలు రెచ్చిపోతుండటం తీవ్ర ఆందోళన కలిగిస్తోందన్నారు. వీటిలో విదేశీ జోక్యం ఉందని ఆరోపించిన ఆయన ఢాకాలోని పాక్ రాయబార సంస్థముందు చోటుచేసు కుంటున్న కార్యకలాపాలనుదహరించారు. కొన్ని తీవ్రవాద సంస్థలతో పాకిస్థాన్ సన్నిహితంగా మెలుగుతోందని బంగ్లా విదేశాంగమంత్రి



## డిసెంబర్ 4న షార్ నుంచి విదేశీ ఉపగ్రహ ప్రయోగం

### ఎస్ఎల్‌వి సి-59 రాకెట్ ద్వారా యూరోపియన్ ఉపగ్రహాం నింగికి

**శ్రీహరికోట (తడ), నవంబరు 27 ప్రభాతవార్త:** భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇటీవల మన భారీ ఉపగ్రహం జిశాట్-20ని ఎలాన్ మస్క్‌కు చెందిన ఫాల్కన్-9 రాకెట్ ద్వారా అంతరిక్షంలోకి ప్రవేశపెట్టింది. ప్రస్తుతం అది జరిగిన రెండువారాల వ్యవధిలో మన శ్రీహరికోట నుంచి యూరోపియన్ స్పేస్ ఏజన్సీకిచెందిన ప్రోబా-3 ఉపగ్రహాన్ని ప్రయోగించనుంది. ఈ రెండు సంఘటనలు ద్వారా విదేశీ రాకెట్లు, ఉపగ్రహాల ప్రయోగాలలో ఇతర దేశాలతోను ఇస్రో సంబంధాలు మెరుగుపరుచుకున్నట్లు స్పష్టమవుతోంది. డిసెంబరు 4న పిఎస్ఎల్‌వి సి-59 రాకెట్ ద్వారా షార్‌లోని మొదటి ప్రయోగ వేదిక నుంచి ప్రోబా-3ని ప్రయోగిస్తున్నారు.

ఇది ఒకే ఉపగ్రహంగా చెప్తున్నప్పటికీ మరో రెండు కీలకమైన ఉపకరణాలను అమర్చినట్లు తెలుస్తోంది. ఆక్యూటర్ మరియు కరోనా గ్రాఫ్‌ల పరిశోధనల కోసం వీటిని ప్రయోగిస్తున్నారు. ఇప్పటికే రాకెట్ అనుసంధానం పనులు దాదాపు పూర్తి చేశారు. శ్రీహరికోటలో ఇస్రో శాస్త్రవేత్తలతో పాటు యూరోపియన్ శాస్త్రవేత్తలు కూడా సందడి చేస్తున్నారు. రాకెట్‌ను డిసెంబరు 4న సాయంత్రం 4 గంటలకు ప్రయోగించడానికి శాస్త్రవేత్తలు సిద్ధమయ్యారు.

## ఒక్కో అమెరికా పౌరుడిపై రూ.91 లక్షల రుణభారం

**వాషింగ్టన్, నవంబరు 27:** అగ్రరాజ్యం అప్పుల కుప్పగా మారుతోంది. కొత్త అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరిస్తున్న డొనాల్డ్‌ట్రంప్‌కు ఈ అప్పుల భారం పెద్ద సవాల్ అనే చెప్పాలి. తాజా లెక్కల ప్రకారం అమెరికారుణం ఏకంగా 36 లక్షలకోట్ల డాలర్లకు చేరింది. భారత కరెన్సీలో ఇది అక్షరాలా 3035 లక్షలకోట్లరూపాయలు. ఈ ఏడాది రెండు లక్షలకోట్ల డాలర్ల రుణం పెరిగింది. ఇపుడు పగటున ఒక్కో అమెరికా పౌరుడిపైనా రూ.91 లక్షల అప్పు ఉన్నట్లు ఆర్థికవేత్తల గణాంకాలు చెపుతున్నాయి. గత కొన్ని దశాబ్దాలుగా అమెరికా అప్పులు ఏటేటా భారీగా పెరుగుతున్నాయి. 2000వ సంవత్సరంలో సుమారు 5.7 లక్షల కోట్ల డాలర్ల రుణం ఉంటే 2020 నాటికి 23.2 లక్షలకోట్ల డాలర్లకు పెరిగింది. కొవిడ్ మహమ్మారి అమెరికా ఆర్థిక వ్యవస్థను భారీగా దెబ్బతీసింది. దీనితో అప్పుల భారం అమాంతం పెరిగింది. కొవిడ్ మొదలైననాటినుంచి అమెరికా రుణాలు 16 లక్షలకోట్ల డాలర్లుపెరిగాయి. ప్రపంచంలోని అనేక దేశాల ఆర్థికవ్యవస్థల విలువలకంటే అమెరికా రుణభారం అధికంగా ఉంది.

ఇపుడు కొత్త అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ నకు పెద్దసవాల్ అవుతోంది. వడ్డీభారంతోపాటు పెరుగుతున్న ద్రవ్యోల్బణం, అంతర్జాతీయ పరిణామాలనేపథ్యంలో జాతీయభద్రతకు ఖర్చు పెంచాల్సిన పరిస్థితులే రుణభారం పెరుగుదలకు దోహదంచేస్తున్నాయి. అధిక పన్నులు, వడ్డీరేట్లను తగ్గిస్తానని ట్రంప్ కూడా ఎన్నికల్లో హామీ ఇచ్చారు. ఇపుడున్న పరిస్థితుల్లో ఆయనకు ఈ హామి నిలబెట్టుకోవడం మరికొంత కష్టం అవుతుందని ఆర్థికవేత్తల అంచనా.

## ఇస్కాన్‌ను నిషేధించాలంటూ బంగ్లా హైకోర్టులో పిటిషన్

**ఢాకా, నవంబరు 27:** బంగ్లాదేశ్ జెండాను అగౌరవపరిచారనే ఆరోపణలపై ఇస్కాన్‌కు చెందిన చిన్మయ్ కృష్ణదాస్‌ప్రభును ఢాకా విమానాశ్రయంలో పోలీసులు అరెస్టుచేసారు. అంతేకాకుండా ఇస్కాన్‌ను నిషేధిత జాబితాలో చేర్చాలంటూ బంగ్లా హైకోర్టులో పిటిషన్‌కూడా దాఖలుచేసారు. ఇస్కాన్ సంస్థ కార్యకలాపాలపై దృష్టిసారిస్తున్నట్లు ఢాకా ప్రభుత్వ వర్గాలు చెప్పాయి ఈపిటిషన్‌ను పరిగణనలోనికి తీసుకున్న హైకోర్టు దేశంలోని శాంతిభద్రతల పరిస్థితిని గురువారం ఉదయంలోగా నివేదించాలని అటార్నీ జనరల్‌ను హైకోర్టు ఆదేశించింది. అక్కడి పరిస్థితులు క్షీణించకుండా చూడాలని కోర్టుప్రభుత్వాన్ని ఆదేశించింది. ఇస్కాన్‌కు చెందిన చిన్మయ్‌కృష్ణదాస్ గతనెలలో అక్కడ ఒక ర్యాలీలో పాల్గొన్నారు. ఈ క్రమంలో బంగ్లాదేశ్ జెండానుద్దేశించి పలు వివాదాస్పద వ్యాఖ్యలు చేసారు. దీనితో ఢాకా విమానాశ్రయంలో ఆయన్ను పోలీసులు అరెస్టుచేసారు. మరోవైపు కృష్ణదాస్ అరెస్టును వ్యతిరేకిస్తూ పలు సంఘాలు ఆందోళనకు దిగాయి. బంగ్లాదేశ్‌లో ఇప్పటికే హిందువులు మైనార్టీలపై తీవ్రవాద గ్రూపులు దాడులకు దిగుతున్న క్రమంలో ఈ పిటిషన్ దాఖలుచేయడం భారత్ ఆందోళన వ్యక్తంచేస్తోంది. బంగ్లాదేశ్‌లో శాంతియుతంగా నిరసన తెలుపుతున్న మైనార్టీలపై దాడులు సరికాదని, హిందువులు,మైనార్టీలందరికీ భద్రత కల్పించాలని బంగ్లాదేశ్ అధికారులను కోరింది. బంగ్లాదేశ్‌లో హిందూ, మైనార్టీలపై దాడులు పెరుగుతున్న సంగతి తెలిసిందే. ఇప్పటివరకూ రెండువేలకుపైగా దాడులు జరిగాయని అంతర్జాతీయ మానవహక్కుల వేదికలుసైతం ప్రకటిస్తున్నప్పటికీ బంగ్లా తాత్కాలిక ప్రభుత్వంలో మాత్రం ఎలాంటి స్పందనలేదు.

## పికప్‌వ్యాన్, ట్రక్కు ఢీ

### నలుగురుమహిళల మృతి

### 16 మందికి తీవ్రగాయాలు



**అహ్మదాబాద్, నవంబరు 24:** పికప్‌వ్యాన్,ట్రక్కు ఢీకొన్న సంఘటనలో నలుగురు మహిళలు దుర్మరణం పాలుకాగా మరో 16 మందికి తీవ్ర గాయాలయ్యాయి. గుజరాత్‌లోని సురేందర్ నగర్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. స్థానిక పోలీస్ ఇన్‌ఛార్జి ఐబివాల్వి మాట్లాడుతూ చోటిలా ప్రాంతంలో ఈప్రమాదం జరిగిందని చెప్పారు. వ్యాన్‌లో 20 మంది ప్రయాణిస్తున్నారని, ప్రమాదం జరిగిన వెంటనే తీవ్రగాయాల పాలయివారు ఆసుపత్రికి వెళ్లారన్నారు. వారికి చికిత్స జరిగిందని తెలిపారు. ఇద్దరు మహిళలు స్పాట్‌లోనే చనిపోయారని,మరో ఇద్దరు తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో చేరారని, వారు కూడా మృతిచెందినట్లు వైద్యులు ధృవీకరించినట్లు తెలిపారు. మృతదేహాలను పోస్టుమార్టంకోసం పంపించినట్లు తెలిపారు. రోడ్డుసైడు ధాబావద్ద ఆగేందుకు ట్రక్కు కుడివైపునకు తిరిగిందని, అదేనక్రమంలో వ్యాన్ ఎదురుగా వస్తోందని, అదుపు తప్పి ట్రక్కును ఢీకొన్నట్లు తెలిపారు. గాయాల పాలయినవారు రాజ్‌కోట్‌ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి చికిత్సచేయించుకున్నారని, మృతుల్లో 72 ఏళ్ల మాగ్జిబెన్ రెథారియా, 60 ఏళ్ల గాలాల్‌బెన్ రెథారియా, 65 ఏళ్ల మంజూబెన్ రెథారియా, 68 ఏళ్ల గౌరీబెన్ రెథారియాలున్నారని తెలి పారు.

అంతకుముందు ఇదే నెలలో 18వ తేదీ ఆరుగరు చనిపోయారు. వారిలో ముగ్గరు చిన్నా రులు కూడా ఉన్నారు. మరో నలుగురు గాయపడ్డారు. ఒక ప్రైవేటు వ్యాన్ గుజరాత్‌లోని భారుచ్‌జిల్లాలో ఒక ట్రక్కును ఢీకొనడంతో ఈ ప్రమాదంజరిగింది. కాగా బుధవారంనాటి ప్రమాదంలో 20 మంది ప్రయాణీకులు లింబ్డి తాలూకాలోని షియాని గ్రామంనుంచి సోమనాథ్‌కు వెళుతున్నారని పోలీసులు తెలిపారు.

## ఆగ్రా ఎక్స్‌ప్రెస్‌వేపై ప్రమాదం

### నలుగురు వైద్యులు, ల్యాబ్ టెక్నీషియన్ మృతి



**లక్నో, నవంబరు 24:** లక్నో, ఆగ్రా ఎక్స్‌ప్రెస్‌వేపై బుధవారం ఉదయం జరిగినరోడ్డుప్రమాదంలో నలుగురు డాక్టర్లు, ఒక ల్యాబ్ టెక్నీయషన్ మృతిచెందారు. వీరంతా కూడా ఉత్తరప్రదేశ్ వైద్య విశ్వవిద్యాలయానికి చెందినవారని సైఫాయినుంచి కారులో వెళుతున్నట్లు పోలీసులు తెలిపారు. అత్యంత వేగంగా వస్తున్న ఎస్‌యువి అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొట్టింది. ఎదురుగా వస్తున్న ఒక ట్రక్కును ఢీకొని ఎస్‌యువి నిలిచింది.

ఎస్‌పీ అమిత్‌కుమార్ ఆనంద్‌మాట్లాడుతూ తెల్లవారుఝామున మూడు గంటలకు ఈ ప్రమాదం జరిగిందని, ఎస్‌యువి డివైడర్‌ను ఢీకొనడంతో తీవ్రంగా దెబ్బతిన్నట్లు తెలిపారు. కారులో ప్రయాణిస్తున్న నలుగురు వైద్యులు, ల్యాబ్ టెక్నీషియన్‌లు అక్కడే మృతిచెందినట్లు తెలిపారు. మరోవ్యక్తి పిజి విద్యార్థి తీవ్రగాయాల పాలయినట్లు తేలింది. ఆతడిని భీమ్‌రావ్ అంబేద్కర్ వైద్యకళాశాల ఆసుపత్రిలో చేర్చామన్నారు. మృతులు ఆగ్రాకు చెందిన 29 ఏళ్ల అనిరుధ్‌వర్మ, డాక్టర్ సంతోష్‌కుమార్‌మౌర్య, కన్నౌజ్‌కు చెందిన డా.అరుణ్‌కుమార్, బరేలికి చెందిన డా.నర్దేవ్‌లు కాగా ల్యాబ్‌టెక్నీషియన్ వయసు 38 ఏళ్లనితెలిపారు. సర్కిల్ అధికారి డా.ప్రియాంక బాజ్‌పాయ్ మాట్లాడుతూ తీవ్రగాయాల పాలయిన జైవీర్‌సింగ్ (39)మొరాదాబాద్‌కు చెందినవాడని, ఆతడిని తిర్వా వైద్యకళాశాలలో చేర్చామని తెలిపారు. మృతదేహాలను పోస్టు మార్టంకు పంపించినట్లు తెలిపారు.

# అగ్ని బాధితులకు ప్రజా ప్రతినిధులు సాయం

**ఆనందపురం, నవంబర్, 27, ప్రభాతవార్త**



ఆనందపురం పంచాయతి పోడుగుపాలెం గ్రామంలో ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదలో పూరిల్లు దగ్ధం కాగా ప్రజా ప్రతినిధులు బుధవారం తమ వంతు సాయం అందించారు. బంటుపిల్లి కళావతి అనే మహిళ పూరిల్లు అగ్ని ప్రమాదంలో పూర్తి గా కాలి పోగా ఆనందపురం సర్పంచ్ చందక లక్ష్మి బాధిత కుటుంబానికి 50 కిలోల బియ్యం, నిత్యవసర సరుకులు, రూ.2 వేలు నగదును, ఉప సర్పంచ్ బంటుపిల్లి రవణమ్మ 25 కిలోల బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో చందక అప్పల స్వామి, సినగం రామారావు పాల్గొన్నారు.

## అయ్యప్ప నిత్యాన్నదానానికి
# హీరో కంచర్ల ఉపేంద్ర రూ.3 లక్షల విరాళం

**జగదాంబ, నవంబర్, 27, ప్రభాతవార్త**



ఉపకార్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత డా. కంచర్ల అచ్యుతరావు తనయుడు సినీ హీరో కంచర్ల ఉపేంద్రబాబు తన ఉదారతను చాటుకున్నారు. జాతీయ రహదారి ముస్లిం తాడిచెట్లపాలెం (ఆంధ్రజ్యోతి సమీపం)లో ఎరిమేలి అయ్యప్ప అన్న సమారాధన సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో నిత్యాన్నదానం కొనసాగుతున్న సంగతి తెలిసిందే. ఈ అన్న సమారాధనకు బుధవారం ఉదయం తన వంతుగా మూడు లక్షల రూపాయలను ట్రస్టు సభ్యులకు చెక్కు రూపంలో ఉపేంద్ర బాబు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన తండ్రి కంచర్ల అచ్యుతరావు అనుసరిస్తున్న సేవా స్ఫూర్తితో తాము ముందుకు సాగుతున్నానన్నారు. ఇటు వంటి బృహత్తరమైన ఆధ్యాత్మిక కార్యక్రమంలో తాము పాలుపంచుకోనే భాగ్యం కలుగడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. ఎరిమెలి అయ్యప్ప సేవా ట్రస్ట్ మాలధారణ చేసిన స్వాముల కోసం ప్రతీ సంవత్సరం నిత్య అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చెయ్యడం అభినందనీయమని కొనియాడారు. ట్రస్ట్ సభ్యులు మాట్లాడుతూ ఉపేంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు.

# కీచక ఉపాధ్యాయులకు జైలు, జరిమానా

**ఆనందపురం, నవంబర్, 27, ప్రభాతవార్త**

విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పవలసిన ఉపాధ్యాయులు వారి పట్ల అమానుషంగా, అసభ్యకరంగా ప్రవర్తించడంతో పోక్సో న్యాయస్థానం ప్రత్యేక న్యాయమూర్తి ఆ కీచక ఉపాధ్యాయులకు జైలు శిక్ష, జరిమానా విధించారు. ఆనందపురం పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఆనందపురం ప్రాథమికోన్నత పాఠశాలలో తగరపువలస ఆదర్శ నగర్ కు చెందిన గుడే వెంకటేశ్వరరావు, నక్కవానిపాలేనికి చెందిన సొండి సుందర రావు ఉపాధ్యాయులుగా పనిచేస్తున్నారు. 2019 ఆగస్టు 14న అదే పాఠశాలకు చెందిన ఇద్దరు బాలికలు స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించడాని కని శిక్షణ పొందడానికి పాఠశాలకు వెళ్లారు. కాగా ఆ ఇద్దరు చిన్నారులను శిక్షణ పేరుతో ఉపాధ్యాయులు సుందర రావు, వెంకటేశ్వరరావు మేడ పైకి తీసుకొని వెళ్లారు. అక్కడ బాలికల పట్ల అమానుషంగా ప్రవర్తించారు. బాలికలను వివస్త్రలను చేసి వీడియోలు తీసి బాలికల పట్ల అనుచితంగా ప్రవర్తించారు. కాగా శిక్షణ కోసం వచ్చిన ఇద్దరు బాలికలు కనిపించకపోవడంతో ఇద్దరు మహిళా ఉపాధ్యాయులు వారిని వెతుక్కుంటూ మేడ పైకి వెళ్లారు. అక్కడ మేడపై ఉన్న ఒక తరగతి గదిలో ఉపాధ్యాయులు బాలికల పట్ల అసభ్యంగా ప్రవర్తించడాన్ని గమనించి వెంటనే మహిళా ఉపాధ్యాయులు ఆనందపురం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు అప్పట్లో ఉపాధ్యాయులు సుందరరావు వెంకటేశ్వరరావులపై పోలీసులు కేసు నమోదు చేసి నిందితులను కోర్టులో హాజరు పరిచారు. సాక్షాదారాలను పరిశీలించిన పోక్సో ప్రత్యేక న్యాయస్థానం న్యాయమూర్తి ఆనందిని ఒక్కొక్క ఉపాధ్యాయుడకు ఏడాది జైలు శిక్ష, రూ.25 వేలు చొప్పున జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు. జరిమానాలు మొత్తాలను బాధితులకు పరిహారంగా అందజేయాలని న్యాయమూర్తి ఆతీర్పులో పేర్కొన్నారు.

# విమ్స్ ఉద్యోగుల దాతృత్వం..

**అంతుచిక్కని వ్యాధితో బాధ పడుతున్న సహచరుడి కుమారుడికి ఆర్థికసాయం**

**విమ్స్ డ్కెరెక్టర్ కే. రాంబాబు చేతుల మీదుగా సొమ్ము అందజేత**

**ఆరిలోవ, నవంబర్, 27, ప్రభాతవార్త**



తోటి ఉద్యోగి కుమారుడికి అంతు చిక్కని అరుద్కెన వ్యాధి కబళించడంతో వారంతా సాయానికి ముందుకొచ్చారు. విమ్స ఆస్పత్రిలో పని చేస్తున్న సిబ్బంది.. అక్కడ ఎంఎన్‌వోగా పని చేస్తున్న బాలు అనే సహచరుడు ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నాడని గుర్తించారు. ఆయన కుమారుడి వైద్య ఖర్చుల నిమిత్తం బాలుకు తాము సేకరించిన రూ.1.30 లక్షల మొత్తాన్ని ఆ ఆస్పత్రి డ్కెరెక్టర్ డాక్టర్ కె.రాంబాబు చేతుల మీదుగా అందజేశారు. బాలు కుమారుడు అంతు చిక్కని వ్యాధితో బాధపడుతుండడంతో దేశంలోని అనేక ఆస్పత్రుల్లో చూపించినప్పటికీ ఫలితం కనిపించలేదు. ఇప్పటికే లక్షల్లో ఖర్చు కావడంతో బాలు ఆర్థికంగా ఇబ్బందుల్లో చిక్కుకున్నాడు. దీంతో సిబ్బంది ఆయనకు సాయం చేసేందుకు ముందుకు రావడం అభినందనీయమని డ్కెరెక్టర్ రాంబాబు వారిని కొనియాడారు. వెల్లూరులోని సీఎంసీ వైద్య శాలకు బాలుడ్ని తీసుకు వెళ్లేందుకు సిద్ధమవుతున్న తరుణంలో తోటి ఉద్యోగులు అండగా నిలవడం స్ఫూర్తిదాయకమన్నారు. బాలుకు ఆర్థిక సహాయం చేయాలనుకున్నవారు 93986 09381 ఫోన్ నంబర్‌లో సంప్రదించొచ్చన్నారు.

## ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో-..
# వలంటీర్లకు మొండి చేయి

**జగదాంబ, నవంబర్, 27, ప్రభాతవార్త**



రాష్ట్రంలోని రెండు లక్షల అరువది ఆరువేల మంది వాలంటీర్లను ఈ కూటమి ప్రభుత్వం దగా చేసిందని బుధవారం లలితా నగర్ లోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ సెల్ అధ్యక్షులు శ్రీ బొల్లవరపు జాన్ వెస్లీ ఆయన కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కరోనా సమయంలో ఏపీలోని వాలంటీర్ వ్యవస్థ భారతదేశానికే ఆదర్శంగా నిలిచిందని ప్రధానమంత్రి ఏపీ వాలంటీర్ వ్యవస్థను ప్రశంసించడం జరిగిందన్నారు. అదేవిధంగా కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత విజయవాడ ను ముంచిన వరదల్లోనూ తూర్పుగోదావరి జిల్లా వరదల్లోనూ ఈ వలంటీర్ల సేవలను ఇదే రాష్ట్ర ప్రభుత్వం సమర్థవంతంగా ఉపయోగించుకుందన్నారు అటువంటి వాలంటీర్ వ్యవస్థను నిర్లక్ష్యం చెస్తే ఆంధ్రప్రదేశ్ చరిత్రలో మీరు చరిత్రహీనులుగా మిగిలిపోయే రోజు వస్తుందని తెలియజేశారు. కులాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలకు ప్రభుత్వ పరంగా 666 ప్రభుత్వ సేవలను ఇంటింటికి అందించిన ఘనత వలంటీర్ వ్యవస్థకు ఉందన్నారు. ఎన్నికలకు ముందు చంద్రబాబునాయుడు వాలంటీర్ల వ్యవస్థను కొనసాగిస్తామన్నారు కానీ అధికారంలోకి వచ్చిన మొదటి నెలలోనే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వాలంటీర్లకు స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ ఇప్పిస్తామని వారి సేవలను తప్పకుండా ఉపయోగించుకుంటుద న్నారు ఎలక్షన్స్ కు ముందు ఇచ్చిన హామీని, అధికారం వచ్చిన తర్వాత చెప్పిన మాటలను తుంగలో తొక్కారన్నారు . ఈ రాష్ట్రంలో 20 లక్షల మందికి ఉద్యోగాలు ఇస్తామని, ప్రతి నిరుద్యోగికి 3 వేల రూపాయలు నిరుద్యోగ భృతి ఇస్తామని ఎలక్షన్స్ లో హామీ ఇచ్చి వాలంటీర్లను తిరిగి నిరుద్యోగులుగా చేస్తున్నారన్నారు. ఎలక్షన్స్ జరిగి ఇప్పటికి రమారమి ఆరు నెలలు కావస్తున్న వాలంటీర్లకు గౌరవ వేతనం పెంచలేదు సరి కదా ఇప్పటివరకు జీతాలు కూడా వాలంటీర్స్ కు ఇవ్వలేదని గుర్తు చేశారు. అసెంబ్లీలో ఈ సంవత్సరం ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్లో కూడా వలంటీర్లకు జీతాలు సంబంధించిన నిధులే కేటాయించలేదని విమర్శించారు. వాలంటీర్ శాఖకు చెందిన గౌరవ మంత్రివర్యులు బాల వీరాంజనేయులు గారు అసెంబ్లీలో మాట్లాడుతూ వాలంటీర్ వ్యవస్థ పై సాకులు చెప్తున్నారన్నారు. అసలు ఈ వాలంటీర్ వ్యవస్థ మనుగడలో లేదని సాంకేతిక పరమైన సాకులను చూపిస్తూ వాలంటీర్ వ్యవస్థనే కించపరచడం మంచిదికాదన్నారు. ఈ రాష్ట్రంలోని ఒలంటీర్ సేవలు అందుకున్న ఏ కుటుంబానికి రుచించలేదనన్నారు. వాలంటీర్ వ్యవస్థ లేనప్పుడు వాలంటీర్ శాఖకు మంత్రిగా మీరు ఎలా ఉన్నారు అని ప్రశ్నించారు.

# సూర్య ఘర్ పథకం అమలుకు ఆరు గ్రామాలు ఎంపిక

## ఆనందపురంలో నేడు ఎమ్మెల్యే గంటాతో అవగాహన సదస్సు

**ఆనందపురం, నవంబర్, 27, ప్రభాతవార్త**

ఇంటిపై సోలార్ వ్యవస్థను ఏర్పాటు చేసుకుని విద్యుత్ ను ఉత్పత్తి చేసే సూర్యఘర్ పథకం ద్వారా నమూనా గ్రామాలను తీర్చిదిద్దాలని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం మేరకు భీమిలి నియోజకవర్గంలో ఆరు గ్రామాలను అందుకోసం విద్యుత్ శాఖ అధికారులు ఎంపిక చేశారు. ఇంటి పై కప్పు పై సౌర పలకలను ఏర్పాటు చేసుకొని వాటి ద్వారా విద్యుత్తును ఉత్పత్తి చేయడం ఈ పథకం ముఖ్య ఉద్దేశం. అందుకోసం కేంద్ర ప్రభుత్వం లబ్ధిదారులకు రాయితీని అందించడానికి నిర్ణయించింది. దీని ద్వారా ఉత్పత్తి అయ్యే విద్యుత్తుని లబ్ధిదారుడు తన సొంతానికి వినియోగించుకోగా మిగిలిన దానిని విక్రయించుకోవచ్చు. ఈ పథకం అమలకు ముందుగా భీమిలి నియోజకవర్గంలోని ఆనందపురం మండలంలోని గంభీరం, వెల్లంకి, ఆనందపురం గ్రామాలను, భీమిలి మండలంలో చిప్పాడ, రాజుల తాళ్లవలస, పద్మనాభం మండలంలోని రెడ్డిపల్లి గ్రామాలను ఎంపిక చేశారు. ఈ మేరకు భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావుచే గురువారం ఆనందపురం మండల పరిషత్ కార్యాలయంలో అధికారులు లబ్ధిదారులకు అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఒక కిలోవాట్ యూనిట్ ని ఏర్పాటు చేసుకుంటే రుణ మొత్తములో 30 శాతం రాయితీ, రెండు కిలోవాట్లు యూనిట్లు ఏర్పాటు చేసుకుంటే 60 శాతం, అంతకు పైబడిన యూనిట్లు ఏర్పాటు చేసుకుంటే 40 శాతం రాయితిని కల్పిస్తారు. రూ.1.45 లక్షల ఖర్చుతో ఒక యూనిట్ ని ఏర్పాటు చేస్తే గరిష్టంగా లబ్ధిదారుడికి రూ. 78 వేలు వరకూ రాయితీని అందిస్తారు. మిగతా మొత్తానికి పూచికత్తు అవసరం లేని బ్యాంకు రుణం రూపంలో సమకూరుస్తారు. అలాగే సోలార్ వ్యవస్థ ద్వారా ఉత్పత్తి అయ్యే విద్యుత్తులో 300 యూనిట్ల వరకు లబ్ధిదారులు ఉచితంగా వాడుకోవచ్చు. మిగిలిన సుమారు 600 యూనిట్ల వరకు నెట్ మీటరింగ్ ద్వారా విక్రయించుకోవచ్చు. దీని వలన నెలకు రూ.12 వందల వరకూ ఆదాయం లభిస్తుందని అంచనా వేశారు. అందులో రూ.600 వరకు బ్యాంకు రుణం వాయిదా కింద జమ చేసుకుంటారు. దీనివలన ఏడేళ్లలో రుణ మొత్తం తీరిపోతుంది. ఈ పథకం ద్వారా లబ్ధి పొంద గోరేవారు ముందుగా ప్రధానమంత్రి సూర్యఘర్ పోర్టల్ లో పేర్లు నమోదు చేసుకోవాలి. అనంతరం విద్యుత్ శాఖ అధికారులు పరిశీలించి అనుమతుల మంజూరు చేసి సోలార్ విద్యుత్ ప్లాంటును నెలకొల్పుతారు.





# క్లినికల్ న్యూట్రిషన్ రంగానికి " సాయి" కిరణం



ఫైల్ ఫోటో

**మాధవదార, నవంబర్, 27, ప్రభాతవార్త**

నేడు ఆధునిక జీవన విధానంలో క్లినికల్ న్యూట్రిషన్ రంగం అదిక ప్రాధాన్యత సంతరించుకుంది, ప్రముఖ క్లినికల్ న్యూట్రిషన్ శ్రీ చాప సాయి కిరణ్ Get Quantified సంస్థ ద్వారా జాతీయ అంతర్జాతీయ స్థాయిలో అనేక మంది క్లైంట్స్ ను ఆరోగ్యా జీవన విధానంలో ముందుకు నడిపిస్తూ ప్రసంశలు పొందుతున్నారు, ఎంతో మంది ప్రముఖ వైద్యులు సహితం నేడు సాయి కిరణ్ క్లైంట్స్, ఎంతో ప్రముఖుల దగ్గర నుండి అతి సామాన్యులు వరకు క్లినిక్ న్యూట్రీషియన్ సేవలు Get Quantified సంస్థ ద్వారా అందుబాటులోకి తెచ్చిన ఘనత సాయి కిరణ్ కు చెందుతుంది, అధునాతనమైన క్లినికల్ న్యూట్రిషన్ సేవలు ఆతి తక్కువ రుసుము తో ప్రజలకు అందించడమే కాకుండా, ఇటీవల పోర్ట్ హాస్పిటల్ లో అవగాహన సదస్సు నిర్వహించి ప్రసంశలు పొందారు, ఆదునిక వైద్య విధానానికి సహితం అంతుపట్టని రోగాలను సహితం క్లినిక్ న్యూట్రీషియన్ సేవలతో అదుపులో ఉంచి ప్రసంశలు పొందుతున్నారు శ్రీ చాప సాయి కిరణ్ అని తెలియజేస్తూ...

# సెప్టిక్ ట్యాంకుల క్లీనింగ్ పనుల పరిశీలన


**గాజువాక, నవంబర్, 27, ప్రభాతవార్త**



జీవీఎంసీ 40వ వార్డు ఎకేసీ కాలనీలో జరుగుతున్న సెప్టిక్ ట్యాంకుల క్లీనింగ్ పనులను బుధవారం వార్డు కార్పొరేటర్ డాక్టర్ గుండపు నాగేశ్వరరావు పరిశీలించారు. స్థానికుల అభ్యర్థన మేరకు వార్డు కార్పొరేటర్ గుండపు నాగేశ్వరరావు ఆదేశాలు మేరకు వాటర్ సప్లై ఏఈ సుమన్ ద్వారా యూజీడీ ఏఈ వాసుదేవన్ , వాటర్ సప్లై వర్కింగ్ ఇన్స్పెక్టర్ రామరాజు పర్యవేక్షణలో సేప్టిక్ ట్యాంక్ పనులను నిర్వహించారు.

# పూర్వ గణతంత్ర శిబిరంలో సత్తా చాటిన దివ్యశ్రీ

**గాజువాక, నవంబర్, 27, ప్రభాతవార్త**



జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో జాతీయ స్థాయిలో నిర్వహించిన పూర్వ గణతంత్ర శిబిరం లో సెయింట్ ఆన్స్ కళాశాల జాతీయ సేవా పథక వాలంటీర్ పి.దివ్యశ్రీ ప్రతిభ కనబరిచింది. ఈమె ఈనెల 11 నుండి 21వ తేదీ వరకు మహారాష్ట్రలోని జెల్ గాన్ లో జరిగిన పూర్వ గణతంత్ర శిబిరంలో పాల్గొని విశాఖకు చేరుకున్న సందర్భంగా ఆమెను కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిస్టర్ ప్రేమకుమారి, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సిస్టర్ కేస్లీన్, జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఇ.పి.ఎస్. భాగ్యలక్ష్మి, సీనియర్ ప్రోగ్రామ్ అధికారి వై.అనసూయా దేవి అభినందించారు. ఈ శిబిరాన్ని కేంద్ర ప్రభుత్వ యువజన వ్యవహారాలు క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.

# రోడ్డు ప్రమాదంలో యువకుడు దుర్మరణం

**విశాఖ డాక్ యార్డ్ సమీపంలో ఘటన**

**గాజువాక, నవంబర్, 27, ప్రభాతవార్త**





మృతుడు ఫైల్ ఫోటో

విశాఖ డాక్ యార్డ్ సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ద్విచక్ర వాహనదారుడుని లారీ ఢీ కొనడంతో వాహనదారుడు అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. బుధవారం తెల్లవారు జామున మారుతి జంక్షన్ వద్ద ఈ సంఘటన చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం... మల్కాపురం పోలిస్టేషన్ పరిధి జీవీఎంసీ 58వ వార్డు అజంతా కాలనీకి చెందిన బసవ సాయి చరణ్ ఐ డి ఎఫ్ సి లో ఏజెంట్గా విధులు నిర్వహిస్తున్నాడు. విధులు ముగించుకుని నగరం నుంచి ఇంటికి వస్తున్న నేపథ్యంలో మారుతీ సర్కిల్ వద్ద లారీ ఢీ కొనడంతో ప్రమాదానికి గురైయ్యాడు. తీవ్ర గాయాలు కావడంతో అక్కడక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న మల్కాపురం పోలీసులు సంఘటన వద్దకు చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతుడిని పోస్ట్ మార్టం నిమిత్తం కె జి హెచ్ కు తరలించామని ప్రమాదానికి కారణమైన లారీ డ్రైవర్ పరారి లో ఉన్నాడని, మృతుని తండ్రికి ఇద్దరు కొడుకులు కాగా పెద్ద కుమారుడు సాయి చరణ్ అని పోలీసులు తెలిపారు.

## 1న ఋషికొండ భవనాల వినియోగంపై
# రౌండ్ టేబుల్ సమావేశం

**జగదాంబ, నవంబర్, 27, ప్రభాతవార్త**

ఆంధ్ర ప్రదేశ్ గత ప్ర భుత్వం.నిర్మించిన ఋషి కొండ .మీద భవనాల వినియోగం అంశం పై డిసెంబర్ ఒకటి ఆదివారం ఉదయం పది గంటలకు విశాఖ పౌర గ్రంధాలయం హాలు లో పురప్రముఖు.ల తో.రౌండ్ టేబుల్ సమా వేశం.నిర్వహించి అభిప్రాయ సేకరణ జరుగుతుంది ఈ అభిప్రాయాలను ప్రభుత్వం.పరిశీలనకు నివే దించడం జరుగు తుంది ఈ సమావేశంలో ఆచార్య బాలమోహన్ దాస్. పూర్వ ఏమ్మల్సి.ఎం వి.ఎస్ శర్మ..జర్నలిస్ట్ లు రమణ మూర్తి...శివశంకర్.బి.వి అప్పారావు..వి.శారదా మరియు నన్నయ్య యూనివర్సిటీ.పూర్వ వి సి.ముత్యాల నాయుడు .కల్నల్ ఎ.కే సుబ్బా రావు...అజశర్మ...జయ శ్రీ హ ట్టంగాడి తదితరులు పాల్గొనున్నారు అభిప్రాయాలు తెలియజేయాలనీ కోరారు.

# అంగరంగ వైభవంగా ప్రారంభమైన లక్ష దీపోత్సవం



**ఆనందపురం, నవంబర్, 27, ప్రభాతవార్త**

మండలంలోని గంభీరంలో ఉన్న వైకుంఠ మందిరం నిర్మాణ ప్రదేశంలో హరే కృష్ణ మూవ్ మెంట్ ఆధ్వర్యంలో లక్ష దీపోత్సవం కార్యక్రమం అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. కార్యక్రమం డిసెంబర్ 1 వరకూ కొనసాగుతుందని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా ఆకాశ దీపంను భక్తుల సమక్షంలో డాక్టర్ నిష్కించిన భక్త దాస ఆవిష్కరించారు.దామోదర హారతిని ఇచ్చిన సందర్భంగా భక్తులు సామూహికంగా దామోదర అష్టకాన్ని ఆలపించారు. హనుమంత రావు గ్రూప్ కూచిపూడి అకాడమీ బృందం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

# లా డే సందర్భంగా 50 రాజ్యాంగ ప్రతుల పంపిణీ



**జగదాంబ, నవంబర్, 27, ప్రభాతవార్త**

జాతీయ న్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని మధురవాడ ఎన్విపి లా కాలేజ్ లో ఏపీ ఎడిటర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బి ఏ రావు సౌజన్యంతో 50 రాజ్యాంగ ప్రతులను విద్యార్థులకు పంపిణీ చేశారు. లా కాలేజీ ఆవరణలో నిర్వహించిన సమావేశంలో రాజ్యాంగ విలువలు – హక్కుల పరిరక్షణ గురించి వివిఆర్ కృష్ణంరాజు ( ఎడిటర్స్ అసోసియేషన్) అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సోషల్ మీడియా స్టేట్ చైర్మన్ సన్ మూర్తి, హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ వ్యవస్థాపక కార్యదర్శి మంత్రి శ్యాం ప్రసాద్, న్యాయవాది హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎస్వీ రమణ సామాజిక పరిస్థితుల అవగాహన గురించి పౌర హక్కులు వివరించారు. కార్యక్రమంలో కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్లు భూపతి, సాహితి పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు రాజ్యాంగ%శీ% పట్ల అవగాహన కల్పిస్తూ క్విజ్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో సంఘ సేవకులు త్యాగరాజ్ , ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

# టాయిలెట్స్‌లో రహస్య వీడియోలు...

**యువకుడిని పట్టుకున్న ఎల్వీ ప్రసాద్ ఆసుపత్రి సిబ్బంది**

**కేసు నమోదు చేసిన ఆరిలోవ పోలీసులు**

**ఆరిలోవ, నవంబర్, 27, ప్రభాతవార్త**




ఓ యువకుడు టాయిలెట్స్ లో రహస్యంగా సెల్ఫోన్ ను ఏర్పాటు చేసి వీడియోలను చిత్రీకరిస్తుండగా ఆసుపత్రి యాజమాన్యానికి చిక్కాడు. ఆరిలోవ సీ. ఐ హెచ్ మల్లేశ్వరరావు అందించిన వివరాలు మేరకు హనుమంతు వాక సమీపంలో ఉన్న ఎల్ వి ప్రసాద్ కంటి ఆసుపత్రిలో మంగళవారం సాయంత్రం కాకినాడకు చెందిన జి.రవికుమార్ (24) అనే యువకుడు కంటి పరీక్షలు చేయించుకునేందుకు వచ్చి... ఆసుపత్రిలో మహిళా టాయిలెట్స్ రూంలో రహస్యంగా సెల్ఫోన్తో వీడియోలు చిత్రీకరిస్తుండగా ఆసుపత్రి సిబ్బందికి చిక్కాడు. దీంతో యువకుడ్ని హాస్పిటల్ లో ఉన్న మహిళలు దేహశుద్ధి చేసి ఆర్ల పోలీసులకు సమాచారం అందజేశారు. దీంతో రంగంలో దిగిన ఆరిలోవ పోలీసులు ఆ యువకుని వద్ద నుండి సెల్ ఫోన్ స్వాధీనం చేసుకుని అతన్ని అదుపులో తీసుకున్నారు. ఆసుపత్రిలో పనిచేస్తున్న వి శ్రీదేవి అనే మహిళ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆ యువకుడిని అదుపులో తీసుకొని కేసు నమోదు చేసినట్లు సిఐ మల్లేశ్వరరావు తెలిపారు.



# అరుదైన బల్లుల.. పట్టివేత

వివరాలు 8లో..



విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు

26

వార్త

గురువారం 28 నవంబర్ 2024



## వాల్తేరు డివిజన్‌ను.. కొనసాగించండి..



- రైల్వే మంత్రి శ్రీ అశ్విని వైష్ణవ్‌తో భేటీ అయిన ఎంపీ శ్రీభరత్.
- రైల్వే మంత్రి కి విశాఖ ఎంపీ శ్రీభరత్ విజ్ఞప్తి.
- రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌తో విశాఖ రైల్వే గురించి కీలక చర్చ.
- వాల్తేరు డివిజన్‌ను కొనసాగించాలంటూ విజ్ఞప్తి.
- సౌత్ కోస్ట్ రైల్వే జోన్‌ను త్వరగా కార్యరూపం దాల్చే విధంగా చేయాలి అని విజ్ఞప్తి...
- ప్రయాణికుల రద్దీ దృష్ట్యా విశాఖపట్నం బెంగళూరు వందే భారత్ రైలు, విశాఖపట్నం - తిరుపతి రైలును కోరిన ఎంపీ శ్రీభరత్.
- దువ్వాడలో వందే భారత్ రైలుకు ప్రత్యేక స్టాప్‌ను కోరిన ఎంపీ.

వివరాలు 8లో..

## పరవాడ జవహర్ లాల్ నెహ్రూ ఫార్మాసిటీలో.. మరో ప్రమాదం..



**అనకాపల్లి, నవంబర్, 27, ప్రభాతవార్త**

అనకాపల్లి జిల్లా పరవాడలోని టాగోర్ ల్యాబ్స్ ప్రైవేట్ లిమిటెడ్‌లో ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. విష వాయువులు పీల్చి 8 మంది తీవ్ర అస్వస్థతకు గురి

మిగిలింది.. 8లో..

- టాగూర్ ఫార్మా కంపెనీలో మంగళవారం అర్థరాత్రి లీకైన విషవాయువులు.
- ఒకరి మృతి, తీవ్ర అస్వస్థతకు గురైన ఎనిమిది మంది కార్మికులు.
- ఆసుపత్రులుకు క్షతగాత్రులను గుట్టుచప్పుడు కాకుండా తరలించిన యాజమాన్యం.
- వీరిలో ఇద్దరు పరిస్థితి విషమం
- వివరాలు చెప్పడానికి నిరాకరిస్తున్న టాగూర్ యాజమాన్యం




## ఫార్మాసిటీలో జరిగిన ప్రమాదంపై ఎంపీ సీ.ఎం రమేష్ ఆగ్రహం

వివరాలు 8లో..





## కైలాసగిరిలో ప్రారంభమైన అడ్వెంచర్ స్పోర్ట్స్

**విశాఖపట్నం, నవంబర్, 27, ప్రభాతవార్త**




కైలాసగిరిపై వియంఆర్‌డిఏ ఆధ్వర్యంలో సుమారు రూ 2.00 కోట్ల వ్యయంతో పర్యాటకులను ఆకర్షించే విధంగా వియంఆర్‌డిఏ శ్రీసాయి మోక్ష షిప్పింగ్ & లాజిస్టిక్స్ మధ్య ఆదాయము పంపిణీ విధానంలో నెలకొల్పిన అడ్వెంచర్ స్పోర్ట్స్ - జిప్ లైనర్, స్కై - సైక్లింగ్‌లను వియంఆర్‌డిఏ ఛైర్‌పర్సన్ ఎం.వి.ప్రణవ్ గోపాల్, ఎంఎల్ఏ (తూర్పు) వెలగపూడి రామకృష్ణ బాబు, మెట్రోపాలిటన్ కమిషనర్ కెఎస్ విశ్వనాథన్, ఐఏఎస్ చేతులమీదుగా ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ ప్రస్తుతం నిర్మాణ దశలో ఉన్న గ్లాస్ బ్రిడ్జి ఏప్రిల్ 2025 నాటికి పూర్తి చేసుకొని పర్యాటకులకు అందుబాటులోకి రానున్నదని వియంఆర్‌డిఏ ఛైర్‌పర్సన్ మెట్రోపాలిటన్ కమీషనర్ తెలియజేసారు.



వివరాలు వెల్లడిస్తున్న ఏసిపి నరసింహమూర్తి

## గంజాయి పట్టివేత

### నలుగురు అరెస్ట్

- వార్త 8లో..



## నేటి బాలలే రేపటి పర్యావరణ పరిరక్షకులు

8 లో..

### సూర్య ఘర్ పథకం అమలుకు ఆరు గ్రామాలు ఎంపిక

ఆనందపురంలో నేడు ఎమ్మెల్యే గంటాతో అవగాహన సదస్సు

6లో

### సమష్టి కృషితో ఇళ్ల నిర్మాణాల్లో

## ఉత్తమ ఫలితాలు సాధించాలి

### అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్





## కృష్ణాజిల్లా గుడివాడలో సీఎంఆర్ షాపింగ్ మాల్

- మిగతా 8లో..

# వాల్తేరు డివిజన్‌ను కొనసాగించండి

న్యూఢిల్లీ, విశాఖపట్నం, నవంబర్, 27, ప్రభాతవార్త

విశాఖపట్నం రైల్వే అభివృద్ధి మరియు సుదీర్ఘ కాలం నుండి ఉన్న డిమాండ్లకు సంబంధించి కీలక అంశాలను విశాఖ ఎంపీ శ్రీభరత్ కేంద్ర రైల్వే మంత్రి శ్రీ అశ్విని వైష్ణవ్ దృష్టికి తీసుకెళ్లారు. స్థానిక ప్రజల దీర్ఘకాలిక అభ్యర్థనలు, రైల్వే సేవల మెరుగుదల, రవాణా సౌకర్యాల పెంపు అంశాలపై ఆయన విశ్లేషణాత్మక నివేదికను మంత్రికి అందించారు. విశాఖపట్నంలోని చారిత్రాత్మక వాల్తేరు డివిజన్‌ను ప్రతిపాదిత సౌత్ కోస్ట్ రైల్వే జోన్ లో యథావిధిగా కొనసాగించాలనే అంశంపై ఎంపీ శ్రీభరత్ మంత్రి గారిని కోరారు. వాల్తేరు డివిజన్ శతాబ్ద కాలంగా ఉన్న ప్రాధాన్యత, దేశానికి ప్రధాన రవాణా ఆదాయాన్ని అందిస్తున్న విధానాలను మంత్రి గారికి వివరించారు. ముంబై, కోల్‌కతా నగరాల్లో డివిజన్లు సహజంగా ఉన్నట్లుగానే, వాల్తేరు డివిజన్‌ను విడగొట్టే నిర్ణయాన్ని పునఃసమీక్షించాలని ఈ సందర్భంగా కోరారు. ఈ విభజన వల్ల పరిపాలనా సామర్థ్యం దెబ్బతినడంతో పాటు ఉత్తరాంధ్ర ప్రజల మనోభావాలు దెబ్బతింటుంది అని ఆయన రైల్వే మంత్రి కి వివరించారు. దక్షిణ తీర రైల్వే జోన్ ప్రధాన కార్యాలయం ఏర్పాటు కోసం టెండర్ ప్రక్రియ ప్రారంభించినందుకు మంత్రిని శ్రీభరత్ అభినందించారు. తాత్కాలిక వసతులతో జోన్ కార్యకలాపాలు ప్రారంభించాలని ఆయన కోరారు. ఈస్ట్‌కోస్ట్, సౌత్ వెస్ట్రన్ రైల్వేలు తాత్కాలిక ఏర్పాట్లతోనే విజయవంతంగా ప్రారంభమై, శాశ్వత కార్యాలయాలకు మారిన ఉదాహరణలను ఆయన మంత్రి కి ప్రస్తావించారు. విశాఖ రైల్వే కనెక్టివిటీ మెరుగుదలపై దృష్టి సారించాలి అని , విశాఖపట్నం-బెంగళూరు మధ్య రోజువారీ రైలు సేవలు ప్రారంభించాలని ఎంపీ శ్రీభరత్ కోరారు. ప్రత్యేక రైళ్లకు ప్రయాణికుల నుంచి వచ్చిన మంచి స్పందనను గుర్తు చేస్తూ, విశాఖపట్నం ఐటీ, పర్యాటక రంగాల అభివృద్ధి దృష్ట్యా ఈ మార్గంలో శాశ్వత రైలు అవసరమని అన్నారు. విశాఖపట్నం-తిరుపతి మధ్య వందే భారత్ ఎక్స్‌ప్రెస్ సేవలను ప్రవేశపెట్టాలని ఎంపీ శ్రీభరత్ విజ్ఞప్తి చేశారు. ఈ హైస్పీడ్ రైలు యాత్రికులకు అనుకూలంగా ఉండటమే కాకుండా, రెండు నగరాల మధ్య పర్యాటక, ఆర్థిక కార్యకలాపాలకు మరింత దోహదం చేస్తాయి అని చెప్పారు. అమృత్ భారత్ పథకం కింద అభివృద్ధి చెందుతున్న దువ్వాడ రైల్వే స్టేషన్ వద్ద వందే భారత్ రైళ్లకు అదనపు స్టాప్ కల్పించాల్సిన అవసరాన్ని శ్రీభరత్, మంత్రి అశ్విని వైష్ణవ్ వద్ద ప్రస్తావించారు. ఈ స్టేషన్ గాజువాక, లంకెలపాలెం, స్టీల్ ప్లాంట్ వంటి వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రాంతాలకు సేవలందిస్తోందని, అదనపు నిలుపుదల ప్రయాణికులకు మరింత సౌకర్యాన్ని కల్పిస్తుందని వివరించారు. విశాఖపట్నం ప్రజల అవసరాలను తీర్చే దిశగా అన్ని ప్రతిపాదనలను సమగ్రంగా పరిశీలించి సానుకూలంగా చర్యలు తీసుకుంటామని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ హామీ ఇచ్చారు అని ఎంపీ శ్రీభరత్ అన్నారు..

## సమష్టి కృషితో ఇళ్ల నిర్మాణాల్లో
# ఉత్తమ ఫలితాలు సాధించాలి
### అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్

విశాఖపట్నం, నవంబర్, 27, ప్రభాతవార్త

గుత్తేదార్లు, అధికారులు సమష్టి కృషి చేసి ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకంలో భాగంగా చేపట్టిన ఇళ్ల నిర్మాణాల్లో మరింత పురోగతి సాధించాలని, ఉత్తమ ఫలితాలు సాధించాలని, రోజుకు 100 నుంచి 150 నిర్మాణాలు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆదేశించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ మీటింగు హాలులో ఇళ్ల నిర్మాణాల పురోగతి, ఇసుక సరఫరా, మౌలిక వసతుల కల్పన తదితర అంశాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. లేఅవుట్ల వారీగా సమీక్షించిన కలెక్టర్ అక్కడ చేపట్టాల్సిన చర్యలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. క్షేత్ర స్థాయిలో గుత్తేదార్లతో శతశాతం పని చేయించాలని, నిర్దేశిత లక్ష్యాలకు మేరకు స్టేజ్ కన్వర్షన్ జరగాలని, నిర్మాణాలు పూర్తి చేయాలని చెప్పారు. మండల ప్రత్యేక అధికారులు, లేఅవుట్ ఇన్ ఛార్జి అధికారులు పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని క్షేత్ర స్థాయి అధికారులకు తగిన సహకారం అందించాలని సూచించారు. క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యలను సమన్వయంతో పరిష్కరించుకొని ముందుకెళ్లాలని, మరింత పురోగతి సాధించాలని పేర్కొన్నారు. సమావేశంలో భాగంగా కొంతమంది ఏఈలు, ప్రత్యేక అధికారులు ఆయా లేవుట్ల స్థాయిలో ఉన్న సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. పూర్తి స్థాయి పరిశీలన చేసి నివేదించాలని, పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని గృహ నిర్మాణ శాఖ పీడీని ఆదేశించారు. పూర్తి స్థాయిలో సహకారం అందించని గుత్తేదార్లతో ప్రత్యేకంగా మాట్లాడాలని, అప్పటికీ సహకరించకపోతే నిబంధనల ప్రకారం చర్యలకు ఉపక్రమించాలని కలెక్టర్ అన్నారు. లక్ష్యాలు చేరుకోవటంలో అధికారులు, సిబ్బంది విఫలమైతే ప్రథమంగా ఏఈలకు మెమోలు జారీ చేస్తానని, మూడు తప్పులు చేస్తే క్రమశిక్షణా చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా హెచ్చరించారు. సమావేశంలో హౌసింగ్ పీడీ ఆళ్ల శ్రీనివాసు, ఈఈ, డీఈలు, మండల ప్రత్యేక అధికారులు, ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

# అరుదైన బల్లుల పట్టివేత

గోపాలపట్నం, నవంబర్, 27, ప్రభాతవార్త



అనుమతులు లేకుండా రవాణా చేస్తున్న అరుదైన బల్లులను విశాఖ విమానాశ్రయ కస్టమ్స్ అధికారులు పట్టుకున్న విషయం అలజడి సృష్టించింది. బుధవారం ప్రయాణికుల లగేజీలను తనిఖీ చేస్తున్న కస్టమ్స్ అధికారులకు అనుమానం వచ్చి ప్రత్యేకంగా పొందుపరిచిన పెట్టెలను తనిఖీ చేశారు. వీటిలో ఆరు అరుదైన నీలి నాలుక బల్లులను (బ్లూ టంగ్ లిజార్డ్స్) రవాణా చేస్తున్నట్టుగా గమనించారు. ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా రవాణా చేస్తున్న విషయాన్ని గుర్తించి వాటిని స్వాధీనం చేసుకున్నారు. విచారణలో తమిళనాడుకు చెందిన ఇద్దరు వ్యక్తులు వాటిని రవాణా చేస్తున్నట్టుగా కనుగొన్నారు. సదరు వ్యక్తులు బల్లులను థాయిలాండ్ లో కొనుగోలు చేసి విశాఖకు తరలిస్తున్నట్టుగా గమనించిన కస్టమ్స్ అధికారులు ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. విశాఖలోని నివాసముంటున్న స్నేక్ క్యాచర్ కిరణ్ రప్పించి ఆయన సాయంతో బల్లుల పూర్వాపరాలను ఆరా తీశారు. వాటి వల్ల మనుషుల మీద చెడు ప్రభావం పడే అవకాశం ఉందని భావించిన అధికారులు వాటిని తిరిగి థాయిలాండ్ కు పంపించివేశారు. వన్యప్రాణుల సంరక్షణ చట్టం కింద ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసి రిమాండ్ కి తరలించినట్లు డిఆర్ఐ అధికారులు ప్రకటన ద్వారా తెలిపారు. కాగా మొదటిసారిగా విశాఖలో ఈ తరహా సంఘటన చోటు చేసుకోవడం స్థానికంగా చర్చనీయాంశం అయింది. అక్రమంగా బల్లులను రవాణా చేస్తున్న వారి వివరాలను వెల్లడించకపోవడం, వాటిని థాయిలాండ్ లో ఎక్కడ కొనుగోలు చేశారనేది స్పష్టంగా తెలపకపోవడం, విశాఖలో వాటిని ఎవరికి విక్రయించేందుకు ప్రయత్నిస్తున్నారని వివరాలను బయట పెట్టకపోవడం వంటి విషయాలు చర్చనీయాంశంగా మారాయి.

## ఫార్మాసిటీలో జరిగిన ప్రమాదంపై
# ఎంపీ సీఎం రమేష్ ఆగ్రహం

అనకాపల్లి, నవంబర్ 27, ప్రభాత వార్త :

పరవాడ జవహర్ లాల్ ఫార్మా కంపెనీలో జరిగిన ప్రమాద ఘటనపై ఎంపీ సీఎం రమేష్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. గతంలో జరిగిన ప్రమాదాల నేపథ్యంలో ప్రభుత్వం ముందస్తు ఆదేశాలిచ్చినా కంపెనీల నిర్లక్ష్యవైఖరిపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. చికిత్స పొందుతూ కార్మికుడు మృతిచెందడంపట్ల విచారం వ్యక్తం చేశారు. బాధితులకు మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించాలని కిమ్స్ ఆస్పత్రి యాజమాన్యంకు,వైద్యులకు ఆదేశలు జారీ చేశారు. పార్లమెంట్ నుండి నేరుగా జిల్లా ఉన్నత అధికారులతో ఫోన్ లో మాట్లాడి వివరాలు తెలుసుకున్న అనంతరం ప్రమాదానికి కారణమైన వారిపై, యాజమాన్యం నిర్లక్ష్య వైఖరిపై దర్యాప్తు నిర్వహిస్తామని తెలిపారు. పార్లమెంట్ శీతాకాల సమావేశంలో ఉన్న తరుణంలో ఈ ఘటన గురించి తెలిసి వెంటనే జిల్లా అధికారులకు ఫోన్ చేసి పూర్తి వివరాలు తెలుసుకోవడం జరిగిందని పేర్కొన్నారు. ఉమ్మడి జిల్లాలో జరిగిన ఫార్మా ఘటనలపై ఇప్పటికే అన్నీ కంపెనీ యాజమాన్యాలకు భద్రత గురించి అనేక ఆదేశాలు జారీ చేయడం జరిగిందని, అదేవిధంగా అనకాపల్లి జిల్లా కేంద్రంగా ఫార్మా కంపెనీ ప్రతినిధులతో జిల్లా ఉన్నత అధికారులు తో పలు మార్లు భద్రతా చర్యలు గురించి సమీక్ష సమావేశాలు నిర్వహించినప్పటికీ ఇలాంటి ఘటన పునరావృతం కావడం పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేశారు. గతంలో జరిగిన ప్రమాదాల నేపథ్యంలో ప్రభుత్వం ముందస్తు ఆదేశాలిచ్చినా కంపెనీల యాజమాన్యం నిర్లక్ష్యవైఖరిపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఒరిస్సా రాష్ట్రానికి చెందిన అభిజిత్ దాస్(23) అనే కార్మికుడు చికిత్స పొందుతూ కార్మికుడు మృతిచెందడంపట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. విష వాయువు పీల్చి అస్వస్థతకు గురైన బాధితులకు మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించాలని కిమ్స్ ఆస్పత్రి యాజమాన్యంకు,వైద్యులకు ఇప్పటికే ఆదేశాలు జారీ చేశామని ఆసుపత్రి దగ్గరికి స్థానిక నాయకులు వెళ్ళి బాధితుల ఆరోగ్య పరిస్థితి గురించి పర్యవేక్షించి వివరాలు తెలియజేయాలని సూచించామని తెలిపారు. ఘటనపై ఎప్పటికప్పుడు జిల్లా ఉన్నత అధికారులతో ఫోన్ లో మాట్లాడి వివరాలు తెలుసుకుంటున్నానని, ఠాగూర్ ఫార్మా కంపెనీ మీద కచ్చితంగా సమగ్ర విచారణ జరిపిస్తామన్నారు. ప్రమాదానికి కారణమైన వారిపై, యాజమాన్యం నిర్లక్ష్య వైఖరిపై పూర్తి దర్యాప్తు నిర్వహించిన అనంతరం ప్రమాద కారకులపై కఠిన చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. మృతి చెందిన వ్యక్తికి, అస్వస్థకు గురైన బాధితులకు ప్రభుత్వం పూర్తి సహాయ సహకారాలు అందజేస్తుందని తెలిపారు.

## పరవాడ జవహర్లాల్ నెహ్రూ ఫార్మాసిటీలో
# మరో ప్రమాదం



(మొదటి పేజీ నుంచి)

కాగా ఒకరు మృతి చెందారు. సాయంత్రం 4:30 గంటలకు కంపెనీ ఉత్పత్తి కర్మాగారంలో, రియాక్టర్-కమ్-రిసీవర్ ట్యాంక్ (జీఎల్ఆర్-325) నుండి లిక్విడ్ రూపంలో ఉన్న 400 లీటర్ల హెచ్‌సిఎల్ లీక్ అయి కింద నేలపై పడింది. అపుడు ఎవరికీ ఏ ప్రమాదం సంభవించలేదు. రాత్రి ఒంటిగంట సమయంలో లిక్విడ్ లీకేజీకి సమీపంలో ఉన్న తొమ్మిది మంది కార్మికులు తీవ్రమైన దగ్గుతో శ్వాస సమస్యలు ఎదుర్కొన్నారు. వీరిని కంపెనీ యాజమాన్యం గాజువాకలోని పవన్‌సాయి ఆసుపత్రికి గుట్టు చప్పుడు కాకుండా తరలించారు. తొమ్మిదిమందిలో ముగ్గురిని షీలానగర్‌లోని కిమ్స్ ఆసుపత్రికి, మిగిలిన వారిని గాజువాక లో ఒక ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. దురదృష్టవశాత్తు బుధవారం మధ్యాహ్నం 12:30 గంటలకు ఆసుపత్రిలో చికిత్సపొందుతూ ఒరిస్సా రాష్ట్రానికి చెందిన హెల్పర్ గా పనిచేస్తున్న అమిత్ (23) అనే కార్మికుడు మృతి చెందారు. ఇద్దరికి వెంటిలేటరుపై చికిత్స అందిస్తున్నారని, ఆరుగురి ఆరోగ్యం నిలకడగా ఉన్నట్లు డాక్టర్లు తెలిపారు. కాగా ఫార్మా కంపెనీలలో కార్మికులకు భద్రతా ఏర్పాట్లు చేయడంలో యాజమాన్యాలు తరచూ విఫలం అవుతున్నాయని, జిల్లా అధికార యంత్రాంగం పట్టించుకోవడం లేదని సీఐటీయూ నాయకులు లోకనాథం, గనిశెట్టి సత్యనారాయణ ఆరోపించారు. ప్రమాదం జరిగిన విషయం బయట ప్రపంచానికి తెలియకుండా యాజమాన్యం వ్యవహరించిందని, కనీసం కుటుంబ సభ్యులకు కూడా సకాలంలో విషయం తెలుపలేదని అన్నారు. కాగా ఫార్మా కంపెనీలోకి యాజమాన్యం మీడియాతో సహా ఎవరినీ అనుమతించలేదు. దీనిపై సమాచారం ఇవ్వడానికి నిరాకరించారు.

**విచారణకు ఆదేశించిన జిల్లా కలెక్టర్...**

ఫార్మా కంపెనీలో జరిగిన ప్రమాదంపై ఉన్నత స్థాయి దర్యాప్తు జరుపుతున్నట్లు జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ తెలిపారు. ప్రమాదానికి గల కారణాన్ని తెలుసుకోవడానికి ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ తో పాటు సంఘటన స్థల పరిశీలనకు ఆదేశించినట్లు తెలిపారు. సంఘటన స్థలంలో సిసిటీవి ఫుటేజీ సేకరించాలని, మేనేజ్‌మెంట్‌పై అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

# గంజాయి పట్టివేత
## నలుగురు అరెస్ట్

గోపాలపట్నం, నవంబర్, 27, ప్రభాతవార్త

గంజాయి రవాణా చేస్తున్న నలుగురు వ్యక్తులను గోపాలపట్నం పోలీసులు అదుపులోనికి తీసుకొని రిమాండ్ కు తరలించారు. వారి వద్ద నుంచి 20 కేజీలు గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. దీనిపై బుధవారం సాయంత్రం స్థానిక గోపాలపట్నం పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఏసిపి అన్నపు నరసింహామూర్తి వివరాలు వెల్లడిస్తూ కేరళ చెందిన కేసి శ్రీజిత్ (36), ఎంఏ పాపచన్ (47), అజిల్ జాయ్ (35), విశాఖకు చెందిన వి ఆదర్శ్ లు స్థానిక ఉత్తర రైల్వే క్వార్టర్స్ లో నివాసం ఉంటూ గంజాయి సరఫరా చేస్తున్నట్టుగా అందిన సమాచారం మేరకు పోలీసులు దాడి చేసి నలుగురిని అదుపులోకి తీసుకొని విచారణ చేపట్టారు. విచారణలో నిందితులు ఏజెన్సీ ప్రాంతాలనుండి గంజాయి రప్పించి కేరళకు ఎగుమతి చేస్తున్నారని తేలింది. వీరి వద్ద నుంచి 20 కేజీల గంజాయిని, నాలుగు సెల్ ఫోన్ లను స్వాధీనం చేసుకున్నారు . నలుగురిని అరెస్ట్ చేసి రిమాండ్ కి తరలించారు. సమావేశంలో సీఐ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణా జిల్లా గుడివాడలో
# సీఎంఆర్ షాపింగ్ మాల్





గుడివాడ, నవంబర్, 27, ప్రభాతవార్త

కృష్ణా జిల్లా గుడివాడలో సీఎంఆర్ షాపింగ్ మాల్ ప్రారంభమైంది. ఏపీ. టీజీ, ఒడిశా రాష్ట్రాల్లో అతిపెద్ద వస్త్ర, జ్యూయలర్స్ ప్రైవేట్ సంస్థగా గుర్తింపు పొంది సీఎంఆర్ సంస్థ ఈ మాల్ను ఏర్పాటుచేసింది. గుడివాడ ఎంఎల్ఎ వెనిగండ్ల రాము మాల్ను ఉత్సభరిత వాతావరణంలో జ్యోతి ప్రజ్వలనతో ఆరంభించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కైకలూరు ఎంఎల్ఎ కామినేని శ్రీనివాస్ జాతీయ విశ్వహిందీ పరిషత్ అధ్యక్షులు పద్మభూషణ్ అధ్యక్షులు యార్లగడ్డ లక్ష్మీప్రసాద్, మాజీ మంత్రి పిన్నమనేని వెంకటేశ్వరరావు గుడివాడ : కొవరేటివ్ అర్బన్ బ్యాంకు మాజీ చైర్మన్ పిన్నమనేని బాబ్జి, ఏపీ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, ఎన్టీఆర్ క్రీడా ప్రాంగణం వైస్' చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, గుడివాడ జనసేన పార్టీ ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, గన్నవరం విమానాశ్రయ అభివృద్ధి కమిటీ సభ్యురాలు కామేపల్లి తులసీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపకులు, చైర్మన్ మావురి వెంకటరమణ, ఎండి మావూరి మోహన్ బాలాజీ మాట్లాడుతూ తమ సంస్థను, గత నాలుగు దశాబ్దాలుగా ఉభయ తెలుగు రాష్ట్రాల్లో వినియోగదారులు ఎంతగానో ఆదరిస్తున్నారు. స్వయంగా తమసంస్థ మగ్గాలపై నేయించిన వస్త్రాలు తమ మాల్లో అందుబాటులో ఉంటాయన్నారు. అన్నివర్గాల వినియోగదారులకు తాము అందుబాటులో ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో చలన చిత్ర కథానాయికల నైనా సారిక సంయుక్త మీనన్లు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. జ్యోతి ప్రజ్వలన అనంతరం వారు మాల్లోని అన్ని విభాగాల్లో తిరిగి, మంచి పట్టువస్త్రాలతో పాటు ఆకర్షణీయ వస్త్రాలు మాల్లో అందుబాటులో ఉన్నాయని వ్యాఖ్యానించారు.

# దేశ్‌కా ప్రకృతి పరిరక్షణ్ అభియాన్ క్యాంపెయిన్

మధురవాడ, నవంబర్, 27, ప్రభాతవార్త

దేశ ప్రధానమంత్రి నరేంద్రమెఆడీ ప్రజల శ్రేయస్సు నిమిత్తం సంకల్పించిన కార్యక్రమం పకృతి పరిరక్షణ్ అనే ముబ్కెల్ యాప్ బుధవారం ప్రారంభించడిరది. ఈ ఆప్ ప్రజలు ఉపయెఆగించి ఆయుర్వేద పరిజ్ఞానం ద్వారా తను శరీర తత్వమును తెలుసుకుని తదనుగుణంగా చేయవలసిన దినచర్య బుతుచర్య మెఉదలగునవి తెలసుకోగలరు ముఖ్యంగా వ్యాధులు రాకుండా అప్రమత్తంగా ఉండుటకు ఉపయెఆగపడును. ఈకార్యక్రమం ఉమ్మడి విశాఖ జిల్లాలో గల అన్ని ప్రభుత్వం ఆయుర్వేద ఆసుప్రతులలో , వారు నిర్వహించు వైద్య శిబిరాలలో జరుగును ఈనెల 26నుంచి డిసెంబర్ 25వరకు ఈక్యాంపెయిన్ జరుగునవి జోన్ 1, ఆయుష్ ప్రాంతీయ ఉపసంచాలకులు డా.ర%ఘు%ష్నీ లక్ష్మీ జిల్లా కోఆర్డినేటర్ డా.సౌజన్య డా.పద్మావతి తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని వినియెఆగించుకుని సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందగలరని ఆశిస్తున్నాను.

# రేపు సుజాతనగర్ సబ్‌స్టేషన్ పరిధిలో విద్యుత్‌కు అంతరాయం

మధురవాడ, నవంబర్, 27, ప్రభాతవార్త

శుక్రవారం ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు 33/11కెవి సుజాత నగర్‌సబ్‌స్టేషన్ పరధి కి సంబంధించిన 11కెవి వుడా ఫీడర్ నిర్వహణ చెట్ల కొమ్మల నరికివేత పనిని చేపట్టాలని ప్రతిపాదించబడిరది బిజోన్‌పార్క్, హస్మినగర్, శ్రీనివాస్‌నగర్, జెన్‌రమ్‌నగర్, సత్యన్నారయణ పురం, గ్యాస్ గోడౌన్ క్రాంతి నగర్, రైలు విహార్‌కాలనీ, వుడా కాలనీ , వీరానగర్, జోగులమ్మ బస్ స్టాప్ ఏరియాలు ప్రాంతాలకు విద్యుత్ సరఫరా ఉండదు అని ఆపరేషన్ జోన్ 3విశాఖ ఎక్జిక్యూటివ్ ఇంజినీర్ పోలాకి శ్రీనివాసరావు ఒకప్రకటనలో తెలిపారు.

# ఈకార్డ్ సప్లై చైన్ మానిటైజేషన్‌తో లాజిస్టిక్స్‌లో మార్పులు

విశాఖపట్నం, నవంబర్, 27, ప్రభాతవార్త

భారతదేశంలోని ప్రముఖ సప్లైచైన్ కంపెనీలలో ఒకటైన ఈకార్డ్ దాని ఆధునాతన సాంకేతిక కార్యాచరణ నైపుణ్యంతో లాజిస్టిక్స్ రంగాన్ని మారుస్తూనే ఉందని ఆ సంస్థ బిజినెస్ ఆఫీసర్ మణిభూషణ్ తెలిపారు. ఈకార్& తమ కార్యకలాపాలను విస్తరిస్తోందని దాని సరఫరా చ్కెన్‌లను మానిట్కెజ్ చేయడానికి దాని ప్రయత్నాలు గత మూడు సంవత్సరాలలో 8రెట్ల వృద్ధికి దారితీశాయన్నారు.బ్రాండ్లు రిట్కెలర్లు తమ సరఫరా గొలుసు అవసరాల కోసం ఈ కార్డు లాజిస్టిక్ సమార్ధ్యాలను ఉపయెఆగించి వినియెఆగదారుల డిమాండ్ ను తీర్చిడానికి వినియెఆగదారుల డిమాండ్ ను తీర్చడానికి ప్రయత్నిస్తున్నామన్నారు. రోజువారీ 6మిలియన్లకు పైగా సరకుల బట్వాడ్ సామర్థ్యంతో ఈకార్డు చివరి మైలు నెట్వర్క్ 98శాతం భారతీయ పోస్టల్ కోడ్లను చేరుకుందన్నారు. దీనికి 50కి పైగా మిలియన్ క్యూబిక్ అడుగుల గిడ్డంగులు 7వేల ట్రక్కుల సముదాయం మద్దతు అందిస్తుందన్నారు. డెలివరీలలో 30శాతం పెరుగుదలను భారతదేశంలో ఇకామర్స్ బ్రాండ్ల జోనల్ కవరేజీలో 40శాతం విస్తరణను సాధ్యం చేశాయన్నారు. ఈకార్డు ఇటీవల పండుగల సీజన్లో స్నాప్ డీల్ రోపోసో లిబాస్ నాప్టోల్ సస్స్రాఫ్రాస్ హెూమ్ సెంటర్ వంటి అనేక పెద్ద బ్రాండ్లు వ్యాపారాలకు కీలకమైన లిజిస్టిక్స్ భాగస్వామిగా ఉందని చెప్పారు. ఈకార్డు మనిట్కెజేషన్ ప్రయత్నాలు దాని క్లయింట్ బేస్ 10రెట్లు విస్తిరించడానికి దారితీశాయని ఈకార్డు దాని ప్రధాన ఇకామర్స్ సేవలకు మించి విస్తరించిందని బ్యాంకులు నాన్ బ్యాకింగ్ సంస్థలు వంటి ఆర్థిక సంస్థలు రెండిరటికీ సమగ్ర డాక్యుమెంట్ డెలివరీ సొల్యూషన్లను అందించడానికి ప్రయత్నిస్తున్నట్లు చెప్పారు.

# ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఆర్కిటెక్ట్స్ సమావేశం
### చైర్మన్ ఆర్కిటెక్ట్ రాజేష్ నాగుల

విశాఖపట్నం, నవంబర్, 27, ప్రభాతవార్త



ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఆర్కిటెక్ట్స్ సమావేశం మంత్రీస్ హెూటల్ లో నిర్వహించారు. ఈసమావేశానికి చ్కెర్మన్: ఆర్కిటెక్ట్ రాజేష్ నాగుల అధ్యక్షత వహించారు. ఈసమావేశంలో ప్రధానంగా మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్మెంట్ శాఖ మంత్రి నారాయణ ప్రకటించిన భవన నియమావళుల సవరణలపై చర్చ జరిగింది. అర్కిటెక్ట్ సంఘం ఈ సవరణలను పూర్తిగా ఆమెఆద ప్రక్రియలను సులభతరం చేయడం బాధ్యతలను ఖరారు చేయడం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ప్రశంసించారు. ఆర్కిటెక్ట్‌లు తమను బాధ్యత గల కన్సల్టెంట్లుగా నిరూపించడకోవడం వట్ల కట్టుబడి ఉన్నామని అన్నారు. ఆర్కిటెక్ట్స్ యాక్ట్ 1972 ద్వారా స్థాపితమైన కౌన్సిల్ ఆఫ్ ఆర్కిటెక్చర్‌లో నమెఆదు చేయబడిని ప్రొఫెషనల్‌లు కావడంతో ఈ బాధ్యతలను సంతోషంగా స్వీకరిస్తామని తెలిపారు. మంత్రి ప్రకటన ప్రకారం ప్రాజెక్టులపై బాధ్యతలనుఖరారు చేయబడుతుందనీ ఆర్కిటెక్టులు దీనికి తగిన సమాధానదాయకత చూపుతారని పేర్కొన్నారు. ప్రభుత్వ లక్ష్యాలను సాధించడంలో తాము తమ బాధ్యతలను నిర్వర్తించేందుకు సిద్ధంగా ఉన్నామని ఆర్కిటెక్టులు స్పష్టంగా తెలిపారు. నూతన మార్గదర్శకాలను అమలు చేయడానికి సంబంధించిన లోపాలను లేదా సవాళ్లను గుర్తించడంలో సహకరించడానికి తాము సిద్ధంగా ఉన్నామని ఆర్కిటెక్ట్ సంఘం హామీ ఇచ్చింది. అనుకూలతను నిర్ధారించడంలో తమ సహకారాన్ని అందించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. భవన నిర్మాణ పరిశ్రమ అభివృద్ధి , ఆర్కిటెక్చర్ ప్రాక్టీసెస్‌లో అత్యున్నత న్కెతికి ప్రమాణాలను పాటించడంలో ప్రభుత్వం తో కలిసి పని చేయడంలో ఐఐఏ తన నిబద్ధతను పునరుద్ఘాటించింది.

# లక్ష టీకేఎం అర్బన్ క్రూయిజర్ హైరైడర్‌ల అమ్మకాలు

విశాఖపట్నం, నవంబర్, 27, ప్రభాతవార్త

టొయోటా కిర్లోస్కర్ మోటర్ ఒక లక్ష అర్బన్ క్రూయిజర్ హైరైడర్ దేశంలో అమ్మకాల మైలురాయిని అధిగమించిందని ప్రకటించింది. ఈ విజయం బి ఎస్యువి బలమైన మార్కెట్ అంగీకారాన్ని హైబ్రిడ్ టెక్నాలజీ కి పెరుగుతున్న భారతీయ కస్టమర్ల ఆదరణను నొక్కి బెయుతుందని టీకేఎం ప్రతినిధి శబరి మనోహర్ తెలిపారు. జుల్కె 2022 లో విడుదల చేయబడిన అర్బన్ క్రూయిజర్ హైరైడ్డర్ టొయెఆటా ప్రపంచ స్థాయి హైబ్రిడ్ సాంకేతికతను డ్కెనమిక్ డిజ్కెన్ ప్రీమియం సౌలభ్యం అసాధారణమైన పనితీరుతో సజావుగా మిళితం చేస్తుందన్నారు. సెల్ఫ చార్జింగ్ స్ట్రాంగ్ హైబ్రిడ్ ఎలక్ట్రిక్, నియెఆడ్రైవ్ సీఎన్జీ మూడు పవర్‌ట్రెయిన్‌లలో లభిస్తుందన్నారు. అర్బన్ క్రూయిజర్ హైరైడర్ లో అత్యుత్తమ ఇంధన సామర్థ్యంతో ఆధునాతన ఫీచర్లు తో వస్తుందని చెప్పారు.

## దక్షిణ నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు
## శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్



విశాఖపట్నం, నవంబర్, 27, ప్రభాతవార్త

దక్షిణ నియోకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ 35వ వార్డు 39వ వార్డులలో శంకుస్థాపన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. 35వ వార్డులో ఆయిల్ మిల్ రోడ్డును అభివృద్ధి చేయునిమిత్తం 35.50లక్షలు 39వ వార్డులో పెర్రి రోడ్డు అభివృద్ధి నిమిత్తం 18.50లక్షలు 39వ వార్డులో పాత పోస్ట్ ఆఫీస్ వద్ద అదనపు అంతస్తు నిర్మాణం కొరకు 40.65 లక్షలు కు శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా నియెఆజకవర్గం లో అన్నివార్డుల అభివృద్ధి పనులు చేపట్టడంతో ప్రజలు ఎమ్మెల్యే కి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్లు మాజీ కార్పొరేటర్ లు కూటమి వార్డు అధ్యక్షులు కూటమి నాయకులు జోనల్ కమిషనర్ మల్లయ్య నాయుడు పాల్గొన్నారు.


### నవంబర్ 27 నుంచి డిసెంబర్ 15వరకు
# బార్బెక్యూనేషన్ ది గ్రేట్ గ్రిల్ లూట్ ఫెస్టివల్ ప్రారంభం
### నోరూరించనున్న ప్రత్యేక సీఫుడ్ మెనూ

మధురవాడ, నవంబర్, 27, ప్రభాతవార్త



భారత్‌లో ప్రముఖ క్యాజువల్ డ్కెనింగ్ రెస్టారెంట్ బార్బిక్యూ నేషన్ దిగ్రేట్ గ్రిల్ టూట్ ఫిస్టివల& ప్రారంభించింది. ఇది ఫైరేట్ నేపథ్య సీఫుడ్, ఎంటర్‌ట్రైన్‌మెంట్ ఫెస్టివల్ ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లో ని అన్ని ఔట్‌లెట్లలో నవంబర్ 27నుంచి డిసెంబర్ 15వరకు ఈ ఉత్సవం జరగనుంది. ఈ మేరకు మధురవాడ మిధిలాపురి వుడా కాలనీలో ఉన్న బార్బిక్యూ నేషన్లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బార్బిక్యూ నేషన్ హాస్పిటాలిటీ లిమిటెడ్ ఏపీ హెడ్ నరేష్‌నాయుడు ముత్తులూరు మాట్లాడుతూఈ ఫుడ్ ఫిస్టివల్ ద్వారా అతధులకు వినూత్నమైన, ప్రేరణాత్మకమైన డ్కెనింగ్ అనుభవాన్ని అందిచడమే లక్ష్యమన్నారు. ఆహార ప్రియులకు విశేషమైన సీఫుడ్ అనుభూతిని అందచనున్నామని తెలిపారు. ఫైరేట్ థీమ్‌కు జీవం పోస్తూ మెనూను రుచికరమైన వంటకాలతో సిద్ధం చేశామన్నారు. గోల్డెన్ ఫ్రైడ్ కాలమారి స్పైసీ మాయెఆ గోల్డెన్ ఫ్రైడ్ కాలమారి విత్ కాజున్ సాస్ లాంటి క్రిస్పీ వంటకాలు నోరూరించనున్నాయని చెప్పారు. తందూరీ క్రాబ్ తాజా పీతలను మసాలాలతో మెరినేట్ చేసి తందూరిలో కాల్చి అందించనున్నామని తెలిపారు. కొత్తిమీర సాస్‌లో టాస్ చేసిన తీయటి రొయ్యిలు రుచిని ఆస్వాదించవచ్చునన్నారు. ఇక శాఖాహారుల కోసం వివిద రుచులు అందుబాటులో కలవన్నారు. కుంకుమపువ్వు సువాసన అదనపు ఆకర్షణగా ఉంటుందన్నారు. దక్షిణ భారతీయ శ్కెలి పీతలను తీర ప్రాంతంలో ప్రత్యేక మసాలాలతో వండిన వంటకాన్ని ఆస్వాదించవచ్చున్నారు. గ్రిల్ బాసా విత్ లెమన్ బట్టర్ సాస్ అండ్ మాష్డ్ పొటాటో ల్కెట్ వేయించిన బాసా ఫిల్లెట్‌ను మాష్డ్ పోటాటోతలతో టంగీలెమన్ బట్టర్ సాస్‌తో రుచి చూడవచ్చున్నారు. సమాచారం రిజర్వేషన్ కోసం సంప్రదించండి. హెచ్‌టిటిపిఎస్://డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.బార్బెక్యూనేషన్.కమ్ బార్బెక్యూనేషన్ బారతీయ ఎఫ్ అండ్ డీ పరిశ్రమలో అగ్రగామిగా ఉంది ల్కెవ్ ఆన్ ది టేబుల్ గ్రిల్లింగ్ బఫే డ్కెనింగ్‌తో డీఐవై వంటల కాన్సెప్ట్‌ను పరిచయం చేసింది. చ్కెన్ ఇంటరాక్టివ్ ల్కెవ్ కౌంటర్లు వివిద రకాల కుల్ఫీలు ప్రత్యేకమైన డెలివరీ ఆఫర్, సంపూర్ణభోజన అనుభవాన్ని అందించడానికి కట్టుబడి ఉంది.

# నేటి బాలలే రేపటి పర్యావరణ పరిరక్షకులు



విశాఖపట్నం, నవంబర్, 27, ప్రభాతవార్త

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్& బిజినెస్ ఇంటర్నేషనల్ సొసైటీ ఆఫ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ ఎయిర్ అండ్ వాటర్ సంస్థ సంయుక్తంగా వ్యర్థాల నిర్వహణ సర్క్యులర్ ఎకానమి పై నిర్వహిస్తున్న 14వ అంతర్జాతీయ సదస్సులో భాగంగా బుధవారం స్కూల్ చిల్డ్రన్ కాంగ్రెస్ నిర్వహించారు. దేశంలోని వివిద ప్రాంతాల నుంచి 800మందికి పైగా విద్యార్థులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. స్కూల్ చిల్డ్రన్ కాంగ్రెస్ లో పాల్గొన్న ప్రముఖులు నేటి బాలలే రేపటి పర్యావరణ పరిరక్షకులు అని పేర్కొన్నారు. స్కూల్ చిల్డ్రన్ కాంగ్రెస్ ను ప్రారంభించిన విశాఖ నగర పాలక సంస్థ కమిషనర్ పి సంతప్‌కుమార్ మాట్లాడుతూ పర్యావరణానికి ప్లాస్టిక్ వినియెఆగమే పెద్ద ముప్పు అని పరిశుభ్రమైన ఆవరణ వ్యవస్థలో భవిష్య తరాలు మనుగడ సాగించాలంటే విద్యార్థులు పాఠాశాల స్థాయి నుంచి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలన్నారు. ఈసందర్భంగా ఆయన విశాఖ నగరంలో 24లక్షల గృహాల నుంచి 1200 టన్నుల వ్యర్థాలను ప్రతిరోజు సేకరిస్తున్నామని వీటి నుంచి 15మెగావాట్ల విద్యుత్తు ఉత్పాదన జరుగుతోందన్నారు. నగరంలో వాయు కాలుష్యం ప్రమాదకర స్థితిలో ఉందని అలాగే మురుగు నీటి వ్యర్థాలను పాక్షికంగా మాత్రమే శుద్ధి చేయగలుగుతున్నామన్నారు. వచ్చే ఏడాది అక్టోబర్ నాటికి వ్యర్థాల నుంచి విద్యుత్ ఉత్పాదన పెంచడం శుద్ధి చేసిన మురుగు నీటిని మాత్రమే సముద్రంలోనికి వదలండం లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. వ్యర్థాల శుద్ధికి టన్నుకు రూ.24లక్షల గృహాల నుంచి 1200 టన్నుల వ్యర్థాలను ప్రతి రోజు సేకరిస్తున్నామని వీటి నుంచి 15మెఆగా వాట్ల విద్యుత్తు ఉత్పదన జరుగతోందన్నారు. నగరంలో వాయు కాలుష్యం ప్రమాదకర స్థితిలో ఉందని అలాగే మురగు నీటి వ్యర్థాలను పాక్షికంగా మాత్రమే శుద్ధి చేయగలుగుతున్నామన్నారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఇన్‌చార్జి వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ వై గౌతమ్ రావు మాట్లాడుతూ అభివృద్ధితో పాటు పర్యావరణాన్ని పరిరక్షించుకునే ప్రణాళికలు అవసరమన్నారు. కార్యక్రమంలో గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ డీన్ ప్రొఫెసర్ రాజా ఫణి పప్పు నార్వే దేశానికి చెందిన శాస్త్రవేత్త డాక్టర్ క్రిస్టియన్ జె ఎంగెల్‌సన్, సదస్సు కన్వీనర్‌లు ప్రొఫెసర్ సాయి సుధాకర్ డాక్టర్ సౌదామిని తదితరులు పాల్గొన్నారు. స్కూల్ చిల్డ్రన్ కాంగ్రెస్ భాగంగా వ్యర్థాల నుంచి వివిద రకాల ఉత్పత్తులను ఎలా తయారు చేయవచ్చో వివిద ప్రాంతాల నుంచి వచ్చిన విద్యార్థులు తమ నమూనాలతో ప్రదర్శనగా ఉంచారు వ్యర్థాల నుంచి విద్యుత్ ఉత్పాదన సౌర శక్తి వినియెఆగం నీటి సంరక్షణ తదితర అంశాలపై విద్యార్థుల రూపొందించిన నమూనా ఉత్పత్తులు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ ప్రదర్శనలో విజేతగా బెన్‌శాన్ట్ పాఠశాల శ్రీ చ్కెతన్య విశాఖ వ్యేలీ సెయిట్ ఆన్స్ కళాశాల ,నేవీ చిల్డ్రన్ స్కూల్ నిలిచాయి.

## పది విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ



కసింకోట, నవంబర్ 27, ప్రభాతవార్త

కసింకోట మండలంలో బయ్యు వరం జిల్లా పరిషత్ హై స్కూల్లో మాజీ మంత్రి గంట శ్రీనివాసరావు జన్మదిన వారోత్సవాల్లో భాగంగా పదవ తరగతి గంట యువసేన ఆధ్వర్యంలో విద్యా ర్థులకు బుధవారం పరీక్ష సామాగ్రి అందజేశారు. బిజెపి జిల్లా అధ్యక్షుడు ద్వారపురెడ్డి పరమేశ్వ రరావు, ఉగ్గిన రమణమూర్తి, సిదిరెడ్డి శ్రీనివాసరావు, జేరిపోతుల నూకి నాయుడు, గొంతిన గంగాధర్, కోన సత్యనారాయణ, ఎస్ కే బాబర్, విద్య కమిటీ చైర్మన్ వీరబ్రహ్మాం, బుదిరెడ్డి గంగయ్య తదితరులు పాల్గొన్నారు

## వినియోగదారుడు ఘనంగా సిఎస్‌బి బ్యాంకు 104 వార్షికోత్సవ వేడుకలు




ఎలమంచిలి నవంబర్ 27, ప్రభాతవార్త

వినియోగదారుల సేవలో బ్యాంకులు అందిస్తున్న సేవలు అభినందనీయమని ఎలమంచిలి సి.ఎస్.బి బ్యాంకు కస్టమర్ పోలిశెట్టి శ్రీమాన్ అన్నారు. బుధ వారం ఎలమంచిలి పట్టణంలోని సిఎస్‌బి బ్యాంకు ఆవరణలో 104వ వార్షికోత్సవ వేడు కలను ఘనంగా నిర్వహిం చారు. బ్యాంకు మేనేజర్ పి మహేష్ ఆధ్వర్యంలో బ్యాంకు కస్టమర్లు సిబ్బంది సమక్షంలో శ్రీమాన్ కేక్ కట్ చేసి బ్యాంక్ అందిస్తున్న సేవలను కొనియాడారు. ఎలమంచిలి పట్టణ ప్రజలకే కాకుండా గ్రామీణ ప్రాంతాల ప్రజలకు బ్యాంకు సేవలు అందించడం జరుగుతుందని మేనేజర్ అన్నారు. చిట్టిబాబు,బ్యాంకు సిబ్బంది జి.ఎల్.ఓ అప్పలరాజు, క్లర్కు చిరంజీవి, తారక రామ్‌లు పాల్గొన్నారు.

## ఆపద్బాంధవుడు చంద్రబాబు ఎమ్మెల్యే రాజు



చోడవరం, నవంబర్ 27, ప్రభాతవార్త.

మీ కుటుంబానికి కష్టం వస్తే ఆదుకుం టానని, పెద్ద కొడుకు గా అండగా ఉంటానని ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు పదేపదే చెబుతూ ఇచ్చిన మాటను అమలు చేస్తున్నారని స్థానిక ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ ఎస్ రాజు చెప్పారు. బుధవారం చోడవరం క్యాంప్ ఆఫీస్ లో ఆయన ముఖ్యమంత్రి సహాయ నిధి కింద రాయపు రాజుపేట గ్రామానికి చెందిన బూర గంగతల్లికి రెండు లక్షల రూపాయల సహాయ నిధి చెక్కును అందజేశారు.ఈమె భర్త బూర నర్సింగరావు ఇటీవలే ప్రమాదవశాత్తూ మరణించడంతో సీఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకున్నారు.దీనిపై తక్షణ చర్యలు చేపట్టిన ఎమ్మెల్యే రాజు మృతుడు కుటుంబానికి రెండు లక్షల రూపాయలు ఆర్థిక సాయం మంజూరు చేయించారు.ఈ చెక్కును మృతుడు భార్యకు అందజేసి సద్వినియోగ పరచుకోవాల్సిందిగా కోరారు.మండల పార్టీ అధ్యక్షుడు బొడ్డేటి నాగ గంగాధర్, దొడ్డి అప్పారావు, కందర్ప రమణమూర్తి, ఆడారి నాగప్పరావు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయ వనరుల శిక్షణా కేంద్రాన్ని సందర్శించిన డీపీఎం లచ్చన్న



కశింకోట, నవంబర్ 27, ప్రభాతవార్త:

ప్రకృతి వ్యవసాయ విధానాలను రైతుల ఆసక్తి చూపుతున్నారని డీపీఎం సీహెచ్ లచ్చన్న అన్నారు. బుధవారం మండలం లోని సుందరయ్య పేట గ్రామంలో శ్రీ నూకాంబిక ప్రకృతి వ్యవసాయ వనరుల శిక్షణా కేంద్రాన్ని డిపిఎం సందర్శించారు. డీపీఎం మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకృతి వ్యవసాయంపై ప్రత్యేకంగా నిధులు ఖర్చు చేస్తుందని రైతులందరికీ కూడా సేంద్రియ ఎరువులను వాడే విధంగా గ్రామాలలో జిల్లాలో ఉన్న 70 మంది ఐ.సి.ఆర్.పి లు అవగాహన కల్పించాలన్నారు. కషాయాల తయారీ, వాటి వినియోగం, పనితీరు, మార్కెటింగ్ చేయడం వంటి బాధ్యతగా తీసుకోవాలన్నారు. జీవామృతం, మరి కొన్ని ప్రకృతి వ్యవసాయ విధానాన్ని, ఉపయోగాలను శ్రీ నూకాంబిక ప్రకృతి వ్యవసాయ వనరుల శిక్షణా కేంద్రం యాజమాని కుంద్రపు అరుణ వివరించారు. కార్యక్రమంలో రీజనల్ ఆఫీసర్లు ప్రకాష్, శ్యాంసుందర్, డిస్టిక్ యాంకర్ గోవింద ఉన్నారు.

## బైండోవర్ కేసులపై హెచ్‌డిడికి వినతిపత్రం ఇస్తున్న ఎంపీపీ బోదెపు గోవిందు

ఎలమంచిలి నవంబర్ 27 ప్రభాతవార్త;

పట్టణంలోని మండలంలోని పలువురు ట్రాక్టర్ యజమానులపై బైండోవర్ కేసును నమోదు చేయడంపై బుధవారం స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో హెచ్‌డిటికి ఎంపీపీ బోదెపు గోవిందు వినతి పత్రం ఇచ్చారు. గోవిందు మాట్లాడుతూ ఎటువంటి అక్రమంగా గ్రావెల్ తరలించకుండా ఉన్న వారిపై బైండోవర్ కేసులు ఏమిటంటూ ప్రశ్నించారు. తక్షణమే ఇలాంటి బైండోవర్ కేసులను ఉపసం హరించుకోవాలని కోరారు. స్థానిక మున్సిపల్ కౌన్సిలర్లు ట్రాక్టర్ యజమానులు పాల్గొన్నారు



## జాతీయ స్థాయి హాకీ పోటీలకు ఎంపికైన విద్యార్థులు



నక్కపల్లి,నవంబర్ 27, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా జాతీయ స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలోజాతీయ స్థాయి హాకీ పోటీలకు స్థానిక బాలికోన్నత పాఠశాల విద్యార్థినులు ఎంపిక య్యారు. ఎంతో గర్వ కారణమని ప్రధానోపాధ్యాయులు సుంద ర్రావు, పీడీ లక్ష్మి సంయుక్తంగా తెలిపారు. ఈ సం దర్భంగా ప్రధానో పాధ్యాయులు సుందర్రావు మాట్లాడుతూ ఈనెల 2 నుండి 4వరకు నెల్లూరు లో జరిగిన రాష్ట్ర స్థాయి హాకీ పోటీలో పాల్గొన్న జెట్టి గాయత్రి అండర్ 17 విభాగం లో ప్రతిభ కనబర్చడం తో జాతీయ పోటీలుకు ఎంపిక అయిందని. ఎంపికైన క్రీడాకారులు ఈనెల 8నుండి 10 వరకు జరిగిన అండర్ 14విభాగం లో జి. జ్యోతి, ఆర్ చైతన్య జాతీయ పోటీల కు ఎంపిక అయ్యారని, వీరు ఇటు చదువులోనూ అటు ఆటలోనూ భవిష్యత్తులో బంగారు బాటలు వేయాలని అన్నారు.ఈ సందర్భంగా క్రీడాకారులు కు ఉపాధ్యాయులు, శేషగిరి, పద్మావతి, సంధ్యా రాణి, అభినందనలు తెలిపారు.

## 29న నక్కపల్లిలో హోం మంత్రి 'అనితమ్మ'ప్రజాదర్బార్



నక్కపల్లి,నవంబర్ 27, ప్రభాతవార్త

పాయకరావుపేట నియోజకవర్గం ప్రజా సమస్యలు పూర్తిస్థాయిలో తెలుసుకొని వాటికి పరిష్కారం చూపే విధంగా ఒక అడుగు ముందుకేసేందుకు నక్కపల్లి తాసిల్దార్ కార్యాలయ ఆవరణలో గురువారం నిర్వహించాల్సిన ఈ కార్యక్రమం వాయిదా పడిందని ఆ కార్యక్రమం ఈ నెల 29 శుక్రవారం రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత ప్రజా దర్బార్ కార్యక్రమం లో పాల్గొంటారని నిర్వాహకులు తెలిపారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లు అధికారులు, ప్రజాప్రతినిధులు చేస్తున్నారు. నియోజవర్గ స్థాయిలో నాలుగు మండలాలకు చెందిన అధికారులు ఈ ప్రజా దర్బార్ కార్యక్రమంలో పాల్గొంటారు. ఈ ప్రజా దర్బార్ కార్యక్రమంలో హోం మంత్రి అనిత పాటు జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ పాల్గొంటారని తెలిసింది. ఈ ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని విజయవంతం చేసే విషయంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, పార్టీ బాధ్యులు, కూటమి నాయకులు కృషి చేయాలని టిడిపి మండల అధ్యక్షులు కొప్పిసెట్టి వెంకటేష్ తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగావివిధ శాఖల అధికారులు హాజరవుతారని అన్నారు.

## బాధిత కార్మికులను పరామర్శించిన జిల్లా కలెక్టర్



అనకాపల్లి, నవంబర్ 27, ప్రభాతవార్త

పరవాడ ఫార్మా కంపెనీలో బుధవారం జరిగిన ప్రమాదంలో గాయపడిన కార్మికులను జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్, జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హాతో కలిసి వెళ్లి పరామర్శించారు. తీవ్రంగా గాయ పడిన వారు చికిత్స పొందు తున్న గాజువాక లోని పవన్ సాయి ఆసుపత్రికి వెళ్లి పరా మర్శించారు. వారికి అందుతున్న చికిత్స గూర్చి డాక్టర్ లను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు.

## అరకు డుంబిరిగూడ రహదారిలో జంగిల్ క్లియరెన్స్ చేపట్టాలి..

డుంబ్రిగూడ నవంబర్ 27, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా అరకు కోడిగడ్డ వంతెన నుండి డుంబ్రిగూడ మండలం అరకు సంత బయలు గ్రామానికి వెళ్లి రహదారిలో ఇరువైపులా తుప్పలు పెరిగిపోయి ఈ రహదారిలో ప్రయాణం సాగించ దానికి ప్రయాణికులు అనేక తిప్పలు పడవలసి వస్తుందని వాహన శోధకులు వాపోతున్నారు. ప్రధానంగా కోడి గడ్డ నుండి అరకు సంత బైలు హైవే జంక్షన్ వరకు ఇరువైపులా జంగిల్ క్లియరెన్స్ లేకపోవడంతో అటు నుండి వచ్చే వాహనాలు, ఇటు నుండి వెళ్లే వాహనాలు కనిపించక అప్పుడప్పుడు ప్రమాదాలకు గురి కావలసి వస్తుందని వాహన చోదకులు వాపోతున్నారు. ముఖ్యంగా తెల్లవారుజామున ఈ మార్గంలో ప్రయాణం సాగించాలంటే భయ్ పడవలసి వస్తుందని వాహన శోధకులు ఆందోళన చెందుతున్నారు. ప్రధానంగా గత కొద్ది రోజులుగా దట్టంగా మంచు కురుస్తుండడం తుప్పలు ఇరువైపులా ఏపుగా పెరిగిపోవడం వలన రహదారి మార్గం కనిపించక అనేక ఇబ్బందులు పడుతూ ప్రయాణం కొనసాగించవలసి వస్తుందని వాహనదారులు విచారం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటి కైనా రోడ్లు భవనాల శాఖ అధికారులు స్పందించి కోడి గడ్డ నుండి అరకు సంతబయల్ ప్రారంభం వరకు జంగిల్ క్లియరెన్స్ చేపట్టి వాహన శోధకుల కష్టాలకు తెరదించాలని ఈ ప్రాంత ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## డుంబ్రిగూడలో కానరాణి సీసీ రోడ్లు.. అగచాట్లు పడుతున్న స్థానికులు

డుంబ్రిగూడ, నవంబర్ 27, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా డుంబురి గూడా మండల కేంద్రంలోని పలు వీధులలో సిసి రోడ్ల నిర్మాణం జరగకపోవడంతో ప్రజలు తీవ్ర ఆగచాట్లు పడుతున్నారు. ఇటీవల కాలంలో కూటమి ప్రభుత్వం పల్లె ప్రగతి పట్టణ అభివృద్ధి పేరుతో ప్రతి గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తుంది అయితే పాలకుల నిర్లక్ష్యము అధికారుల అలసత్వము తెలియదు కానీ డుంబురుగూడా మండల కేంద్రంలో సీసీ రహదారుల నిర్మాణానికి ఎటువంటి మోక్షం లభించడం లేదు. రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ప్రతి పల్లె గ్రామాలలో సీసీ రోడ్ల నిర్మాణం కోసం స్పష్టమైన ఆదేశాలు జారీ చేస్తూ పల్లె గ్రామాలు పరిపూర్ణంగా అభివృద్ధి చెందాలని లక్ష్యంతో ఆ లెక్కల రూపొందిస్తున్నప్పటికీ డుంబురు కూడా మండల కేంద్రం మాత్రం ఎందుకు అధికారుల పాలకుల నిర్లక్ష్యానికి గురి అవుతుందని ఈ ప్రాంత గిరిజనులు అధికారుల పాలకుల నిర్లక్ష్యానికి గురవుతుందని మండిపడుతున్నారు ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ ఆడేర్ ఐటిడిఏ పిఓ అభిషేక్ స్పందించి దృష్టి సారించి సిసి రహదారుల నిర్మాణానికి క్షణమే నిధులు మంజూరు చేసి పల్లె గ్రామాల అభివృద్ధి చెందాల చర్యలు చేపట్టాలని డుంబురుగూడా మండల స్థానికులు కోరుతున్నారు.




## ఫార్మా కంపెనీలో ప్రమాదం బాధాకరం

### జిల్లా ఇన్చార్జి మంత్రి కొల్లు రవీంద్ర



అనకాపల్లి, నవంబర్ 27, ప్రభాతవార్త

పరవాడ ఫార్మాసిటీలోని ఠాగూర్ లేబరోటరీ యూనిట్ 3లో విష వాయువు లీకై కార్మికుడి మృతి చెందడం అత్యంత బాధాకరమని జిల్లా ఇన్చార్జి మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. హైడ్రోక్లోరిక్ యాసిడ్ లీకై ఒకరు మరణించడంతో పాటు, మరో 7మంది అస్వస్థతకు గురయ్యారనే వార్త దిగ్భ్రాంతికి గురిచేసిందని అన్నారు. తక్షణమే బాధితులకు మెరుగైన చికిత్స అందించాలని, ఘటనపై పూర్తి విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రతి ఒక్క బాధితుడికి కూడా ప్రభుత్వం అండగా ఉంటుందని, పరిశ్రమల్లో కార్మికుల భద్రతపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. ఫార్మా కంపెనీల్లో భద్రతా ఏర్పాట్లపై ఎప్పటికప్పుడు సేఫ్టీ చెక్ నిర్వహించాలని ఆదేశించినప్పటికీ నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారిపై కూడా చర్యలు తీసుకుంటామని అన్నారు.

## విజయవంతంగా కొనసాగుతున్న ప్రత్యేక ఆధార్ క్యాంపులు



నక్కపల్లి,నవంబర్ 27, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా 2024 నవంబర్ నెలలో 3,4వారాలులో రెండు పర్యాయములు, వారములో నాలుగు రోజులు 19నుండి 22 వరకు అలాగే 26నుండి 29వరకు నక్కపల్లి మండల పరిధిలో 22సచివాలయాలు నందు ప్రత్యేక ఆధార్ క్యాంప్ లు నిర్వ హిస్తున్నారు. ఎండివో దెందుకూరు సీతారామరాజు పర్యవేక్షణలో ఈ క్యాంపులో నడవబడుతున్నాయి . ఈ సందర్భంగా బుధవారం జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థులకు ప్రత్యేక ఆధార్ క్యాంప్ నిర్వహించారు. ఈ ఆధార్ క్యాంప్ లో పేరు, పుట్టినతేదీ, చిరునామా, వయసు, తదితర అంశాలు ఇబ్బందులు ఉంటే వాటిని సరి చేసేందుకు ఈ ఆధార్ క్యాంప్ ఏర్పాటు చేశామని ఎండిఓ సీతారామరాజు చెప్పారు. ఈ కార్యక్రమం లో ఇంచార్జ్ హెచ్.ఎం సుందరరావు, ఉపాధ్యాయులు తోడపు రమణ. సత్యవతి, పాల్గొన్నారు.

## ఫార్మాసిటీ క్షతగాత్రులను పరామర్శించిన టిడిపి అధ్యక్షులు గండి బాబ్జి



అనకాపల్లి, నవంబర్ 27, ప్రభాత వార్త :

పరవాడ లోని జవహర్ లాల్ నెహ్రూ ఫార్మా సిటీలో ఠాగూర్ ఫార్మా కంపెనీలో విషవాయువు లీక్ అయిన ప్రమాద ఘటన లో విష వాయువు పీల్చి అస్వస్థతకు గురైన బాధితులను బుధవారం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గండి బాబ్జి చికిత్స పొందుతున్న గాజువాక లో కిమ్స్ ఆస్పత్రి లకు వెళ్లి పరామర్శించారు. ప్రభుత్వం మీకు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అనంతరం వారికి అందుతున్న చికిత్స కోసం డాక్టర్ లను అడిగి తెలుసుకున్నారు.

## అందరి సహకారంతోనే బాల్య వివాహాలు నిషేధం సాధ్యం..

డుంబ్రిగుడ రూరల్, నవంబర్ 27, ప్రభాతవార్త



బాల్య వివాహాలు అందరి సహకారంతోనే సాధ్యపడుతుందని ఐసిడిఎస్ సిడిపిఓ నీలిమ అన్నారు. మండలంలోని కిల్లోగూడ ఇంగ్లీష్ మీడియం గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు బాల్ వివాహముక్తభారత్ ప్రచారాన్ని ఐసిడిఎస్ ఆధ్వర్యంలో దీనెలకు అవగాహన కల్పించారు. కేంద్ర ప్రభుత్వం బుధవారం కేంద్ర ప్రభుత్వం మహిళా మరియు శిశు అభివృద్ధి సంక్షేమ శాఖ బాల్య వివాహాల అరికట్టాలని ది అక్షరత కలిగిన వారితోని సాధ్యపడుతుందని సిడిపిఓ నీలిమ అన్నారు. ప్రతి మహిళ అవగాహన చేసుకుని గ్రామాల్లో మన వంతు అవగాహన కలిగించే బాధ్యత మనపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్లు, పాఠశాల హెచ్ఎం కళావతి,ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## నూతన పంటలతోనే ఆర్థిక అభివృద్ధి ..

డుంబ్రిగుడరూరల్, నవంబర్ 27ప్రభాతవార్త :



నూతన పంటలతోనే ఆర్థిక అభివృద్ధి పొందుతామని గిరిజన రైతులు అవగాహన కలిగి ఉండాలని హార్టికల్చర్ శిరీష అన్నారు. బుధవారం మారుమూల సోవ్వా పంచాయతీ దేముడువలస గ్రామంలో పొలం పిలుస్తుంది అనే కార్యక్రమంలో భాగంగా సందర్శించి గిరిజన రైతులు పండిస్తున్న పంటలను పరిశీలించిన ఆమె గిరిజన రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గిరిజన రైతులు పండిస్తున్న కాయగూరలకు సేంద్రియ ఎరువులే ముద్దు రసాయన ఎరువులు వద్దు అనే నినాదంతోనే గిరిజన రైతులు కాయగూరలు సాగు చేయాలని గిరిజన రైతులకు అవగాహన కల్పించారు. గిరిజన రైతులు నూతన పంటలు బ్రోకోలి, చైనా క్యాబేజీ, జూక్ని, ఎరుపు క్యాబేజీ, తదితర పంటలను పండిస్తే మార్కెట్లో వాటి ధరలు అధికంగా ఉంటున్నాయని వీటిని పండిస్తే ఆర్థిక లాభాలు పొందుతామని రైతులకు అవగాహన కల్పించారు. ప్రభుత్వం అన్ని విధులు ప్రోత్సహిస్తుందని వాటిని గిరిజన రైతులు సద్వినియోగపరుచుకోవాలని పరుచుకోవాలని ఆమె అన్నారు. అగ్రికల్చర్ ఏవో నీలవేణి, ఆర్టికల్చర్ అసిస్టెంట్ కిల్లో రాములమ్మ, సంజీవిని సంస్థ డైరెక్టర్ దేవుళ్ళు గిరిజన రైతులు పాల్గొన్నారు.

## కె. ఏ. పాల్ వేసిన కేసు కొట్టేసిన సుప్రీం కోర్టు: జిల్లా కలెక్టర్ ఎ.ఎస్. దినేష్ కుమార్

పాడేరు, నవంబర్27, ప్రభాతవార్త:

భారత్లో ఫిజికల్ బ్యాలెట్ ఓటింగ్ నిర్వహించాలని కోరుతూ మత ప్రచారకుడు డా. కె. ఏ. పాల్ దాఖలు చేసిన ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని సుప్రీకోర్టు ధర్మాసనం ఈనెల 26 వతేదీన కొట్టేసిందని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్ బుదవారం జారీ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పిటిషనర్ కె. ఏ. పాల్ తొలుత జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ పి.బి. వరలేలతో కూడిన ధర్మాసనం ముందు బ్యాలెట్ ఓటింగ్ పై పిల్ వేసారని చెప్పారు. రాజకీయ రంగంలో ఎందుకు జోక్యం చేసుకోవాలను కుంటున్నారని జస్టిస్ నాథ్ కె. ఎ.పాల్ను ప్రశ్నించగా ప్రపంచంలో 155 దేశాలలో పర్యటించానని అన్ని చోట్ల బ్యాలెట్ పేపరు విధానం ఉందని పాల్ సమాధాన మిచ్చారు. తనను ఆర్టికల్ 32 కోర్టును ఆశ్రయించడానికి మరియు వాస్తవాలను కోర్టు వారికి సమర్పించడానికి అనుమతి సుందని డాక్టర్ పాల్ తన వాదనను కొనసాగించారు. ప్రపంచం కంటే భారత్ భిన్నంగా ఉండాలని మీరు కోరుకోవడం లేదా అని జస్టిస్ నాథ్ మౌఖికంగా ప్రశ్నించగా అవినీతి ఉంది కాబట్టి అని పాల్ పేర్కొన్నారు. ఈవాదనను తోసిపుచ్చిన జస్టిస్ నాథ్ ఎలాంటి అవినీతి లేదు అవినీతి అని ఎవరు చెప్పారని ప్రశ్నించారు. తొమ్మిది వేల కోట్లు, వందల కోట్ల డాలర్లకు పైగా నగదు బంగారాన్ని స్వాధీనం చేసుకున్నట్లు ఎన్నికల సంఘం ఈ ఏడాది జూన్ లో ప్రకటించిందని దాని పర్యవసానం ఏమిటని ? ఇప్పటికే గతి ముగ్గురు ఎన్నికల కమిషనర్లను కలిసి ఆధారాలు అందజేసామన్నారు. దీనిపై జస్టిస్ నాథ్ స్పందిస్తూ వ్యవస్థలో రాజకీయ పార్టీలకు ఎలాంటి సమస్యా లేదని మీకే సమస్యగా ఉందన్నారు. అన్ని రాజకీయ పార్టీలు కౌంటర్ దాఖలు చేయాలని జస్టిస్ సూచించారు. వాదోప వాదనలు విన్న జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ పి.బి. వరలే దర్మాసనం డా.కె. పాల్ వేసిన ఫిల్ కొట్టి వేస్తూ తీర్పును వెలువరించారని జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ స్పష్టం చేసారు.

## డిసెంబర్ 3న జరిగే సిపిఎం చింతూరు మండల మహాసభను జయప్రదం చేయండి



చింతూరు నవంబర్ 27 ప్రభాతవార్త

భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్ ) చింతూరు మండల 9వ మహాసభ డిసెంబర్ 3న కల్లేరు గ్రామంలో జరుగుతుందని మండల ప్రతినిధులు హాజరై జయప్రదం చేయాలని మండల కార్యదర్శి సీసం సురేష్ పిలుపునిచ్చారు. చింతూరు సిపిఎం కార్యాలయంలో బుధవారం జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో మండల కార్యదర్శి సీసం సురేష్ మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంత పేద ప్రజల పక్షపాతి నిరంతరం ప్రజా సమస్యలపై పోరాటలు నిర్వహించే సిపిఎం పార్టీ 9వ మహాసభను డిసెంబర్ 3న కల్లేరు గ్రామంలో జరుగుతుందని గత మూడేళ్ల కాలంలో సిపిఎం పార్టీ ప్రజా సమస్యలపై చేసిన పోరాటాలను ఈ ప్రాంత పోలవరం నిర్వాసితులు ఆదివాసీలు పోడు భూమి సాగుదారులు వ్యవసాయ కార్మికులు ఉపాధి కార్మికుల మహిళలు సమస్యలు పరిష్కరించాలని గ్రామీణ ప్రాంతల విద్యా,వైద్యం, ఉపాధి, అవకాశాలను మెరుగుపర్చాలని కోరుతూ మూడేళ్ల కాలంగా చేసినటువంటి కృషి పై సమీక్ష చేసి భవిష్యత్తు కార్యాచరణ రూపొందించే మండల మహాసభ అత్యంత ఉత్సాహ వాతావరణంలో కల్లేరు గ్రామంలో నిర్వహించాలని నిర్ణయించడం జరిగిందని ఈ మహాసభకు మండల వ్యాప్తంగా ఉన్న పార్టీ సభ్యులలో ఎన్నుకున్న ప్రతినిధులతో మహాసభ జరుగుతుందని ఈ మహాసభకు పార్టీ రాష్ట్ర కార్యదర్శ వర్గ సభ్యులు వి వెంకటేశ్వర్లు, పార్టీ జిల్లా కార్యదర్శి బొప్పెన కిరణ్, గార్లు ముఖ్య అతిథులుగా హాజరవుతున్నారని ఈ మహాసభలో మండల నూతన నాయకత్వాన్ని,జిల్లా మహాసభకు ప్రతినిధులను ఎన్నిక జరుగుతుందని ఈ మహాసభకు హాజరయ్యే ప్రతినిధులు అందరూ తప్పనిసరిగా హాజరై జయప్రదం చేయాలని ఈ సందర్భంగా కోరారు ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు పొడియం లక్ష్మణ్, కారం సుబ్బారావు, కలుముల మల్లేష్, కలుముల రామారావు, మడివి రాజేష్, చైతన్య తదితరులు పాల్గొన్నారు

## బాల్య వివాహాలు అరికట్టాలి అంటే అందరి సహకారం కావాలి..




చింతూరు నవంబర్ 27ప్రభాత వార్త

బాల్య వివాహాలు అరికట్టాలి అంటే అందరి సహకారం కావాలి అని చింతూరు సి.డి.పి ఓ.విజయగౌరీ అన్నారు. బుధవారం చింతూరు ప్రభుత్వ జూనియర్ కళ శాలలో విద్యార్థులకు బాల్ వివాహముక్తుభారత్ లైవ్ కార్యక్రమాన్ని విద్యార్థులు చూపించారు.కేంద్ర ప్రభుత్వం ప్రధాని మోడీ చేతులామీదుగా బాల్య వివాహల ముక్త్ భారత్ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని లైవ్ తెలికాస్ట్ ధ్వారా విద్యార్థులకు చూపించి అవగాహనా కల్పించారు.మహిళా, శిశు అభివృద్ధి సంక్షేమ శాఖ బాల్య వివాహాల అరికట్టాలని . ప్రతి మహిళ అవగాహన చేసుకుని గ్రామాల్లో మన వంతు అవగాహన కలిగించే బాధ్యత మనపై ఉందని అన్నారు.జన కళ్యాణ్ సొసైటి డైరెక్టర్ నాగేశ్వరావు ఐసిడిఎస్ సూపర్వైజర్లు, ఉపాధ్యాయులు, మహిళలు, పాల్గొన్నారు.

## పలు గ్రామాలలో పొలం పిలుస్తుంది..



గూడెంకొత్తవీధి నవంబర్ 27 ప్రభాతవార్త

వరి కోతలు నూర్పుల సమ యంలో రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని వాతావరణ మార్పు లకు అనుగుణంగా పంటలను సేకరించుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారి మధు సూదన్ రావు అన్నారు. ప్రకృతి వ్యవసాయంతో ఆరోగ్యానికి మేలు కలుగుతుందని అధిక పోషక విలువలు కలిగిన ఆహారం ప్రకృతి వ్యవసాయంతోనే లభిస్తుందన్నారు. మంగళవారం అమ్మవారి దారకొండ పంచాయితీ పరిధిలో పెబ్బంపల్లి,గొల్లపల్లి గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు.వ్యవసాయ పంటలపై రైతులు అవగాహన కలిగి ఉండాలని సీజన్ల వారీగా తగు జాగ్రత్తలు తీసుకొని పంటలు పండించాలని సూచించారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా పోషక విలువలు కలిగిన ఆహారం లభిస్తుందని ఆరోగ్యంగా ఉండేందుకు వీలవుతుందన్నారు.వరి కోతల సమయంలో వాతావరణ మార్పులను గమనించి తగు జాగ్రత్తలతో వరికుప్పలు వేసుకోవాలని అవగాహన కల్పించారు. అమ్మవారి దారకొండ పంచాయితీ పరిధిలో పీఎం కిసాన్ కు నోచుకోని రైతులు తమను రైతు భరోసా కేంద్రాలను సంప్రదించాలన్నారు. స్థానిక సర్పంచ్, వైస్ సర్పంచ్, వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## పి.ఎం.ఎఫ్.ఎం.ఇ పథకంలో కాఫీ ఉపకరణాలు..



పాడేరు,నవంబర్27, ప్రభాతవార్త:

స్వయం సహాయ సంఘాలలో సభ్య లుగా ఉన్న గిరిజన కాఫీ రైతులకు ప్రధాన మంత్రి ఫుడ్ ప్రాసెసింగ్ ఎంటర్ప్రై జెస్ పథకం (పి. ఎం. ఎఫ్. ఎం. ఇ )లో కాఫీ ఉప కరణాలు మంజూరు చేయ డానికి తగిన చర్యలు చేపట్టాలని ఐటిడిఏ పి.ఒ వి.అభిషేక్ పేర్కొన్నారు. బుధవారం ఆయన కార్యాలయంలో కాఫీ బోర్డు అధికారులు, ఐటిడి ఏ కాఫీ విభాగం అధికారులు, డి.ఆర్.డి.ఏ, అధికారులు, బ్యాంకు అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన కాఫీ రైతులకు కాఫీ ప్రొసెసింగ్ అవసరమైన కల్లాలు, బేబీ పల్వర్లు మరియు మిరియపు పంటకు అల్యూమినియం నిచ్చెనలు, టార్పాలిన్లు ఒక్క యూనిట్ క్రింద 35 శాతం రాయితీపై లబ్ధిదారులకు అందిస్తామన్నారు. కల్లం రూ.55 వేలు (50 శాతం కాఫీ బోర్డు సబ్సిడీ), బేబీ పల్వర్లు రూ.42 వేలు (50 శాతం కాఫీ బోర్డు సబ్సిడీ), అల్యూమినియం నిచ్చెన రూ.15 వేలు, టార్పాలిన్ రూ. 5 వేలు రాయితీపై అందిస్తామని చెప్పారు. పథకానికి మొత్తం రూ.1 లక్ష 17 వేలు వ్యయం అవుతోందన్నారు. రాయితీ పోను మిగిలిన మొత్తాన్ని బ్యాంకుల నుండి రుణం అందిస్తారని చెప్పారు.35 లబ్ధిదారుని వాటాగా రూ.10,000 చెల్లించాలన్నారు. పి.ఎం.ఎఫ్.ఎం.ఇ పథకం గురించి మండల స్థాయిలో స్వయం సహాయక సంఘాల సభ్యులతో సమావేశం నిర్వహించి అవగాహన కల్పించాలని సూచించారు. లబ్ధిదారులకు రుణాలు అందించడానికి బ్యాంకులు సహకారం అందించాలని కోరారు. పథకాన్ని పారదర్శకంగా అమలు చేసి లబ్ధిదారులకు కాఫీ ఉపకరణాలు అందించాలని అధికారులకు సూచించారు. ఐటిడిఏ సహాయ ప్రాజెక్టు అధికారి ఎం. వెంకటేశ్వరరావు, కాఫీ బోర్డు డి. డి. ఎస్.రమేష్, కాఫీ సహాయ సంచాలకులు ఎస్. అశోక్, డి.ఆర్.డి.ఏ.పి.డి. వి.మురళి, యూనియన్ బ్యాంకు మేనేజర్ ఎల్. భాను చందర్, ఫీల్డ్ అధికారి ఎస్.రఘు కుమార్ పాల్గొన్నారు.

## ఫుట్ పాత్ ఆక్రమణలు తొలగించిన ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం



అరకులోయ, నవంబర్ 27, ప్రభాతవార్త :

పర్యాటక కేంద్రమైన అరకులోయ లోబుధవారం అరకు ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం ఫుట్ పాత్ ఆక్రమణలు దగ్గరుండి తొలగిం చారు. అరకులోయ ప్రధాన రహ దారిలోని ఫుట్ పాత్ ఆక్రమణలను తొలగించాలని గతంలో ఆక్రమణ దారులకు ఎమ్మెల్యే పలుమార్లు హెచ్చరించినప్పటికీ, ఆక్రమణదారుల్లో స్పందన లేకపోయింది. దీంతో ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం స్వయంగా రంగంలోకి దిగి రెవెన్యూ అధికారులు, వైసిపి ప్రజాప్రతినిధులు తో కలిసి ప్రధాన రహదారిలో ని ఫుట్ పాత్ ఆక్రమణలను తొలగించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అరకులోయ పట్టణం అటు పర్యాటకులు ఇటు స్థానికుల రద్దీగా ఉంటుందని, ఈ నేపథ్యంలో ఫుట్ పాత్ ఆక్రమణలను తొలగించడానికి చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఇదే విషయమై ఉన్నతాధి కారులతో కూడా మాట్లాడినట్లు తెలిపారు. అలాగే అరకులోయలో ఫుట్ పాత్ ఆక్రమణలతో పాటు, 1 బై 70 చట్టానికి వ్యతిరేకంగా ఎవరైనా గిరిజనేతరులు ఆక్రమ కట్టడాలు చేపడితే సహించేది లేదన్నారు. వైసిపి ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్యాస్ గోడౌన్,హెచ్ పి పెట్రోల్ బాంక్ తనిఖీ చేసిన చైర్మన్ కిడారి



పాడేరు,నవంబర్27, ప్రభాతవార్త:

హుకుంపేట మండల కేంద్రంలో ఉన్న జీసిసి ఇండియన్ గ్యాస్ గోడౌన్,జీసీసీ పెట్రోల్ బంక్‌ను రాష్ట్ర జీసిసి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ తనిఖీ చేశారు. ప్రజలు మాట్లాడుతూ హుకుంపేట మండలానికి సంబంధించిన ఇండియన్ గ్యాస్ కలెక్షన్స్ 4600 ఇండియన్ గ్యాస్ గోడౌన్ కు రిజిస్ట్రేషన్ చేయబడి ఉండి కావున ట్రాన్స్పోర్ట్ కు చాలా ఇబ్బందికరంగా ఉందని కావునా పాడేరు నుండి హుకుంపేటకు బదిలీ చేయాలని ప్రజలు కోరారు అనంతరం రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ జీసీసీ ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి తో స్వయానా ఫోన్లో మాట్లాడి తక్షణమే హుకుంపేట మండలం సంబంధించిన గ్యాస్ వినియోగదారులను ట్రాన్స్ఫర్ చేయాలని హుకుంపేటకు సంబంధించిన వాళ్ళను పాడేరు లో ఉండడం వలన ప్రయాణ చార్జీ అధిక భారం అవుతుందని దీనివల్ల ప్రజలకు ఇబ్బంది కరంగా ఉంటుందని అలాగే గ్యాస్ కలెక్షన్స్ మరింత పెంచాలని ప్రజలకు అవగాహన కలిగించాలని చర్యలు తీసుకోవాలని ప్రజలకు అందుబాటులో ఉండేలాగా చూడాలని 14.5కేజీ గ్యాస్ 4600,5కేజీ ల గ్యాస్ లు 1380 మొత్తం 5980 ఉన్నాయని దీనివల్ల అనేక మంది గిరిజనులు బయట బ్లాక్ మార్కెట్ లో కొనుక్కుంటున్నారని ప్రజలు విన్నవించారు తక్షణమే ట్రాన్స్ఫర్ చేయాలని ఫోన్ ద్వారా పి ఓ కి తెలిపారు హెచ్ పి పెట్రోల్ బాంక్, గ్యాస్ గోడౌన్ రికార్డులు తనిఖీ చేసి రోజువారి రికార్డు చేయాలని రాష్ట్ర జీసిసి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ అన్నారు.ఈ కార్యక్రమంలో జి సి సి డి ఎం సింహాచలం,బి.ఎం వెంకటేష్, బాకురు సర్పంచ్ బాకురు వెంకటరమణ రాజు, దురిగుడ మండల అధ్యక్షుడు తుడుము సుబ్బారావు,మాజీ జెడ్పిటిసి సాగర సుబ్బారావు, మండల ప్రధాన కార్యదర్శి సిర్గం సూర్యకాంతం,దారెల సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి, కోళోకోట సర్పంచ్ వలాసి శోభాభూషన్ నాయుడు, స్థానిక ఎంపిటిసి కొమ్మరుమ సుబ్బారావు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలు సామాజిక దురాచారం: ఐటిడిఏ పిఓ వి.అభిషేక్




పాడేరు, నవంబర్27, ప్రభాతవార్త:

బాల్యవివాహాలను అం దరూ వ్యతిరేకించాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి వి. అభిషేక్ స్పష్టం చేసారు. బాల్య వివాహాలు సామాజిక దురాచారమని పేర్కొన్నారు. బుధవారం స్థానిక కె.జి.బి. వి. పాఠశాలలో ఐసిడి ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన బాల్య వివాహాల అవగాహనా కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. బాల్య వివాహ రహిత సమాజమే లక్ష్యంగా అందరూ కృషి చేయలన్నారు. బాలికలను కాపాడానికి అనేక చట్టాలను ప్రభుత్వాలు అమలు చేస్తున్నాయన్నారు. బాలికా చట్టాలపై అవగాహన పెంచుకోవాలని చెప్పారు. 21 నాటికి డిగ్రీ వరకు చదువుకుని అనంతరం వివాహం గురించి ఆలోచన చేయాలన్నారు. గిరిజన సమాజం ఎదగాలంటే బాలికలు ఉన్నతంగా చదువుకుని తలిదండ్రులకు ఆసరాగా నిలవాలని అన్నారు. బాల్య వివాహాలు చేస్తే వ్యతిరేకించి అధికారులకు, పోలీసులకు సమాచారం అందించాలని పేర్కొన్నారు. ఉన్నతంగా ఎదగడానికి కలలు కనాలని కలలు సాకారం చేయడానికి బాగా చదువుకోవాలని సూచించారు. ఐసిడి ఏస్ పిడి సూర్య లక్ష్మి మాట్లాడుతూ బాల్య వివాహాలు బాలికల విద్య, రక్షణ, ఆరోగ్యం అభివృద్ధికి ఆటంకం కలిగిస్తాయన్నారు. లక్ష్యాలను నిర్దేశించుకుని బాగా చదువుకోవాలన్నారు.డి ఎస్పీ బి. వేణు గోపాల్ మాట్లాడుతూ శారీరకంగా, మాన సికంగా ఎదుగుదల వచ్చాక వివాహాలు చేసుకోవాలని సూచించారు. ప్రేమ పేరుతో ఎవరైనా ఇబ్బందులు పెడితే 1098 హెల్ప్లైన్ నంబరుకు ఫోను చేసి చెప్పాలన్నారు. బలవంతంగా వివాహాలు చేస్తే తిలిదండ్రులను ఒప్పించి వివాహాలను వ్యతి రేకించాలన్నారు.ఈ కార్యక్రమంలో డి ఇ ఓ బ్రహ్మాజీ రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. జమాల్ బాషా, సిడిపి ఓ ఝాన్సీ లక్ష్మి, డిసిపి ఓ డా. టి .సద్దు అడ్వకేట్ టి. ప్రసాదు నాయుడు కెజిబివి ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహ రహిత ఆంధ్రప్రదేశ్ అందరి లక్ష్యం..



రాజవొమ్మంగి, నవంబరు 27, ప్రభాతవార్త

బాల్యవివాహ రహిత ఆంధ్రప్రదేశ్ మన అందరి లక్ష్యమని రాజ వొమ్మంగి సి.డి.పి.ఓ ఎల్.దేవమణి అన్నారు. బుధవారం బాల్య వివాహ ముక్త్ భారత్ కార్యక్రమాన్ని రాజవొమ్మంగి గిరిజన సంక్షేమ బాలికొన్నత ఆశ్రమ పాఠశాలలో హెచ్.యం.బి.నాగసుశీల అధ్యక్షతన సి.డి.పి.ఓ దేవమణి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈసందర్భంగా దేవమణి మాట్లాడుతూ బాల్య వివాహాలు చేసుకోవడం వల్ల వచ్చే నష్టాలను అవగాహనను కల్పించారు. బాలికా చట్టాలను తెలుకోవాలన్నారు. బాల్య వివాహ జరగకుండా అడ్డుకోవడం, అధికారులకు సమాచారం ఇవ్వడం, బాల్య విద్య, భద్రత కోసం కృషి చేస్తామంటూ మానవహారాన్ని నిర్వహించి విద్యార్థినులు ప్రతిజ్ఞ చేశారు.ఈకార్యక్రమంలో సి.డి.పి.ఓ ఎల్.దేవమణి, ప్రదానోపాధ్యాయురాలు బి.నాగసుశీల, డిప్యూటీ వార్డెన్ కె.పద్మావతి, ఐసిడిఎస్ సూపర్ వైజర్స్ ఆరుణలత, నాగజయలక్ష్మి, అమ్మిరాజు, అమ్మాజీ, బిపిఏ సోను, ఉపాధ్యాయులు ఎన్. వి.ఎల్.దేవి, యం.ఆలీషారాణి, శ్రీదేవి, యం.చంద్రావతి, ఎన్. శిరోమణి, స్వర్ణలత, 150 మంది విద్యార్థినులు పాల్గొన్నారు.

## శివాలయం వద్ద వనసమారాధన



రాజవొమ్మంగి, నవంబరు 27, ప్రభాతవార్త

బుధవారం జడ్డంగి శ్రీశ్రీశ్రీ భ్రమరాంబికా మల్లిఖార్జున స్వామి ఆలయం వద్ద గ్రామానికి చెందిన అవురుపల్లి నారాయణరావు, చక్రవేణి దంపతులు ఆధ్వర్యంలో కార్తీకమాస వనసమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉసిరిచెట్టు పూజలను చేసి, శివాలయంలో పరమేశ్వరునికి మహా నైవేద్యం అనంతరం వనబోజనాలు సాగాయి. భవానీలు, శివ శివనామస్మరణతో వనబోజన ప్రాంతం మారుమ్రోగింది. 1,200 మంది భక్తులు వనబోజనాలను చేశారు. 30న శివాలయంలో లక్ష బిల్వార్చన పూజజడ్డంగి శ్రీశ్రీశ్రీ భ్రమరాంబికా మల్లిఖార్జున స్వామి ఆలయంలో 30 తేదీ శనివారం లక్ష బిల్వార్చన, రుద్రాభిషేకం, వన భోజన కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ తెలిపారు.

## రింతాడ, అసరాడలో భూముల రీ సర్వే..



గూడెంకొత్తవీధి నవంబర్ 27 ప్రభాతవార్త

మరణించిన వారి పేర్ల మీద ఉన్న పట్టాలను హక్కుదారులు ముటేషన్ ద్వారా తక్షణమే మార్పులు చేసుకోవాలని జీకేవీది తహసిల్దార్ టి. రామకృష్ణ అన్నారు. మంగళ వారం రింతాడ,సంకాడ పంచాయితీలలో పిఓఎల్ఆర్ కార్యక్రమంలో భాగంగా భూములకు రీ సర్వే చేశారు.గత రీ సర్వేలో సాంకేతిక తప్పిదాల కారణంగా పాస్ పుస్తకాలలో ఉన్నటువంటి వివరాలు అడంగల్ లో ఉన్నటువంటి వివరాలు వేరు వేరు కావడంతో భూపట్టాల లబ్ధిదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తహసిల్దార్ కు వివరించారు. వివరాలను సరి చేసేందుకు చర్యలు చేపట్టడం జరిగిందని త్వరలో పరిష్కారమవుతాయన్నారు. వారసత్వ భూములను ముటేషన్ చేసుకునేందుకు దరఖాస్తులు స్వీకరించబడుతున్నాయని తెలిపారు. పాఠశాలలు పర్యటించి కాసేపు విద్యను బోధించి మండలంలో రింతాడ ఆశ్రమ పాఠశాలలో తహసిల్దార్ రామకృష్ణ పర్యటించి పరిశీలించారు.కాసేపు విద్యార్థులతో ముచ్చటించి మాస్టారుగా మారి పాటలు చెప్పారు. డిసెంబర్ 7వ తారీఖున నిర్వహించే విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశానికి కు సంబంధించిన అంశాలపై ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులతో చర్చించారు.కార్యక్రమాన్ని దిగ్విజయంగా పూర్తి చేయాలని ప్రతి విద్యార్థి తల్లిదండ్రులు హాజరయ్యేలాగా యాజమాన్యం చర్యలు తీసుకోవాలని సూచించారు. నేరుగా ఉపాధ్యాయులే విద్యార్థుల తల్లిదండ్రులను కార్యక్రమానికి ఆహ్వానించాలన్నారు. విద్యార్థుల ప్రోగ్రెస్ కార్డులను తరగతి ఉపాధ్యాయులు మాత్రమే తయారు చేయాలని ఆదేశించారు. స్థానిక సర్పంచ్, రెవెన్యూ సిబ్బంది,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## వర్షాలు పట్ల వరి రైతులు అప్రమత్తంగా ఉండాలి...



రాజవొమ్మంగి, నవంబరు 27, ప్రభాతవార్త

తుపాను హెచ్చరికల నేపథ్యంలో వరి సాగు రైతులు అప్రమత్తంగా ఉండాలని రాజవొమ్మంగి మండల వ్యవసాయాధికారి చక్రధర్ రైతులకు సూచించారు. మండలంలో జడ్డంగి, వాతంగి, లబ్బర్తి, దూసరపాము, శరభవరం గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గిట్టుబాటు ధర, తుకాల్లో ఏవిధమైన మోసం లేకుండా ధాన్యం అమ్మిన 48 గంటల్లో రైతులు ఖాతాల్లో సొమ్ములు జమ అవుతాయని అన్నారు. చెరుకుంపాలెంలో రైతులు నూర్పిడి చెందిన ధాన్యపు రాశులను ఆయన పరిశీలించారు. ధాన్యం అమ్మే సందర్భాల్లో వ్యవసాయ సహాయకులు, టెక్నికల్ అసిస్టెంట్ ను సంప్రదించాలన్నారు. ధాన్యం 100 కిలోలు ధర ఏ గ్రేడ్ రూ.2,320లు, సాదారణ రకం రూ.2,300 అని వెల్లడించారు. తదుపరి అమినాబాద్‌లో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు.ఏ.ఓ చక్రధర్, ఏ.ఈ.ఓ గంగాభవాని, రైతు మీనవల్లి సుబ్బారావు, సచివాలయ సహాయకులు కోటేశ్వరరావు, ప్రవీణ్‌కుమార్, సతీష్, భరద్వాజ్, పాల్గొన్నారు.

## సోషల్ మీడియాపై అవగాహన సదస్సు



చింతూరు, నవంబర్ 27, ప్రభాతవార్త

చింతూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల చరిత్ర విభాగం ఆధ్వర్యంలో బుధవారం సోషల్ మీడియా దుర్వినియోగం మరియు సైబర్ నేరాలపై అవగాహన సదస్సు నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ కె రత్నమాణిక్యం తెలియజేసారు. ముఖ్య అతిథులుగా స్థానిక అడ్వకేట్లు దర్ముల లక్ష్మీనారాయణ, మడివి రవితేజ విచ్చేసి తమ అమూల్యమైన సూచనలు, సలహాలు అందించారు. అడ్వకెట్ డి. లక్ష్మీనారాయణ మాట్లాడుతూ సోషల్ మీడియాను ఉపయెగించేటప్పుడు తగిన జాగ్రత్తలతో వ్యవహరించాలని, విద్యార్థులు క్రమశిక్షణతో విద్యకు అధిక ప్రాధాన్యతనిస్తు అనవసర విషయాల్లో జోక్యం చేసుకోకుండా జాగ్రత్తగా ఉండాలన్నారు. సైబర్ నేరాలకు పాల్పడిన వారిపై ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ చట్టం 2000 ప్రకారం నేరస్తులకు ఎలాంటి శిక్షలు ఉంటాయి అనే అంశంపై వివరించారు.మరొక అడ్వకెట్ మడివి రవితేజ మాట్లాడుతూ ప్రస్తుత ప్రపంచంలో యువత సోషల్ మీడియా భ్రమలో పడి తమ విలువైన జీవితాలను చేజేతులా నాశనం చేసుకుంటున్నారు ,కావున విద్యార్థులు బాధ్యతాయుతంగా ప్రవర్తించి తమ జ్ఞానాన్ని మంచి భవిష్యత్తు కోసం ఉపయోగించు కోవాలన్నారు. ఇతరులను భాదించే విధంగా సోషల్ మీడియాలో పోస్టు పెట్టి అనవసరంగా శిక్షకు గురి కావద్దన్నారు. సైబర్ క్రైమ్, సోషల్ మీడియాకు సంబందించి ఏవైనా సమస్యలు ఎదురైనప్పుడు ధైర్యంగా వాటిని ఎదుర్కొని నిలబడాలని, ఎటువంటి అగాయిత్యాలకు పాల్పడవద్దన్నారు. ఏదైనా సమస్య వచ్చినపుడు తమను సంప్రదించినట్లయితే తగిన సూచనలు, సలహాలు ఇచ్చి తమవంతు కృషి చేస్తామన్నారు. సైబర్ నేరాల బారిన పడితే 1930 నెంబర్‌కు కాల్ చేసి పిర్యాదు చెయ్యవచ్చన్నారు. అనంతరం అతిధులు లక్ష్మీనారాయణ, రవితేజలను సన్మానించారు. వైస్ ప్రిన్సిపాల్ ముల్లి శేఖర్,అధ్యాపకులు జి. వెంకట్రావు, ఆర్.సి.హెచ్ నాగేశ్వరరావు,కె. శకుంతల, జి.హారతి, కె.శైలజ, కె.శ్రేదేవి, కె.శ్రీలక్ష్మి, జి.సాయికుమార్, ఎన్. రమేష్,బి. శ్రీనివాస రావు, పి.సుభద్ర, ఎస్.మూర్తి, వి. శీనయ్య, సంగం నాయుడు పాల్గొన్నారు.




## త్వరలో మాజీ సీఎం ఏజెన్సీ పర్యటన



కొయ్యూరు నవంబర్ 27 ప్రభాతవార్త

మాజీ సీఎం, వైసిపి అధినేత జగన్మోహన్ రెడ్డిని బుధవారం తాడేపల్లి క్యాంప్ ఆఫీసులో అరకు మాజీ ఎంపీ గుడ్ నైట్ మాధవి భర్త, వైసీపీ నేత, ఖి నేను సైతంఖి శివప్రసాద్ కలిశారు. ఈ సందర్భంగా పాడేరు నియోజక వర్గానికి సంబంధించి కొన్ని రాజకీయ విషయాల గురించి చర్చించడం జరిగిందని శివప్రసాద్ తెలిపారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధి, అలాగే నవరత్నాల వల్ల ప్రజలకు అందిన సంక్షేమ లబ్ది గూర్చి, అలాగే ఇప్పుడు సీఎం చంద్రబాబు నాయుడు మోసపూరిత సూపర్ సిక్స్ హామీల వల్ల ప్రజలు మోసపోవడంపై చర్చకు వచ్చినట్టు శివప్రసాద్ వివరించారు. మరికొద్ది రోజుల్లో జగన్మోహన్ రెడ్డి పాడేరు, అరకు, రంపచోడవరం నియోజకవర్గాల్లో పర్యటిస్తానని, అక్కడ ఈ మధ్య కాలంలో కాంట్రాక్టు ఉద్యోగస్తులైన వెలుగు డిపార్ట్మెంట్, ఆశా వర్కర్లు, ఎన్ఆర్ఈజీఎస్ తదితర వివిధ కాంట్రాక్టు ఉద్యోగస్తులకు జరిగిన అన్యాయం గురించి ప్రశ్నిస్తానని, వారికి అండగా నిలబడతానని మాజీ సీఎం జగన్ హామీ ఇచ్చినట్టు శివప్రసాద్ వివరించారు.

## పార్టీ కోసం సమిష్టిగా కృషి చేద్దాం..



అరకులోయ, నవంబర్ 27, ప్రభాతవార్త

అరకు నియో జకవర్గంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం సమిష్టిగా కృషీ చేద్దామని పార్టీ శ్రేణులకు అరకులోయ నియోజ కవర్గం శాసన సభ్యులు రేగం మత్స్యలింగం పిలుపునిచ్చారు. బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద అరకులోయ మండలం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీ బలోపేతం కోసం సమిష్టిగా కృషి చేద్దామని అన్నారు. పార్టీ కోసం కృషి చేసే ప్రతీ కార్యకర్తకు పార్టీ గుర్తిస్తుందన్నారు. రానున్న రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికలు లేదా జమిలి ఎన్నికలు వచ్చినా, పార్టీ శ్రేణులు పార్టీ కోసం సిద్ధంగా ఉండాలని అన్నారు. ఎవ్వరికి ఏ పని ఉన్న ఎటువంటి సమస్య ఉన్న మమల్ని సంప్రదించండని, మీ కోసం పార్టీ తరపున మీ ఎమ్మెల్యేగా మీకు ఒక సేవకుడిగా సేవ చేయడానికి బాధ్యతా తీసుకుంటానని, పార్టీ శ్రేణులకు భరోసా కల్పించారు. ప్రతీ ఒక్కరూ వర్గ బేధాలు లేకుండా పార్టీ మరింత బలోపేతం కోసం సమిష్టిగా కృషీ చేద్దామన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సీపీ ఎస్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి పాంగి చిన్నారావు, మండల వైఎస్ఆర్సీపీ అధ్యక్షుడు లోక్కోయి లక్ష్మణ్ కుమార్, అల్లూరి జిల్లా వైఎస్ఆర్సీపీ అధికార ప్రతినిధి కొర్ర రాధిక, అల్లూరి జిల్లా వైఎస్ఆర్సీపీ బీసీ సెల్ అధ్యక్షుడు గెడ్డం నరసింగరావు, మండల ప్రజా పరిషత్ ఉపాధ్యక్షులు కిల్లో రామన్న, మండల వైఎస్ఆర్సీపీ ప్రధాన కార్యదర్శ పంచాడి తిరుపతి, మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు పాడి రమేష్, మండల సూపర్ ఎంపీపీ, జెడ్పీటీసీలు జన్ని నరసింహ మూర్తి, కమ్మిడి అశోక్ అరకులోయ మండల సర్పంచు లు, పెట్టెలి సుస్మిత, దూరియ భాస్కరరావు, శ్రీరాములు, గెను, నగేష్, మండ్యకెడ్డి బాలరాజు, అరకులోయ మండల ఎంపీటీసీలు దురియ ఆనంద్, గరం పూర్ణ, స్వభీ రామ్ మూర్తి, స్వాభి రామచందర్, సమర్ధి శత్రుగుణ, ఒళ్లేసి రాజ్ కుమార్, అరకులోయ మండల వైఎస్ఆర్సీపీ నాయకులు ముఖి సాంబయ్య, గుడివాడ ప్రకాష్, పల్టసింగి విజయ్ కుమార్, పాంగి నగేష్, గేను, గురుమూర్తి, అర్జున్, జగన్ మరియు వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పేదలకు రగ్గుల పంపిణీ



చింతపల్లి నవంబర్ 27, ప్రభాతవార్త:

జాతీయ రహదారి పనుల నిమిత్తం మధ్యప్రదేశ్ నుండి చింతపల్లి మండలం చిన్నగడ్డ గ్రామంలో గుడారాలు వేసుకొని ఉంటున్న 30 కుటుంబాలకు గూడెం కొత్త వీధి మండలంలో పనిచేస్తున్న రెవెన్యూ ఉద్యోగి, దుమంతి సత్యనారాయణ 30 కుటుంబాలకు రగ్గులను పంపిణీ చేశారు. చలి తీవ్రత ఎక్కువగా ఉన్నందున గుడారాలలో నివాసం ఉంటున్న పేదలను చూసి చలించినాయన తన సొంత నిధులతో రగ్గులను పంపిణీ చేశారు. గత కొన్ని సంవత్సరాలుగా పేదల కొరకు అనేక సేవా కార్యక్రమాలను ఈయన నిర్వర్తిస్తున్నారు. ఆకలితో ఉన్న వారిని గుర్తించి అన్నదానం చేయటం, నిరుపేద విద్యార్థులను గుర్తించి వారికి విద్యకు సంబంధించి న పుస్తకాలను, పెన్నులను ఇవ్వటం వంటి కార్యక్రమాలు చేస్తూ ఉంటారు. చలి తీవ్రతను దృష్టిలో ఉంచుకొని చలన నుంచి ఉపశమనం పొందడానికి 30 కుటుంబాలకు బుధవారం రగ్గులను పంపిణీ చేశారు. కుర్ర సుధీర్ సుమంతి భవానీ ఓంకార్ తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలు నిర్మూళన మనందరి బాధ్యత



రంపచోడవరం, నవంబర్ 27, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లాలో బాల్య వివాహాలు నిర్మూలన బాధ్యత మన అందరిపై ఉందని అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ పేర్కొన్నారు. గురువారం స్థానిక గిరిజన సంక్షేమ శాఖ గురుకుల బాలికల జూనియర్ కళాశాలలో బాల్య వివాహ రహిత ఆంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దేందుకు బాల్య వివాహాల నిర్మూలన సమావేశానికి అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్, రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం, రంపచోడవరం సబ్ కలెక్టర్ కెఆర్ కల్పశ్రీ, రంపచోడవరం సబ్ డివిజనల్ పోలీస్ అధికారి సాయి ప్రశాంత్ ముఖ్య అతిథులుగా హాజరైనారు. జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి గ్రామంలో బాల్య వివాహాల నిర్మూల కోసం అందరం కలిసికట్టుగా అవగాహన కల్పించాలని ఆయన అన్నారు. బాల్య వివాహాలు అనేది ఒక సాంఘిక దురాచారమని ఆయన అన్నారు. 18 సంవత్సరాల నిండకుండా బాలికలు ఎట్టి పరిస్థితుల్లోనూ పెళ్లి చేసుకోకూడదని ఒకవేళ పెళ్లిళ్లు చేసుకున్న ఎడల శరీరంలో అనేక సమస్యలు వస్తాయని అన్నారు. ఏజెన్సీలో ప్రతి బాలిక ఒక రోల్ మోడల్‌గా ఎదగాలని ఆయన అన్నారు. పురుషులతో సమానంగా మహిళలు కూడా ఎదగాలని అని అన్నారు. అందరం కలిసి బాల్య వివాహాల ఆంధ్రప్రదేశ్ గా ఏర్పాటు చేసుకునే విధంగా అందరం కలిసి ముందుకు సాగాలని ఆయన అన్నారు. అనంతరం బాల్యవివాహాల నిర్మూలన కోసం విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించి వాల్ పోస్టర్లను విద్యార్థులతో ఆవిష్కరణ కార్యక్రమం జిల్లా కలెక్టర్ నిర్వహించారు. గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ విజయశాంతి, తాసిల్దార్ ఏఎస్ రామకృష్ణ, ఎంపీడీవో ఎస్ శ్రీనివాసరావు, సిడిపిఓ సంధ్యారాణి, గురుకులాల ప్రిన్సిపల్ ఏలీషా, అన్నమణి, బి ఎస్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రహదారులు ఛిద్రం..

### నెలలు గడుస్తున్న పట్టించుకోని అధికార యంత్రాంగం



గూడెంకొత్తవీధి నవంబర్ 27 ప్రభాతవార్త

మండలంలో ప్రకృతి విపత్తు సంభవించి సుమారు మూడు నెలలు గడిచిన అధికార యంత్రాంగం అస్తవ్యస్తమైన రహదారులపై కనీస దృష్టి సారించకపోవడం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయకపోవడంపై పలు గ్రామస్తుల ప్రజలు విచారం వ్యక్తం చేస్తున్నారు.వర్ష బీభత్సంతో ప్రకృతి విలయతాండవంలో మూడు నెలల క్రిందట పలు గ్రామాలు అస్తవ్యస్తమై జలదిగ్బంధంలో చిక్కుకోవడంతో పలు గ్రామాలలో సహాయక చర్యలు చేపట్టి రహదారుల సుగుమం చేశారు.అయితే ప్రకృతి విపత్తుతో రహదారి అస్తవ్యస్తమైన టంగుల గొంది గ్రామంలో మాత్రం నెలలు గడుస్తున్నా నేటికీ రహదారి అస్తవ్యస్తమై ప్రయాణానికి ఇబ్బందికరంగా ఉన్నప్పటికీ అధికార యంత్రాంగం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయకపోవడంతో



రహదారి మరమ్మత్తులు చేపట్టకపోవడంతో గ్రామస్తులు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.కనీస ద్విచక్ర వాహనం వెళ్లేందుకు అవకాశము లేని పరిస్థితి తమ గ్రామంలో ఉందని వాపోయారు. అత్యవసర అనారోగ్య సమస్యలు వస్తే ఆసుపత్రికి తరలించలేని పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే అధికారులు తమ గ్రామానికి పర్యటించి పరిస్థితిని పరిశీలించాలని ప్రత్యామ్నాయ ఏర్పాట్లకు చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరారు.

11th page :Layout 1 27/11/24 10:41 AM Page 1



## ఉపాధి కనీస వేతన పనిని కల్పించాలి...

**రాజవొమ్మంగి, నవంబరు 27 ప్రభాతవార్త**

ఉపాధిహామీ వేతనదారులకు రోజుకు రూ.300లు కనీస వేతనం వచ్చేలా పనిని కల్పించాలని రాజవొమ్మంగి ఏ.పి.ఓ. సురేష్ కుమార్ సూచించారు. బుధవారం వారాంతపు ప్రగతిపై సమావేశం రాజవొమ్మంగి కార్యాలయంలో జరిగింది. ఈసందర్భంగా సురేష్ కుమార్ మాట్లాడుతూ కొత్త పనులకు ఎస్టిమేట్లు వేయాలన్నారు. 100 రోజులు పూర్తి చేసుకొని నిరుద్యోగులకు ఉన్నతి ద్వారా కల్పించే జీవనోపాదులపై తెలుపాలన్నారు. హార్టికల్చర్ లో అంతర పంటలు సాగుకు పేమెంట్ అందేలా చూడాలన్నారు. ఈకార్యక్రమంలో ఏ. పి.ఓ సురేష్ కుమార్, జె. ఇ రాజబాబు, టి.ఏ లు దుర్గ శ్రీను, తులసి తేజస్వని, రామశ్రీను, వీరవరలక్ష్మి, లోవకుమారి, రామలక్ష్మి, కంప్యూటర్ ఆపురేటర్లు జి.డి.ఎం. ఆర్.ప్రసాద్, కె. వీరారెడ్డి, టి.సత్యనారాయ ణఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## గౌరీ సేవా సంఘం ఆధ్వర్యంలో భారీ అన్నసమారాధన

**పాడేరు,నవంబర్27, ప్రభాతవార్త**



పాడేరు జూనియర్ కళాశాల మైదానం సమీపంలో ఏర్పాటు చేసిన శ్రీ గౌరీ పరమేశ్వరుల మండపం వద్ద బుధవారం పాడేరు గౌరీ సేవా సంఘం ఆధ్వర్యంలో భారీ అన్నసమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్న సమారాధన కార్యక్రమానికి పాడేరు పట్టణంలో ఉన్న వేలాది మంది ప్రజలు, మహిళలు హాజరై స్వామి వారి ప్రసాదాన్ని స్వీకరించారు. సుమారు ఐదు వేల మందికి పైగా ప్రజలు హాజరు కావడంతో మండపం రహదారి అంతా భక్తులతో కిక్కిరిసి పోయింది. కార్తీక మాసంలో శ్రీ పరమేశ్వరుని ఉత్సవాలు ప్రతీ ఏటా పాడేరు గౌరీ సేవా సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తూ వస్తున్నారు.12 సంవత్సరాలు నుంచి వరుసగా గౌరీ పరమేశ్వరుని ఉత్సవాలు అన్నసమారాధన,సారె ఊరేగింపు,పసుపు కుంకుమ పండుగ పలు కార్యక్రమాలు ఘనంగా నిర్వహిస్తూ వస్తున్నారు. అన్న సమారాధన కార్యక్రమంలో గౌరీ సేవా సంఘం ప్రతినిధులు ఈ కార్యక్రమంలో గౌరీ సేవా సంఘం ప్రతినిధులు కొణతాలసతీష్ ఎల్లపు మోహన్ ,సరిస మధు, బీసెట్టి సాయి, పీల కొండలరావు, బొడ్డేటి ఆనందరావు,కే అప్పారావు,సూరిబాబు,కాళ్ళ మోహన్ పాల్గొనగా ఈ కార్యక్రమానికి శ్రీ ఉమా నేలకంటేశ్వర స్వామి ఆలయం ధర్మకర్త కొట్టగుల్లి సింహాచలం నాయుడు,రమాదేవి,ఉప్పల వెంకటరత్నం,శివ రాత్రి శ్రీనివాస్ కుమార్, వైస్ఎంపీపీ గంగాపూజారు శివకుమార్,తదితరులు పాల్గొని స్వామి వారి ప్రసాదం స్వీకరించారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చిత్రలేఖన పోటీలు

**అరకులోయ, నవంబర్ 27, ప్రభాతవార్త :**



అరకులోయ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం విద్యార్థులకు చిత్రలేఖన పోటీలు జరిగాయి. కమిషనరేట్ ఆఫ్ కాలేజీయేట్ ఎద్యుకేషన్ ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఎయిడ్స్ డే సందర్భంగా, కళాశాల రెడ్ రిబ్బన్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థునలకు పెయింటింగ్ పోటీలు నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ పట్టాసి చలపతి మాట్లాడుతూ వరల్డ్ ఎయిడ్స్ డేలో భాగంగా జరుగుతున్న ఈ కార్యక్రమాలను విద్యార్థిని అందరూ పాల్గొని, ప్రతి యువత ఎయిడ్స్ నిర్మూలనకు గాను ప్రతి ఒక్కరు గ్రామాలలో యువతకు అవగాహనను కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథి గా విచ్చేసిన స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె భరత్ కుమార్ నాయక్ మాట్లాడుతూ పెయింటింగ్ పోటీలలో పాల్గొన్న విద్యార్ధినులలో దాగిఉన్న నైపుణ్యం వెలికి తీయడంలో ఈ కార్యక్రమాలు దోహదపడతాయని తెలియజేశారు. ఈ పోటీలలో కామర్స్ అధ్యాపకులు కే బాలరాజు, బోటనీ అధ్యాపకులు డాక్టర్ సిహెచ్ మురళి కృష్ణ , సీనియర్ పొలిటికల్ సైన్స్ అధ్యాపకులు కే ధర్మ రావు , డాక్టర్ సుభన్ , డాక్టర్ స్వర్ణలత , అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకం కూలీల పిల్లలకు నైపుణ్య శిక్షణ

**పాడేరు, నవంబర్ 27, ప్రభాతవార్త:**



ఉపాధి హామీ పథకంలో వంద రోజులు పనిని పూర్తి చేసిన కూలీల నిరుద్యోగులైన పిల్లలకు సీడాప్ అందిస్తున్న శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని ఐటిడిఏ .పి. ఓ. వి. అభిషేక్ పేర్కొన్నారు. బుధవారం ఆయన కార్యాలయంలో సీడాప్ డిడియు జి.కె. పై ఉన్నత పోగ్రాం గోడ పత్రికను ఆయన ఆవిష్క రించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ అర్హులైన ఉపాధి హామీ కూలీల పిల్లలకు వివిధ నైపుణ్య రంగాలలో శిక్షణ అందించి ఉపాధి అవకాశాలు కల్పించాలని సూచించారు. శిక్షణకు ఎంపికైన అభ్యర్దులకు ఉచిత భోజన వసతి తో కూడిన శిక్షణను అందిస్తారని చెప్పారు.+75 75 శాతం హాజరు ఉన్న అభ్యర్ధులకు ఉపకార వేతనం అందించి శిక్షణ అనంతం వివిద కంపెనీలలో ఉద్యోగావకాశాలు కల్పిస్తారన్నారు. అభ్యర్ధులు 18 నుండి 35 ఏళ్ల వయస్సు కలిగి పదవ తరగతి ఆపై చదువులు చదివిన అభ్యర్దులు సద్విన యోగం చే సుకోవాలాన్నారు. ఐటిడి ఏ సహాయ ప్రాజెక్టు అధికారి ఎం. వేంకటేశ్వరరావు, డి. ఆర్.డి. ఏ పి.డి వి.మురళి , సీడాప్ జె.డి. ఎం. ఎ.కల్యాణి జగదీశ్వరి, ఉన్నతి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చెరువులవేనంలో పారిశుధ్యం మెరుగుకు ప్రత్యేక చర్యలు..

**చింతపల్లి, నవంబరు 27, ప్రభాతవార్త:**



లంబసింగికి సమీపంలోనున్న చెరువులవేనంలో పారిశుధ్యం మెరుగు పర్చేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటు న్నామని స్థానిక ఎంపీడీవో యూఎస్ శ్రీనివాసరావు అన్నారు. బుధవారం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి వి.అభిషేక్ ఆదేశాలతో తహసీల్దార్ రవి కుమార్తో కలిసి ఎంపీడీవో చెరువులవేనం వ్యూపాయింట్ను సందర్శించారు. పర్యా టకులకు అందుబాటులోనున్న సదుపాయాలను పరిశీలించారు. ఈసందర్భంగా ఎంపీడీవో మాట్లా డుతూ చెరువులవేనం వ్యూపాయింట్ వద్దకు భారీ సంఖ్యలో పర్యాటకులు తరలి వస్తున్నారన్నారు. పర్యాటకుల సౌకర్యార్థం వ్యూపాయింట్ను నిర్మించడం జరిగిందన్నారు. అలాగే రహదారి నిర్మాణం జరుగుతుందన్నారు. వ్యూ పాయింట్ వద్ద పారిశుధ్యం సమస్య తలెత్తకుండా చెత్తబుట్టలు ఏర్పాటు చేశామన్నారు. పర్యాటకులు చెత్త బుట్టల వద్దనే చెత్త వేయాలన్నారు. అలాగే సందర్శకుల నుంచి ఐటీడీఏ టికెట్ ధరలను వసూలు చేసేందుకు చర్యలు తీ సుకుంటామన్నారు. వ్యూపాయింట్ వద్ద వచ్చిన ఆదాయంలో పంచాయతీ, పర్యాటక ప్రాంతం అభివృద్ధికి వినియోగిస్తామన్నారు. ఈకార్యక్రమంలో ఆర కృష్ణమూర్తి పాల్గొన్నారు.

## అమెజాన్ డాట్ ఇన్లో 'వింటర్ వెల్నెస్' స్టోర్

**ఆరిలోవ, నవంబర్ 27, ప్రభాతవార్త**

అమెజాన్ డాట్ ఇన్లో డాబర్ స్పాన్సర్ చేసిన 'వింటర్ వెల్నెస్' సెంటర్ను రూపొందించింది. రాబోతున్న చలి నెలల కోసం సిద్ధంగా ఉండటానికి కస్టమర్లకు ఒక సౌకర్యవంతమైన మార్గాన్ని అందిస్తోంది. కస్టమర్లు విలువైన ధరలకు శీతాకాల సంరక్షణ అవసరాల విస్తృత శ్రేణిని అమెజాన్ వారి వేగవంతమైన, నమ్మకమైన డెలివరీతో పొందవచ్చు. వింటర్ వెల్నెస్ స్టోర్లో అంతర్జాతీయ భారతదేశపు బ్రాండ్ల నుండి కిరాణా, బేబీ ఉత్పత్తులు, పెట్ కేర్, ఆరోగ్యం పర్సనల్ కేర్ ఉత్పత్తుల విస్తృత శ్రేణి ఉంది. ఆయుర్వేద ఉత్పత్తులతో పాటు అన్ని రకాల శీతాకాల అవసరాలకు పరిష్కారం చూపిస్తోంది ఉత్పత్తులు అమెజాన్ డాట్ ఇన్లోని వింటర్ వెల్నెస్ స్టోర్లో అందుబాటులో ఉంటాయని ఆ సంస్థ ప్రతినిధి తెలిపారు.

## ఇందిరాగాంధీ నగర్లో అక్రమ నిర్మాణంపై జీవీఎంసీ కొరడా

**ఆరిలోవ, నవంబర్ 27, ప్రభాతవార్త**



అక్రమ నిర్మాణంపై జీవీఎంసీ అధికారులు కొరడా ఝుళిపించారు. తూర్పు నియోజకవర్గం స్థానిక 10వ వార్డు పరిధిలోగల ఇందిరాగాంధీనగర్లో గత కొంతకాలంగా అనుమతి లేని అదనపు అంతస్తులు నిర్మిస్తున్నారని ఫిర్యాదులు రావడంతో విచారణ చేపట్టి అక్రమదారులపై జీవీఎంసీ అధికారులు బుధవారం కొరడా ఝుళిపించారు. జోన్-2 టౌన్ ప్లానింగ్ ఏసీపీ తిరుపతిరావు, భీమిలి ఏసీపీ రామకృష్ణ, టీపీఓలు బాలరాజు, విజయకుమార్ పోలు సిబ్బంది కలిసి అనుమతులు లేని అదనపు అంతస్తులను కూల్చివేశారు. ఫిర్యాదులు రావడంతో కూల్చివేసామని అధికారులు తెలిపారు.

## జీవనశైలి ఎంపికలను విశ్వసించే బ్రాండ్ ఫియోనా రెఫైన్డ్

**ఆరిలోవ, నవంబర్ 27, ప్రభాతవార్త**

మెరుగైన జీవనశైలి ఎంపికలను విశ్వసించే బ్రాండ్ అయిన ఫియోనా రెఫైన్డ్ సన్ఫ్లవర్ ఆయిల్ యొక్క ముఖంగా థ్రిల్ అయ్యానని, ఫియోనా కుటుంబంలో చేరినందుకు తన ఆనందాన్ని నటి కీర్తి సురేష్ వ్యక్తం చేశారు. ఈ మేరకు బంగే ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, ఎడిబుల్ ఆయిల్స్ మార్కెటింగ్ అగ్రగామి, వంటనూనెల్లో అత్యుత్తమ ఎంపిక అయిన ఫియోనా రెఫైన్డ్ సన్ఫ్లవర్ ఆయిల్ బ్రాండ్ అంబాసిడర్గా ప్రముఖ నటి కీర్తి సురేష్ను ప్రకటించింది. ఈ భాగస్వామ్యం గురించి తన ఉత్సాహాన్ని పంచుకుంటూ, మిస్టర్ వినయ్ శ్రీవాస్తవ మాట్లాడుతూ ఫియోనా రెఫైన్డ్ సన్ఫ్లవర్ ఆయిల్కు బ్రాండ్ అంబాసిడర్గా కీర్తి సురేష్ని స్వాగతిస్తున్నందుకు మేము సంతోషిస్తున్నామన్నారు. భారతదేశం అంతటా ఆరోగ్యం, అధిక-నాణ్యత గల వంటనూనెల కోసం ఫియోనాను అత్యుత్తమ ఎంపికగా మార్చాలనే మా లక్ష్యమన్నారు.

## ఏజెన్సీ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

**రంపచోడవరం, నవంబర్ 27 ప్రభాతవార్త.**




ఏజెన్సీ లోని మారుమూల గ్రామాలకు రహదారులు, విద్య, వైద్యం అభివృద్ధి చేసే విధంగా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం మారేడుమిల్లి మండలం లోని బొదులూరు ఆరోగ్య కేంద్రాన్ని,ఎయం కోట సమీపంలోని సంగమ కాలువపై నిర్మించిన రెండు వంతెనలు, జిపిఎస్ ప్రాథమిక పాఠశాలను, మినీ అంగన్వాడి కేంద్రాన్ని, అదేవిధంగా గుడిసె పర్యటన ప్రాంతానికి సంబంధించిన చెక్ పోస్ట్ ను జిల్లా కలెక్టర్ వారితో పాటు రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం, రంపచోడవరం సబ్ కలెక్టర్ కె.ఆర్ కల్పశ్రీ వివిధ శాఖలకు సంబంధించిన అధికారులతో పర్యటించడం జరిగింది. ముందుగా బొదులూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించడం జరిగింది ఈ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఎంతమంది వైద్యాధికారులు ఉన్నది, ఎంతమంది సిబ్బంది ఉన్నది జిల్లా కలెక్టర్ ఆరా తీశారు. జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చిన రోగులకు వచ్చిన వెంటనే వైద్య పరీక్షలు నిర్వహించి ఆయా వ్యాధులకు ఉచిత మందులు అందజేయాలని ఆయన అన్నారు. పుల్లంగి గ్రామంలో కమ్యూనిటీ భవనం ఏర్పాటు చేయాలని పుల్లంగి సర్పంచ్ వి.జార్జి బాబు, పి. ప్రేమ్ కుమార్ రెడ్డి ఆయా గ్రామాలకు సంబంధించిన గిరిజనులు కలెక్టర్ వారికి దరఖాస్తు సమర్పించారు. వై రామవరం మండలంలోని పివిటిఈలకు సంబంధించిన గృహాలు సకాలంలో పూర్తి చేయాలని అదేవిధంగా వైరామవరం మండలంలోని గ్రామాలకు రహదారులు ఏర్పాటు చేయాలని ఎంపీపీ కె.ఆనంద్, జడ్పిటిసి సుబ్బలక్ష్మి కలెక్టర్ వారికి దరఖాస్తు సమర్పించారు. రంపచోడవరం ఏరియా ఆసుపత్రి లో వైద్యం పొంది తిరిగి లీడర్ అంబులెన్స్లో మారేడుమిల్లి మండలం చెక్కవాడ గ్రామానికి సురక్షితం గా వెళుతున్న బాలింత అంబులెన్స్ ఆగి ఉన్నదానిని జిల్లా కలెక్టర్ గుర్తించి ఆగి పీడ అంబులెన్స్ లో వెళుతున్న మహిళా యోగక్షేమాలు తెలుసుకొని కొంత దూరం జిల్లా కలెక్టర్ పీడ అంబులెన్స్ను నడిపి తీసుకొని వెళ్లడం జరిగింది. జిల్లా కలెక్టర్ వారు వెంట గిరిజన సంక్షేమ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఐ. శ్రీనివాసరావు, తాసిల్దారులు బాలాజీ, వేణు, ఎంపీడీవో విశ్వనాధ్, డిప్యూటీ ఇంజనీర్లు సాయి సతీష్, ఉమా శంకర్, ఎంపీపీ యస్. లలిత, ఏఈలు సత్యనారాయణ, ప్రదీప్, ఫారెస్ట్ రేంజ్ అధికారులు అనుష, ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

## విలీన మండలాల్లో స్వయంగా పర్యటించి పరిస్థితులను తెలుసుకుంటా..

**వి.ఆర్.పురం, నవంబర్ 27, ప్రభాతవార్త**



పోలవరం ప్రాజెక్టు ముంపు మండలాలైన, విలీన మండలాల్లో తాను స్వయంగా పర్యటించి అక్కడి పరిస్థితులను పరిశీలిస్తానని, రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తనను కలిసిన టిడిపి నాయకులతో అన్నారు. బుధవారం అమరావతి సచివాలయంలో వి.ఆర్.పురం మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, దేవాంగ సాధికారిక సమితి రాష్ట్ర అధ్యక్షులు బీరక ప్రసాద్ రావు ఆధ్వర్యంలో మంత్రిని కలిసి, మండలంలో పోలవరం ప్రాజక్ట్ సమస్యలను వివరించారు. వి.ఆర్. పురం బిసి కాలని గ్రామంలో రెవెన్యూ సమస్య వల్ల 209 నివాస గృహాలు సర్వేకి నోచుకోలేదు. అదే విధంగా కొప్పులి, జల్లివారిగూడెం గ్రామంలో పోలవరం ప్రాజెక్టు ముంపుకు గురవుతున్న వ్యవసాయ భూమి, సంభందిత గ్రామాల్లోని నిర్వాసితుల ఆర్.అండ్.ఆర్ ప్యాకేజిల విషయంలో నెలకొన్న సమస్యలను వారు మంత్రికి వివరించారు. రామవరం గ్రామంలో 2022వ సంవత్సరంలో ఆర్.అండ్.ఆర్ సర్వే చేసిన సమయంలో, సర్వే అధికారుల నిర్లక్ష్యానికి గ్రామంలోని మొత్తం 276 కుటుంబాలకు గాను, 166. కుటుంబాలు మాత్రమే ముంపుకు గురవుతున్నట్లు రికార్డుల్లోకి ఎక్కాయి. మరో 110.కుటుంభాలు ముంపు జాబితాలోకి నోచుకోలేదు. మంత్రిని కలిసిన నాయకుల బృందం సభ్యులు సమస్యలన్నింటిని మంత్రికి వివరించగా, ఆయన పై విధంగా స్పందించి, నాయకులకు భరోసా ఇచ్చారు. మండలంలోని ముంపు గ్రామాల్లోని సమస్యల పట్ల స్పందించిన మంత్రి నిమ్మల రామానాయుడుకు టిడిపి నాయకులు, నిర్వాసితులు కృతజ్ఞుతలు తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో టిడిపి మండల ప్రధాన కార్యాదర్శి బురక.కన్నారావు, నియోజకవర్గ వాణిజ్య విభాగ అధ్యక్షులు బీరక.సూర్యప్రకాశరావు, బింగి.విష్ణుమూర్తి, మోదుగు.వెంకన్నబాబు, మడకం.రాజు, గొర్రె వెంకటేశ్వర్లు, గొర్రె.సీతారాములు, జల్లి.బాబురావు, జల్లి.బిక్షం, జల్లి.సత్యనారాయణ, మడివి.వీర్రాజు, మినప.రమేష్, సోయం.చిన్నగంగరాజు, కొమరం.రాంబాబు, జల్లి.లక్ష్మణ్, జల్లి.సింధు బాబు, జల్లి.సుధీర్ తదితరులు ఉన్నారు.

## కొత్తపాలెంలో గంజాయిని గుర్తించేందుకు డ్రోన్తో సర్వే



**చింతపల్లి, నవంబరు 27, ప్రభాతవార్త**

గిరిజన గ్రామాల్లో గంజాయి సాగును గుర్తించేందుకు పోలీసులు సర్వే చేస్తున్నారు. బుధవారం స్థానిక డీఎస్పీ షేక్ షహబాజ్ అహమ్మద్ ఆదేశాలతో సర్కిల్ ఇన్స్పెక్టర్ వినోద్ బాబు పర్యవేక్షణలో ఎస్సై వెంకట రమణ, ప్రత్యేక డ్రోన్ సిబ్బంది జి.మాడుగుల, చింతపల్లి మండలా సరిహద్దు వంజంగి కొర్రిపాడు, కొత్తపాలెం గ్రామాల్లో సర్వే చేశారు. ఈసందర్భంగా ఎస్సై మాట్లాడుతూ గంజాయి సాగును పూర్తి స్థాయిలో కట్టడి చేసేందుకు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగిస్తున్నా మన్నారు. డ్రోన్ కెమేరాల ద్వారా గంజాయి సాగు జరుగు తున్నట్టు గుర్తిస్తే వెంటనే తోటలను ధ్వంసం చేయడంతోపాటూ సాగు దారులపై చర్యలు తీసుకుంటామన్నారు. గిరిజనులు గంజాయి సాగు, రవాణకు దూరంగా ఉండాలన్నారు. గంజాయి సాగు చేస్తూ పట్టుబడితే కేసులు నమోదు చేస్తామన్నారు.

## గిరిజనులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి..

**చింతపల్లి, నవంబరు 27, ప్రభాతవార్త:**



గిరిజనులు ట్రాఫిక్ నిబం ధనలు విధిగా పాటించాలని స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం. వినోద్ బాబు తెలిపారు. బుధవారం వారపు సంతలో గిరిజ నులు, వాహన చోదకులతో సీఐ అవగాహన సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో వాహన చోద కులు ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోవడం వల్ల ప్రమాదాలు తరచూ జరుగుతున్నాయన్నారు. ద్విచక్రవాహనాల ప్రమాదాలు అధికంగా జరుగుతున్నాయన్నారు. వాహనాలు నడుపుతున్న వ్యక్తులు విధిగా డ్రైవింగ్ లైసెన్సు కలిగి ఉండాలన్నారు. సర్వీసు వాహనాలు పరిమితికి మించి ప్రయాణించరా దన్నారు. వాహనాలను అతివేగంగా నడపరాదన్నారు. వాహనాలకు ఇన్సు రెన్సూ, సీబుక్ ఉండాల న్నారు. ప్రజలు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే ప్రమాదాలు తగ్గుతాయన్నారు. అలాగే గిరిజనులు గంజాయి సాగు, రవాణకు దూరంగా ఉండాలన్నారు. ఈకార్యక్రమంలో ఎస్సై వెంకట రమణ పాల్గొన్నారు

## పశుగణన సర్వేకు ప్రజలు సహకరించాలి..

**చింతపల్లి, నవంబరు 27, ప్రభాతవార్త:**



గిరిజన ప్రజలు పశుగణన సర్వేకు సహకరించాలని లంబసింగి పశు వైద్యాధికారి డాక్టర్ చల్లంగి చాలిని అన్నారు. బుధవారం లంబసింగి జంక్షన్ లో ఆమె పశుగణన సర్వే నిర్వహిం చారు. ఈసందర్భంగా పశువైద్యాధికారి మాట్లాడుతూ 21 పశుగణన కార్యక్రమంలో భాగంగా ప్రతి కుటుంబం పెంచుకుంటున్న పెంపుడు జంతువుల వివరాలను సేకరిస్తున్నామన్నారు. ప్రధానంగా కుటుంబం పెంచుకుంటున్న కోళ్లు, మేకలు, గొర్రెలు, ఆవులు, గేదెలు, కుక్కల వివ రాలను నమోదు సేకరించడం జరుగుతుందన్నారు. ఈసర్వే ఫిబ్రవరి 28వరకు నిర్వహిస్తామ న్నారు. ఈసర్వే అధారంగా పశువులకు అవసరమైన వ్యాక్సిన్, మందులు ప్రభుత్వం విడుదల చేస్తుందన్నారు. అలాగే ప్రభుత్వ పథకాలను సైతం అందజేస్తారన్నారు. ప్రజలు పశుగణనలో పెంపుడు జంతువుల వివరాలను నమోదు చేయించుకోవాలన్నారు.

## రాజేంద్రపాలెంలో షెడ్డు నిర్మాణానికి భూమిపూజ

**కొయ్యూరు, నవంబర్ 27, ప్రభాతవార్త**

ఏజెన్సీ లో గిరిజన రైతులు ఆర్థికాభివృద్ధి సాధించేందుకే ప్రభుత్వం పాడి పశువులను పెంచుటకు గోకులాల షెడ్ల నిర్మాణానికి చేయూతనిస్తున్నట్టు పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. మండలంలోని రాజేంద్రపాలెంలో రైతు జంపా దేవకుమారికి ప్రభుత్వం ఎన్ఆర్జిఎస్ నిధుల నుండి గోకులం కోళ్ల షెడ్ పథకం ద్వారా పాడి అభివృద్ధికై రూ.1.32 లక్షలు షెడ్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయగా బుధవారం మాజీ ఎమ్మెల్యే ఈశ్వరి ముఖ్యఅతిథిగా విచ్చేయగా ఎంపీపీ బడుగు రమేష్ బాబు, జిసిసి డైరెక్టర్ బొర్రా నాగరాజు, టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి తోట దొరబాబు, వైస్ ఎంపీపీ అంబటి నూకాలమ్మ, రాజేంద్రపాలెం సర్పంచ్ పీటా సింహాచలం తదితరులు షెడ్ నిర్మాణ పనులకు భూమి పూజ చేసారు. వక్తలు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం గిరి రైతులకు ఆర్థికంగా అభివృద్ధి చేసేందుకే గోకులాల ఏర్పాటుకు చేయూతనిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎస్ కెవి ప్రసాద్, ఎన్ఆర్ఈజీఎస్ ఏపిఓ శ్రీనివాస్, ఎస్ఎంఐ జెయి రామకృష్ణ, ఆర్డబ్ల్యూఎస్ సాయికృష్ణ, మండల జనసెన నాయకులు సాగిన బుజ్జిబాబు, సెగ్గే సాయి భావనజయంతి , గూడెంలక్ష్మణ్, టీడీపీ మహిళా నాయకులు బోనంగి సత్యవతి, నౌంద్రు శ్రీను, వరలక్ష్మి, పొట్టిక శ్రీనివాస్, కూనిశెట్టి రాంబాబు, కూనిశెట్టి జోగారావు తదితరులు పాల్గొన్నారు.

## వాయుగుండంతో రైతులు అప్రమత్తత అవసరం

### మండల వ్యవసాయాధికారిణి ఉమాదేవి సూచనలు

**కొయ్యూరు, నవంబర్ 27, ప్రభాతవార్త**



బంగాళాతంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండం ప్రభావంతో వర్షాలు కురవనున్నట్టు వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో మండలంలోని వరిరైతులు మూడు రోజుల పాటు అప్రమత్తంగా ఉండాలని మండల వ్యవసాయధికారిణి ఉమాదేవి సూచించారు. మండలంలోని బూదరాళ్ళ, మర్రివాడ రైతు సేవాకేంద్రాల్లో బుధవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక రైతులకు తుఫాను ప్రభావంపై హెచ్చరించారు. రానున్న రెండు, మూడు రోజుల్లో భారీ వర్షాలు పడతాయని వాతావరణ శాఖ ఇప్పటికే ప్రకటించిన నేపథ్యంలో అన్నీ ప్రాంతాల్లో వరి కోసే రైతులు ముందస్తు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. కోసిన వరి పనలపై బరకాలు కప్పి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది సతీష్, ఎండన్న, పలువురు రైతులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ నిషిద్ధమే పర్యావరణానికి రక్ష

**చింతపల్లి నవంబర్ 27, ప్రభాతవార్త.**



పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు సహకరించాలని చింతపల్లి సర్పంచ్, సర్పంచుల పోరం అధ్యక్షులు దురియాపుష్పలత అన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఏ. ఎస్. దినేష్ కుమార్ ఆదేశాల మేరకు, ఎంపీడీవో శ్రీనివాసరావు, స్థానిక పంచాయతీ కార్యదర్శి శ్రీధర్ ఆధ్వర్యంలో బుధవారం చింతపల్లి వారపు సంతలో ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన ర్యాలీ కార్యక్రమంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ పుష్పలతో మాట్లాడుతూ, వారపు సంతలో దుకాణదారులే కాక స్థానికంగా ఉన్న వ్యాపారులు కూడా డిసెంబర్ ఒకటో తారీకు నుండి ప్లాస్టిక్ కవర్లను నిషేధించాలని తెలిపారు. దీనిని అతిక్రమించి ప్లాస్టిక్ కవర్లను అమ్మిన వారిపై అలాగే వాడిన వారిపై కూడా 500 రూపాయల నుండి వెయ్యి రూపాయల వరకు జరిమానా విధించడం జరుగుతుందన్నారు. ఎంపీడీవో శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్లాస్టిక్ వ్యర్థాల వలన పర్యావరణ సమతుల్యత దెబ్బతింటుందని దీనిని దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరు ప్లాస్టిక్ నిషేధించేందుకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక పంచాయతీ సెక్రటరీ శ్రీధర్, ఇతరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక వైద్య నిపుణుల భర్తీకి చర్యలు..

**చింతపల్లి నవంబర్ 27, ప్రభాతవార్త**



చింతపల్లి ఏరియా ఆసుపత్రిలో ప్రతేకవైద్యనిపుణుల పోస్టుల భర్తీకి చర్యలు తీసుకుంటున్నామని జిల్లా జాయిం ట్ కలెక్టర్ డాక్టర్ ఎంజే అభిషేక్ గౌడ అన్నారు. బుధవారం జాయింట్ కలెక్టర్ స్థానిక ఏరియా ఆస్పత్రి ని సందర్శించారు. నెల రోజులుగా ఆస్పత్రిలో నెలకొన్న పలు సమస్యలపై జిల్లా కలెక్టర్కి వచ్చిన ఫిర్యాదులపై జాయింట్ కలెక్టర్ వైద్యాధికారులు, దిగువ స్థాయి ఉద్యోగులను వేర్వేరుగా విచారించారు. ఈసందర్భంగా జాయింట్ కలెక్టర్ విలేకరులతో మాట్లాడుతూ ఆస్పత్రిలో వైద్యుల ఖాళీలు, అందుబా టులోనున్న వైద్యుల వివరాలను తీసుకోవడం జరిగిందన్నారు. ప్రధానంగా అనస్థీషియా అందుబాటు లోలేకపోడం వల్ల శస్త్రచికిత్సలు జరగడంలేదన్నారు. ప్రసవం కష్టమైన గర్భిణులను మైదాన ప్రాంతా లకు తరలించాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఈసమస్యలను అధిగమించేందుకు గిరిజన ప్రాంతంలో పనిచేసేందుకు ఆసక్తి చూపే ప్రత్యేక వైద్యనిపుణులను నియమించేందుకు చర్యలు తీసుకుంటున్నామ న్నారు. ప్రధానంగా అనస్థీషియా. గైనికాలజిస్టు, జనరల్ సర్జన్ పోస్టులు భర్తీ చేస్తామన్నారు. ఎస్ఎన్ సీయూలోనూ వైద్యుల ఖాళీలు భర్తీ చేస్తామన్నారు. ఏరియా ఆస్పత్రికి వచ్చే రోగులకు మెరుగైన చి కిత్స అందించాలని వైద్యులను సూచించామన్నారు. రోగులకు అన్ని వేళలా అందుబాటులో ఉండాలని ఆదేశించామన్నారు. ఆస్పత్రి సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకొని వెళ్లి వెంటనే పరిష్కరించేందుకు కృ షి చేస్తామన్నారు. ఈకార్యక్రమంలో ఏరియా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ జి. ప్రభావతి

## మాజీ సీఎం జగన్ను కలిసిన చైర్పర్సన్ జల్లిపల్లి సుభద్ర

**ముంచంగిపుట్టు నవంబర్ 27 ప్రభాతవార్త**



వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్తు చైర్ పర్సన్ శ్రీమతి జల్లిపల్లి సుభద్ర మూర్తి దంపతులు బుధవారం తాడేపల్లిలోని మర్యాద పూర్వకంగా కలిశారు. ఆయన క్యాంపు కార్యాలయంలో జగన్మోహన్ రెడ్డి ని కలిసిన సందర్భంగా ఉమ్మడి విశాఖ జిల్లా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ ఆరు నెలల కాలంలో ప్రజలు పడుతున్న ఇబ్బందులను తమ అధినేతకు వివరించారు.

## పంచాయితీలో ఇంటి పన్నుల ప్రక్షాళన

**చింతూరు నంబర్ 27 ప్రభాతవార్త**



గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న గృహాలకు, వివిధ వ్యాపార సముదాయలకు సంబంధించిన ఇంటి పన్నుల ప్రక్షాళన గ్రామపంచాయతీల ఆధ్వర్యంలో వేగవంతం చేశారు. ఆధునిక సాంకేతికతను ఉపయోగించుకుని నవంబర్ 30వ తేదీ నాటికి ఇంటి పనుల యొక్క ప్రక్షాళన పూర్తి చేయాలని, ఆదేశాలు ఉండటంతో వివిధ గ్రామపంచాయతీల పరిధిలో కంప్యూటర్లో ఆన్లైన్ కార్యక్రమాన్ని వేగవంతం చేస్తున్నారు. తక్కువ సమయం ఉండటంతో ఎక్కువ మంది కంప్యూటర్ ఆపరేటర్లను ఉపయోగించుకొని, పంచాయతీ పన్నులను పూర్తిస్థాయిలో ఆన్లైన్ చేయటానికి గ్రామపంచాయతీ కార్యదర్శులు శ్రీకారం చుట్టారు.అందులో భాగంగా బుధవారం చింతూరు గ్రామపంచాయతీ పరిధిలో పంచాయతీ కార్యదర్శి ప్రసాద్ కంప్యూటర్లో ఆన్లైన్ పర్యవేక్షిస్తూ వేగవంతంగా పూర్తి చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు.


**SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**
**హోమ్ లోన్ సెంటర్-2 (RACPC-2)**
ఎక్సోటికా, హేమా'స్ ట్విన్ బ్లిస్, 3వ అంతస్తు, డోర్ నెం. 39-11-76/2/1, బిర్లా జంక్షన్, మురళీనగర్, విశాఖపట్నం-530007.

అధీకృత అధికారి వివరములు: పేరు: శ్రీ. బి. శ్రీనివాసరావు (చీఫ్ మేనేజర్), మొబైల్ నెం. 8096661316, ఇ-మెయిల్ ఐడి: sbi.18241@sbi.co.in, ఆస్తి తనిఖీ కొరకు: 9394123457.

**ఇ-వేలం అమ్మకము ప్రకటన**

**సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 8(6)కు నిబంధనలతో చదువబడు (సెక్యూరిటైజేషన్ అండ్ రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద బ్యాంకునకు తనఖాచేసిన స్థిరాస్తుల అమ్మకము).**

**SARFAESI** చట్టం 2002 ప్రకారం సెక్షన్ 13(4) క్రింద దిగువ తెలిపిన ఆస్తి/ఆస్తులను స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారిగా దిగువ సంతకందారు స్వాధీనం చేసుకున్నారు. బ్యాంకు బకాయిలు రాబట్టుకొనుటకు దిగువ తెలిపిన తనఖా పెట్టిన ఆస్తి / ఆస్తుల ఇ-వేలం (**SARFAESI చట్టం 2002** క్రింద) "ఎక్కడ ఎలా వున్నది అక్కడ" మరియు "అక్కడ ఏమున్నదో అదే" పద్ధతి పై నిర్వహించబడుతుందని సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది మరియు నియమ నిబంధనలు దిగువ తెలుపబడినవి.

**ఋణగ్రహీత(లు): శ్రీ షా కుసుం కుమారి, తండ్రి: లక్ష్మణ్ షా,** 14-24-30/18, భవాని నగర్, బిసి రోడ్డు, కొత్త గాజువాక, విశాఖపట్నం-530026 **మరియొక చిరునామా: శ్రీ షా కుసుం కుమారి, తండ్రి: లక్ష్మణ్ షా,** ఫ్లాట్ నెం. G-2, గ్రౌండ్ ఫ్లోర్, డోర్ నెం. 31-2-24/13, శ్రీ రాఘవేంద్ర నిలయం, కూర్మన్నపాలెం, గాజువాక మండలం, విశాఖపట్నం-530046. **డిమాండ్ నోటీసు తేది: 29.04.2024. బకాయి మొత్తం: తేది 29.04.2024 నాటికి రూ. 28,29,957/- +** భవిష్య వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి (తదుపరి జమలు ఉన్నచో తీసివేయబడును).

**షెడ్యూలు ఆస్తి వివరములు**

**శ్రీ షా కుసుం కుమారి, తండ్రి: లక్ష్మణ్ షా పేరున గల ఆస్తి: (ఎ)** విశాఖపట్నం జిల్లా, గాజువాక సబ్ రిజిస్ట్రార్ ఆఫీసు, గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ లిమిట్స్, విశాఖపట్నం, గాజువాక మండలం, కూర్మన్నపాలెం గ్రామం, సర్వే నెం. 135/3C, ప్లాట్ నెం. 5 & 6 కలిగిన 594.45 చ॥గ॥ లేదా 497.037 చ॥మీ॥ స్థలం. **మొత్తం ఆస్తికి హద్దులు: తూర్పు:** ప్లాట్ నెం.4, **దక్షిణం:** ప్లాట్ నెం. 7 & 8, **పడమర:** 30 అ. వెడల్పు రోడ్డు (ఈమధ్యనే 40 అ॥ వెడల్పు రోడ్డు ఉద్దేశించబడినది), **ఉత్తరం:** 30 అ॥ వెడల్పు రోడ్డు.
**(బి)** పైన తెలిపిన మొత్తం ఆస్తిలో అవిభాజ్యపు మరియు అనిర్దేశపు 37.15 చ॥గ॥ లేదా 31.062 చ॥మీ॥ల స్థలం వాటాతో డోర్ నెం. 31-2-24/13, అసెస్మెంట్ నెం. 1086348654, ఎలక్ట్రిసిటీ మీటరు సర్వీస్ నెం.6865 కలిగిన "శ్రీ రాఘవేంద్ర నిలయం", గ్రౌండ్ ఫ్లోర్లోని 950 చ॥అ॥ల (కామన్ ఏరియాలు కలుపుకొని), స్టిల్ట్ ఫ్లోర్లో 60 చ॥అ॥లు కార్ పార్కింగ్ ఏరియా కలిగిన **రెసిడెన్షియల్ ఫ్లాట్ నెం.G-2 శ్రీ షా కుసుం కుమారి, తండ్రి: లక్ష్మణ్ షా** పేరున గలదు. **హద్దులు: తూర్పు:** ఉమ్మడి వరండా, మెట్లు మరియు లిఫ్ట్, **దక్షిణం:** ఫ్లాట్ నెం. G-1 ఉమ్మడి గోడ, **పడమర:** శూన్యాకాశం, **ఉత్తరం:** శూన్యాకాశం.

**రిజర్వు ధర : రూ. 29,08,000/- ధరావత్తు : రూ.2,90,800/- బిడ్ పెంపుదల : రూ. 10,000/-**

**ఇ-వేలం తేది : 17-12-2024, సమయం: ఉ॥ 11:00 గం.ల నుండి సా॥ 04.00 గం.ల వరకు**

**ఆస్తి తనిఖీ తేది మరియు సమయం: తేది 28-11-2024 నుండి తేది 13-12-2024 వరకు ఉ॥ 10.00 గం.ల నుండి సా॥ 4.00 గం.ల వరకు**

**ఇ-వేలం యొక్క నియమ నిబంధనలు :**

(1) అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు, సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** వెబ్సైట్: www.sbi.co.in/web/sbi-in-the-news/auction-notices లో ఏర్పాటు చేసిన లింకును రిఫర్ చేయండి. రిజిస్ట్రేషన్, ఇ.ఎమ్.డి. వేలం వివరములు మొ॥ వాటి గురించి సర్వీసు ప్రొవైడర్ మెస్సర్స్ పిఎస్బి అలయన్స్ ఇ-వేలం పోర్టల్: https://ebkray.in/eauction-psb/bidder-registration & https://www.ebkray.in , టోల్ ఫ్రీ నెంబర్లు +91 - 8291220220, మెయిల్ ఐడి: support.ebkray@psballiance.com ను సంప్రదించండి.
(2) ఆస్తిని రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు వర్తించే స్టాంపు డ్యూటీలు / అదనపు స్టాంపు డ్యూటీ / బదిలీ ఛార్జీలు, ఫీజు వగైరా మొదలగునవి మరియు చట్టపరమైన / నాన్ స్టేట్యూటరీ బకాయిలు, పన్నులు, రేట్లు, అసెస్మెంట్ ఛార్జీలు, ఫీజులు వగైరా కొనుగోలుదారే భరించవలెను.

**గమనిక-1:** ఆసక్తి గల బిడ్డర్లు ఇ-వేలం ముగిసేలోపు **పిఎస్బి అలయన్స్** నందు ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి (Pre-Bid EMD) జమ చేయవలెను. ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి. మొత్తం మెస్సర్స్ పిఎస్బి అలయన్స్ బ్యాంక్ అకౌంట్లో జమ అయిన సమాచారం వెబ్సైట్లో పొందుపరచిన తరువాత మాత్రమే బిడ్డర్ యొక్క "వాలెట్"లో చూపించబడుతుంది. బ్యాంకింగ్ ప్రక్రియలో ఇది జరుగుటకు సమయం పట్టవచ్చు. కావున బిడ్డర్లు చివరి నిమిషంలో ఇబ్బందులు ఎదుర్కొనకుండా తమ ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి.ను సాధ్యమైనంత త్వరగా జమ చేసుకోవాలని సూచించడమైనది.

**గమనిక-2:** ఆదాయపు పన్ను చట్టం, 1961 లోని సెక్షన్ 194-1A ప్రకారం అమ్మకంలో భాగంగా అమ్మకం విలువ రూ. 50,00,000/- (యాభై లక్షల రూపాయలు) మరియు అంతకంటే ఎక్కువ ఉన్నచో సదరు మొత్తముపై TDS @ 1% వర్తిస్తుంది. కావున సఫలీకృత బిడ్డరు/కొనుగోలుదారు అమ్మకం ధరలో 1% TDS ను తగ్గించుకొని సదరు మొత్తమును ఆదాయపు పన్ను డిపార్ట్మెంట్ యొక్క ఫారం నెం. 16-బి నందు జమచేయవలెను మరియు సదరు ఒరిజనల్ TDS సర్టిఫికెట్ను బ్యాంక్ వారికి సమర్పించవలెను. (వ్యవసాయ భూమి కాకుండా కేవలం స్థిరాస్తికి మాత్రమే వర్తించును).

**తేది: 27.11.2024, ప్రదేశం: విశాఖపట్నం**
**సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

# బాల్య వివాహాలకు స్వస్తి పలకాలి

పాచిపెంట, నవంబరు 27 ప్రభాతవార్త



బాల్యవివాహాలకు స్వస్తి పలకాల్సిన అవశ్యకత ప్రతి ఒక్క ఆడపిల్లల కన్నా తల్లిదండ్రులపై ఉందని పాచిపెంట ఐసిడిఎస్ పిఒ బి.అనంతలక్ష్మి అన్నారు. మండల కేంద్రమైన పాచిపెంట కేజీబీవీ పాఠశాలలో బుధవారం బాల్య వివాహాలకు స్వస్తి పలికే విధంగా విద్యార్థినులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాల్య వివాహాలు వలన విద్యార్థులు అన్ని విధాలుగా నష్టపోతున్నారని ముఖ్యంగా ఆరోగ్యంతో పాటు విద్యా ప్రమాణాలకు ఆటంకం కలుగుతున్నాయని ఆమె పేర్కొన్నారు. ఈ రోజు బాల్యవివాహ ముక్తి బారత్ అనే నినాదంతో న్యూ డిల్లీలో కార్యక్రమం ప్రారంభించడం జరిగింది. 2030కి బాల్య వివాహాలు రహిత బారతదేశంగా చేయడం అనేది ముఖ్య లక్ష్యం ఇందులో భాగంగా ఈ రోజు మన పాచిపెంట కేజీబీవీ స్కూల్ నందు పిల్లలకి బాల్య వివాహాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ ప్రిన్సిపాల్ ఉషారాణి ఐసిడిసిఎస్ సూపర్‌వైజర్లు సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# అన్యాక్రాంతానికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలి

మక్కువ, నవంబరు 27 ప్రభాతవార్త :



రాజకీయ అండదండలతో భూమిని రికార్డులు మార్చి అన్యాక్రాంతాలకు పాల్పడిన శంకరరావు, లక్ష్మణరావుపై చర్యలు తీసుకోవాలని వెంపటాప శోభ రెవెన్యూ అధికారులకు మక్కువ తహశీల్దార్‌కి ఫిర్యాదు చేయడం జరిగింది. శోభ తాతయ్య వారసత్వంగా నా తల్లి అయినా శంకరరావు పార్వతి కూతురు నైనా పసుపు కంకాల కింద నాకు రాసిన రిజిస్ట్రేషన్ చేసిన భూమిని రికార్డులు తారుమారు చేసి మోసం చేసినటువంటి వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు. సిఐ సమక్షంలో ఇరువురిని పిలిచి పరిష్కారం చేయకండి గొడవలు వద్దని చెప్పిన భూమి వద్దక వెళ్ళిన వెంటనే కొట్టడానికి, చంపడానికి సిద్ధమవుతున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా నాకు సంబందించిన ల్యాండ్ వద్దకు వారిని వెళ్లనీయకుండా భూమ్మీదకి రానివ్వకుండా చూడాలని నా భూమి నాకు అప్పజెప్పే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు. సమస్యలు పరిష్కారం చేయకపోతే మళ్ళీ కలెక్టర్ కార్యాలయం వద్ద ఆందోళన చేపడతామని తెలిపారు. వెంటనే మక్కువ తహశీల్దార్ షేక్ ఇబ్రహీం స్పందించి వారు రోజుల్లో రికార్డు పరిశీలించి సమస్య పరిష్కారం చేస్తామన్నారు. బాదితురాలికి మద్దతుగా రైతు సంఘం ప్రతినిధి కోటేశ్వరరావు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కోరాడ ఈశ్వరరావులు పాల్గొన్నారు.

# అయ్యప్ప దీపాలంకరణ సేవ



పార్వతీపురం, నవంబరు 27 ప్రభాతవార్త

శ్రీ సూర్యపీఠంలో వేంచేసిన శ్రీహరి హరపుత్ర అయ్యప్పస్వామి ప్రీతికరంగా శరణుకోటి స్థూపం వద్ద అశేష శేముషీ నిధి బ్రహ్మశ్రీ వేమకోటి నరహరి శాస్త్రి ఆధ్వర్యంలో అయ్యప్ప ఇష్ట సహస్రకమలార్చన కలువపూలతోను సహస్ర నామార్చనలు జరిగాయి. అనంతరం సకల దేవతా మంత్ర హోమాలు చేశారు. ఈ కార్యక్రమంలో మాలాధారణలో ఉన్న శ్రీ సూర్య పీఠం అయ్యప్ప సన్నిదాన స్వాములంతా పాల్గొన్నారు. వేమకోటి వివేకానంద శర్మ టి.రామకృష్ణ శర్మలు వైదిక సహకారం అందించారు. అనంతరం దశవిధ హారతులు స్వామికి సమర్పించారు.

# ఫ్రీడమ్ ఫైటర్ డి.ఎ రెడ్డి పౌండేషన్ ద్వారా వితరణ

సాలూరు, నవంబరు 27 ప్రభాతవార్త :



సాలూరు పట్టణానికి చెందిన డెక్కత అప్పారావు రెడ్డి స్వాతంత్ర సమర పోరాటంలో ఎన్నో సేవలు అందించడంతో ఆయన జ్ఞాపకార్థం ఫ్రీడమ్ ఫైటర్ డి.ఎ.రెడ్డి పౌండేషన్ ఏర్పాటు చేసి పేదలకు సహాయ సహకారాలు అందిస్తున్నారు. అందులో భాగంగా బుధవారం ఆయన కుమారుడు డెక్కత రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో గుమడాం రోడ్‌లో ఉన్న వైటిసి గర్భిణీ వసతి గృహంలో ఉన్న గర్భిణీలకు అలాగే వారి సహాయకులకు దుప్పట్లు వితరణ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి రాపాక మాదవరావు, మాజీ కౌన్సిలర్ పిరిడి రామకృష్ణ చేతుల మీదుగా సుమారు యాభై మందికి దుప్పట్లు పంపిణీ చేశారు. వైటిసి మేనేజర్ విద్యాసాగర్ పౌండేషన్ ప్రతినిధులు దర్మాల ఉమామహేశ్వరరావు, బెల్లాన హేమలత పాల్గొన్నారు.

# అరుగాల కష్టం దళారుల పాలు



చీపురుపల్లి, నవంబరు 27 ప్రభాతవార్త

కుటుంబాలతో పాటు రాత్రనకా పగలనకా అహర్నిశలు కష్టపడి పండించిన దాన్యం దళారులు పాలవుతుండటంతో అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. వరినాట్లు ప్రారంభం నుంచి అప్పులు వాడుతూ సాగుకు దిగిన రైతుకు పంట చేతికి అందికి వచ్చే సమయానికి ఒకపక్క అప్పులు ఇచ్చే వ్యాపారులు, మరోపక్క రాజకీయ దళారులు రైతులపై రాబందుల వాలి పీకు తింటున్నారు. ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా సరే రాజకీయ దళారుల బెదిరింపులు సాధింపులు తగ్గకపోవడంతో ఏం చేయాలో తెలియక రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. తాము చెప్పిన చోటనే దాన్యం అమ్మాలంటూ తాము ఇచ్చిన ధరకే దాన్యం అమ్ముకోవాలంటూ రాజకీయ దళారులు బెదిరింపులు రైతులను వేదిస్తుండగా తూనికలు కొలతల్లో తేడాలు ఉన్నా సరే గతంలో తమ వద్ద అప్పు తీసుకున్న పాపానికి తాము చెప్పిన ధరకే దాన్యం అమ్మలంటూ కొంతమంది వ్యాపారాలు రైతుల నెత్తిన కూర్చుని పండిన పంట కోసం డిమాండ్ చేయడంతో తప్పనిసరిగా పరిస్థితుల్లో దాన్యాన్ని అమ్ముకోవాల్సిన వస్తుందంటూ రైతులు వాపోతున్నారు. అంతేకాకుండా గత ప్రభుత్వ పాలనలో కొనుగోలు కేంద్రాల నిబంధనలకు జిపిఎస్ విధానాలకు విసుగు చెందిన రైతులు ప్రైవేటు వ్యాపారులకే దాన్యాన్ని అమ్ముకోవాల్సిన దుస్థితి నెలకొంది.ఇప్పటికైనా పాలకులు అన్నదాతల కష్టాలపై దృష్టి సారించి రాజకీయ బెదిరింపులు లేకుండా తాము పండించిన పంటను తమకు నచ్చిన ధరకు అమ్ముకునే విధంగా ఏర్పాటు చేయాలని రైతులు కోరుతున్నారు.

# రైతుల ఆదాయం రెట్టింపు అవ్వాలి

గరుగుబిల్లి, నవంబరు 27 ప్రభాతవార్త



తోటపల్లి జట్టు ట్రస్టు నూతన కార్యాలయ ప్రాంగణంలో గత ఐదు రోజుల నుంచి జరుగుతున్న గరుగుబిల్లి జియ్యమ్మవలస, బలిజిపేట మండలాలకు చెందిన 60 మంది ప్రకృతి వ్యవసాయ కార్యకర్తలకు ముగింపు శిక్షణ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ మారుతున్న వాతావరణ పరిస్థితులను బట్టి నూతన పద్ధతులు పాటించడం మార్కెట్లో డిమాండ్ ఉన్న పంటలు పండించడం తక్కువ విస్తీర్ణంలో పలు పంటలు పండించి రైతుల ఆదాయం రెట్టింపు అయ్యేటట్లు చేయాల్సిన బాద్యత ప్రతి కార్యకర్తపై ఉందని, సార్వత్రిక సూత్రాలపై వివరించడం, ఈ శిక్షణలో నేర్చుకున్న అంశాలు తుచా తప్పకుండా కార్యకర్తలు ముందుస్తుగా పాటిస్తూ వారి గ్రామంలోని రైతులు పాటించేటట్లు చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం కూడా ప్రకృతి వ్యవసాయానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నందున రైతులు, కార్యకర్తలు వాటిని సద్వినియోగం చేసుకుని రైతులు ఆర్థిక స్వాలంభన సాధించే దిశగా పయనించాలని అందుకు మహిళలు బాగస్వామ్యం కూడా అత్యంత అవసరమని, ప్రస్తుత పరిస్థితుల్లో పెట్టుబడులు పెరిగి, దిగుబడులు తగ్గిపోవడం, రైతులు ఆర్థికంగా నష్టపోవడం జరుగుతున్న సందర్భంలో ప్రకృతి వ్యవసాయంలోని అన్ని పద్ధతులు పాటించి అధిక దిగుబడులు అధిక ఆదాయం పొందేటట్లు కార్యకర్తలు, రైతులకు తగు సూచనలు, సలహాలు అందివ్వాలని సూచించడం జరిగింది. శిక్షణలో భాగంగా మండలంలోని దత్తివలస గ్రామంలో జామి వెంకటనాయుడు రైతు పొలంలో ఏటీఎం మోడల్ పరిశీలించడం ఆదాయం, వ్యయాలు తెలుసుకోవడం జరిగింది. సామూహిక ఘన జీవామృతం తయారు చేడయం జరిగింది. ఎస్ఎఫ్ఎలు వై. తిరుపతి, వై ముసలయ్య, జి.అన్నపూర్ణ, సి.హెచ్ శారద, దేవీ ప్రసాద్, మూడు మండలాల కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# ఘనంగా అన్నసమారాధన కార్యక్రమం

నెల్లిమర్ల, నవంబరు 27 ప్రభాతవార్త



జరజాపుపేటలో బుధవారం అయ్యప్పస్వామి ఆలయ సమీపంలో అయ్యాప ్రదీక్షాధారుల ఆధ్వర్యంలో భారీ అన్నసమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్నసమారాధనను ఎపి మార్క్‌ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు లాంఛనంగా ప్రారంభించారు. ఆయన మాట్లాడారు. అన్నసమారాధన కార్యక్రమాలు నిర్వహణ మంచి సాంప్రదాయమని అన్నారు. అవనాపు సత్యనారాయణ, సముద్రపు రామారావు, నల్లి శేఖర్, తుమ్ము వెంకటరమణ, ఎం.ఎం.నాయుడు, మద్దిల పెద్దయ్య, అవనాపు మేఘనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతీ దాన్యం గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది : ఎమ్మెల్యే

శృంగవరపుకోట, నవంబరు 27 ప్రభాతవార్త



ప్రతీ ధాన్యం గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి తెలిపారు. బుధవారం ఎస్.కోట మండలంలోని వెంకటరమణ పేట, తిమిడి గ్రామాల్లో రైతు సేవా కేంద్రం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా సమావేశంలో ఆమె మాట్లాడుతూ ముక్య మంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించామని తెలిపారు. దాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లో రైతుల కాతాలో డబ్బులు జమ చేస్తామన్నారు. ఇప్పటి వరకు రైతులు ఖాతాల్లో 500 కోట్లు డబ్బు జమ చేయడం జరిగిందన్నారు. దాన్యం కొనుగోలులో అవకతవకలు జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని దాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఇబ్బందులు ఉంటే నేరుగా తమ దృష్టికి తీసుకురావాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీలా్దర్ ఎం.అరుణకుమారి, మండల టీడీపీ అధ్యక్షుడు జి.ఎస్.నాయుడు, క్లస్టర్ ఇన్‌చార్జి ఇందుకూరి శ్రీనురాజు, మండల పార్టీ కార్యదర్శి జుత్తాడ రామసత్యం, జనసేన పార్టీ సీనియర్ నాయకులు వబ్బిన సన్యాసినాయుడు, మాజీ ఎంపిటిసి కనిశెట్టి ఈశ్వరరావు, టీడీపీ నాయకులు దొరబాబు, శేషు, గంగరాజు కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

# 48 గంటల్లో రైతు ఖాతాల్లోకి దాన్యం డబ్బులు జమ

దత్తిరాజేరు, నవంబరు 27 ప్రభాతవార్త



రైతులు వారికి నచ్చిన మిల్లుకి పంపించుకోవచ్చుని పంపించిన 48 గంటలలోపు రైతు ఖాతాకి జమ చేస్తానని రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాసరావు అన్నారు. బుధవారం పోరలి రైతు సేవా కేంద్రంలో ఏర్పాటు చేసిన దాన్య కొనుగోలు కేంద్రాన్ని ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన సభలో మాట్లాడుతూ దేశానికి రైతే వెన్నుముక అన్నారు. గతంలో ఏ ప్రభుత్వాలు రైతు సంక్షేమం కోసం కృషి చేయని విధంగా తమ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. రైతు చెమటోడ్చి పండించిన పంటను దళారుల పాలు కాకుండా నియంత్రించడం తమ ప్రభుత్వం లక్ష్యమన్నారు. రైతు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేస్తామన్నారు. రైతులు ప్రజా ప్రతినిధులందరూ అధికారులకు సహకరిస్తే మండలం మరింత అభివృద్ధి చెందుతుందని తెలిపారు. అధికారులతో కలిసి పనులు చేయించుకుంటే ఇంకా వేగంగా పనులు జరుగుతాయన్నారు. వెనుకబడిన మండలాన్ని మరింత అభివృద్ధి చేస్తానని ప్రజలు నమ్ముకుని ఓట్లు వేసినందుకు నావంతు సహాయ సహకారం ఎల్లప్పడఊ ్రజలకు అందిస్తానని తెలియజేశారు. నియోజకవర్గంలో దత్తిరాజేరు మండలానిఇక ఎక్కువ నిధులు మంజూరు చేస్తున్నామన్నారు. తోటపల్లి కాలువ నీరు 35 గ్రామాలకు వచ్చే విదంగా అధికారులకు చెప్పానన్నారు. నిరుద్యోగులకు ఉపాధి కల్పించేందుకు కృషి చేస్తానని తెలిపారు. డ్వాక్రా మహిళలకు వడ్డీలేని రుణాలు మంజూరు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి సింహాద్రప్పలనాయుడు, జడ్పీటీసీ రౌతు రాజేశ్వరి, వైస్ ఎంపిపి మిత్తిరెడ్డి రమేష్‌నాయుడు, సర్పంచ్ శ్రీదేవి, తహశీల్దార్ విజయబాస్కర్, మండల పార్టీ అధ్యక్షుడు చప్ప చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# ఒక రోజు ముందే పింఛన్ పంపిణీ : కలెక్టర్

విజయనగరం, నవంబరు 27 ప్రభాతవార్త ప్రతినిధి :

డిసెంబర్ 1 ఆదివారం అయినందున ఒక్క రోజుఏ ముందే నవంబర్ 30న పింఛన్ పంపిణీ చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ ఎంపిడిఒలకు ఆదేశించారు. బుధవారం ఎంపిడిఒలు మండల ఇంజనీర్లు, ఎపిఒలతో ఉపాధిహామీ పనులపై వీడియో కాన్ఫరన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పింఛన్‌కు అవసరమైన నగదును శుక్రవారం నాడే డ్రా చేసుకోవాలని ఉదయం ఆరు గంటలకే పింఛన్ పంపిణీ ప్రారంభించాలని సూచించారు. మహాత్మగాందీ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద చేపట్టి పనులకు వేగవంతం చేయాలని పూర్తయిన పనులను బిఉల్లలను వేగంగా అప్లోడ్ చేయాలని ఆదేశించారు. ఆయా మండలాల్లో జరుగుతున్న సిపి రోడ్లు, డ్రైన్ల, నిర్మాణం వేతనదారులకు పని కల్పన పశుశాలల నిర్మాణం తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సమావేశంలో డుమా పిడి ఎ.కల్యాణచక్రవర్తి, జడ్పీ సీఈఒ బి.వి సత్యనారాయణ, పిఆర్ఎస్ఈ ఎం.శ్రీనివాస్, ఆర్.డబ్ల్యుఎస్ ఎస్ఈ ఉమశంకర్, సిపిఒ బాలాజీ పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం : ఎమ్మెల్యే

రామభద్రపురం, నవంబరు 27 ప్రభాతవార్త :



మండల పరిధిలో పిఎసిఎస్ కార్యాలయంలో ఎమ్మెల్యే బేబినాయన దాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల మేలు కోసం కృషి చేస్తుందన్నారు. వంద కేజీల దాన్యం 2300 సాధారణ రకంకి, గ్రేడ్ ఎ రకానాఇకి 2320 రూపాయలు ప్రభుత్వం రైతులకి జమ చేయటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ సులోచనరాణి, మండల వ్యవసయాధికారి వి.వెంకటయ్య, మండల ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యావ్యవస్థ మరింత బలోపేతానికి దోహదం : ఆర్జెడి

గజపతినగరం, నవంబరు 27 ప్రభాతవార్త :



విద్యా వ్యవస్థను మరింత బలోపేతం చేయడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని అందుకు ఈ శిక్షణా తరగతులు ఎంతో దోహదపడతాయని విశాఖ రీజనల్ జాయింట్ డైరెక్టర్ కె.విజయబాస్కరరావు అన్నారు. మండలంలోని మరుపల్లిలో గల బాలాజీ పాలిటెక్నిక్ కళాశాలలో గత ఆరు రోజులుగా స్కూల్ లీడర్షిప్ డెవలప్‌మెంటు పొగ్రాం పేరిట విజయనగరం, మన్యం జిల్లాల ప్రదానోపాధ్యాయులు మండల విద్యాశాఖ అధికారులలో నాయకత్వం లక్షణాలను మరింత పెంపొందించేందుకు ఈ శిక్షణా తరగతులు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కోర్స్ ఇన్‌చార్జి ఎంఈఒ 2 బి.సాయిచక్రదర్, సమగ్ర ఎంఎంఒ బి.ప్రసాదరావు కోర్సు డైరెక్టర్లు పాల్గొన్నారు.

# అప్పులు ఎక్కువ ఉన్నాయని ఆత్మహత్య చేసుకున్న వ్యాపారి



బలిజిపేట, నవంబరు 27 ప్రభాతవార్త

మండలంలో వెంగపురం గ్రామానికి చెందిన రవి ఇటుక బట్టి వ్యాపారం చేస్తూ జీవనం సాగించేవాడు తలకు మించిన అప్పులు చేయడంతో అప్పులు బాధ తాళలేక మృతే శరణ్యమని భావించి నిన్న ఉదయం ఆత్మహత్య చేసుకున్నాడు. వైద్యం కోసమే ఆసుపత్రికి తరలిస్తుంగా మృతి చెందాడు. మృతుడు మందుతాగి చికిత్స మృతి చెందినట్లు వైద్యులు దృవీకరించాఉ. ఈ మేరకు ఎస్.ఐ సింహాచలం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# మల్టీస్పెషాలిటీ హాస్పటల్ ప్రదేశంలో ఎటువంటి అక్రమణ జరగలేదు



పార్వతీపురం, నవంబరు 27 ప్రభాతవార్త

పట్టణంలో మల్టీస్పెషాలిటీ హాస్పిటల్ నిర్మాణం చేపడుతున్న ప్రదేశంలో ఎటువంటి అక్రమణ జరగలేదని పార్వతీపురం మున్సిపల్ కమిషనర్ జి.శ్రీనివాసరాజు తెలిపారు. ఒక వేళ అలా జరిగితే అక్రమణదారులను అక్కడ నుంచి తొలగించడం జరుగుతుందని ఆయన ఆయన తెలిపారు.

# బాల్య వివాహాలు నిర్మూలిద్దాం

శృంగవరపుకోట, నవంబరు 27 ప్రభాతవార్త :



బాల్య వివాహాలు నిర్మూలిద్దామని అంగన్వాడీ సూపర్‌వైజర్ ఎస్.నాగరత్నం తెలిపారు. మండలంలోని కిల్తంపాలెం పంచాయతీ కాపుసోంపురం ప్రభుత్వ పాఠశాలలో బాల్య వివాహాల రహిత ఆంధ్రప్రదేశ్ అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ నాగరత్నం పాల్గొని మాట్లాడుతూ బాల్య వివాహాలు ఒక సాంఘిక దురాచారం నేరమన్నారు. బాల్య వివాహాలు వల్ల బాలికలు విలువైన విద్యకు దూరమవుతారని ఆరోగ్యం, రక్షణ, అభివృద్ధికి ఆటంకం కలుగుతుందన్నారు. ఈ సందర్భంగా బాల్య వివాహాలు నిర్మూలిద్దామంటూ పాఠశాల విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రదానోపాధ్యాయులు సూర్యనారాయణరావు, ఉపాధ్యాయులు కొండలరావు, చిన్నంనాయుడు, అంగన్వాడీ కేంద్ర కార్యకర్త వి.హేమలత, విద్యార్థుల తల్లులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం
విజయనగరం
25 Glorious years
వార్త

# మా సమస్యలు పరిష్కరించండి

చీపురుపల్లి, నవంబరు 27 ప్రభాతవార్త



మా సమస్యలు విని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరించాలని 104 ఉద్యోగులు సంఘాల నాయకులు బుదవారం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఎమ్మెల్యే కిమిడి కళావెంకట్రావుకు అందజేశారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు వినతి పత్రాన్ని అందజేసిన అనంతరం 104 ఉద్యోగులు ఎమ్మెల్యేతో మాట్లాడారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా యాభై, 60 వేలు రూపాయల ఖర్చుతో నిర్వహించి ప్రజా దనం వృదాకాకుండా చూడాలని వారు కోరారు. సకాలంలో వేతనాలు చెల్లించాలని 2020 తరువాత విధుల్లో చేరిన డ్రైవర్, డిఈఓకు జివో ఏడు ద్వారా వేతనాలు చెల్లించాలని వారు డిమాండ్‌లో పేర్కొన్నారు. 104 ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కమిటీ సభ్యుడు ఎ.రామరాజు, ఎల్.వి. ఎస్.నారాయణ, కె.గోవిందు, జి.నాగరాజు, సత్యనారాయణ, ఆర్.గౌరీనాయుడు పాల్గొన్నారు.

# షర్మిలను కలిసిన కాంగ్రెస్ ఇన్‌చార్జి డాక్టర్ దుర్గాప్రసాద్

గజపతినగరం, నవంబరు 27 ప్రభాతవార్త :



రాష్ట్ర పిసిసి అద్యక్షురాలు వై.ఎస్.షర్మిలను గజపతినగరం నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జిగా ఇటీవల నియమితులైన డాక్టర్ దుర్గాప్రసాద్ బుధవారం ఆమెను విజయవాడలోని పార్టీ కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా గజపతినగరం నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలపై పిసిపి అద్యక్షురాలు వై.ఎస్ షర్మిల తనకు దిశా,నిర్దేశం చేసినట్లు డాక్టర్ దుర్గాప్రసాద్ బుధవారం విలేకర్లకు తెలిపారు. ప్రతి గ్రామంలో సంస్థాగతంగా పార్టీని పునర్నిర్మించి, అందరినీ కలుపుకోవాలని సూచించారని పేర్కొన్నారు. తద్వారా పార్టీని నియోజకవర్గంలో ఒక బలమైన శక్తిగా నిలపాలని, ఆ దిశగా తీవ్రంగా శ్రమించాలని తనకు సూచించినట్లు తెలిపారు.

# తుఫాన్ నేపథ్యంలో దాన్యం తడవకుండా జాగ్రత్తలు

గుర్ల, నవంబరు 27 ప్రభాతవార్త :



తుఫాన్ నేపథ్యంలో దాన్యం తడవకుండా అన్ని రకాల ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ ఎస్.సేతు మాధవన్ ఆదేశించారు. బుధవారం మండలంలో పర్యటించిన ఆయన కెల్ల రైతు సేవా కేంద్రం, పిఎసిఎస్‌లో ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. రికార్డులను తనిఖీ చేశారు. షెడ్యూల్‌లింగ్‌ను పరిశీలించారు. ఇంతవరకు జరిగిన ధాన్యం కొనుగోలు, చెల్లింపులపై ఆరా తీశారు. మిల్లులకు సరఫరా చేసిన గోనె సంచుల నాణ్యతను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తుఫాన్ ప్రభావంతో జిల్లాలో కూడా వర్షాలు పడే అవకాశం ఉందని అందువల్ల రైతులు అన్ని రకాల ముందు జాగ్రత్త చర్యలు తీసుకుని దాన్యం తడవకుండా చూడాలని కోరారు. కొనుగోలు కేంద్రాల వద్ద దాన్యం తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సిబ్బందిని జేసి ఆదేశించారు. ఈ పర్యటనలో వ్యవసాయశాఖ జెడి వి.తారకరామరావు, సివిల్ సప్లయిస్ డిఎం మీనాకుమారి, వ్యవసాయశాఖ ఏడి కోటేశ్వరరావు, ఏఒ తిరుపతిరావు, తహశీల్దార్ ఆదిలక్ష్మి, పలువురు అలధికారులు పాల్గొన్నారు.

# భాద్యత పడ్డారు- పదవి కట్టబెట్టారు...

బొబ్బిలి, నవంబర్27ప్రభాతవార్త



బొబ్బిలి ఎమ్మెల్యే ఆర్‌విఎస్‌కెకె రంగారావు (బేబినాయన) తనకు ఎన్నికలముందు తెంటులక్ష్మం నాయుడు ఎనలేని సహాయం చేసినందుకు బాద్యతగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రి లోకేస్‌తో సంప్రదింపులు జరిపి తెంటులక్ష్మంనాయుడుకు సమిచిత స్థానంకల్పింజేసారని నాయకులు, అభిమానులు మన సులోమాట, ఇచ్చిన మాట తప్పకుండా తెంటుకు బొబ్బిలి ఆర్బన్ డెవలప్మెంట్ ఆథారిటీ చర్మన్ పదవి కట్ట బెట్టారు. బుదవారం బుడా కార్యాలయంలో జిల్లా మంత్రి కొండపల్లి శ్రీనివాసరావు, బొబ్బిలి ఎమ్మెల్యే ఆర్‌విఎస్‌కెకె రంగారావు, బిజెపి, జనసేన పార్టీకి చెందిన నాయకులు సమక్షంలో బుడా కార్యాలయంలో బుడా చైర్మన్‌గా భాద్యతులు స్వీకరించారు. కోటలో పెద్దఎత్తున అభినందన సభ ఏర్పాటుచేసారు. పలువురు అభిమానులు, కార్యకర్తలు, అధికార్లు పులగుచ్చాలతో తెంటుకు అభినందించారు. ప్రక్కనేఉండి అభిమాన మిత్రినికి పట్టాభిషేఖం చేయడంఎంతో ఆనందంగా ఉందని ఎమ్మెల్యే అన్నారు.

# ధాన్యం కోనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎడి

బొబ్బిలి, నవంబర్27ప్రభాతవార్త

ధాన్యం కొనుగోలు కేంద్రాలని ఎడి మజ్జి శ్యామ్ సుందర్‌రావు ప్రారంభించారు. బుదవారం మండలంలో కోమటిపల్లి, పిరిడి, రంగరాయిపురం , ఎంట, ఎం బూర్జివలస గ్రామాలలో సిఎస్‌డిటి సాయి కృష్ణ, తదితర అధికార్లు, ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ క్వింటాకు 2300రూపాయులుగా ప్రభుత్వం మద్దత్‌దర ఇస్తుందని అన్నారు.తేమ శాతం 17శాతం దటకూడదని అన్నారు.,జిపిఎస్ఎ ఉన్నవాహనాలకే ధాన్యం రవాణా తరువాత ఎప్‌టిఓతప్పిని సరిగా జనరేటర్ చేసుకోవాలనిలేని పక్షంలో మీ ఆకౌంట్‌కు డబ్బు జమఅవ్వదని అన్నారు.

# టిడిపి సభ్యత్వ ప్రక్రియను శత శాతం విజయవంతం చేయాలి : ఎపి మార్క్‌ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు

నెల్లిమర్ల,నవంబరు 27 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ సభ్యత్వ ప్రక్రియలను సకాలంలో శతశాతం పూర్తి చేసేందుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని ఎపి మార్క్‌ఫెడ్ చైర్మన్, టిడిపి నెల్లిమర్ల నియోజక వర్గ ఇన్‌చార్జ్ కర్రోతు బంగార్రాజు అన్నారు. నగర పంచాయితీ పరిధిలోని జరజాపుపేట 19వ వార్డులో ఆయన బుధవారం పర్యటించారు. ఈ సందర్భంగా వీధుల్లో పర్యటించి సభ్యత్వ నమోదు తీరును పరిశీలించారు. పార్టీ నాయకులతోనూ, కార్యకర్తలతోనూ మాట్లాడారు. ఈ సందర్భంగా పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. తెలుగుదేశం పార్టీ పేదల సంక్షేమం కోసం పుట్టిన పార్టీ అని అన్నారు. దేశంలోని ప్రాంతీయ పార్టీలో తెలుగుధేశం పార్టీకి ప్రత్యేకత ఉందని అన్నారు. బడుగు, బలహీనవర్గాల సంక్షేమం కోసం పుట్టిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని అన్నారు. అధిష్టానం అప్పగించిన సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని సకాలంలో విజయవంతంగా పూర్తి చేయాల్సిన బాధ్యత పార్టీ కేడర్‌పై ఉందని అన్నారు పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు అవనాపు సత్యనారాయణ, కాళ్ల సత్యవతి, కాళ్ల రాజశేఖర్, కింతాడ కళావతి,మద్దిల సూరిబాబు, మద్దిల శ్రీనివాసరావు, పోలుబోతు సత్యనారాయణ, నల్లి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# అశోక్ గజపతిరాజును మర్యాదపూర్వకంగా కలిసిన పల్లా

విజయనగరం, నవంబరు 27 ప్రభాతవార్త ప్రతినిధి



సింహాచలం దేవస్థానం పంచగ్రామాల భూముల క్రమబద్ధీకరణ విషయమై సింహాచలం దేవస్థానం చైర్మన్ పూసపాటి అశోక్ గజపతి రాజుతో చర్చించు నిమిత్తం శాసనసభ్యులు రాష్ట్ర తెదేపా అధ్యక్షులు పల్లా శ్రీనివాస్, బీజేపీ శాసనసభాపక్ష నేత విష్ణుకుమార్ రాజు, ప్రభుత్వ విప్ గణబాబు, శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణబాబు, జనసేన శాసనసభ్యులు పంచకర్ల రమేష్ బాబు విజయనగరంలో అశోక్ బంగ్లాకు రావడం జరిగింది. ఈ సమావేశంలో వీరితోపాటు రాష్ట్రమంత్రి కొండపల్లి శ్రీనివాస్, విజయనగరం శాసనసభ్యురాలు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు, నెల్లిమర్ల నియోజకవర్గ ఇంచార్జ్ కర్రోతు బంగార్రాజు పాల్గొన్నారు.



## సీతయ్య ఫౌండేషన్‌కు నిత్యాన్నదాన సేవార్థం 50 రైస్ బ్యాగ్స్ వితరణ



కంచిలి, నవంబర్ 27 ప్రభాతవార్త

సీతయ్య ఫౌండేషన్ వృద్ధాశ్రమం సేవల్లో భాగంగా ధర్మపురం గ్రామానికి చెందిన పిట్ట వాసు తన జన్మదినం సందర్భంగా ఇచ్ఛాపురం ఎమ్మెల్యే బెందాళం అశోక్ ప్రభుత్వ విప్‌గా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా, ఇచ్ఛాపురం జనసేన పార్టీ ఇన్‌చార్జ్ దాసరి రాజు యాదవ కుల కార్పోరేషన్ మెంబర్ ఆఫ్ డైరెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా బుధవారం సీతయ్య ఫౌండేషన్‌ను సందర్శించి వృద్ధులకు పండ్లును పంచిపెడుతూ నిత్యాన్నదాన సేవార్థం 50 రైస్ బ్యాగ్స్‌ను వితరణగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇచ్ఛాపురం జనసేన నాయకులు దాసరి రాజు, ఇసకలపాలెం గ్రామ సర్పంచ్ బైపల్లి ఈశ్వరరావు, సహచరులు పాల్గొన్నారు. ఆశ్రమ సేవలకు చేదోడు వాదోడుగా నిలిచిన పిట్ట వాసుకు సీతయ్య ఫౌండేషన్ తరపున నిర్వాహకులు గుల్ల రమేష్, మోహన్ సోదరులు ధన్యవాదాలు తెలిపారు.

## బాల్య వివాహాల నిర్మూలన అందరి బాధ్యత : ఎంపీడీఓ

ఆముదాలవలస, నవంబర్ 27 ప్రభాతవార్త



బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎంపీడీఓ రోణంకి వెంకటరావు అన్నారు. ఎంపీడీఓ కార్యాలయంలో ఐసిడిఎస్ కార్యాలయం వద్ద బుధవారం బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల్య వివాహాల వలన కలిగే అనర్థాలపై గ్రామాల్లో ప్రచారాలు నిర్వహించాలని సూచించారు. బాల్య వివాహమనేది సాంఘిక దురాచారంగా భావించాలన్నారు. బాల్య వివాహాల వలన బాలికల విద్య, రక్షణ, ఆరోగ్యం, అభివృద్ధికి ఆటంకం కలుగుతుందన్నారు. బాల్య వివాహాలు చేయడంతో బాలలు కలలు కన్న అవకాశాలను దూరం చేయడం జరుగుతుందన్నారు. అందుకే బాల్య వివాహాలు నిర్మూలించడానికి ప్రతి ఒక్కరూ తన వంతు ప్రయత్నం చేయాలని బాల్య వివాహ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ పీఓ అనురాధ, సూపర్‌వైజర్లు లక్ష్మి, లీలారాణి, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే ఎంజీఆర్

హిరమండలం, నవంబర్ 27 ప్రభాతవార్త



హిరమండలం మండలం మేజర్ పంచాయతీలో గల 3వ రైతు సేవ కేంద్రంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పాతపట్నం శాసనసభ్యులు మామిడి గోవిందరావు ప్రారంభించారు. అనంతరం ధాన్యం కొనుగోలుకు సంబంధించి అన్ని పరికరాలను మరియు తేమ కొలిచే యంత్రాన్ని, తూకం యంత్రాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అధికారులు ఏఓ గాయత్రి, టీడీపీ నాయకులు, ఎంపీపీ ప్రతినిధి టి.తిరుపతిరావు, జెడ్పీటీసీ పి.బుచ్చిబాబు, టీడీపీ నాయకులు లాడి శ్రీకృష్ణ, చింతాడ గిరి, సాహుకారి గోవిందరావు, ఎంపీటీసీ తట్ల శంకరరావు, యాళ్ల నాగేశ్వరరావు, ఎంపీడీఓ ఆర్.కాళీ ప్రసాదరావు, తహశీల్దార్ ఎన్.హనుమంతరావు, టీడీపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సోంపేట రైల్వే స్టేషన్ సమస్యలు పరిష్కరించాలి



కవిటి, నవంబర్ 27 ప్రభాతవార్త

సోంపేట రైల్వేస్టేషన్‌లో వినియోగదారుల కమిటీ సమావేశం అజయ్‌కుమార్ చీఫ్ కమర్షియల్ మేనేజర్ ఆధ్వర్యంలో జరిగింది. అందులో జెడ్‌ఆర్‌యుసిసి సభ్యుడు శ్రీనివాస్ పాల్గొని సోంపేట ఆర్‌ఎస్‌లో నీరు, విద్యుత్ సమస్యలు మీద ఇచ్ఛాపురం రైల్వేస్టేషన్‌లో టికెట్ బుకింగ్ కౌంటర్ వద్ద మెట్లు రైలింగ్ నిర్మాణం గురించి ప్రస్తావించారు. తక్షణమే ఈ సమస్యలు పరిష్కరించాలని కోరారు.

## బాధితునికి ఆర్థిక సాయం చేసిన రెయ్యి కుటుంబ సభ్యులు

సంతబొమ్మాళి, నవంబర్ 27 ప్రభాతవార్త



గోవిందపురం గ్రామానికి చెందిన నిరుపేద మర్ల సవరయ్య గుండె వ్యాధితో బాధపడుతూ ఇటీవల వైద్యులు రెండు స్టంట్స్ వేశారు. దీనితో ఆకుటుంబం పూట గడవని పరిస్థితి ఏర్పడింది. ఈ విషయం తెలుసుకున్న రెయ్యి వసంతరెడ్డి కుటుంబ సభ్యులు, సర్పంచ్ రామిరెడ్డి ఆ కుటుంబాన్ని ఆదుకోవడానికి ముందుకొచ్చారు. ఈ మేరకు రూ.11వేలు బాధిత కుటుంబ సభ్యులకు బుధవారం అందించారు. అలాగే అనారోగ్యం బారిన పడి ఇంటికే పరిమితం అయిన వల్లేవలస గ్రామానికి చెందిన కోటి అనే బాధితునికి రూ.5వేలుతో పాటు పది కిలోల బియ్యం అందించారు. ఈ ఆర్థిక సాయం అందించిన కార్యక్రమంలో రెయ్యి వసంతరెడిడ్డి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## సోషల్ మీడియాలో అసభ్యకర పోస్టులు పెడితే చర్యలు

సీతంపేట, నవంబర్ 27 ప్రభాతవార్త



సోషల్ మీడియాలో అసభ్యకర పోస్టులు పెడితే చర్యలు ఉంటాయని ఎస్సై అమ్మనరావు స్పష్టం చేశారు. బుధవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ సైబర్ మోసాల బారిన పడకుండా ఉండాలన్నారు. వీటిపై తల్లిదండ్రులు కూడా అవగాహన కల్పించాలన్నారు. గంజాయి వంటి చెడు అలవాట్లుకు లోను కాకుండా ఉండవల్సిన అవసరం ఉందన్నారు. ప్రిన్సిపాల్ సుశాంత్ జాన్, వైస్ ప్రిన్సిపాల్ వై.ప్రభాకరరావు తదితరులు పాల్గొన్నారు.



## నకిలీ పోలీసులు దారి దోపిడీ

కోటబొమ్మాళి, నవంబర్ 27 ప్రభాతవార్త

మండలం కన్నేవలస గ్రామ సమీపంలో వంశధార వంతెన వద్ద బుధవారం సాయంత్రం పోలీసునని చెప్పి ఇద్దరి వద్ద గుర్తు తెలియని వ్యక్తి దారి దోపిడీకి పాల్పడ్డాడు. మొదటిగా టైర్ పంక్చర్ కావడంతో పంక్చర్ వేసుకునేందుకు రాంగ్ రూట్‌లో వెళ్తుండగా ట్రాక్టర్‌ను ఆపి ఫైన్ కట్టాలని ట్రాక్టర్ డ్రైవర్ ధర్మాన అచ్యుతరావు వద్ద డిమాండ్ చేయడంతో తన వద్ద ఏమీ లేదని జేబులో వంద రూపాయలు మాత్రమే ఉందని నకిలీ పోలీసుకు ఇచ్చి అక్కడ నుంచి తప్పించుకున్నాడు. అలాగే కన్నేవలస రోడ్డులో గ్రామానికి సైకిల్‌పై వెళ్తున్న గ్రామానికి చెందిన రైతు పాగోటి కోదండరావును ఆపి నీ జేబులో ఉన్న పర్సును తీసి ఇమ్మని చెప్పగా పోలీసు కదా పరిశీలించి ఇస్తాడని అనుకుని పర్సును చూపించగా వరిచేనుకోసిన కూలీల కోసం తీసుకు వెళ్తున్న రూ.10వేలు నగదును పర్సులో నుంచి తీసుకుని ఖాళీ పర్సును కోదండరావు చేతిలో పెట్టి అక్కడ నుంచి తన స్కూటీలో వెళ్లిపోయాడు. పోలీసు అని చెప్పి తన పర్సును చేతిలో పెడితే నమ్మించి గొంతు కోశాడని కోదండరావు లబోదిబోమంటున్నాడు. ఈ విషయంపై కోదండరావు, ట్రాక్టర్ డ్రైవర్ పోలీసులకు సమాచారం ఇవ్వడంతో స్థానిక పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## ధాన్యం కొనుగోలు తక్షణమే చేపట్టాలి

ఆముదాలవలస, నవంబర్ 27 ప్రభాతవార్త



రైతుల వద్ద నుంచి ధాన్యాన్ని తక్షణమే కొనుగోలు చేయాలని ప్రభుత్వం ఈ దిశగా చర్యలు తీసుకోవాలని వైఎస్సార్‌సీపీ ఆమదాలవలస నియోజకవర్గ సమన్వయకర్త చింతాడ రవికుమార్ అన్నారు. బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందరభంగా ఆయన మాట్లాడుతూ రైతులు చాలా వరకు పంట కోతలు పూర్తి చేసి బస్తాలు పొలాల్లో పెట్టుకుని ఉన్నారని, కాని ప్రభుత్వం ఇప్పటి వరకు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించకపోవడం రైతులను నిర్లక్ష్యానికి గురి చేయడమేనని రవికుమార్ అన్నారు. ధాన్యం కొనుగోలు ప్రారంభించకపోవడంతో రైతులు తక్కువ ధరలకే దళారులకు అమ్ముకుంటున్నారని, అలాగే రేపటి నుంచి తుపాన్ ప్రభావం ఉండడంతో రైతులు ఆందోళనలో ఉన్నారని, వీటి వలన రైతులు తీవ్రంగా నష్టపోవల్సి వస్తుందని, దళారుల వలన డబ్బులు అందక తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుందని రవికుమార్ అన్నారు. వ్యవసాయ శాఖామంత్రి అచ్చెన్నాయుడు ఈ జిల్లాకు సంబంధించి వ్యక్తి అయినప్పటికీ ధాన్యం కొనుగోలు ఇంకా ప్రారంభించకపోవడం చాలా బాధాకరమని, తక్షణమే తగు చర్యలు తీసుకుని రైతాంగాన్ని ఆదుకోవాలని చింతాడ రవికుమార్ విజ్ఞప్తి చేశారు.

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి



సంతబొమ్మాళి, నవంబర్ 27 ప్రభాతవార్త

సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని నౌపడ ఎస్సై నారాయణస్వామి అన్నారు. మండలంలోని మర్రిపాడులో బుధవారం సంకల్పం కార్యక్రమంలో భాగంగా గ్రామస్తులకు సైబర్ నేరాలు, మాదక ద్రవ్యాలు వినియోగం పట్ల అవగాహన కల్పించారు. పెరుగుతున్న సాంకేతికను ఆసరాగా చేసుకుని కొందరు సైబర్ నేరాలకు పాల్పడుతున్నారన్నారు. ప్రతి ఒక్కరూ సైబర్ నేరాల పట్ల అవగాహన పెంచుకోవాలని అంతేగాక సైబర్ మోసాలకు గురి కాకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో వివరించారు. ఎక్కువ శాతం మొబైల్ ఫోన్ ద్వారానే సైబర్ నేరాలు జరుగుతున్నాయన్నారు అలాగే మాదక ద్రవ్యాల వినియోగం వైపు వెళ్తే జీవితాలు నాశనం అవుతాయని అన్నారు. ద్రవ్యాలకు దూరంగా ఉండాలని సూచించారు. గ్రామస్తులు, పోలీసులు పాల్గొన్నారు.

## తుపాన్ కారణంగా రైతులు అప్రమత్తంగా ఉండండి

వీరఘట్టం, నవంబర్ 27 ప్రభాతవార్త



అల్పపీడన ద్రోణితో వర్షాలు పడే అవకాశాలు ఉండవచ్చునని దీని కారణంగా రైతులు అప్రమత్తంగా ఉండాలని మండల వ్యవసాయ శాఖ అధికారి జక్కు సౌజన్య రైతులకు సూచించారు. బుధవారం మండలంలోని అడారు, బిటివాడ ఆర్‌ఎస్‌కె కేంద్రాలను సందర్శించిన అనంతరం రైతులతో మాట్లాడారు. ప్రస్తుతం నూర్పులు చేసి ఆరబెట్టిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు కేంద్రాల ద్వారా రైస్ మిల్లులకు తరలించాలని అలాగే పంట పొలాల్లో ఇప్పటికే వరి పంటను కోసినవాటిని కుప్పలుగా వేసుకుని భద్రపర్చుకోవాలని ఆమె సూచించారు. ధాన్యం తడవకుండా జాగ్రత్తలు తీసుకుని సురక్షిత ప్రాంతాల్లో భద్రపర్చుకోవాలని అన్నారు. అలాగే ప్రస్తుతం వాతావరణం బాగా లేని కారణంగా వరి కోతలను ఎవరూ చేపట్టవద్దని ఆమె అన్నారు.

## అంబరాన్నంటిన నక్షత్ర దీపారాధన



శ్రీకాకుళం, నవంబర్ 27 ప్రభాతవార్త

శ్రీకాకుళం విశాఖ ఏ కాలనీలో వేంచేసి యున్న శ్రీలక్ష్మి గణపతి దేవాలయంలో ఆలయ అర్చకులు బాల మురళి శర్మ ఆధ్వర్యంలో ప్రసాద్‌బాబు సహకారంతో నక్షత్ర దీపారాధన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు బాలమురళీ శర్మ స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ కార్తీకమాసం పర్వదినం సందర్భంగా సుమారు వంద మంది మహిళలచే నక్షత్ర దీపారాధన కార్యక్రమ నిర్వహించడం జరిగిందని తెలిపారు. అశ్విని నక్షత్రం మొదలు రేవతి నక్షత్రం వరకు 27 నక్షత్రములు దేవతలని ఒక్కొక్క దేవతకు ఒక్కొక్క దీపం చొప్పున 27 నక్షత్రములకు 27 దీపంలతో నక్షత్ర దీపారాధన అనే కార్యక్రమం నిర్వహించుకోవడం జరిగిందని తెలిపారు. ఈ నక్షత్ర దీపారాధన చేపట్టడానికి గల ముఖ్య కారణం ప్రతి ఒక్కరు జాతక రీత్యా 27 నక్షత్రములు అలాగే 12 రాశులు అలాగే 9 గ్రహాలు ఉంటాయని ప్రతి ఒక్కరికి జాతక రీత్యా వారి వారి దోషాలు నివృత్తి కొరకు ఈ నక్షత్ర దీపారాధన చేపట్టడానికి గల ముఖ్య కారణం అని అభిప్రాయం వ్యక్తం చేశారు. నక్షత్ర దీపారాధన కార్యక్రమంలో పాల్గొన్న మహిళలు మాట్లాడుతూ అతి పవిత్రమైన కార్తీక మాసం రోజుల్లో నక్షత్ర దీపారాధన నిర్వహించుకోవడం ఈ కార్యక్రమంలో పాల్గొనడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నామని మహిళలు వారి అభిప్రాయం వ్యక్తం చేశారు. నక్షత్ర దీపారాధన అనంతరం కార్తీకమాసం ప్రారంభం నుంచి నిర్వహిస్తున్న ఆకాశ దీపారాధన కార్యక్రమంలో అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని ఆకాశ దీపారాధన కార్యక్రమం చేపట్టారు. అనంతరం శివయ్యను దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అధిక సంఖ్యలో మహిళలు, ఆలయ కమిటీ సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్‌గా చక్రవర్తిరెడ్డి

ఇచ్ఛాపురం, నవంబర్ 27 ప్రభాతవార్త



నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్‌గా మాసుపత్రి చక్రవర్తిరెడ్డిని నియమించారు. ఈ మేరకు రాష్ట్ర పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలరెడ్డి ఉత్తర్వులు విడుదల చేశారు. రాష్ట్రంలో 14 అసెంబ్లీ నియోజక వర్గాలకు కోఆర్డినేటర్లను నియమించగా ఇచ్ఛాపురంనకు చక్రవర్తిరెడ్డిని నియమించారు. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేశారు. ప్రస్తుతం కేశుపురం ఎంపీటీసీగా కొనసాగు తున్నారు. తనకు పార్టీ ఇచ్చిన పదవిని బాధ్యతాయుతంగా తీసుకుని నియోజకవర్గంలో పార్టీ జెండా ఎగురవేసేందుకు పార్టీని బలోపేతం చేసి పూర్వ వైభవం తీసుకు వచ్చేందుకు కృషి చేస్తానని చెప్పారు.

## ప్రతి ఇంటికి వంద రోజులు పని కల్పించాలి



వీరఘట్టం, నవంబర్ 27 ప్రభాతవార్త

మండలంలోని ప్రతి ఇంటికి వంద రోజులు ఉపాధి పని కల్పించాలని ఎంపీడీఓ బి.వెంకటరమణ అన్నారు. స్థానిక వెలుగు కార్యాలయంలో బుధవారం క్షేత్ర సహాయకులు మరియు సాంకేతిక సిబ్బందితో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అలాగే సకాలంలో పల్లెపండుగ పనులను పూర్తి చేయాలని అనాఉ. 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను గుర్తించిన పనులకు అంచనాలు తయారు చేయాలని అన్నారు. ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏపిఓజి సత్యంనాయుడు, ఈసీ వి.కృష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## సబ్‌పోస్టాఫీసులో చోరీకి విఫలయత్నం

### రూరల్ పోలీస్‌స్టేషన్‌కు వంద మీటర్ల దూరంలో...

ఇచ్ఛాపురం, నవంబర్ 27 ప్రభాతవార్త



స్థానిక సబ్ పోస్టాఫీసులో మంగళవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి విఫలయత్నం చేశారు. పోస్టాఫీసు తాళాలు, తలుపులు పగులగొట్టి ట్రెజరీ తాళాలు పగులగొట్టి చోరీకి ప్రయత్నం చేశారు. అన్ని టేబుళ్లు, బీరువాలు, రికార్డులను చిందర వందర చేశారు. బుధవారం ఉదయం పోస్టాఫీసు సిబ్బంది తలుపు తెరిచే సరికి విషయం తెలుసుకుని పోలీస్‌స్టేషన్‌కు సమాచారం ఇచ్చారు. టౌన్ ఎస్సై చిన్నంనాయుడు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. క్లూస్ టీంకు సమాచారం ఇవ్వడంతో క్లూస్ టీం సిబ్బంది వచ్చి ఆధారాలు సేకరించారు. ఎటువంటి నగదు గాని, కంప్యూటర్లు, విలువైన వస్తువులు గాని చోరీకి కాకపోవడంతో సబ్ పోస్ట్‌మాస్టర్ జ్ఞానవతి ఫిర్యాదు చేయలేదని పోలీసులు తెలిపారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే ఎంజీఆర్

మెళియాపుట్టి, నవంబర్ 27 ప్రభాతవార్త



రైతులకు ఎలాంటి అన్యాయం జరగకుండా చూసేందుకు రాష్ట్ర ప్రభుత్వం రైతు సేవ కేంద్రాలు ద్వారా అత్యంత పారదర్శకంగా ధాన్యం కొనుగోలు చేసే ప్రక్రియకు శ్రీకారం చుట్టిందని స్థానిక ఎమ్మెల్యే మామిడి గోవిందరావు అన్నారు. నియోజకవర్గంలో ఐదు మండలాల్లో పీఏసీఎస్ ఆధ్వర్యంలో రైతు సేవ కేంద్రాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వారి అవసరాలను గుర్తించి రైతులు అభివృద్ధి చెందాలంటే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. దళారులు, మధ్యవర్తులు, మిల్లర్ల చేతిలో రైతులు నష్టపోకుండా గ్రామాల్లోని రైతు సేవ కేంద్రాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు తాము పండించిన పంటను విక్రయించేందుకు సరైన మార్గమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఓ కృష్ణమూర్తి, అధికారులు, స్థానిక నాయకులు, రైతులు పాల్గొన్నారు.


## ఆర్‌డబ్ల్యుఎస్ కార్యాలయం ముట్టడికి సిద్ధం



సీతంపేట, నవంబర్ 27, ప్రభాతవార్త

ఆర్‌డబ్ల్యుఎస్ కార్యాలయం ముట్టడికి ఆదివాసీలు సిద్ధం కావాలని ఆదివాసి గిరిజన సంఘం నాయకులు ఎం.లక్ష్మణరావు, బి.అప్పారావు, జె. శ్రీరాములు పిలుపు నిచ్చారు. పాలకొండ నియోజకవర్గంలో జలజీవన్ మిషన్ పథకం కింద ఇంటింటికి కొళాయి ద్వారా నీరు ఇచ్చేందుకు ప్రభుత్వం నాలుగు సంవత్సరాలు క్రితం నారా సంస్థకు పనులు అప్పగించారని నేటికి పూర్తి కాలేదని ఆరోపించారు. కాంట్రాక్టర్‌తో చేసుకున్న ఒప్పందం పూర్తి అయినప్పటికీ అగ్రిమెంట్ రెండుసార్లు పొడిగించారు. అయినప్పటికీ పనులు పూర్తి కాలేదని వీటిని దృష్టిలో పెట్టుకుని ఆర్‌డబ్ల్యుఎస్ కార్యాలయం ముట్టడి చేపట్టడం జరుగుతుందన్నారు. జలజీవన్ పథకం కింద వినియోగిస్తున్న పైపులు నాశిరకంగా ఉన్నాయని వీటిపై విచారణ చేపట్టాలని స్పష్టం చేశారు.

# శ్రీకాకుళం వార్త



## బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

కోటబొమ్మాళి, నవంబర్ 27 ప్రభాతవార్త



బాల్యవివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని మండల న్యాయ సేవా సంఘం అధ్యక్షురాలు, స్థానిక కోర్టు జూనియర్ సివిల్ జడ్జి బిఎంఆర్ ప్రసన్నలత అన్నారు. బుధవారం ఆమె స్థానిక జూనియర్ సివిల్ కోర్టులో కోర్టు సిబ్బంది, న్యాయవాదులతో బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేస్తామని వారితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాల్య వివాహాలు నేరమని, దీనిని నిర్మూలించడం మన అందరి బాధ్యత అని ఆమె తెలిపారు. ఆడ పిల్లలకు డిగ్రీ వరకు చదివించాలని ఆమె సూచించారు. అలాగే డిసెంబర్ 12వ తేదీన జరగనున్న జాతీయ లోక్‌అదాలత్‌ను న్యాయవాదులు, పోలీసులు, కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు, కోర్టు సిబ్బంది జలుమూరు, సంతబొమ్మాళి, కోటబొమ్మాళి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు పలు ప్రాంతాల్లో విద్యుత్ అంతరాయం

ఇచ్ఛాపురం, నవంబర్ 27 ప్రభాతవార్త

స్థానిక ఎలక్ట్రికల్ సబ్‌స్టేషన్ పరిధిలో మండలం, మున్సిపాలిటీ ప్రాంతాల్లో ఉదయం 8 నుంచి సాయంత్రం 5 వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు ఏఈ కిల్లి గోవిందరావు చెప్పారు. కార్జివీధి, గోర్జివీధి, హాస్పిటల్ రోడ్డు, ఉప్పలవీధి, మంగళవారం పేట, రథంవీధి, పంజావీధి, గొల్లవీధి, ఫకీరుపేట, వీకేపేట, చక్రపాణివీధి, రత్తకన్న, మండపల్లిలో ఎలక్ట్రికల్ లైన్ మరమ్మతు వర్క్‌లు జరుగుతుండడంతో విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు చెప్పారు.

## ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు : సీఐ

కొత్తూరు, నవంబర్ 27 ప్రభాతవార్త



ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించి వాహనాలు నడిపితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని అటువంటి వారిపై కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. బుధవారం మండల కేంద్రమైన కొత్తూరులో ఆయన వాహన తనిఖీలు చేపట్టారు. ముఖ్యంగా ట్రిబుల్ రైడింగ్ చేస్తున్న యువతపై ఆయన ప్రత్యేక నిఘా పెట్టారు. ఇందులో భాగంగా ఆయన ఎటువంటి పత్రాలు లేకుండా నడిపే వాహన చోదకులు, యువతపై ప్రత్యేక దృష్టి సారించారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించి వాహనాలు నడిపే వారిని గుర్తించి ఆయన జరిమానాలు విధించారు. అలాగే జరిమానాలు పెండింగ్‌లో ఉన్న వాహనాలు నడిపే వారిని పట్టుకుని తక్షణమే చలానా కట్టాలని డిమాండ్ చేశారు. అంతే కాకుండా మైనర్లకు వాహనాలు ఇచ్చే తల్లిదండ్రులపై చర్యలు చేపడతామని ఈ సందర్భంగా హెచ్చరికలు జారీ చేశారు. కార్యక్రమంలో కొత్తూరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ చింతాడ ప్రసాద్ వెంట పలువురు కానిస్టేబుళ్లు ఉన్నారు.

## ఆయుర్వేదంతో ఎన్నో లాభాలు



రేగిడి, నవంబర్ 27 ప్రభాతవార్త

ఆయుర్వేదంతో ఎన్నో లాభాలని వైద్యాధికారి సునీల్‌కుమార్ అన్నారు. దేశ్‌కా ప్రకృతి పరీక్షన్ అభియాన్ బుధవారం ఉదయం 10 గంటలకు కేంద్ర ప్రభుత్వం రూపొందించిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అలాగే ఆయుష్ డిపార్ట్‌మెంట్ సలహా మేరకు రేగిడి ఆముదాలవలస మండలం ఖండ్యం గ్రామంలో ప్రభుత్వ ఆయుర్వేద వైద్యాధికారి ఎం.సునీల్ కుమార్ ఆధ్వర్యంలో ప్రకృతి పరీక్షలు అనే యాప్‌ను గ్రామస్తులచే డౌన్‌లోడ్ చేయించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి సునీల్‌కుమార్ మాట్లాడుతూ ఆయుర్వేదం ప్రకారం ప్రతి వ్యక్తి శరీర నిర్మాణం ప్రత్యేకమైనదని, ఈ యాప్ ప్రతి వ్యక్తి శరీర ధర్మ స్వభావాన్ని వాత, పిత్త, కఫ గుర్తించి ఆ వివరాల ఆధారంగా ఆరోగ్య స్థితి గతులను మరియు జీవనశైలి విధానాన్ని పొందుపరుస్తుందన్నారు. ఆయుర్వేదం ద్వారా ప్రజల ఆరోగ్య సంరక్షణకు ఇది కలిగి ఉండేలా ప్రాధాన్యతను పొందిందన్నారు. దేశ్‌కా ప్రకృతి పరీక్ష అభియాన్, ప్రతి వ్యక్తి యొక్క శరీర ధార్మిక స్వభావాన్ని అంచనా వేయడంలో సహాయపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సచివాలయ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## దుమ్ము రేపుతున్న రాజాం, పాలకొండ రహదారులు

### పట్టించుకోని మున్సిపల్ యంత్రాంగం

రాజాం,నవంబర్ 27 ప్రభాతవార్త



పట్టణంలో రాజాం నుంచి పాలకొండ వెళ్లే రహదారులు రోడ్డు విస్తరణ పనులు జరుగుతున్న తరుణంలో అటుగా వాహనదారులు వెళ్తున్న సమయంలో రహదారుల్లో నుంచి వెలువడుతున్న దుమ్ము దూళితో నానా ఇబ్బందులకు గురవుతున్నామని వాపోతున్నారు. ఈ విధంగా దుమ్ము దూళి వెదజల్లడంతో ఊపిరితిత్తులు సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉందని స్థానికులు ఆవేదన చెందుతున్నారు. తక్షణమే మున్సిపల్ అధికారులు స్పందించి దుమ్ము, దూళి చెలరేగకుండా నీళ్ల ట్యాంక్ సహాయంతో రహదారులను తడిపే ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.



## జాబ్‌మేళా పోస్టర్ ఆవిష్కరణ

ఆముదాలవలస, నవంబర్ 27 ప్రభాతవార్త

మండలంలో దన్నానపేట గ్రామం సమీపంలో గల ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో నవంబర్ 29వ తేదీన నిర్వహించబడుతున్న జాబ్ మేళా పోస్టర్‌ను ఎమ్మెల్యే కూన రవికుమార్ బుధవారం ఆవిష్కరించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ఈ జాబ్‌మేళాలో ఐదు బహుళ జాతి ప్రైవేట్ సంస్థలు ఇంటర్వ్యూలు నిర్వహిస్తారు. ఈ అవకాశాన్ని నియోజకవర్గంలో ఉన్న పదవ తరగతి నుంచి పీజీ వరకు విద్యారహత కలిగిన నిరుద్యోగ యువత సదివనియోగం చేసుకోవాలని సూచించారు.

## ఏఎస్‌సిఐ అర్ధ వార్షిక ఫిర్యాదుల నివేదిక 2024-25 వెల్లడి

టెక్కలి, నవంబర్ 27 ప్రభాతవార్త

రియల్ ఎస్టేట్, అఫ్‌షోర్ బెట్టింగ్ రంగాలలో తప్పుదోవ పట్టించే, చట్ట విరుద్ధ ప్రకటనల గణనీయ ఉనికిని వెల్లడిస్తూ 2024-25 అర్ధ వార్షిక ఫిర్యాదుల నివేదికను అడ్వర్టైజింగ్ స్టాండర్డ్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (ఎఎస్‌సిఐ) విడుదల చేసింది. ఏప్రిల్ 2024 మధ్య కాలంలో ఏఎస్‌సిఐ 4016 ఫిర్యాదులను సమీక్షించింది. 3031 ప్రకటనలను పరిశోధించింది. సమీక్షించడానికి ఈ ప్రకటనల్లో 98 శాతం వాటికి కొంత సవరణ అవసరం. డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లపై ఏఎస్‌సిఐ నిరంతర నిఘాలో మొత్తం 2830 ప్రకటనలు ప్రాసెస్ చేయబడ్డాయి. ఇది మొత్తం స్వీకరించిన యాడ్‌లలో 93 శాతం మొత్తానికి ప్రాతినిధ్యం వహిస్తోంది. పరిశోధించిన ప్రకటనలలో 2087 ప్రకటనలు చట్టాన్ని ఉల్లంఘించాయి. వీటిలో 1027 ఎఎస్‌సిఐ, మహారాష్ట్ర రియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ అథారిటీ (మహారెరా) మధ్య జరిగిన అవగాహన ఒప్పందం ప్రకారం మహారెరాకి నివేదించబడ్డాయి. అక్రమ బెట్టింగ్‌ను ప్రోత్సహించే మరో 890 ప్రకటనలు సమాచారం మరియు ప్రసార మంత్రిత్వ శాఖ (ఎంఐబి)కి నివేదించబడ్డాయి. డ్రగ్స్ అండ్ మ్యాజిక్ రెమెడీస్ (డిఎంఆర్) చట్టాన్ని ఉల్లంఘిస్తూ రూపొందిన 156 ప్రకటనలు ఆయుష్ మంత్రిత్వ శాఖకు నివేదించబడ్డాయి. మద్యాన్ని నేరుగా ప్రచారం చేసే 10 ప్రకటనలు మరియు డీప్ ఫేక్‌లకు సంబంధించి మరో నాలుగు ప్రకటనలు ఎంఐబికి నివేదించబడ్డాయి.

## భారతదేశపు మొట్టమొదటి డ్రాగన్ ఎలైట్ ఫ్లాగ్ షిప్‌తో రియల్‌మీ జీటి 7 ప్రో

గార, నవంబర్ 27 ప్రభాతవార్త

రియల్‌మీ యువతలో అత్యంత పేరు గాంచిన బ్రాండ్. చాలా రోజుల నుంచి ఎదురు చూస్తున్న రియల్‌మీ జీటీ 7ప్రోని భారతదేశపు చిప్‌సెట్‌తో పరిచయం చేసింది. పుట్టిందే అధిగమించడానికి అనే గమ్యంతో జీటీ డిజైన్ చేయబడింది. ఇది ఎక్కడా చూడని పనితీరును అందిస్తుంది. రియల్‌మీ జీటీ 7 అనేది ఎక్కడా చూడని పరికరం. అది పరిశ్రమ వివిధ మొదళ్లను మెరుగుపరుస్తుంది. భారతదేశంలో స్నాప్ డ్రాగన్ 8 ఎలైట్ ఫ్లాగ్ షిప్ చిప్సెట్ ఫీచర్‌ని అందించే మొదటి పరికరం ఇది. పనితీరుకు కొత్త ప్రమాణాలను సెట్ చేస్తోంది అది ఆన్‌టు స్కోర్‌తో 3 మిలియన్ల మందికి మెరుగైన పనితీరుతో నిలుస్తోంది. ఫోటోలు తీసుకోవాలని అనుకునే వారికి సోనీ ఐఎంఎక్స్ 882 పెరిస్కోప్ కెమెరాతో వస్తోంది. పరిశ్రమలో మొదటి ఏఐ కింద ఫోటోగ్రఫీ మోడ్‌ను అందిస్తుంది. వినియోగదారులు నీరు కింద కూడా ఆకర్షణీయమైన చిత్రాలను తీసుకునే విధంగా చేస్తోంది.

28- 11pg 9 chel.qxd:28- 11pg 9 chel.qxd 1/1/02 7:07 AM Page 1



# యక్షగానానికి పుట్టినిల్లు ..



**యక్షగానానికి పుట్టినిల్లు మా ఇల్లు.. శ్రద్ధ, ఆసక్తి ఉంటే అసాధ్యాలనూ సుసాధ్యం చేయొచ్చు.ప్రియంక కె.మెహనే అందుకు నిదర్శనం. తండ్రిని కాదనలేక జానపద కళను నేర్చుకోవడం మొదలుపెట్టిన ఆమె ఇప్పుడు గురువుగా మారి భావితరాలకు ఆ విద్యను అందిస్తోంది. ఆమె ప్రయాణంలో విశేషాల్ని చెప్పుకొచ్చారిలా..**

యక్షగానానికి పట్టుకొమ్మ అయిన దక్షిణ కర్ణాటక, ఉడుపి జిల్లా సాలిగ్రామం మాది. అంతరించిపోతున్న జానపద నృత్యకళల్ని కాపాడుకోవాలనుకునే వారిలో మా నాన్న మోహన్ ఒకరు. పూర్వికుల నుంచి తాను నేర్చుకొన్ని కళ పట్టణాలకూ విస్తరించి, ప్రజాదరణ పొందాల తపించేవారు. అందుకే కుటుంబంతో సహా బెంగళూరు వచ్చారు. యక్ష దేగుల అనే సంస్థను స్థాపించి, ఊరి నుంచి 20, 30 మంది కళాకారులను రప్పించి వారితో ప్రదర్శనలు ఇప్పించేవారు.

వాళ్లంతా నాన్న వయసు వాళ్లే మా తరవాత ఈ కళ పరిస్థితి ఏమిటి? కొత్తవాళ్లెవరూ నేర్చుకోవడానికి ముందుకు రావడం లేదు అని నాన్న నాకూ, అక్కకి నేర్పించారు. అప్పటివరకూ ఇది మగవాళ్లు మాత్రమే ప్రదర్శించే కళారూపం. దీంతో ఆడపిల్లలతో వీధి బాగోతాలు ఆడిస్తావా అని తిట్టినవాళ్లే ఎక్కువ. అవేమీ లెక్కచేయలేదు నాన్న. దాంతో ఎనిమిదేళ్ల వయసు నుంచి యక్షగానం నేర్చుకోవడం మొదలు పెట్టాను.

**ఆరోజుని మరచిపోలేను..** మమ్మల్ని చూసి ఇరుగుపొరుగు పిల్లలు ఆసక్తి చూపించారు మా మొదటి ప్రదర్శన మేళాలోకూ ఇవ్వబోతున్నామని చెప్పారు. ఆరోజుని ఎప్పటికీ మరచిపోలేను. భయంగా ఉన్న నన్ను చూసి వేదిక ఎక్కించలేదు. కానీ అక్కతో జతగా చేయాల్సిన వాళ్లు రా నన్ను వెళ్లమన్నారు. ఆ రోజు మా ప్రదర్శనకు వచ్చిన ప్రశంసలే యక్షగానం పై నాకు ఇష్టాన్ని పెంచాయి. లోతుగా తెలుసుకోవాలనిపించేలా చేశాయి. దానికొత్త గాథలు, మెలకువలు నేర్చుకోవడంపై ఆసక్తి చూపించాను. పదోతరగతి పూర్తయ్యేసరికి మా గ్రూప్ దాదాపు 3000 ప్రదర్శనలు ఇచ్చింది. చదువుతున్నప్పుడు మా లెక్చరర్ ఒకరు కళాశాలలో నాతోటివారికి యక్షగానం నేర్పాల్సిందిగా ఉన్నారు. పెద్ద పరీక్షే ఎదురైంది అనుకుంటూ సందేహంగానే మొదలుపెట్టాను. కానీ సంవత్సరం అయ్యేసరికి ఒక మహిళా గ్రూప్ తయారుచేశాఖి అనే ప్రియాంక యక్షగానం నేర్పించే అతికొద్దిమంది గురువుల్లో ఒకరు. దాదాపు రెండు వేల మందికి ఈ కళను నేర్పించారు. 7000లకు పైగా ప్రదర్శనలు ఇచ్చారు. కళాకారిణిగా ప్రియాంక. సుభద్ర, అభిమన్యు, ద్రోణ వంటి స్త్రీ పురుష పాత్రల్లో ప్రేక్షకులకు సుపరిచితురాలు. జానపదం అంటే పురాణాలు, భక్తి గాథలకే పరిమితం కాకూడదని భావించేవారిలో ఈమె కూడా ఒకరు. కళ ఏదైనా మనుగడ కోల్పోయేది నూతనవడులను అందిపుచ్చుకోకపోవడం వల్లనే అని ప్రియాంక భావిస్తున్నారు. అందుకే లాక్ డౌన్ తర్వాత స్థానిక ప్రభుత్వం కోరిక మేరకు గ్రామాల్లోకి వెళ్లి వాక్సినేషన్ పై యక్షగానం ద్వారా అవగాహన కల్పించారు. పన్నులు కట్టడం, శానిటేషన్, బాలికల విద్య, ఆరోగ్యం ఇతర విషయాలపై తనదైన శైలిలో ప్రదర్శనలు ఇచ్చారు. యక్షగానానికి తన ఇల్లే పుట్టినిల్లుగా భావిస్తున్నా తండ్రి కోరికనే తన ఆశయంగా మలుచుకుని ముందుకు సాగిపోతోంది ప్రియాంక. ▫

# కోటి ఉద్యోగాలు చూపించాలన్న కల..



తనకొచ్చిన ఉత్తరాలన్నీ తిరగేస్తున్నారు **డాక్టర్ కల్పనా శంకర్!** వాటిలో ఓ శుభలేఖ కనిపించిందావిడకి తెరిచి చూస్తే... అందులో ఓ నోట్ కూడా ఉంది. నేను, మా అమ్మ మీకు తప్పక రుణపడి ఉంటాం...“ అంటూ సాగిందది. దాన్ని చూడగానే ఆవిడ కళ్లల్లో నీళ్లు. అసలు ఇలాంటి మాటలు కల్పనకు కొత్తేమీ కాదు. కానీ విన్న ప్రతిసారీ తెలియని ఆత్మసంతృప్తి. ఇంతకీ ఈవిడెవరు? ఇదంతా ఎందుకు....

**ఆవిడ ప్రయాణాన్ని చదవాల్సిందే!** న్యూక్లియర్ ఫిజిక్స్లో శాస్త్రవేత్త విమెన్డీస్పైనా పిహెచ్డి చేశాక ఎంబిఎ చేశారు కల్పనా శంకర్. స్వస్థలం చెన్నై. చదువయ్యాక తొలి ఉద్యోగం క్యాన్సర్ డిగ్రీలో వచ్చింది. చేరిన తొలిరోజే రేడియో థెరపీ తన గమ్యం కాదనిపించింది. నలుగురికి సాయపడాలన్న తన లక్ష్యం నెరవేరదు అనుకున్న ఆమె... తరువాత విమెన్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌లో మానిటరింగ్ అండ్ ఇవాల్యూషన్ ఆఫీసర్‌గా చేరారు. తమిళనాడు వరల్డ్ బ్యాంక్ పావర్టీ ఎరాడికేషన్ ప్రాజెక్ట్ పనిచేశారు. భర్త కలెక్టర్. సాయం కోరుతూ ఎంతోమంది ఆయన వద్దకు రావడం గమనించిన కల్పన అప్పుడే పథకాలు అట్టడుగు వర్గాలవారికి చేరడం లేదని అర్థమైందావిడకి పేదలకి సాయం చేయాలనుకుని వాళ్ల గురించి తెలుసుకోవడం మొదలు పెట్టారు.

**తల్లిదండ్రులూ అడ్డుపడ్డారు:** ఓసారి కాంచీపురం వెళ్లారామె. 40వేలకు పైగా నాయకులు వేలమగ్గాలు ఆమెను ఆకర్షించాయి. ఆ వైభవానికీ, పట్టుచీరల అందానికి సంతోషించే ఎన్నో చిట్టిచేతులు వాటిని తీర్చిదిద్దడానికి శ్రమిస్తున్నాయని తెలిసిందామెకు. నిండా పదేళ్లు లేని పిల్లలూ మగ్గాలతో కుస్తీపడుతున్నారు. స్థిరాదాయం లేని కుటుంబాలన్నీ వీళ్లపైనే ఆధారపడుతున్నాయి. అలాగైనా వాళ్ల కడుపు నిండుతుందని తల్లిదండ్రుల ఆశ. కానీ వాళ్ల బాల్యం ఛిద్రమవుతోందని మర్చిపోయారు అంటారు. కల్పన. అప్పుడే వీళ్లకు సాయపడదా తీసుకుంటున్న వ్యాపారవేత్త డాక్టర్ పెర్సీ బార్నెవిక్తో పరిచయమైందావిడకి ఆయన ఐక్యసమితిలో అగ్రికల్చరల్ డెవలప్మెంట్ ఫండ్ అడ్మిషన్ స్పెషలిస్ట్, కాంచీపురంలో పిల్లలను వెట్టిచాకిరి నుంచి బడివైపు నడిపించాలన్నదే ఆయన ఆశ. దీనితో బార్నెవిక్తో కలిసి 2004లో ‘హ్యాండ్ ఇన్ హ్యాండ్’ కల్పన. పిల్లలకు కౌన్సెలింగ్ ఇచ్చి. ఒప్పించి బడికి పంపడం మొదలు పెట్టారు. పనివాళ్లు వెళ్లిపోతున్నారని యజమానులు, ఆదాయం పోతోందని తల్లిదండ్రులూ అడ్డుపడ్డారు. ఉపాధి చూపిస్తే కానీ పిల్లలను బడులకు పంపమన్నారు. కల్పనకు పెద్ద సమస్యే కానీ ఉపాధితో మరింతమంది జీవితాలను మెరుగుపరుచుకోవచ్చు అనుకున్నారామె. దీంతో మహిళలకు కుట్టుపని, యువతకు నైపుణ్య శిక్షణ



ఇప్పించారు. ఉద్యోగాలు చూపించడమే కాదు... మహిళలకు చిన్నమొత్తాల్లో లోన్లు ఇప్పించి, సొంతంగా వ్యాపారాలు చేసుకునేలా ప్రోత్సహించారు. పొదుపు, బ్యాంకింగ్ విషయాలనూ నేర్పిస్తున్నారు. పిల్లలు కోసం రెసిడెన్షియల్ స్కూలు ప్రారంభించి ఉచిత విద్యను అందిస్తారు. ‘మహిళలు తమ కాళ్లపై తాము నిలబడాలి, పిల్లలు చదువుకు దూరమవొద్దు అనుకున్నాం. వాళ్లలో మార్పు తేవడానికి నిరంతరం కౌన్సిలింగ్ చేశాం. కాబట్టి ఇటుక బట్టీలో పనిచేసే అమ్మాయిప్పుడు కేంద్రం నుంచి పురస్కారం. అందుకుంది. పదితో చదువు మానేసిన అమ్మాయి ఉన్నత చదువులు చదువుతోంది. బేకరీ ఉత్పత్తులు, బల్బుల తయారీల్లో రాణిస్తున్నవారు ఇంకా ఎందరో వాళ్లంతా మంచి మార్కులు సాధించామన్నా, వ్యాపారాల్లో రాణిస్తున్నామన్నా తెలియని సంతృప్తి అనే కల్పనకి దేశీయంగానే కాదు విదేశాల నుంచి దాతలు ఇస్తున్నారు. తన కృషితో 22 లక్షల మంది మహిళలకు సాయం చేశారీమె. 15లక్షల మంది అమ్మాయిలకు ఉద్యోగాలు చూపిస్తున్నారు. వేలమంది విద్యార్థులను బడిబాట పట్టించారు. ఈ ప్రధాని ప్రశంసలు, నారీశక్తితోపాటు జాతీయ, అంతర్జాతీయ అవార్డులెన్నో అందుకున్నారు. హ్యాండ్ ఇన్ హ్యాండ్ సేవలు కొలంబియా, బ్రెజిల్, దక్షిణాఫ్రికా, మయన్మార్ వంటి దేశాలకూ విస్తరించాయి. కోటి ఉద్యోగాలను చూపించాలన్నది ఆమె కల. ▫

# తామర కురులకు ఆభరణమాయె!

స్వచ్ఛతకూ, పవిత్రతకూ ప్రతిరూపం పద్మం. పురాణాల్లో పూల గురించి ఎన్నో వర్ణనలు ఉన్నాయి. వాటిల్లో దీనిది విశిష్ట స్థానం. దీన్నే తామర, పంకజ, నీరజ, వారిజ... అని కూడా పిలుస్తారు. ఇది మన జాతీయ పుష్పం కూడా, కొలనుల్లో అందంగా కొలువుదీరిన కమలాలు మనసుని మురిపిస్తాయి. లక్షీ మ్రనివాసంగా పేరొందుతూ... ఆధ్యాత్మిక సౌరభాలనూ వెదజల్లుతుంది. అందుకే, పండగలు, పూజల్లో వీటికి ప్రత్యేక స్థానం. గత కొన్నాళ్లుగా శుభకార్యాల అలంకరణలోనూ విరివిగా కనిపిస్తున్నాయి. ఇప్పుడు తాజాగా అమ్మాయిల స్టైల్ స్టేట్‌మెంట్‌లో భాగమైపోయాయి. అదెలాగంటారా? ‘జుట్టున్నమ్మ ఎన్ని కొప్పులైనా పెడుతుంది. కొప్పున్నమ్మ ఎన్ని పువ్వులైనా ముడుస్తుంది’ అన్న సామెత గుర్తుంది కదా! దాన్నే అనుసరిస్తోంది ఈతరం. తామర పూలు, రేకలు, మొగ్గలు... అన్న తేడా లేకుండా ప్రస్తుతం అందంగా జడలో తురిమేస్తున్నారు. ముడికి నయా ఆభరణంగా పెట్టేస్తున్నారు. మీరూ ప్రయత్నించాలంటే... ఓసారి చూసేయండి!

ఫ్యాషన్ ఫ్యాషన్















# రింగుల జుట్టు ఒత్తుగా ..



అమ్మాయిల అందాన్ని రెట్టింపు చేస్తుంది. కానీ, కర్లీ హెయిర్ కొన్ని కష్టాలనూ తెచ్చిపెడుతుంది. అది చిక్కులు పడితే.. సరిచేయడానికి చాలా సమయం పడుతుంది. దువ్వెన వాడితేనేమో జుట్టు తెగిపోతుంది, రాలి పోతుంది. కొన్ని చిట్కాలు పాటిస్తే.. రింగుల జుట్టు ఆరోగ్యంగా ఉంటుంది. రింగుల జుట్టుకు రక్షణ..రింగుల జుట్టు.. ఒత్తుగా కనిపిస్తుంది. అమ్మాయిల అందాన్ని రెట్టింపు చేస్తుంది. కానీ, కర్లీ హెయిర్ కొన్ని కష్టాలనూ తెచ్చిపెడు తుంది. అది చిక్కులు పడితే.. సరిచేయ డానికి చాలా సమయం పడుతుంది. దువ్వెన వాడితేనేమో జుట్టు తెగిపోతుంది, రాలి పోతుంది. కొన్ని చిట్కాలు పాటిస్తే.. రింగుల జుట్టు ఆరోగ్యంగా ఉంటుంది. వెంట్రుకలు తడిగా ఉన్నప్పుడు దువ్వుకోకపోవడమే మంచిది. తడి ఉన్నప్పుడు చిక్కుబడితే విప్పడం చాలా కష్టం. దువ్వెనను వాడితే.. వెంట్రుకలు తెగిపోవడం, రాలిపోవడం లాంటి సమస్యలు ఎదురవుతాయి. షాంపూ చేయడానికి ముందే వెంట్రుకలకు నూనెను పట్టించి, బాగా మసాజ్ చేయాలి. కొబ్బరి లేదా ఆవ నూనెలు వాడటం వల్ల జుట్టు మందంగా మారుతుంది. వెంట్రుకలను వదులుగా చేస్తాయి.జుట్టు ఎక్కువగా చిక్కులు పడటానికి కారణం.. వెంట్రుకలు పొడిబారడం. జుట్టులో తేమ లేకుంటే.. నిర్జీవంగా, సుడులు సుడులుగా అల్లుకుపోతుంది. ఇలాంటి సమస్య ఉన్నవారు మాయిశ్చరైజింగ్, ఆయిల్ బేస్డ్ షాంపూలను వాడాలి. షాంపూ చేసిన తర్వాత కండీషనర్‌ను ఉపయోగించడం వల్ల జుట్టు మృదువుగా మారుతుంది. షాంపూలతో ఇబ్బంది అనుకుంటే.. బియ్యం కడిగిన గంజి నీటిని ఉపయోగించినా మంచి ఫలితం ఉంటుంది.పొడి జుట్టు సమస్యను హెయిర్ మాస్క్ సమర్థంగా నివారిస్తుంది. పెరుగుతేనె కలిపి ఇంట్లోనే హెయిర్ మాస్క్ తయారుచేసుకోవచ్చు. ఈ మాస్క్‌లు జుట్టును మృదువుగా, బలంగా మారుస్తాయి. ▫

## చెలి చిట్కా

- దువ్వెన పచ్చి సొరకాయ రసం తల్లి పాలతో సమానం.
- టిబి వ్యాధి గల వారికి సొరకాయ రసాన్నిస్తే దగ్గుతగ్గి బరువు పెరుగుతారు.
- పచ్చిసొరకాయ రసంలో కొద్దిగా తేనెకలిపి తీసుకుంటే కడుపులో మంట తగ్గటమే కాకుండా గొంతు సంబంధ బాధలు కూడా తగ్గుతాయి. ▫

# మరణ భయం ఓ రుగ్మతే !

వ్యథ



**ఎన్.బి.సుధాకర్‌రెడ్డి**
**సైకాలజిస్టు**

ప్రశ్న: నన్ను మరణ భయం వెంటాడుతోంది. మరణం తప్పదని తెలుసు అయినా అకాల మరణం సంభవిస్తుందనే ఆందోళన నన్ను వేదిస్తోంది. ఆ భయాన్ని జయించడానికి గంటల తరబడి ధ్యానం చేసినా మార్పు రావడం లేదు. నెల క్రితం యముడు. మా ఇంటి ద్వారం ముందు కూర్చున్నట్టు కల వచ్చింది. ఉలిక్కి పడి నిద్రలేచి నీళ్ళు తాగి పడుకున్నాను. కొద్ది సేపటికి ఊపిరి తీసుకోవడం చాలా కష్టం అయ్యింది. శరీరమంతా చెమట పట్టింది. చేతులు చల్లబడ్డాయి, పెదాలు తడారిపోయాయి. అతి కష్టం మీద లైటు వేసి మా వారిని నిద్రలేపాను. ఆయన నా పరిస్థితి వెంటనే డాక్టర్ వద్దకు తీసుకెళ్ళారు. ఆయన సెలైన్ పెట్టి ఏవో మందులు ఇచ్చారు. కొద్దిసేపటికి నిద్రపట్టింది. ఆ రాత్రికి అక్కడే ఉండి ఉదయం ఇంటికి వెళ్ళాము. అయినా ఆ భయం నన్ను వెంటాడుతున్నది. నాకు చిన్నతనం నుంచి దైవభక్తి ఎక్కువ. అలాగే ఆరోగ్యం పట్ల చాలా జాగ్రత్తలు పాటిస్తాను.కొద్ది వయస్సు వచ్చిన తరువాత నాలో కొన్ని ఆధ్యాత్మిక శక్తులు కనిపిం చాయి. గుడికి వెళ్ళి దేవుని దర్శించుకున్న సమయంలో కొద్దిపాటి పూనకం వస్తుంది. అలాగే ఎక్కడైనా డప్పులు వాయించ డం వినిపిస్తే కూడ శరీరంలో వైబ్రేషన్స్ వస్తాయి. పెళ్లయిన తరువాత కూడ ఈ లక్షణాలు కొనసాగుతున్నాయి. నా పరిస్థితి తెలిసిన ఒక గురువునాకు మంత్రోపదేశం చేశారు. అప్పటి నుంచి ప్రతి నిత్యం మంత్రం జపించడం అలవాటు చేసుకున్నాను. నా వయస్సు 50 ఏళ్ళు. ఎం.ఎ చదివాను 25 ఏళ్ళ వయసులో పెళ్లయింది. ఇద్దరు పిల్లలు ఉన్నారు. మావారు గెజిటెడ్ అధికారి. నేను గృహిణిగా ఉంటూ ఇంటి వ్యవహారాలు చూస్తూం టాను. అయితే ఈ మరణం భయం వల్ల నా దినచర చర్యలకు ఇబ్బంది కలుగుతున్నది. నిద్రలేమి, ఆందోళన వల్ల తిక్క తిక్కగా ఉంటోంది. రోజు ఈ మానసిక వ్యథ భరించడం కంటే చావడం మేలనిపిస్తోంది. ఈ విషయాలు చర్చించినపుడు నా స్నేహితురాలు కౌన్సెలింగ్ తీసుకోమని సలహా ఇచ్చింది. నా సమస్య మంచి బయటపడే మార్గం చెప్పండి .- ఒక సోదరి, శ్రీకాకుళం.



జవాబు : అమ్మా మీరు చాల రోజులనుంచి మానసిక సమస్యలతో బాధపడుతున్నారని భావించాలి. పరిసరాల ప్రభావం వల్ల మీరు అతి జాగ్రత్తలు పాటించడం అలవాటు చేసుకున్నట్టు ఉన్నారు. అలాగే ఆధ్యాత్మిక పేరుతో లేని శక్తులు ఉన్నట్టు ఊహించుకున్నారు. గుడిలో దేవుని దర్శించుకున్న సమయంలో పూనకం రావడం ఒక మానసిక రుగ్మతగానే భావించాలి. అలాగేన డబ్బుల శబ్దం వినిపించినపుడు మీలో వచ్చే మార్పులు కూడ అందులో భాగమే. ఈ ససమ్యలకు ఆలోచనల్లో లోపం, నాడీ సమస్యలు కారణంగా చెప్పవచ్చు. యవ్వన దశనుంచి మీలోఉన్న లోపాలను శక్తులుగా భావించి పెంచి పోషించుకున్నారు. ఇప్పుడు మిమ్మల్ని వెంటాడు తున్న మరణ భయం కూడ రుగ్మతే అన్న విషయం గుర్తించండి. మీ సమస్య కొంత తీవ్రంగా ఉన్నందున కౌన్సిలింగ్‌తో పాటు చికిత్స అవసరం. ముందు మీకు దగ్గరలో ఉన్న సైకాలజిస్టును సంప్రదిం చండి. ఆయన సూచనలు పాటిస్తే క్రమంగా సమస్య తగ్గుముఖం పడుతుంది. అవసరం అయితే ఆయన సలహా తీసుకుని సైకియాసరటిస్టును కలసి చికిత్స చేయించుకోండి. కాగా గంటర తరబడి ధ్యానం చేయడం వల్ల మానసిక రుగ్మతలు తగ్గుతాయన్న గ్యారంటీ లేదని గుర్తించండి. మొదట మీ దృక్పథం ఆలోచనా విధానాలు మార్చుకోండి. ఒంటరిగా ఉండకుండా నలుగురి మధ్య ఉండటానికి ప్రయత్నం చేయండి. సమతుల ఆహారం, వ్యాయామాలకు సమయం కేటాయించండి. దాంపత్య జీవితానికి ప్రాధాన్యత ఇవ్వండి. ▫


# పండ్ల ముక్కలు రంగు మారొద్దంటే ..



**సాధారణంగా యాపిల్ లాంటి కొన్ని పండ్లను** కోసినప్పుడు ఆ పండ్ల ముక్కలు రంగు మారుతాయి. అలా రంగు మారకుండా ఉండాలంటే కొన్ని చిట్కాలు పాటించాలి. పండ్లు కోసినప్పుడు రంగు మారడానికి కారణం ఆక్సిడేషన్ ప్రక్రియ. ఈ ఆక్సిడేషన్ ప్రక్రియ జరగకుండా నిలువరించగలిగితే పండ్ల ముక్కలు రంగు మారకుండా ఉంటాయి. చిట్కాలు.. పండ్లను నీళ్ల మధ్యలో ఉంచి కోసినట్లయితే ఆక్సిడేషన్ ప్రక్రియను ఆపవచ్చు. దీనివల్ల పండ్ల ముక్కలు బ్రౌన్ రంగులోకి మారకుండా తాజాగా కనిపిస్తాయి. అదేవిధంగా కోసిన పండ్ల ముక్కలను అల్లం ద్రావణంలో వేస్తే కూడా రంగు మారకుండా ఉంటాయి. అల్లంలో ఉండే సిట్రిక్ యాసిడ్ ఆక్సిడేషన్ ప్రక్రియను నిలిపివేస్తుంది. ఒక బౌల్‌లో కొంచెం ఉప్పు వేసి అందులో పండ్ల ముక్కలను వేసి బాగా కలుపాలి. ఒక నిమిషం తర్వాత నీటితో శుభ్రం చేసి పక్కన పెట్టుకుంటే అవి రంగు మారకుండా ఉంటాయి. గోరు వెచ్చని నీటిలో ఒక టేబుల్ స్పూన్ తేనె వేసి కలుపాలి. అందులో పండ్ల ముక్కలను వేసి, 30 సెకన్ల తర్వాత బయటకు తీయాలి. ఇలా చేస్తే సుమారు 8 గంటలపాటు పండ్ల ముక్కలు రంగు మారకుండా తాజాగాకనిపిస్తాయి. ఒక బౌల్‌లో నీళ్లు పోసి ఒక స్పూన్ నిమ్మరసం వేసి బాగా కలుపాలి. తర్వాత దానిలో పండ్ల ముక్కలను వేసి తీసినట్లయితే రంగు మారకుండా ఫ్రెష్‌గా ఉంటాయి. నిమ్మ రసం అందుబాటులో లేకపోతే పైనాపిల్ లేదా ఆరెంజ్ జ్యూస్ కూడా వాడవచ్చు. వాటిలో కూడా సిట్రిక్ యాసిడ్ ఉంటుంది. ▫

# పరీక్షలు-పొరపాట్లు

ఆధ్యాత్మికం



**పరీక్షలంటే ఎవరికైనా గుండె దడగానే ఉంటుంది.** సాయి భక్తులైన విద్యార్థులను సాయియే పట్టించుకోవాలి. ఇది 1917లో జరిగిన సంఘటన. ఒక వైద్య విద్యార్థి తన పరీక్షలకు తయారవుతున్నాడు. ముందు రోజు కల వచ్చింది. కలలో మరునాటి ప్రశ్నా పత్రం కాదు కనపడ్డది. సాయిబాబా కనిపించాడు. అతనికి అది సంతోషమే కదా! సాయి ఆ వైద్య విద్యార్థితో నాకు కడుపు నొప్పిగా ఉంది. నీవు డాక్టరువుగదా నాకు మందివ్వు అన్నాడు. అతడు బాబా! నేను వైద్యవిద్యార్థినే కాని, వైద్యుడను కాదు. అన్నాడు బాబాతో, వెళ్ళు మందు తీసుకురా అని సాయి ఆదేశించారు అతనిని. అతడు లోపలికి వెళ్ళి మందు తెచ్చేలోగా సాయిబాబా అదృశ్యమయ్యారు. సాయిబాబా మాటలు, చేతలు చమత్కారంగా ఉంటాయి స్వప్నంలో కూడా. కల అంతరించింది.కల కదా అని ఊరుకోలేదు అతను,సాయి తెలిపిన విషయంపై పూర్తిగా అవగాహన చేసుకుని, పరీక్షకు వెళ్ళాడు. ఆ పరీక్షలో కడుపు నొప్పికి సంబంధించిన ప్రశ్న వచ్చింది. ఇది కదా సాయి చమత్కృతి అనిసాయికి ధన్యవాదాలర్పించాడు అతడు. అది 1969 జూన్ నెల. శ్రీముఖం వెంకట సుబ్బయ్యగారి ప్రథమ కుమార్తె తిరుపతిలో మొదటి సంవత్సరం ఎంబిబిఎస్ పరీక్షలు వ్రాస్తున్నది. తండ్రి వలె ఆ వైద్య విద్యార్థిని సుబ్బలక్ష్మమ్మ పొరపాటున మరుసటి రోజు గురువారం జరిగే పరీక్షకు సంబంధించిన పుస్తకం చదవకుండా, వేరే పుస్తకం చదివింది. ఇక రాత్రి 12 గంటలకు నిద్రపోయింది. బాబా పటం ముందే పుస్తకం ఉంచి నిద్రించసాగింది. ఆమెకు నిద్రపట్టవచ్చును కాని, సాయికి నిద్రపట్టదు గా, ఆమెకు స్వప్నంలో కనిపించి పరీక్ష వ్రాయ వలసిన పాఠ ములు చదువక వేరేవి చదివినావు. భయపడకు. నేను న్నాను అని అన్నాడు బాబా. ఆమె ఉలిక్కిపడి లేచింది. అధైర్యపడ లేదు. అప్పటికప్పుడు మరునాడు వ్రాయవలసి పరీక్షకు చెందిన పుస్తకం చదివింది. పరీక్షలో ఉత్తీర్ణురాలయినందిి. ఈ విషయం తెలిసిన తండ్రి శంకరునికన్నా, అతి త్వరలో ఆయన (సాయి) భక్తులను కాపాడుతుంటారు అన్నారు. అది సత్యమేకదా!

- యం.పి.సాయినాథ్

28-11-TERA PAGE 8.qxd:28-11-TERA PAGE 8.qxd 1/1/02 6:53 AM Page 1



# 'రాబిన్‌హుడ్' ప్రెస్ మీట్

హీరో నితిన్ మచ్‌అవైటెడ్ హీస్ట్ కామెడీ రాబిన్ హుడ్. వెంకీ కుడుముల దర్శకత్వంలో మైత్రీ మూవీమేకర్స్ నిర్మాతలు నవీన్ యెర్నేని, వై రవిశంకర్ హైబడ్జెట్‌తో నిర్మిస్తున్న ఈ చిత్రంలో శ్రీలీల హీరోయిన్‌గా నటిస్తున్నారు. ఈ చిత్రానికి సంబంధించిన ప్రమోషనల్ యాక్టివిటీస్ జోరుగా జరుగుతున్నాయి. టీజర్, ఫస్ట్



సింగిల్ వన్ మోర్ టైమ్‌కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. ఈ మూవీ డిసెంబర్ 25న గ్రాండ్ రిలీజ్‌కు రెడీ అవుతుంది. ఈ సందర్భంగా టీం ఫస్ట్ కనెక్ట్ ప్రెస్ మీట్‌ని నిర్వహించింది. ఫస్ట్ కనెక్ట్ ప్రెస్

మీట్‌లో హీరో నితిన్ మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. రాబిన్‌హుడ్.. నేను, వెంకీ కలిసిచేస్తున్న సెకండ్ ఫిల్మ్. భీష్మ మ్యాజిక్ ఈ సినిమాతో మళ్లీ రిపీట్ అవుతుందని స్ట్రాంగ్‌గా బిలీవ్ చేస్తున్నాను. శ్రీలీలతో కూడా ఇది నా సెకండ్ ఫిల్మ్. ఈ సినిమాతో మా పెయిర్ హిట్ పెయిర్ అనిపించుకుంటుందని స్ట్రాంగ్‌గా నమ్ముతున్నాను. ఈసినిమా నుంచి వచ్చిన టీజర్, సాంగ్‌కి చాలా అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. ఇంత మంచి సాంగ్స్ ఇచ్చిన జీవి ప్రకాష్‌కి థాంక్యూ. మైత్రి మూవీ మేకర్స్ నవీన్, రవి లేకపోతే ఈ సినిమా ఇంత రిచ్, ఇంత గ్రాండ్‌గా వచ్చేది కాదు. నా కెరియర్‌లోనే ఇది హయ్యస్ట్ బడ్జెట్ సినిమా. ఒక విషయం కాన్ఫిడెంట్‌గా చెబుతున్నా. డిసెంబర్ 25 నాడు రాబిన్‌హుడ్ నిర్మాతలు పెట్టిన డబ్బుని రెంట్టింపుతో సహా మీ నుంచి దోచుకొని వారికి ఇస్తాడు. గ్యారెంటీగా చెబుతున్నా. ఈ క్రిస్మస్ మాదే. థాంక్ యూ అన్నారు. హీరోయిన్ శ్రీలీల మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. రాబిన్‌హుడ్ నాకు చాలా స్పెషల్ ఫిలిం. నా క్యారెక్టర్జేషన్‌పరంగా పెర్ఫార్మెన్స్ పరంగా చాలా డిఫరెంట్‌గా ఉండే సినిమా ఇది. ఇప్పటివరకు కమర్షియల్ హీరోయిన్‌గా, డాన్సింగ్ స్పెషల్‌గా ఆడియన్స్ చూశారు. నిర్మాతలు నవీన్,రవికి, హీరోనితిన్, డైరెక్టర్ వెంకీకి థాంక్యూ సో మచ్. సినిమాని మీ అందరూ చూసి ఎంజాయ్ చేయాలని కోరుకుంటున్నాను అన్నారు. డైరెక్టర్‌వెంకీ కుడుముల మాట్లాడుతూ, రాబిన్‌హుడ్ స్క్రిప్ట్ చేసుకోవడానికి నాకు చాలా టైెం దొరికింది. ఇప్పుడు వరకు నాకెరియర్లో ఈ సినిమా ద బెస్ట్ వర్క్ అనుకుంటున్నాను. ఎడిట్ రూమ్‌లో సినిమాచూసుకున్నాను. మాప్రొడ్యూసర్స్ కూడా చూశారు. వాళ్ళు చాలా హ్యాపీగా ఉన్నారు. నన్ను, కథనినమ్మి ఇంత బడ్జెట్ పెట్టిన మైత్రి మూవీ మేకర్స్ నిర్మాతలకి థాంక్యూ సో మచ్. నన్ను ఎంతోబలంగా నమ్మి సపోర్ట్ చేసేనితిన్ అన్నకి థాంక్యూ.

# ఛాన్స్‌వస్తే..ఆర్‌ఆర్‌ఆర్ లాంటి సినిమా చేస్తా

దర్శక ధీరుడు ఎస్.ఎస్.రాజమౌళికి కూడా తొలి సినిమా స్టూడెంట్ నం.1 చిత్రమే. ఆ తరువాత ఆయన బాహుబలి, ఆర్‌ఆర్‌ఆర్ లాంటి అద్భుతాలు సృష్టించాడు. నాకు కూడా నా తొలిచిత్రం రోటి కపడా రొమాన్స్ చిత్రం కూడా నాకు స్టూడెంట్ నం.1 లాంటిదే. భవిష్యత్‌లో నేను కూడా ఆర్‌ఆర్‌ఆర్ లాంటి సినిమాలు తీస్తా. అలాంటి కథలు కూడా నా దగ్గర ఉన్నాయి. కానీ తొలి చిత్ర దర్శకుడిని నిలబడే ఛాన్స్ ఇవ్వండి. చిన్న సినిమాలకు స్పేస్ ఇవ్వండి. ఇక్కడి సినిమాలకు అవకాశం ఇవ్వండి. ఏ సినిమాలు లేక ఇప్పటికీ అమరన్ సినిమానే ఇక్కడ ఆడుతుంది. మన సినిమాలు అక్కడ పట్టించుకోరు. ముందు మన సినిమాను బ్రతికించుకోండి అంటున్నారు దర్శకుడు విక్రమ్ రెడ్డి. హర్ష నర్రా, సందీప్ సరోజ్, తరుణ్, సుప్రజ్ రంగా, సోనూ ఠాకూర్, నువ్వేక్ష, మేఘలేఖ, ఖుష్బూ చౌదరి హీరో హీరోయిన్లుగా విక్రమ్ రెడ్డి దర్శకత్వంలో రూపొందిన చిత్రం ఖిరోటి కపడా రొమాన్స్ ఖి. బెక్కెం వేణుగోపాల్.. సృజన్ కుమార్ బొజ్జం సంయుక్తంగా నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 28న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా దర్శకుడు విక్రమ్‌రెడ్డి చిత్ర విశేషాలను విలేకరులతో పంచుకున్నారు.

**మీ నేపథ్యం ఏమిటి?** నేను పుట్టి పెరిగింది హైదరాబాద్‌లోనే. నేను సినీ రంగంలోకి రావడానికి కారణం మా అమ్మ. ఆమె నాకు ఇన్‌స్పిరేషన్. ప్రతి శుక్రవారం విడుదలైన ప్రతి సినిమా తన లేడీ గ్యాంగ్‌తో కలిసి చూసేది. అమ్మతో పాటు నేను కూడా వెళ్లేవాడిని. అలా నాకు తెలియకుండానే సినిమాపై ఇష్టం ఏర్పడింది. ఇక ఎలాగైనా సినిమా రంగంలోకి వెళ్లాలని ఫిక్స్ అయ్యాను. అయితే దర్శకుడు తేజ చిత్రం సినిమా పోస్టర్‌పై ఆయన పేరు చూసిన తరువాత దర్శకుడిని అవ్వాలని నిర్ణయించుకున్నాను. ఆ తరువాత సినిమా రంగంలోకి రావడానికి చాలా ప్రయత్నించాను. ఎవరి దగ్గరనైనా అసిస్టెంట్ దర్శకుడిగా జాయిన్ కావాలని అనుకుని ప్రయత్నించాను కానీ కుదరలేదు.

**రోటి కపడా రొమాన్స్ ఎలాంటి చిత్రం?** ఇదొక యూత్‌ఫుల్ రొమాంటిక్ ఎంటర్‌టైనర్, కామెడీ, ఫ్రెండ్‌షిప్ నేపథ్యంలో సినిమా ఉంటుంది. ఈ సినిమాలో నాలుగు ప్రేమకథలు ఉంటాయి. నలుగురు అబ్బాయిల లైఫ్‌లోకి నలుగురు అమ్మాయిలు వచ్చిన తరువాత వాళ్ల జీవితం ఎలా మారిపోయింది? లవ్ బ్రేకప్ తరువాత వాళ్ల రియలైజేషన్ ఏమిటి అనేది సినిమా. అన్ని ఎమోషన్స్ మిక్స్ అయిన పర్‌ఫెక్ట్ ఎంటర్‌టైనర్ ఇది. సినిమాలోని పతాక సన్నివేశాలు పదిహేను నిమిషాలు అందరి హృదయాలకు హత్తుకుంటాయి. అందరూ ఈ సినిమాకు కనెక్ట్ అవుతారు.

**కథలో ఏమైనా మార్పులు చేశారా?** ఫస్ట్ ఈ సినిమా దిల్ రాజు చేద్దామని అనుకున్నారు. అయితే ఆయన కథలో మార్పులు చేయమని అడిగారు. ఆ మార్పుల వల్ల నా కథకు చాలా ఎఫెక్ట్ అవుతుంది. అందుకే ఒప్పుకోలేదు.

**దిల్ రాజు లాంటి నిర్మాత బ్యానర్‌లో సినిమా చేసి వుంటే బాగుండేది కదా? ఆయనను కాదని సినిమా చేయడం రిస్క్ అనిపించలేదా?** తప్పు అయినా ఒప్పు అయినా నేను అది నేనే చేయాలి. నేను ఏదో ఒక విధంగా ఏదో ఒక సినిమాతో దర్శకుడిని అయిపోవాలి అనుకునే తత్వం నాది కాదు. నా కథకు నేనే క్రిటిక్‌ని కథపై నాకున్న నమ్మకం అలాంటిది. ఈ విషయాన్ని రాజు కూడా స్వాగతించారు. నా చిత్రానికి రోటి కపడా రొమాన్స్ అనే టైటిల్ కూడా దిల్ రాజు ఇచ్చారు.



దర్శకుడు విక్రమ్ రెడ్డి

# చీరాలలో 'వీకెండ్' మొదటి షెడ్యూల్

విఐపి శ్రీ హీరోగా, ప్రియా దేశపాగ హీరోయిన్‌గా నటిస్తున్న చిత్రం, వీకెండ్. ఖడ్గధార మూవీస్ బ్యానర్‌లో ఐడీ భారతీ నిర్మాతగా తెరకెక్కుతున్న ఈ సినిమాకి బీ రాము రచయిత మరియు దర్శకులు. ఒక పక్కా కమర్షియల్ క్రైమ్ థ్రిల్లర్‌గా తెరకెక్కుతున్న వీకెండ్ సినిమా షూటింగ్ మొదలైంది. దర్శక నిర్మాతల ఆధ్వర్యంలో చీరాలలోని సెయింట్‌ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్‌లో సినిమా షూటింగ్ ప్రారంభమైంది. ఎన్‌ఆర్‌ఐ లేళ జయ మొదట కెమెరా రోల్ చేయ



గా, సీనియర్ ఆర్టిస్ట్ అజయ్‌ఘోష్ మొదట క్లాప్ కొట్టారు. షూట్ మొదలుపెట్టిన అనంతరం ఈసినిమా యొక్క మొదటి షెడ్యూల్ అంతా చీరాల లోనే జరగబోతుందని చిత్ర దర్శక నిర్మాతలు పేర్కొన్నారు. హీరో: విఐపి శ్రీ, హీరోయిన్: ప్రియా దేశపాగ, ముఖ్యపాత్రలు: అజయ్ మరియూ ఎస్తర్, సహపాత్రలు: డెబోర, సునిత, జబర్దస్త్ అశోక్, యోగి ఖత్రే, తదితరులు, టెక్నీషియన్స్: ఈశ్వర్ నిఖిత ప్రెసెంట్స్, నిర్మాణం: ఖడ్గధార మూవీస్, నిర్మాత: ఐడీ భారతీ, రచన దర్శకత్వం: రాము బీ, డిఓపి: యుఎస్ విజయ్, సంగీతం: ఎన్ అర్జున్,ఎడిటింగ్: ఈ ఎన్ స్టూడియో.

# 'టర్నింగ్ పాయింట్' టీజర్!

వైవిధ్యమైన కథలతో ఆకట్టు కునే కథానాయకుడు త్రిగుణ్ (అదిత్ అరుణ్) హీరోగా, హెబ్బా పటేల్, ఇషాచావ్లా, వర్షిణి హీరోయిన్స్‌గా స్వాతి సినిమాస్ పతాకంపై సురేష్ దత్తి నిర్మిస్తున్న చిత్రం టర్నింగ్ పాయింట్. ఈ చిత్రానికి కుహన్ నాయుడు దర్శ కుడు. బుధవారం ఈ చిత్రం టీజర్‌ను వెర్సైటైల్ కథా నాయ కుడు అల్లరి నరేష్ విడుదల చేశారు. ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ టర్నింగ్ పాయింట్ టీజర్ అందర్ని ఇంప్రెస్ చేసే విధంగా ఉంది. ఈ చిత్రం కథా నాయకుడు త్రిగుణ్ మంచి కమర్షి యల్ సక్సెస్ కోసం ఎదురు చూస్తున్నా డు. ఈ చిత్రంతో అతని కెరీర్‌కు కమర్షియల్ సక్సెస్‌తో టర్నింగ్ పాయింట్‌గా నిలుస్తుందనుకుం టున్నాను. ఈ చిత్రం బ్లాక్‌బస్టర్ విజయం సాధించి, చిత్ర టీమ్ అందరికి మంచి సక్సెస్ రావాలని కోరుకుంటున్నాను అన్నారు. దర్శకుడు మాట్లా డుతూ, క్రైమ్ థ్రిల్లర్‌గా రూపొందు తున్న మా చిత్రం టీజర్‌ను నరేష్ ఆవిష్కరించడం సంతోషంగా వుంది. క్రైమ్‌థ్రిల్లర్‌గా తెరకెక్కుతోన్న ఈ చిత్రంలో త్రిగుణ్ పవర్‌ఫుల్ పోలీస్ ఆఫీసర్‌గా నటిస్తున్నాడు. చిత్రంలోని ప్రతి సన్నివేశం ఎంతో ఉత్కంఠ భరితంగా ఉంటుంది. సినిమాలో యాక్షన్ ఏపిసోడ్స్ కూడా అలరించే విధంగా వుంటాయి. మర్డర్ మిస్టరీకి సంబంధించిన సస్పెన్స్ ఎలిమెంట్స్ ఆడియన్స్ ఎంగేజ్ చేస్తాయి. ప్రస్తుతం నిర్మాణానంతర పనులు జరుగుతున్నాయి అన్నారు. నిర్మాత మాట్లాడుతూ,



ఒక కొత్త పాయింట్‌తో కుహన్ నాయుడు చెప్పిన కథ నచ్చ డంతో ఈ సినిమాను నిర్మించాం. నేటి ప్రేక్షకులు కోరుకునే కొత్తదనంతో పాటు సస్పెన్స్ అంశాలు ఉంటాయి. ప్రతి సన్నివేశం ఎంతో ఉత్కంఠభరితం గా ఉంటుంది. టీజర్‌కు మంచి స్పందన వస్తోంది. తప్పకుండా చిత్రం కూడా మంచి విజయాన్ని సాధిస్తుందనే నమ్మకం ఉందిఖి అన్నారు. త్రిగుణ్ (అదిత్ అరుణ్), హెబ్బాపటేల్, ఇషా చావ్లా, వర్షిణి, రాశి, చమ్మక్ చంద్ర, రంగ స్థలం మహేష్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి ఫైట్స్: రామ కృష్ణ, మల్లేష్, ఎడిటర్: నాగిరెడ్డి, సంగీతం: ఆర్.ఆర్.ధ్రువన్, కెమెరా: గరుడ వేగ అంజి, లైన్ ప్రొడ్యూసర్: కుమార్ కోట, కో ప్రొడ్యూసర్స్: నందిపాటి ఉదయభాను, ఎం.ఫణి భూషణ్ కుమార్, జీఆర్ మీనాక్షి , ప్రొడక్షన్ డిజైనర్: అలిజాల పాండు, ప్రొడక్షన్ మేనేజర్: రవి ఒలేటి, నిర్మాత: సురేష్ దత్తి, కథస్క్రీన్‌ప్లే మాటలుదర్శకత్వం: కుహన్ నాయు డు.

# 'శ్రీ గాంధారి' తెలుగులో రిలీజ్

హారర్ చిత్రాలపై ఆడియెన్స్‌కి ఎప్పుడూ ఓ అంచనాలుంటాయి. ఈ మధ్య నవ్విస్తూనే భయపెట్టించే చిత్రాలు ఎక్కువగా వస్తున్నాయి. హారర్ జానర్ ఎప్పుడూ ఎవర్ గ్రీన్‌గానే ఉంటుంది. ఈ క్రమంలోనే అందాల తార హన్సిక ``శ్రీ గాంధార్ఠి అంటూ భయపెట్టించేందుకు వస్తున్నారు. మసాలా పిక్స్ బ్యానర్‌పై ఆర్ కన్నన్ దర్శకత్వం వహిస్తూ నిర్మించారు. ఇక ఈ చిత్రాన్ని సరస్వతి డెవలపర్స్‌తో కలిసి లచ్చురం ప్రొడక్షన్స్ బ్యానర్ మీద రాజు నాయక్ తెలుగులో రిలీజ్ చేస్తున్నారు. ఈ మూవీని వీకేఆర్ (విక్రమ్ కుమార్ రెజింతల) సమర్పిస్తున్నారు. హిందూ ట్రస్ట్ కమిటీకి హెడ్ ఆఫీసర్‌గా పనిచేసే యువతిగా హన్సిక ఈ చిత్రంలో నటించారు. ఆమె గంధర్వ కోట పురాతన స్మారకానికి సంబంధించిన పరిశోధన ప్రాజెక్ట్‌ను చేపట్టడంతో అసలు కథ మొదలవుతుంది. ఒక రాజు నిర్మించిన శతాబ్దాల నాటి ఈ కోటలో ఎన్నో రహస్యాలుంటాయి. ఆ రహస్యాల్ని ఎలా బయటకు తీసుకు వచ్చారు? అన్నది కథ. ఈ మేరకు గతంలోనే రిలీజ్ చేసిన ట్రైలర్ అందరినీ ఆకట్టుకుంది. ఇక ట్రైలర్‌లో హన్సిక లుక్స్, యాక్టింగ్ చాలా కొత్తగా అనిపించాయి. ఇతర ఆర్టిస్టుల లుక్స్, వేరే భాషల్లో చెప్పిన డైలాగ్స్ ఆసక్తి రేకెత్తిస్తాయి. ఈ చిత్రంలో మెట్రో శిరీష్, మయిల్‌సామి, తలైవాసల్ విజయ్, ఆడుకాలం నరేన్, స్టంట్ సిల్వా, వినోదిని, పవన్, బ్రిగిడా సాగా, వడివేల్ మురుగన్, కలైరాణి వంటి వారు ముఖ్య పాత్రలను పోషించారు.



శ్రీ గాంధారి కథను తొల్కప్పియన్, స్క్రీన్ ప్లేని ధనంజయన్ అందించారు. ఈ సినిమాకు సినిమాటోగ్రాఫర్‌గా బాల సుబ్రమణియన్, మ్యూజిక్ కంపోజర్‌గా ఎల్వీ గణేష్ ముత్తు, ఎడిటర్‌గా జిజింత్ర, సిల్వా స్టంట్ డైరెక్టర్‌గా పని చేశారు. మిస్టరీ, సస్పెన్స్, హారర్, థ్రిల్లర్‌గా తెరకెక్కిన ``శ్రీ గాంధార్ఠి చిత్రాన్ని డిసెంబర్‌లో గ్రాండ్‌గా విడుదల చేసేందుకు రాజు నాయక్ సన్నాహాలు చేస్తున్నారు. నటీనటులు: హన్సిక, మెట్రో శిరీష్, మయిల్‌సామి, తలైవాసల్ విజయ్, ఆడుకాలం నరేన్, స్టంట్ సిల్వా, వినోదిని, పవన్, బ్రిగిడా సాగా, వడివేల్ మురుగన్, కలైరాణి తదితరులు, సాంకేతిక బృందం బ్యానర్: సరస్వతి డెవలపర్స్, లచ్చురం ప్రొడక్షన్స్, నిర్మాత: రాజు నాయక్, సమర్పణ: వీకేఆర్ (విక్రమ్ కుమార్ రెజింతల) దర్శకుడు: ఆర్ కన్నన్.



అదితి రావు నయా లుక్

# 'వికటకవి' మీట్ ది ప్రెస్

నరేష్ అగస్త్య, మేఘా ఆకాష్ ప్రధాన పాత్రల్లో ప్రదీప్ మద్దాలి దర్శకత్వంలో ప్రముఖ నిర్మాణ సంస్థ ఎస్.ఆర్.టి.ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై ప్యాషనేట్ ప్రొడ్యూసర్ రామ్ తాళ్లూరి వికటకవి వెబ్ సిరీస్‌ను నిర్మించారు. ఈ కార్యక్రమంలో, నిర్మాత రామ్ తాళ్లూరి మాట్లాడుతూ, ఈ కథను నాకు సాయి తేజ్ నాకు రెండేళ్ల ముందే చెప్పాడు. అప్పుడు ఫీచర్ ఫిల్మ్ అనుకున్నాం. కానీ జీ5 వల్ల ఇది వెబ్ సిరీస్‌లా మారింది. అద్భుతంగా ఈ వెబ్ సిరీస్‌ను జీ5 నిర్మించింది. కంటెంట్ చూసి నాకు చాలా గర్వంగా అనిపిస్తోంది. దర్శకుడు ప్రదీప్‌కు చాలా మంచి పేరు వస్తుంది. చాలా పెద్దస్థాయికి వెళ్తాడు. సాగర్, మహేంద్ర ఇలా అందరూ

సాయి తేజ అద్భుతంగా ఈ కథను రాశాను. నాకు ఇంత మంచి పాత్రను ఇచ్చిన ప్రదీప్ గారికి థాంక్స్. ప్రదీప్ డైరెక్షన్ టీం ఎంతో సహకరించింది. నరేష్‌తో పని చేయడం ఆనందంగా ఉంది. ఆయన చాలా మంచి వ్యక్తి. వికటకవి నవంబర్ 28న జీ5లో రాబోతోంది. అందరూ చూడండి అని అన్నారు. దర్శకుడు ప్రదీప్ మద్దాలి మాట్లా డుతూ, సర్వం శక్తిమయం తరువాత ఏ ప్రాజెక్ట్ చేయాలని అనుకుంటూ ఉన్నాను. ఆ టైంలో రామ్ తాళ్లూరిని కలిశాను. ఈ కథను ఆయన వినిపిం చారు. నాకు అద్భుతంగా నచ్చింది. ఇది చాలా పెద్ద స్పాన్ ఉన్న కంటెంట్. అద్భుతమైన టీం సెట్ అయింది. షోయబ్ కెమెరా వర్క్, అజయ్ మ్యూజిక్, గాయత్రి క్యాస్టూమ్, కిరణ్ ఆర్ట్ వర్క్ ఇలా అన్నీ అద్భుతంగా సెట్ అయ్యాయి. నరేష్ అగస్త్యను మత్తు వదలరా నుంచి ఫాలో అవుతున్నాను. ఆయనతో పని చేయాలని అను కుంటూ ఉన్నాను. నరేష్ అద్భుతంగా నటించారు. ధనుష్ తూటా చిత్రంలో మేఘా నటన నాకు చాలా ఇష్టం. ఈ చిత్రంలో లక్ష్మి ్మ పాత్రను మేఘా ఆకాష్ చక్కగా పోషించారు. మా వెబ్ సిరీస్ జీ5లో నవంబర్ 28న రాబోతోంది. అందరూ చూడండి అని అన్నారు. దర్శక, రచయిత బీవీఎస్ రవి మాట్లాడుతూ, వికటకవిలో నాలుగు ఎపిసోడ్స్ ఆల్రెడీ చూశాను. అద్భుతంగా ఉంది. సంగీతం, కెమెరా వర్క్, క్యాస్టూమ్ ఇలా అన్ని అద్భుతంగా సెట్ అయ్యాయి.

కష్టపడి చేశారు. నరేష్ చాలా మంచి వ్యక్తి. ఆయనకు మంచి విజయాలు దక్కాలి. మేఘా ఆకాష్ అద్భుతంగా నటించారు. టీం అందరికీ ఆల్ ది బెస్ట్. జీ5లో నవంబర్ 28న ఈ సిరీస్‌ను అందరూ చూడండి అని అన్నారు.నరేష్ అగస్త్య మాట్లాడుతూ, జీ5లో నేను పసుపు కుంకుమ సీరియల్ చేశాను. ఇప్పుడు లీడ్‌గా వెబ్ సిరీస్‌లు చేస్తున్నాను. రామ్ తాళ్లూరితో పని చేయడం ఆనందంగా ఉంది. దేశ్ రాజ్ పట్టు పట్టి నాకు ఈ పాత్రను ఇచ్చారు. పరువు వెబ్ సిరీస్ చూసి నన్ను అనుకున్నందుకు థాంక్స్. షోయబ్ మా అందరినీ అద్భుతంగా చూపించారు. ఇంత క్వాలిటీతో తెలుగులో ఓ సిరీస్ రాలేదనిపించింది. మా ఆర్ట్ డైరెక్టర్ కిరణ్ అద్భుతంగా సెట్స్ వేసి ఇచ్చారు. డైరెక్టర్ పక్కనే కూర్చుని అన్నీ గమనిస్తుంటారు. మేఘా ఆకాష్‌తో పని చేయడం సంతోషంగా ఉంది. చాలా చక్కగా నటించారు. ప్రదీప్ అద్భుతంగా తెరకెక్కించిన మేఘా ఆకాష్ మాట్లాడుతూ,



అజయ్ మ్యూజిక్ అదిరిపోయింది. నరేష్, మేఘా ఆకాష్ అద్భుతంగా నటించారు. అమిత్ పాత్ర బాగుంటుంది. ప్రదీప్‌కు చాలా మంచి పేరు వస్తుంది. డైరెక్టర్‌గా ప్రదీప్ నెక్స్ట్ లెవెల్‌కు వెళ్తాడు. జీ5 కంటెంట్ హెడ్ సాయి తేజ్ మాట్లాడుతూ, రామ్ తాళ్లూరి ప్రోత్సాహం వల్లే నేను వికటకవి లాంటి కథలు రాయగలిగాను. ఈ కథను చెప్పేందుకు జీ5కి వెళ్లాను. కానీ వాళ్లు నన్ను కంటెంట్ హెడ్‌గా ఉండమని అన్నారు. ఈ కథ ఓకే అయ్యాక డైరెక్టర్ గురించి చర్చలు జరిగాయి. నేను ప్రదీప్ మద్దాలి పేరు చెప్పడంతోనే అంతా ఒప్పేసుకున్నారు. ఆయన ది బెస్ట్ ఇస్తారని అంతా నమ్మాం. ఇచ్చిన బడ్జెట్‌లో అద్భుతమైన క్వాలిటీ ఇచ్చే కెమెరామెన్ కోసం చూశాం. షోయబ్ అద్భుతమైన విజువల్స్ ఇచ్చాడు. అజయ్ బీజీఎం అదిరిపోయింది. నరేష్, మేఘా ఆకాష్ అద్భుతంగా నటించారు. జీ5 బిజినెస్ హెడ్ అనురాధ గూడూరు మాట్లాడుతూ, సాయి చెప్పిన కథ మాకు చాలా నచ్చింది. క్లైమాక్స్ ఊహించలేకపోయాం. రామ్ వల్ల ఈ ప్రాజెక్ట్ మరింత పై స్థాయికి వెళ్లింది. ఈ సిరీస్ హాట్ టాపిక్ కానుంది. జీ5లో నవంబర్ 28న మా సిరీస్ చూడండి అన్నారు.

# 'తల్లి మనసు'కు సెన్సార్ ప్రశంసలు

రచిత మహాలక్ష్మి, కమల్ కామరాజు, సాత్విక్, సాహిత్య ప్రధాన పాత్రధారులుగా తెరకెక్కిన చిత్రం తల్లి మనసు, పూర్వాశ్రమంలో పలువురు ప్రముఖ దర్శకుల వద్ద దర్శకత్వ శాఖలో పనిచేసి, అనుభవం గడించిన వి.శ్రీనివాస్ (సిప్పీ) దర్శకుడిగా పరిచయమవుతున్నారు. ముత్యాల మూవీ మేకర్స్ పతాకంపై ప్రముఖ దర్శకుడు ముత్యాల సుబ్బయ్య సమర్పణలో ఆయన తనయుడు ముత్యాల అనంత కిషోర్ తొలిసారి నిర్మాతగా మారి, నిర్మించిన చిత్రమిది. ఇటీవలనే తొలికాపీ సిద్ధమైన ఈ చిత్రం, సెన్సార్ కార్యక్రమాలు కూడా పూర్తయ్యాయని నిర్మాత ముత్యాల అనంత కిషోర్ తెలియజేస్తూ, ఈ చిత్రాన్ని చుసిన సెన్సార్ సభ్యులు చాలా బావుందని, తల్లికి సంబంధించిన ఓ మంచి సబ్జెక్టుతో ఇటీవల కాలంలో ఇలాంటి చిత్రం రాలేదని ప్రశంసించడం ఆనందంగా ఉంది. అలాగే కొద్ది రోజుల క్రితం పోస్ట్ ప్రొడక్షన్ దశల్లో మా సినిమా ను చూసిన కొందరు స్నేహితులు సైతం అభినందించారు. డిసెంబర్ చివరి వారంలో లేదా జనవరి మొదటి వారంలో కానీ అనుకూలమైన తేదీని చూసుకుని చిత్రాన్ని విడుదల చేస్తాం. నైజాంలో ఈ చిత్రాన్ని ఏషియన్ ఫిలిమ్స్ డిస్ట్రిబ్యూషన్ ద్వారా విడుదలచేస్తాం అని చెప్పారు. చిత్ర సమర్పకులు ముత్యాల సుబ్బయ్య మాట్లాడుతూ, తల్లి సబ్జెక్టుతో ఓ మంచి చిత్రాన్ని ప్రేక్షకులకు అందించాలని మేము ఏదైతే ఆశించి, మా సొంత బ్యానర్‌లో ఈ చిత్రాన్ని తీశామో అది నెరవేరింది. ఒక మంచి సబ్జెక్టుతో మా అబ్బాయి నిర్మాతగా చిత్ర పరిశ్రమలోకి ఎంటర్ కావడం సంతోషదాయకం. అని అన్నారు. దర్శకుడు వి.శ్రీనివాస్ (సిప్పీ) మాట్లాడుతూ, గతంలో తల్లి సబ్జెక్టుతో ఎన్నో సినిమాలు వచ్చి, ఉండవచ్చు. కానీ, ఓ మధ్యతరగతి తల్లి ఎలాంటి సంఘర్షణలకు గురయ్యిందన్న అంశాన్ని ప్రేక్షకులకు హత్తుకునేలా వైవిధ్యముగా చెప్పాం. తెరపై ఎక్కడా ఆర్టిస్టులు కనిపించరు. ఆద్యంతం పాత్రలు మాత్రమే కనిపించి, ప్రేక్షకుడు కథలో లీనమవుతాడు అని అన్నారు. ఈ చిత్రంలోని ఇతర ముఖ్య పాత్రలలో, రఘుబాబు, శుభలేఖ సుధాకర్, సాహిత్య, వైష్ణవి, దేవిప్రసాద్, ఆదర్శ్ బాలకృష్ణ, శాంతకుమార్, గౌతం రాజు, దేవిశ్రీ, జబర్దస్త్ ఫణి తదితరులు తారాగణం. ఈ చిత్రానికి మూల కథ: శరవణన్, కదా విస్తరణ: ముత్యాలసుబ్బయ్య, మరుధూరి రాజా, మాటలు: నివాస్, పాటలు: భువనచంద్ర, సంగీతం: కోటి.



28-11pg10.qxd 28-11pg10.qxd 1/1/02 6:49 AM Page 1



# ఐపిఎల్‌లో తెలుగు క్రికెటర్లు

## స్టార్ ప్లేయర్లపై యూత్ ఆధిక్యం

## వీరిపైనే ఫ్రాంచైజీల భారీ అంచనాలు



**ఢిల్లీ:** ఐపిఎల్ 2025 హంగామా మొదలైంది. ఐపిఎల్ ఉన్న 182 మంది ఆటగాళ్లలో 10వ వంతు ఆటగాళ్లు తెలుగు క్రికెటర్లే ఉన్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ నుండి ఐపిఎల్ వేలంలో పాల్గొన్న క్రికెటర్లకు కళ్లు చెదిరే డిమాండ్ కనిపించింది. కొంతమంది సీనియర్స్, స్టార్ ఇమేజ్ ఉన్న క్రికెటర్స్ కంటే ఈ యువ తెలుగు క్రికెటర్లే ఎక్కువ ధర పలికారు. హైదరాబాద్లోనే పుట్టి, పెరిగిన ఫాస్ట్ బౌలర్ మొహమ్మద్ సిరాజ్‌కు ఐపిఎల్లో భారీ డిమాండ్ ఉంది. గతంలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుకు ప్రాతినిథ్యం వహించిన సిరాజును దక్కించుకునేందుకు గుజరాత్ టైటాన్స్, రాజస్థాన్ రాయల్స్, చెన్నై సూపర్ కింగ్స్ ఆసక్తి చూపించడంతో రూ.2 కోట్ల బేస్ ప్రైస్ ఉన్న సిరాజ్ ధర ఏకంగా రూ.12.25 కోట్లకు పెరిగింది. తొలుత గుజరాత్, చెన్నై పోటాపోటీగా సిరాజ్ ధరను రూ. 8 కోట్ల ధర వరకు పెంచాయి. ఆ తరువాత గుజరాత్, బెంగళూరు జట్ల మధ్య పోటీ ఏర్పడింది. అంతిమంగా గుజరాత్ రూ.12.25 కోట్లు పెట్టి సిరాజును సొంతం చేసుకుంది.

ఐపిఎల్లో క్రేజ్ ఉన్న మరో హైదరాబాద్ బ్యాట్స్‌మన్ తిలక్ వర్మ. తిలక్‌ను వేలానికి ముందుగా ముంబై జట్టు రూ.8 కోట్లకు రీటెయిన్ చేసుకుంది. గత ఐపిఎల్ సీజన్లో అతను తన సత్తా చాటుకుని డిమాండ్ ఉన్న ప్లేయర్ అనిపించుకున్నాడు. మ్యాచ్ ఎలాంటి పరిస్థితిలో ఉన్నా సరే ఒత్తిడికి గురికాకుండా అగ్రెసివ్ స్టైల్లో బ్యాటింగ్ చేయడం అతడి ప్రత్యేకత. టీ20 ఫార్మాట్ వరుసగా మూడు సెంచరీలు చేసిన మొదటి బ్యాట్స్‌మన్ కూడా కావడం విశేషం. టీ20 ఇన్నింగ్స్‌లో 150 ప్లస్ రన్స్ చేసిన ఫస్ట్ ఇండియన్ బ్యాట్స్‌మెన్ కూడా తిలకే. ఇక ఆల్ రౌండర్ విశాఖపట్నం నితీష్ కుమార్‌రెడ్డి పర్ ఫార్మెన్స్ చూస్తే చేతికి బాల్ ఇచ్చినా, బ్యాట్ ఇచ్చినా రెచ్చిపోవడమే పనిగా పెట్టుకున్నాడు. నితీష్‌ని సన్‌రైజర్స్ హైదరాబాద్ రూ.6 కోట్లు పెట్టి రీటెయిన్ చేసుకుంది. గత ఐపిఎల్లో నితీష్ పర్ఫార్మెన్స్ ఆ తరువాత టీమిండియాలోనూ ఛాన్స్ దక్కేలా చేసింది. ఈ వేలంలో సీనియర్స్ సిరాజ్, తిలక్, నితీష్ కుమార్‌రెడ్డికి పలికిన ధరలు కంటే ఎక్కువ. ఐపిఎల్లోకి వీళ్లకంటే ముందే ఎంట్రీ ఇచ్చి సీనియర్స్ అజింక్య రహానే, వాషింగ్టన్ సుందర్, కృనాల్ పాండ్య లాంటి ఆటగాళ్లు కూడా అంత ధర పలకలేదు. కాగా ఐపిఎల్ ఫాలో అయ్యే వారికి గుర్తుకొచ్చే గుంటూరు షేక్ రషీద్‌ను చెన్నై సూపర్ కింగ్స్ రూ.30 లక్షలు పెట్టి కొనుగోలు చేసింది.

గతేడాది కూడా ఆయన చెన్నై సూపర్ కింగ్స్‌లోనే ఉన్నాడు. ఈ ఏడాది కూడా ఆ జట్టు మరోసారి అతడిని సెలెక్ట్ చేసుకుందంటే అది అతడిపై ఉన్న నమ్మకాన్ని సూచిస్తోంది. అలాగే కాకినాడకు చెందిన పెనుమత్స సత్యనారాయణరాజును ముంబై ఇండియన్స్ రూ.30 లక్షలు పెట్టి సొంతం చేసుకుంది. డొమెస్టిక్ క్రికెట్‌లో రాణిస్తున్న అతనికి ఇదే తొలి ఐపిఎల్ సీజన్. పేస్ బౌలింగ్‌లో రాజు దిట్ట. అందుకే ముంబై అతన్ని సెలెక్ట్ చేసుకుంది. డొమెస్టిక్ క్రికెట్లో రాణిస్తున్న మరో క్రికెటర్ శ్రీకాకుళానికి చెందిన త్రిపురపై ఢిల్లీ క్యాపిటల్స్ ఆశలు పెట్టుకుంది. రూ.30 లక్షలు పెట్టి వేలంలో అతన్ని సొంతం చేసుకుంది. ఢిల్లీ క్యాపిటల్స్ స్పిన్ బౌలింగ్‌కు అతడు ఒక అసెట్ అవుతాడని ఢిల్లీ ప్లాన్ చేసుకుంటోంది. ఏపి డొమెస్టిక్ క్రికెట్లో రాణిస్తున్న మరో యువ కెరటం పైలా అవినాష్. విశాఖపట్నానికి చెందిన ఈ యువ క్రికెటర్ ను పంజాబ్ కింగ్స్ సొంతం చేసుకుంది. ఈ ఆల్ రౌండర్ కోసం పంజాబ్ రూ.30 లక్షలు వెచ్చించింది.

# గ్లోబల్ సూపర్ లీగ్‌లో.. 'అమెజాన్' గెలుపు

## 6 వికెట్ల తేడాతో ఓడిన లాహోర్ ఖలందర్స్

**ఢిల్లీ:** గ్లోబల్ సూపర్ లీగ్-2024లో భాగంగా లాహోర్ ఖలందర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో అమెజాన్ వారియర్స్ విజయం సాధించింది. గయానా వేదికగా గ్లోబల్ సూపర్ లీగ్ భారత కాలమానం ప్రకారం బుధవారం నుండి ప్రారంభమైంది. ఈ లీగ్‌లో భాగంగా లాహోర్ ఖలందర్స్,గయానాఅమెజాన్ వారియర్స్ జట్లు తలపడ్డాయిది.



ఈ మ్యాచ్‌లో 6 వికెట్ల తేడాతో అమెజాన్ వారియర్స్ గెలుపొందింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన ఖలందర్స్ 19.2 ఓవర్లలో 125 పరుగులకు ఆలౌట్ అయింది. టామ్ ఏబెల్ 48 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలువగా, వికెట్ కీపర్ రొసింగ్టన్ 25 పరుగులు, లూక్ వెల్స్ 11 పరుగులతో రెండంకెల స్కోర్లు చేయగలిగారు. అమెజాన్ వారియర్స్ బౌలర్లలో ప్రిటోరయస్ 4 వికెట్లు, తంజీమ్ మసన్ సకీబ్ 2 వికెట్లు, హాసన్ ఖాన్ 2 వికెట్లు, ఇమ్రాన్ తాహిర్ ఒక వికెట్‌ను దక్కించుకున్నారు. 126 పరుగుల లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన అమెజాన్ వారియర్స్ బ్యాటర్ షాయ్ హోప్ 45 పరుగులతో నాటౌట్‌గాను, కీమో పాల్ 27 పరుగులు చేసి నాటౌట్‌గా రాణించడంతో 17.5 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి విజయ తీరాలకు చేరింది. వారియర్స్ ఇన్నింగ్స్‌లో మొయిన్ లీ 17 పరుగులు, మార్క్ దయాల్ 1 పరుగు, షిక్రమోన్ హెట్‌మైర్ 14 పరుగులు, రోస్టన్ ఛేస్ 15 పరుగులు చేశారు. ఖలందర్స్ బౌలర్లలో సలనఖమన్ మిర్జా 2 వికెట్లు, ఆసిఫ్ అఫ్రిది 2 వికెట్లు పడగొట్టారు.

# బిడబ్ల్యూఎఫ్ ఫైనల్స్‌కు గాయత్రి, ట్రెసా

**ఢిల్లీ:** ప్రపంచ బ్యాడ్మింటన్ సమాఖ్య (బిడబ్ల్యూఎఫ్) వరల్డ్ టూర్ ఫైనల్స్‌కు భారత్ జంట పుల్లెల గాయత్రి గోపీచంద్-ట్రెసా జాలీ జోడీ అర్హత సాధించింది. మహిళల డబుల్స్‌లో గాయత్రి-ట్రెసా వరల్డ్ ర్యాంకింగ్సప్రకారం అర్హత సాధించారు. బిడబ్ల్యూఎఫ్ ప్రకటించిన ఈ ర్యాంకింగ్స్‌లో టాప్ 8 జోడీలు ప్రతిష్ఠాత్మక టోర్నీ ఆడతాయి.

భారత్ నుండి ఈ టోర్నీలో వీరిద్దరు మాత్రమే బరిలోకి దిగుతున్నారు. ఈ సీజన్‌లో గాయత్రి-ట్రెసా నిలకడగా రాణించారు. చైనా మాస్టర్స్ టోర్నమెంట్‌లో ప్రిక్వార్టర్స్‌లోనే ఓడినా, ఇతర టోర్నీల ప్రదర్శన వారికి ఈ అవకాశం కల్పించింది. సింగపూర్ ఓపెన్, మకావు ఓపెన్‌లలో గాయత్రి, ట్రెసా సెమీఫైనకు చేరారు. ఇప్పటి వరకూ బిడబ్ల్యూఎఫ్ టూర్ ఫైనల్స్‌లో మహిళల సింగిల్స్ విభాగంలో పీవీ సింధు మాత్రమే 2018లో విజేతగా నిలిచింది. చైనాలోని హాంగ్జూలో డిసెంబరు 11-15 తేదీల మధ్య బీడబ్ల్యూఎఫ్ ఫైనల్స్ జరుగుతాయి.





## డోపింగ్ టెస్ట్ నిరాకరణతో

# బజరంగ్ 4 యేళ్లు బ్యాన్

**ఢిల్లీ:** భారత్ స్టార్ రెజ్లర్ బజరంగ్ పునియా తాజాగా నిషేధానికి గురయ్యాడు. యాంటీ డోపింగ్ నిబంధనలు ఉల్లంఘించినందుకు నాడా అతడిపై నాలుగేళ్ల నిషేధం విధించింది. మార్చి 10న జాతీయ జట్టుకు ఎంపిక ట్రయల్స్ సందర్భంగా డోప్ టెస్ట్ కోసం నమూనా ఇవ్వడానికి అతడు నిరాకరించడం వల్ల ఈ నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది.

# బ్యాడ్మింటన్ టోర్నీలో భారత్ శుభారంభం



**ఢిల్లీ:** సయ్యద్ మోదీ ఇంటర్నేషనల్ వరల్డ్ టూర్ సూపర్-300 బ్యాడ్మింటన్ టోర్నీ మిక్స్‌డ్ డబుల్స్, మహిళల, పురుషుల సింగిల్స్ విభాగాల్లో భారత్ ఆటగాళ్లు శుభారంభం చేశారు. తెలంగాణకు చెందిన సిక్కిరెడ్డి-సుమిత్‌రెడ్డి ద్వయం గద్దె రుత్విక శివాని-రోహన్ కపూర్ జోడీ, కె మనీషా-షేక్ గౌస్ జంట తొలి రౌండ్ మ్యాచ్‌ల్లో గెలిచి ప్రిక్వార్టర్ ఫైనల్స్‌కు అర్హత సాధించాయి. తొల రౌండ్ మ్యాచ్‌ల్లో టాప్ సీడ్ సిక్కి-సుమిత్ 21-10, 21-18తో సంజీత్ సుబ్రమణియన్-గౌరీ కృష్ణలపైన, శివాని-రోహన్ జోడీ 21-14, 21-12తో నితిన్-అనఘా ద్వయంపై విజయం సాధించారు. హైదరాబాద్‌కు చెందిన కె మనీషా-షేక్ గౌస్ జోడీ కూడా ప్రిక్వార్టర్ ఫైనల్‌కు చేరింది. తొలి రౌండ్‌లో మనీషా-గౌస్ ద్వయం 21-16, 12-21, 21-19తో నితిన్ కుమార్-రిధి కౌర్ తూర్‌లను ఓడించింది. ఇక మహిళల సింగిల్స్ విభాగంలో భారత్ ప్లేయర్లు నవ్య కందేరి, తన్వీ శర్మ, మాన్సిసింగ్ మెయిన్ డ్రాకు అర్హత పొందారు. క్వాలిఫయింగ్ మ్యాచ్‌ల్లో నవ్య 21-8, 21-8తో సాక్షి గహ్లావత్‌పై, తన్వీ శర్మ 21-12, 21-10తో అశి రావత్‌పైన, మాన్సి సింగ్ 21-11, 14-21, 21-12తో బోనం ప్రశంసపై గెలిచారు. కాగా పురుషుల సింగిల్స్ విభాగంలో భారత్ క్రీడాకారులు రిత్విక్, సిద్ధార్థ ప్రతాప్ సింగ్, సనీత్ దయానంద్ మెయిన్ డ్రాకు చేరుకున్నారు.. మరోవైపు పురుషుల డబుల్స్ విభాగం నుండి టాప్ సీడ్ సాత్విక్ సాయిరాజ్-చిరాగ్ శెట్టి జోడీ చివరి నిముషంలో వైదొలగింది.

# వాణిజ్యం

# ఆర్‌బిఐ గవర్నర్ పదవీకాలం పొడిగింపు!

**న్యూఢిల్లీ, నవంబరు 27:** తాజాగా చెన్నైలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో ఎసిడిటీ సంబంధిత కారణంగా చేరిన రిజర్వ్‌బ్యాంక్ గవర్నర్ మంగళ వారం డిశ్చార్జ్ అయినా సంగతి మీకు తెలిసిందే.అయితే రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గవర్నర్‌గా శక్తికాంత దాస్ పదవీకాలం వచ్చే నెల డిసెంబర్‌తో ముగియనుంది. కానీ శక్తికాంత దాస్ ఆర్బిఐ గవర్నర్‌గా మరోసారి కొనసాగే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది. అయితే అతను మరోసారి మూడేళ్ల పదవీకాలం పాటు కొనసాగుతాడా లేదా అనేది స్పష్టంగా లేదు. ప్రస్తుత పదవీకాలం డిసెంబర్ 12తో ముగియడంతో ఆయన మరో రెండేళ్ల పాటు పదవిలో కొనసాగుతారని అంచనా వేస్తున్నారు. శక్తికాంత దాస్‌కు గవర్నరుగా మూడోసారి అవకాశం గురించి చర్చలు కొనసాగుతున్నాయని, త్వరలో ప్రకటన వెలువడే అవకాశం ఉందని ఒకనివేదిక పేర్కొంది. ఆర్‌బీఐ గవర్నర్‌గా శక్తికాంత దాస్‌ను తిరిగి నియమించేందుకు ఆర్థిక మంత్రిత్వ శాఖ నుంచి ఒక సిఫార్సును అపాయింట్‌మెంట్స్ కమిటీ ఆఫ్ క్యాబినెట్ (ఏసీసీ)కి అందజేయడం జరిగింది. ఈ విషయంపై త్వరలో ఫైనల్ నిర్ణయం వెలువడే అవకాశంఉంది అని తెలిపారు. నివేదికల ప్రకారం మహారాష్ట్ర, జార్ఖండ్‌రాష్ట్రాల ఎన్నికల కారణంగా శక్తికాంత దాస్‌ను ఆర్‌బిఐ గవర్నర్‌గా తిరిగి నియమించడంలో ఆలస్యం జరిగి ఉండవచ్చు. మరోవారం రోజుల్లోగా ఆయన నియామకంపై చివరినిర్ణయం వెలువడే అవకాశంఉంది. ప్రైమ్‌మినిస్టర్ ఆఫీసులో కేబినెట్ నియామకాల కమిటీగవర్నర్ని నియమించే బాధ్యత ఉంటుంది. శక్తికాంత దాస్ మళ్లీ నియమితులైతే తన పదవీ కాలాన్ని రెండుసార్లు పొడిగించిన రెండవ ఆర్‌బిఐగవర్నర్‌అవుతారు.




అలాగే అతని పదవీకాలాన్ని ఏడాదికి మించి పొడిగిస్తే అతను ఎక్కువ కాలం పని చేసిన ఆర్‌బిఐ గవర్నర్ల ర్యాంక్‌లో చేరతారు. 12 డిసెంబర్ 2018న ఉర్జిత్ పటేల్ తర్వాత గవర్నర్‌గా బాధ్యతలు చేపట్టిన శక్తికాంతదాస్ మూడేళ్ల పూర్తయిన తర్వాత 2021 డిసెంబర్‌లోరెండ వసారి తిరిగి గవర్నర్‌గా నియమితులయ్యారు. 2024లో వరుసగా రెండవ సంవత్సరం, గ్లోబల్ ఫైనాన్స్ ద్వారా దాస్ ప్రపంచంలోని టాప్ సెంట్రల్ బ్యాంకర్‌గా పేరుపొందారు.

దేశీయ స్టాక్‌మార్కెట్ సూచీలు లాభాల్లో ముగిశాయి. రోజంతా ఒడుదొడుకులు ఎదుర్కొంటున్నప్పటికీ, చివరికి లాభాల్లో స్థిరపడ్డాయి.అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలు సూచీలకు కలిసాయి. ముఖ్యంగా ఇజ్రాయెల్ హెజ్ బల్లా మధ్య కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందం మన మార్కెట్లకు కలిసొచ్చింది. సెన్సెక్స్ ఉదయం 80,121.03 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 80,004.06) లాభాల్లో పరిశీలన. ఉదయం కాసేపు ఒడుదుడుకులు ఎదుర్కొన్నారు. మధ్యాహ్నం తర్వాత కొనుగోళ మద్దతుతో లాభాల్లో కొనసాగుతోంది.

## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

చివరికి 230 పాయింట్ల లాభంతో 80234 వద్ద స్థిరపడింది. నిఫ్టీ సైతం 80 పాయింట్ల లాభంతో 24274.90 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 84.44గా ఉంది. అదానీ పోర్ట్స్, ఎన్టీపీసీ, హెచ్ డీఎఫ్సీ బ్యాంక్, బజాజ్ ఫైనాన్స్, మారుతి సుజుకీ షేర్లు లాభాల్లో ముగిశాయి. టైటాన్, ఇండస్ ఇండ్ బ్యాంక్, ఎస్బీఐ, సన్ఫార్మా, ఏషియన్ కంపెనీస్ షేర్లు నష్టపోయాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 72:33 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 2673 డాలర్ వద్ద ట్రేడవుతోంది. అదానీ గ్రూప్ స్టాక్స్ రాణించాయి. తమ గ్రూప్ కంపెనీలపై వచ్చిన ఆరోపణలపై ఆ గ్రూప్ వివరణ ఇచ్చిన నేపథ్యంలో దాదాపు అన్ని స్టాక్స్ లాభాల్లో ముగిశాయి. అదానీ పవర్, అదానీ టోటల్



గ్యాస్ 20 శాతం చొప్పున లాభపడగా, అదానీ ఎనర్జీ, అదానీ ఎంటర్ ప్రైజెస్, అదానీ గ్రీన్ ఎనర్జీ షేర్లు 10 శాతం చొప్పున రాణించాయి. మిగిలిన షేర్లూ ఓ మోస్తరుగా లాభపడ్డాయి.

**ముంబై, నవంబరు 27:** మెయిన్ కేటగిరీలో వచ్చిన ఐపీవో బుధ వారం దేశీయ స్టాక్ మార్కెట్లలోకి అడుగుపెట్టింది. అయితే కంపెనీ ఎన్ఎస్ఈలో ఒక్కోటి రూ.111.50తో 3.24 శాతం ప్రీమియం రేటు వద్ద జాబితా అయ్యాయి. ఇదేక్రమంలో బీఎస్ఈలో కంపెనీ షేర్లు ఒక్కోటి 3.33 శాతం ప్రీమియం రేటు రూ.111.60కి అడుగుపెట్టాయి. వాస్తవానికి ఈ గ్రీన్ ఎనర్జీ కంపెనీ ఊహించిన స్థాయిలో లిస్ట్ కాకుండా మ్యూటెడ్ లిస్టింగ్

# తక్కువకే ఎన్‌టిపిసి లిస్టింగ్

నమోదు చేసింది. దీంతో చాలా మంది పెట్టుబడిదారులు తొలుత నిరాశకు గురయ్యారు. అయితే అడుగుపెట్టిన కొద్దినిమిషాల్లోనే పెట్టుబడిదారుల నుంచి కొనసాగిన కొనుగోళ్ల కోలాహలంతో స్టాక్ ధర ఏకంగా 10 శాతం పెరిగి అప్పర్ సర్క్యూట్ తాకింది. అప్పర్ సర్క్యూట్ తాకిన తర్వాత ఎన్ఎస్ఈలో కంపెనీ షేర్ల ధర ఒక్కోటి




రూ.122.65 వద్ద ట్రేడింగ్ కొనసాగిస్తున్నాయి. ఇదే క్రమంలో మాతృసంస్థ ఎన్టీపీసీ స్టాక్ ధర 2.07 శాతం పెరిగి ఎన్ఎస్ఈలో ఒక్కోటి రూ.369.15కి చేరుకుంది. ఇక్కడ కంపెనీ మరో గుడ్ న్యూస్ కూడా ప్రకటించింది. గ్రీన్ ఎనర్జీ ప్రైస్ బ్యాండ్ ఒక్కో షేరుకు రూ.102 నుండి రూ.108 వద్ద ఉంచిన సంగతి తెలిసిందే. దీంతో కంపెనీ లాట్ పరిమాణాన్ని 138 షేర్లుగా ఉంచటంతో ఇన్వెస్టర్లు కనీసం రూ.14,904 పెట్టుబడిగా పెట్టాల్సి వచ్చింది. ఇదే క్రమంలో కంపెనీ తన ఉద్యోగులకు ఐపీవోలో ఒక్కో షేరును రూ.5 తగ్గింపు ధరకు విక్రయించింది. రిటైల్ పెట్టుబడి దారుల కోసం కంపెనీ తన ఐపీవోను నవంబర్ 19 నుంచి నవంబర్ 22 వరకు తెరచి ఉంచింది. ఎన్టీపీసీ గ్రీన్ ఎనర్జీ తాజా ఐపీవో ద్వారా దేశీయ స్టాక్ మార్కెట్ల నుంచి ఏకంగా రూ.10,000 కోట్లను సమీకరించాలని లక్ష్యంతో వచ్చిన సంగతి తెలిసిందే. ఇందుకోసం కంపెనీ 92.59 కోట్ల తాజా షేర్లను పెట్టుబడిదారులకు విక్రయిం చింది. అలాగే యాంకర్ ఇన్వెస్టర్ల నుంచి రూ.3960 కోట్లను సమీకరించింది. 2022 ఏప్రిల్‌లో స్థాపించబడిన ఎన్టీపీసీ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ ఆగస్టు చివరి నాటికి 3,071 లీజూ సోలార్ ఎనర్జీ ఉత్పత్తి సామర్థ్యాన్ని కలిగి ఉంది. ఇదే క్రమంలో విండ్ ఎనర్జీ కేటగిరీ కింద 100 లీజూ కార్యాచరణ సామర్థ్యాన్ని కలిగి ఉంది. కంపెనీ పోర్ట్‌ఫోలియోలో 14,696 మెగావాట్లు ఉండగా.. ఇందులో 2,925 మెగావాట్ల కార్యాచరణ ప్రాజెక్టులు, 11,771 మెగావాట్ల కాంట్రాక్ట్‌తో పాటు కొన్ని పూర్తయిన ప్రాజెక్టులు ఉన్నాయి.

# అదానీకి మరో షాక్

**ముంబై, నవంబరు 27:** అదానీ సంస్థకు మరో ఎదురుదెబ్బ తగిలింది. అదానీ సంస్థ భాగస్వామిగా ఉన్న కొలంబో పోర్టు టెర్మినల్ ప్రాజెక్టు నిర్మాణానికి యూఎస్ ఇంటర్నేషనల్ డెవలప్‌మెంట్ ఫైనాన్స్ కార్పొరేషన్ (డీఎఫ్‌సీ) నుంచి రావాల్సిన రుణం ఆగిపోయింది. శ్రీలంక రాజధానిలో చేపడుతున్న ఈ ప్రాజెక్టు కోసం రూ.4,661 కోట్ల రుణాన్ని మంజూరు చేసేందుకు గత నవంబర్‌లో అమెరికా ప్రభుత్వ సంస్థ అయిన డీఎఫ్‌సీ అంగీకరించింది. అయితే, భారత ప్రభుత్వ అధికారులకు లంచాలు ఇచ్చారని గౌతమ్ ఆదానీ సహా అదానీ గ్రూప్ ముఖ్యులపై అమెరికా న్యాయ శాఖ ఆరోపణల నేపథ్యంలో ఈ రుణం ఆగిపోయింది. ఇప్పటివరకు ఈ రుణం కింద నిధులు విడుదల చేయని డీఎఫ్‌సీ ఇప్పుడు తన నిర్ణయాన్ని సమీక్షించుకుంటున్నది. అదానీపై అమెరికా న్యాయశాఖ చేసిన ఆరోపణలపై అవగాహన ఉందని, ఈ అంశాన్ని




సమీక్షిస్తున్నామని డీఎఫ్‌సీ ఒక ప్రకటనలో పేర్కొన్నది. పోర్టు టెర్మినల్ నిర్మాణానికి రుణం ఇస్తామని హామీ ఇచ్చినప్ప టికీ, ఇప్పటి వరకు నిధులు మంజూరుచేయలేదని తెలిపింది. మా ప్రాజెక్టులు, భాగస్వాములు అత్యు న్నత నిబద్ధత, సమగ్రతా ప్రమాణాలను పాటించేందుకు మేం కట్టుబడి ఉన్నాం అని డీఎఫ్‌సీ పేర్కొన్నది.

# భారత్‌లో 5జి జోష్

**న్యూఢిల్లీ, నవంబరు 27:** టెలికం రంగంలో భారత్‌లో 5జి కొత్త పుంతలు తొక్కుతోంది. 2030 నాటికి 5జీ చందాదార్ల సంఖ్య మూడు రెట్లు దూసుకెళ్లి 97 కోట్లకు చేరుతుందని నెట్‌వర్కింగ్, టెలికమ్యూనికేషన్స్ దిగ్గజం ఎరిక్సన్ రూపొందించిన కంజ్యూమర్ ల్యాబ్ రీసర్చ్ నివేదిక ఆ సమయానికి మొత్తం మొబైల్ కస్టమర్లలో 5జీ యూజర్ల వాటా ఏకంగా 74 ఎగబాకుతుందని అందిస్తుంది. ఎరిక్సన్ మొబిలిటీ రిపోర్ట్




ప్రకారం 2024 చివరి నాటికి భారత్‌లో 5జీ సబ్‌స్క్రిప్షన్‌లు 27 కోట్లు నమోదు కావొచ్చనిఅంచనా. ఇది దేశంలోని మొత్తం మొబైల్ కస్టమర్లలో 23శాతం. ఇక అంతర్జాతీయంగా 50 చందాదార్ల సంఖ్య ఈ ఏడాది చివరికల్లా దాదాపు 230 కోట్లుగా ఉంటుంది. ఇది మొత్తం గ్లోబల్ మొబైల్ సబ్‌స్క్రిప్షన్లలో 25 సమానం. 2030 నాటికి ప్రపంచవ్యాప్తంగా 630 కోట్ల మంది 50 మొబైల్ సేవలను వినియోగిస్తారని నివేదిక అంచనా వేస్తోంది. 5జీ వినియోగదార్ల సంఖ్య 2027లో ప్రపంచ వ్యాప్తంగా ఉన్న 4జీ సబ్‌స్క్రిప్షన్‌లను అధిగమిస్తుందని అంచనా. మొదటిసారిగా 6జి సేవలు 2030లో ప్రారం భం కావొచ్చు. భారతదేశంలోని స్మార్ట్‌ఫోన్ వినియోగ దారుల మెరుగైన పనితీరు కోసం వీడియో కాలింగ్, స్ట్రీమింగ్, ఆన్‌లైన్ చెల్లింపులకు అదనంగా ఖర్చు చేయడానికి సిద్ధంగా ఉన్నారు. 5జీ వినియోగదార్లలో ఆరుగురిలో ఒకరు తమ ప్రస్తుత నెలవారీమొబైల్ ఖర్చులో 20శాతం ఎక్కువ చెల్లించడానికి సిద్ధంగా ఉన్నారని ఎరిక్సన్ ఆగ్నేయాసియా, భారత్ నెట్‌వర్క్ సొల్యూషన్స్ హెడ్ ఉమాంగ్ జిందాల్ తెలిపారు. జనరేటివ్ ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ (జెన్ ఏఐ) అప్లికేషన్లు 5జ్ పనితీరును నడిపించే కీలక సాధనాలుగా ఉద్భవించాయి. జెన్ ఏఐ యాప్‌లను ఉపయోగించే స్మార్ట్‌ఫోన్ యూజర్ల సంఖ్య వచ్చేఐదేళ్లలో పెరుగుతుంది. భారత్‌లోని 5జీ స్మార్ట్‌ఫోన్ కస్టమర్లలో 67 శాతం మంది ఐదేళ్లలో ప్రతీ వారం జెన్ ఏఐ యాప్‌లను ఉపయోగిస్తారని నివేదిక వివరించింది.

# వారెన్ బఫెట్ భారీ విరాళం

**ముంబై, నవంబరు 27:** వరల్డ్ బిలియనీర్, బెర్కెషైర్ హాథవే చైర్మన్ (బెర్క్‌షైర్ హాత్వే చైర్మన్) వారెన్ బఫెట్ (వారెన్ బఫెట్ గొప్ప మనసు చాటుకున్నారు. ఇప్పటికే కొన్ని వేల కోట్ల రూపాయలు విరాళంగా ఇచ్చిన ఆయన తాజాగా దాతృత్వ కార్యక్రమాలు(దాతృత్వ కార్యక్రమాలు) కోసం మరోసారి ఏకంగా 1.10 బిలియన్ డాలర్లు (ఇండియన్ కరెన్సీలో రూ.9300 కోట్లు)



విరాళంగా అందించారు. బెర్క్ షైర్ హాథవే వాటాలను 4 ఫౌండేషన్‌లకు ఈ నెల 25న విరాళంగా అందించారు. 147.4 బిలియన్ డాలర్లను పదేళ్ల వ్యవధిలో తన ముగ్గురు సంతానం వారసత్వంగా అందుకుంటారని బఫెట్ గతంలో తెలిపిన విషయం తెలిసిందే.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.